సంపుటము V
నెం. 3

30 మార్చి, 1990,
శుక్రవారము,
(శక సం. 1912,
చైత్రము – 9).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. .. 271
2. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు–సమాధానములు .. 295
3. సభా కార్యక్రమము .. 310
4. రూలు–304 క్రింద సభ దృష్టికి తీసుకు వచ్చిన విషయములు:
   (1) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులకు సవరించిన యు.జి.సి. వేతనాలను చెల్లించడములో జాప్యం గురించి.. 311
   (2) వ్యాదరాబాదు పబ్లిక్ పాఠశాలలో ఆరోపిత, అనుచిత పాలన మరియు పాలనా మండలి అధ్యక్ష్యుల నిరాకరణనను గూర్చి. .. 318
5. ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల విషయములు:
   (1) చిన్న, సన్నకారు రైతులకు ఇచ్చిన 10,000 రూపాయల లోపు బుణాలను మాఫీ చేయుటకు కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని గురించి. .. 327

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, వ్యాదరాబాదునందు ముద్రించబడినది, 1991.
96

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ పి. రామచంద్రారెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ ఎ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
		శ్రీమతి ఎస్. ఉమావెంకట్రామిరెడ్డి
		శ్రీ డి. శ్రీపాదరావు
		శ్రీ కె. కళావెంకటరావు
		శ్రీ కె. ఎర్రన్నాయుడు
		శ్రీ జి. యాదగిరిరెడ్డి
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
ఉపకార్యదర్శులు	:	శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి
		శ్రీ పి.వి.కె.ఎల్.ఎన్.వి. రాఘవశర్మ
		శ్రీ వి.వి. భాస్కరరావు
		శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి
		శ్రీ ఎ. పద్మనాభన్
		శ్రీ జి. సూర్యనారాయణరెడ్డి
		శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
		శ్రీ బి.వి. రామారావు
		శ్రీ జి. రంగారెడ్డి
		శ్రీ కె. శౌరిరెడ్డి
		శ్రీ డి. సుబ్రహ్మణ్యం
		శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ ఎం.వెచ్. కేశవరావు

శుక్రవారము, 30 మార్చి, 1990

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్:- ఈ రోజు ఫ్రైడే. నాన్ అఫిషియల్ బిజినెస్ ఉంది. బడ్జెట్ పాసు చేసుకోవాలి. ప్రశ్నకు రెండు సప్లిమెంటరీస్ కన్నా ఎక్కువ అడగకండి. నెగిటివ్ అన్సరుకు సప్లిమెంటరీ వద్దు. క్వశ్చను అవర్ 9-30 గంటలకు పూర్తి చేస్తాను. దయచేసి కోఆపరేట్ చేయండి.

Sri P. Asoka Gajapathi Raju (Vijayanagaram):- There are important questions. Instead of that, you close at 9.30 and postpone whatever is there.

Mr. Speaker:- Yes, agreed.

గాలేరు-నగరి సుజల స్రవంతి మరియు నీవా-వాండ్రి ప్రాజెక్టులు

123-

*260-సర్వశ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు), ఎన్. వందబాబు నాయుడు (కుప్పం), జీ. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు), ఎ. మాధవరెడ్డి (భువనగిరి):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గాలేరు-నగరి సుజలస్రవంతి, నీవా-వాండ్రి సుజల స్రవంతి ప్రాజెక్టులను చేపట్టుటకు ప్రభుత్వం యోచించుచున్నదా;

(ఆ) సి.డబ్ల్యు.పి.సి. ఈ ప్రాజెక్టులకు అనుమతి నిచ్చిందా;

(ఇ) ఈ ప్రాజెక్టుల అంచనా వ్యయమెంత, ఈ ప్రాజెక్టులు ఎప్పటికి పూర్తి చేయబడును?

*An asterisk before the name indicates confirmation by the Member.

పంచాయతీరాజ్, పట్టణ అభివృద్ధి శాఖమంత్రి (శ్రీ ఆర్. వెంగారెడ్డి):-

(అ) ఈ ప్రాజెక్టులు ప్రాథమిక దర్యాప్తులో ఉన్నాయి.

(ఆ) ఈ ప్రాజెక్టులు దర్యాప్తులో ఉన్నందున ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) సమగ్ర దర్యాప్తు ఆధారంగా అంచనాలను తయారు చేసిన తరువాత మాత్రమే ప్రాజెక్టుల అంచనా విలువ తెలియగలదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- గాలేరు - నగరి సుజల స్రవంతి, నీవా-హంద్రి సుజలస్రవంతి ప్రాజెక్టులు రాయలసీమ ప్రజానీకానికి చాలా ఉపయోగపడే ప్రాజెక్టులు. గాలేరు - నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుకు రెండు కోట్ల రూపాయలు గత ప్రభుత్వము కేటాయించడం జరిగింది. ఈ ప్రభుత్వము 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. విల్ అనేది ఉంటే వే ఉంటుంది. వీటికి అధిక ప్రాధాన్యత యిచ్చి ఈ రెండు ప్రాజెక్టులు టైము బౌండు ప్రోగ్రాము పెట్టి వీటిని పూర్తి చేయడానికి కృషి చేస్తారా?

Mr. Speaker:- It is in preliminary stage Mr. Rambhoopal Chowdary.

Sri V. Rambhoopal Chowdary:- Samething I am telling. Considering the backwardness of the region, whether investigation can be taken up?

శ్రీ యస్.టి. రామారావు (హిందుపూర్):- దీని విషయంలో నేను చెప్పవలసినది ఉంది. గాలేరు - నగరి ప్రాజెక్టు ఇన్వెస్టిగేషను గురించి యిక ఆలోచన, పునరాలోచన లేదు. అప్పుడు మనం మిగిలిన జలాలను ఏవిధంగా వాడుకోవాలనే విషయంలో గత ప్రభుత్వము దీని మీద నిర్ధారణకు వచ్చింది. సామాన్య ప్రజానీకానికి నీరు అందించే విషయంలో ప్రభుత్వం అప్పటో హామీ యిచ్చింది కాబట్టి మేము చెప్పవలసిన అవసరం వచ్చింది.

(Some Members interrupted)

Mr. Speaker:- We have certain conventions in this House. Even if it is against the procedure, please do not interrupt the Leader of the Opposition.

పురుషోత్తమరావుగారూ మీరు సీనియరు మెంబరు మీరు అట్లాగ చేపకూడదు.

శ్రీ ఆర్. వెంగారెడ్డి (నగరి):- నా సమాధానములో చెప్పాను. ఈ ప్రాజెక్టులు ప్రాథమిక దర్యాప్తులో ఉన్నాయని, యింకా పూర్తి కాలేదని, సమగ్రమైన దర్యాప్తు పూర్తి చేసి .....

మిస్టర్ స్పీకర్:– సుమారు ఎన్ని రోజులలో పూర్తి చేస్తారు? ఆరు నెలలా? ఒక సంవత్సరమా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– యిబ్బందులు తెలుసు. వీలైనంత త్వరలో దీనిని పూర్తి చేస్తాము.

శ్రీ యస్.టి. రామారావు:– దర్యాప్తు పూర్తి చేయడం జరిగిందని నాకు అవగాహన ఉంది. శంకుస్థాపన చేశాము. సామాన్య ప్రజానీకానికి నీరు అందించలేకపోవడం అనేది చాలా దురదృష్టకరమైన విషయం. ప్రభుత్వము మీ యివ్వవలసిన అవసరం ఉంది. నీరు లేని చోట వారు గొంతుకలు దాహము తీర్చాలని – నిర్ణయము ఉంది.....

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– ప్రతిపక్షనాయకులు ఫౌండేషను నోట్‌ను వేశారన్నది చాలా సత్యదూరము. ఇన్వెస్టిగేషను యింకా పూర్తి కాలేదు. పునాది రాయివేసినారు. ఒక పునాది రాయికి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

(శ్రీ యస్. వందగ్రబాబునాయుడు, శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు మాట్లాడడానికి ప్రయత్నించారు)

Mr. Speaker:- Do not bring in district politics here, Mr. Naidu. దయచేసి కూర్చోండి. రామారావుగారిని అడగనివ్వండి. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ మధ్యలో ఇంటరప్షను వస్తూంది.....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– యిది ఏసెంబ్లీ అనుకున్నారా? వ్యవహారం అనుకున్నారా? బయట మాసుకుందాం రండి.

మిస్టర్ స్పీకర్:– యిది క్వశ్చన్ అవర్ ..... there should be no interruptions.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల):– వారు ప్రశ్న అడుగుతున్నారు. మంత్రి గారు సమాధానం చెబుతున్నారు. వారిని సమాధానం చెప్పనివ్వండి. మధ్యలో ముద్దుకృష్ణమ నాయుడుగారు ఎందుకు లేస్తారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– యిది రాయలసీమ ఇస్యూ.....

శ్రీ యస్.టి. రామారావు:– అధ్యక్షా, వారికి తెలియకుంటే – I am very sorry.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– ప్రతిపక్ష గౌరవ సభ్యులకు ఎంత అవసరమో మాకు కూడా అంత అవసరమే–సమగ్రమైన ఇన్వెస్టిగేషను చేసి సెంట్రల్ వాటరు కమీషనుకు పంపిస్తాము.

మిస్టర్ స్పీకర్:– ఫౌండేషను స్టోను వేశారా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– వేశారు.

మిస్టర్ స్పీకర్:– దీనికి ప్రయారిటీ యిచ్చి చేస్తున్నారా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– ఇన్వెస్టిగేషను జరుగుతున్నది.

Sri N.T. Rama Rao:- I am very sorry, investigation report is there. దీనికి యదార్థమైన సమాధానం చెప్పమనండి.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– నేను బాధ్యతతో చెబుతున్నాను. ఇన్వెస్టిగేషను యింకా పూర్తి కాలేదు. ఫౌండేషను స్టోను వేయడం జరిగింది. ఇన్వెస్టిగేషను తొందరగా పూర్తి చేయడానికి ఆదేశాలు యివ్వడం జరుగుతుంది.

శ్రీ యన్.టి. రామారావు:– బచావత్ ఎవార్డు ప్రకారం excess of water going waste, we can utilise till 2000 AD. దాని ప్రకారంగా మనకున్న హక్కును వినియోగించుకోవాలని నిర్ణయం చేశారు అప్పుడు.

మిస్టర్ స్పీకర్:– ఇన్వెస్టిగేషను ఫైనల్ స్టేజ్‌లో ఉంది. తొందరగా చేస్తారు.

శ్రీ యన్.టి. రామారావు:– దయచేసి వదలి వేయండి.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– నేను జవాబు చెబుతున్నాను .... I am not misleading the House. I am a responsible man.

Mr. Speaker:- Ministers have no privilege. Whenever any provocative question comes, let them be receptive; otherwise it is very difficult. Even Minister also, I will draw your attention, then only, please rise.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– గాలేరు నగరి సుజల స్రవంతి కాలువ ఇన్వెస్టిగేషన్ అయిపోయినట్లు రిపోర్టు పేపరులో క్షుణ్ణంగా రావడం జరిగింది. జనవరిలో ఇన్వెస్టిగేషన్ పూర్తి అయింది. రిపోర్టు వచ్చిన తరువాత కూడా, ప్రభుత్వము తన దగ్గర లేదని అంటే సిగ్గుచేటని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

Mr. Speaker:- I am sorry. You don't use that language. No, Mr. Naidu. రామారావుగారు దాని ఇన్వెస్టిగేషన్ రెడీ అయిందని చెప్పారు. క్వశ్చన్ అడగండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు – ఈ ప్రాజెక్టు విషయంలో 2 గంటలు చర్చ జరగాలి. ప్రయారిటీ బేసిస్‌లో – ఇది మామూలు విషయం కాదు. ఇది రాయలసీమకు చెందిన 10 లక్షల ఎకరాల సాగుకు నీటిపారుదల గల ప్రాజెక్టు కనుక రెండు గంటలు

చర్చించవలసిన అవసరముంది. దీనికి గౌరవ ముఖ్యమంత్రిగారు సమాధానము చెప్పాలి. రు. 2 వేల కోట్లకు సంబంధించిన ఇస్యూ. ప్రతిదానికి మంత్రులు చెప్పడం ఏమిటి? ...

(ఇంటరప్షన్)

ఇది గవర్నమెంటు యొక్క మేజర్ పాలసీకి సంబంధించింది. నాలుగు జిల్లాలకు సంబంధించిన ఇస్యూ.

Sri D.K. Samarasimha Reddy:- Is it a question or going on speaking Sir?

Mr. Speaker:- Both of you are directly conversing; there is nothing.

Sri D.K. Samarasimha Reddy:- Let him not go on making speeches.

Mr. Speaker:- Whoever Member will not comply, it will not go to record.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నీవా–హంద్రీ, మరియు గాలేరు–నగరి కెనాల్స్ చాలా ముఖ్యమైనవి. ముఖ్యంగా రాయలసీమవాసులకు ఎక్కడయితే మెట్ట ప్రాంతాలున్నాయో, ఆ ప్రాంతములోని ప్రజలకు చాలా ఉపయోగకరమైనటువంటి ప్రాజెక్టులు అవి. నీరు త్రాగడానికి ముఖ్యంగా టవున్స్‌లో ఇది చాలా ఉపయోగపడుతుంది. గాలేరు నగరి కెనాల్‌ను గురించి మంత్రిగారు జవాబు చెప్పారు. ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషన్ ఎప్పుడో పూర్తి అయింది. దాన్ని బేస్ చేసుకొని ఉద్దిమడుగు, అదేవిధంగా కడకంబాక దగ్గరు ఇంతకుముందు ప్రభుత్వము ఫౌండేషన్‌స్టోన్ వేయడం జరిగింది. ఈ సంవత్సరం రు. 2 1/2 కోట్లు కేటాయించారు. ఆ రెండు కోట్లు ఖర్చు పెట్టలేదు. ఈ బడ్జెట్‌లో ఎంత కేటాయించారు? ఎంత తొందరలో దీన్ని కంప్లీట్ చేస్తారు? రెండవది, నీవా–హంద్రీ ఇన్వెస్టిగేషన్ .....

మిస్టర్ స్పీకర్:- అపోజిషన్ లీడర్ వారు చాలా విపులంగా చెప్పారు. ఫయినల్ స్టేజీలో వుందని అన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రిజర్వాయర్‌పై ఫౌండేషన్ స్టోన్ వేశారు. గత ప్రభుత్వము 2 కోట్ల రూపాయలు కేటాయించింది. ఆ డబ్బు ఖర్చు పెట్టలేదు. ఈ బడ్జెట్‌లో ఎంత కేటాయిస్తున్నారు? ఎంత ఖర్చు చేస్తున్నారు? నీవా – హంద్రీ దానిపైన ఫీజీబిలిటీ రిపోర్టు వచ్చింది. ఎప్పుడు ప్రారంభిస్తారు?

మిస్టర్ స్పీకర్:- బడ్జెట్ ఏమైనా హంద్రీ రివర్ గురించి ఎలొకేషన్ చేశారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఫీజిబిలిటీ రిపోర్టు వచ్చింది. Feasibility Report is different from Investigation Report. సమగ్రమైన ఇన్వెస్టిగేషన్ రిపోర్టు మాకు అందలేదు. నీవా–హంద్రీ గాని, గాలేరు–నగరి కాని వాటి ఇన్వెస్టిగేషన్ అయిన తరువాత, ప్రభుత్వము ఎంత కేటాయించాలో ఆలోచించి డబ్బు కేటాయిస్తుంది.

డాక్టర్ జి. కుతూహలమ్మ (నేపంజెరి) :- గత ప్రభుత్వ నోటి పథకాలలో నీవా-హంద్రీ గాలేరు-నగరి సుజలస్రవంతి ప్రాజెక్టులు వున్నాయి. ప్రస్తుత ప్రభుత్వము అసలు వాటి ఇన్వెస్టిగేషన్ కాలేదని అన్నారు. మరల గాలేరు-నగరి సుజల స్రవంతికి శంకు స్థాపన జరిగిపోయిందని అన్నారు. ఇన్వెస్టిగేషన్ లేకుండా ఏవిధంగా దానిమీద - ఎంత ఖర్చు పెట్టాలి? రాయలసీమకు చెందినటువంటి ప్రాజెక్టు అది. ప్రాథమిక చర్యలు తీసుకోకుండా ఏవిధంగా శంకుస్థాపన చేశారు? ఎప్పుడు చేశారు? కరువునీమకు కల్పతరువు ఆ నీవా-హంద్రీ. యింకో పథకాన్ని గత ప్రభుత్వము ప్రవేశపెట్టింది. అది ఏ స్టేజిలో వుంది? ఈ రెండు పథకాల ఎల- లబ్ధిపొందే జిల్లాలు, మండలాలు తెలియజేస్తారా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి.- గౌరవ సభ్యురాలు అడిగారు. ఇన్వెస్టిగేషన్ పూర్తికాకుండానే వెంటనే ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగింది. ఒక్కొక్క ఫౌండేషన్‌కు రు. 4-5 లక్షల వరకు ఖర్చు అయింది ...

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఫౌండేషన్ స్టోన్ గురించి చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- ఇన్వెస్టిగేషన్ కాకుండా ఫౌండేషన్ స్టోన్ ఎట్లా వేశారని అడిగారు? అది పద్ధతి కాదు కానీ వేశారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 2000 సంవత్సరం నాటికి కంప్లీట్ కావలసి వుంది. నీవా-హంద్రీకి ఫౌండేషన్ స్టోన్ వేయలేదు. మీ కమిట్‌మెంట్ ఎంత ఇప్పుడు ఎప్పుండి? రాయలసీమవాసులు కాని సమాధానము చెప్పడం లేదు.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- ఏమిటది చేయి మూపుతున్నారు. ఏమిటి? చేయి వుందని చేతులు చూపిస్తున్నారా? ఏమి? తమాషా అనుకొంటున్నారా? ఇది అసెంబ్లీ. What is that? Is he threatening me?

Mr. Speaker:- Mr. Chandrababu Naidu, I will seek the advice of you all. These two Hon'ble Members and the Minister are from the same district. It is better you avoid confrontation; please co-operate and ask with patience. శాంతంతో అడగండి. సహృద్భావంతో సమాధానాన్ని అడగండి.

శ్రీ పి. పెంచలయ్య (నూళ్లూరుపేట):- గాలేరు-నగరి ఇన్వెస్టిగేషన్ జరిగిందిని అన్నారు. ఎప్పుడు కంప్లీట్ అవుతుంది?

(ఇంటరప్షన్స్)

ఈ ప్రభుత్వానికి దాన్ని చేపట్టడానికి చిత్తశుద్ధి వుందా? ఎస్యూరెన్స్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది. వారు సందేహపడ వలసిన అవసరం లేదు. ఎంత త్వరలో వీల్లైతే అంత త్వరలో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

డా. ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):– ఈ సంవత్సరం ఎట్లా వుందంటే ఇండ్లు అలకగానే పెండ్లి అయిందా అన్నట్లుంది. మొత్తం సారాంశాన్ని ఒకే మాటలో చెప్పారు.

Mr. Speaker:– You are capable enough to put a question straight. Be confined to your business. No jokes when there is no humourous atmosphere.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– గాలేరు–నగరి ప్రాజెక్టు విషయంలో ఇంతకు ముందు శ్రీశైలం కుడి కాలువను పొడిగించాలని దాదాపు 13 మంది కాంగ్రెసు శాసన సభ్యులు నిరాహార దీక్ష చేశారు. సేమ్ ప్రాజెక్టుకే ఇప్పుడు గాలేరు–నగరి అని అంటారు. అందువల్ల స్పెసిఫిక్‌గా అడిగేది ఏమిటంటే, గాలేరు–నగరిలో బనకచర్ల క్రాస్ రెగ్యులేటరు నుండి మైలవరం రిజర్వాయర్ వరకు ఎక్కడ పొరపాటున కెనాల్ తవ్వడంవల్ల, అక్కడ 15 వేల ఎకరాల ఆయకట్టు – శ్రీశైలం కుడి కాలువ పొడిగించకపోతే కాకుండా రు. 70 కోట్లు ఎక్కువ అవుతుంది. కాబట్టి, శ్రీశైలం కుడికాలువ నుండి నగరి వరకు ఈ కాలువను పొడిగిస్తారా? యింకొక విషయం, ఇందులో భాగంగా, గండికోట రిజర్వాయర్‌కు ఇన్వెస్టిగేషన్ చేయిస్తారా? పూర్తి ఇన్వెస్టిగేషన్ 6 మాసాలలో పూర్తి చేయిస్తామని హామీ ఇస్తారా? నీవా–హండ్రీ క్రింద యింకో ప్రాజెక్టు వుంది.

మిస్టర్ స్పీకర్:– తరువాత అడగండి Multiple supplementaries are not necessary. It is better to confine with one supplementary.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– గౌరవ సభ్యులు అడిగిన ఎస్.ఆర్.బి.సి. వెడెసింగ్‌కు కూడా ఈ ప్రభుత్వము ఇన్వెస్టిగేషన్‌కు ఆదేశము ఇస్తుంది. రెండవది, వారు గండికోట అడిగారు.

మిస్టర్ స్పీకర్:– గండిపేట అంటే .....

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– వారు [illegible] ఇన్వెస్టిగేషనే చేయడానికి ఆదేశం ఇస్తున్నాము

మిస్టర్ స్పీకర్:– పీరియడ్ చెబుతారా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– ఆరు మాసాలలో పూర్తి చేయించమని చెప్పండి అధ్యక్షా. వుందిగి రివర్ ఆ స్వంతి కూడ వెంటనే పూర్తి చేయిస్తారా? 242 జి.ఓ.ఎం.ఎస్. లో దానికి రు. 33 కోట్లు కేటాయించారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి మైలవరం —— డబ్బు కేటాయించారు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్న కేంద్ర జల సంఘం ఈ ప్రాజెక్టుకి అనుమతి ఇచ్చిందా? అని అడిగితే మంత్రిగారు సమాధానంలో ఈ ప్రాజెక్టులు దర్యాప్తులో ఉన్నందున ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు అంటే కేంద్ర జల సంఘం దీనికి పర్మిషన్ ఇచ్చిందా ఇవ్వలేదా అనేది చెప్పాలి. అదే విధంగా వాళ్లు ప్రాథమిక దర్యాప్తు చేసినప్పుడు అసలు దీనికి ఎంత ఖర్చు అవుతుంది అనే విషయం ప్రభుత్వం దగ్గర ఉండే ఉండాలి. ప్రాథమిక దర్యాప్తులో ఎంత ఖర్చు అని ఉంది. ఈ సంవత్సరం ఎంత కేటాయిస్తున్నారు?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– నేను ముందే చెప్పాను. అది ఇన్‌వెస్టిగేషన్‌లో ఉంది. సెంట్రల్ వాటర్ కమిషన్‌కి పంపే ప్రశ్న ఉత్పన్నం కాదు. రెండవదానికి అది ఇన్‌వెస్టిగేషన్‌లో ఉంది కాబట్టి ఎంత డబ్బు దానికి కేటాయించడం అనేది కూడ ఉత్పన్నం కాదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– అధ్యక్షా, ఈ ప్రశ్నయొక్క తీవ్రత ఎంత ఉందో అర్థము అవుతోంది. ఎందుకంటే రాయలసీమకే నీళ్లు రావడం లేదు అని దానికి అవసరమైనటువంటి అన్ని ఏర్పాట్లు గత ప్రభుత్వం చేసింది అని ఈ పద్ధతిలో చర్యలు జరుగుతున్నాయి. కాబట్టి ఒక విజ్ఞప్తి ఏమిటంటే తమరు అనుమతించి దీనికి ఏదో ఒక సమయాన్ని కేటాయించి సభ్యులందరు మాట్లాడే దానికి అవకాశము కల్పిస్తే రెండువైపుల వారికి, బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:– మిమ్మల్నందర్ని కన్‌సల్ట్ చేసి ఒక టైము నేను ఫిక్స్ చేస్తాను.

నాగార్జునసాగర్ కుడి కాలువకు గండ్లు

124–

*932–సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్), డి. రాజగోపాల్ (ఆచంట), బి. వెంకటేశ్వరరావు, కే. రాములు (ఇబ్రహింపట్నం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1989 డిసెంబరులో నాగార్జునసాగర్ కుడి కాలువకు గండ్లుపడిన విషయం వాస్తవమేనా; అయినచో, అందుకుగల కారణము లేవి;

(ఆ) ఇకముందు అట్టి గండ్లు పడుటను నివారించుటకు తీసికొన్న చర్య లేవి?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– (అ) అవునండీ. నాగార్జునసాగర్ కుడిప్రధాన కాలువ అండర్ టన్నెల్ వద్ద 119/4 మైలురాయి దగ్గర కుడిగట్టుకు 23–12–1989న

గండిపడింది. అండర్ టన్నెల్ దన్నుగోడలు, కుడిగట్టు క్రిందవున్న స్లాబు దెబ్బతినడం వల్ల అండర్ టన్నల్ స్లాబ్‌పై వున్న కుడిగట్టుకు గండి పడింది.

(ఆ) కాలువలు మూసివేసిన కాలంలో అన్ని నిర్మాణాలను ప్రధానకాలువను ఎప్పటికప్పుడు తనిఖీచేయడం జరుగుతున్నది. అత్యవసరంగా అవసరమైన మరమ్మతు లన్నింటినీ చేయించడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అన్ని చేస్తూనే ఉండగా అసలు గండి ఎందుకు పడింది? లోపము ఎక్కడంటే సంవత్సరానికి 20 రూపాయలు ఎకరానికి మెంటెనెన్సుకి ఇస్తున్నారు. అది జీతాలకే సరిపోతుంది. మీరు ఇచ్చిన అప్పు దారి భత్యానికే సరిపోయింది. ఇక తతిమాది ఏమి అయింది. అన్నట్టు ఉంది కథ. అట్లాంటి కష్టములేకుండా దీనిని పూడ్చడానికి అవకాశం ఉంది. కుడి కాలువే కాదు. ఎడమకాలువకి కూడ గండి పడే అవకాశం ఉంది. కాబట్టి దానిని ఏమైనా ఎక్కువ చేస్తారా? చేసి అది ఎండాకాలం లో తెగకుండా చూస్తారా?

మిస్టర్ స్పీకర్:– ఎండాకాలంలోనా, వర్షాకాలంలోనా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎండాకాలంలో జాగ్రత్తగా చూసి చేసినట్లయితే గండి పడదు. ఆ ఇంజనీర్లపైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– మొదటినుంచి ఎకరానికి 20 రూపాయలే మెంటెనెన్సు ఇవ్వడం జరుగుతూ ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– నైజాము కాలం నుంచి అట్లాగే ఇస్తున్నారు.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 30 రూపాయలు చెయ్యాలి అనేటటువంటి ఆలోచన కూడ ఉంది. త్వరగా దానికి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం కూడ జరుగుతుంది. ఏమైనా గండిపడకుండా దీనికి ఒక కమిటీ కూడ ఎప్పాయింటు చేయడం జరిగింది. కమిటీ పరిశీలన చేసి ఎట్లా దీనిని నివారణ చేయాలో అది కూడ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎడమ కాలువ క్రింద అట్లాగే ఉంది.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– ఎడమ కాలువ గురించి మళ్లీ అడగండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– దురదృష్టము సమయము కూడ మించిపోయింది. ఈ ప్రశ్న ఇప్పుడు వచ్చింది. 240 వ మైలు దగ్గర గండి పడినది. అప్పుడు దాని ఫలితంగా ఒక 5.6 బ్లాకులు నీరు రాకుండా గండి చేయవలసి వచ్చింది. అప్పుడు రైతులు ఆందోళన చెంది ఎప్పుడు ఇస్తారు అని అడిగితే తాత్కాలిక పనులు చేసి ఇస్తాము అన్నారు. ఇచ్చారో లేదో చెప్పాలి. నేను ఇప్పుడు తమ ద్వారా విజ్ఞప్తి చేయదలచుకున్నది ఏమిటంటే గత ప్రభుత్వం హయాములో 50 అడుగులు వెడల్పున 15 అడుగుల లోతులో కోసుకుపోయింది అండర్ టెనెల్ దగ్గర. అసలు నిర్మాణంలో జరిగిన అవకతవకలు ఉన్నాయి. దానికి బాధ్యులు అయిన వారి మీద చర్యలు తీసుకోవడం కోసం ఆలోచిస్తున్నారా? ఒకటి. రెండవది,

రాఘవరెడ్డిగారు చెప్పారు. న్నెజాము కాలంలో 15 రూపాయలు ఇస్తే సిబ్బంది జీతం 14 రూపాయలు పోతే ఇక అర్థరూపాయ మిగిలింది. అప్పుడు మేము తెలుగుదేశం ప్రభుత్వానికి లెటరు వ్రాశాము. 20 రూపాయలు చేశారు. 19 న్నర జీతాలకు పోతే మరల అర్థ రూపాయ మిగులుతున్నది. కాబట్టి దయచేసి దీనిని జీతభత్యాలతో ముడిపెట్టకుండా ఎకరానికి కనీసం 15 రూపాయలకు తగ్గకుండా జీతభత్యాలతో నిమిత్తం లేకుండా – నేను నిర్దుష్టముగా అడుగుతున్నాను. మంత్రిగారు ఆలోచించండి. దానికి మరమ్మత్తుల పేరుతో కేటాయిస్తారా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– అధ్యక్షా, ఈ గండి పడిన దానికి తాత్కాలికంగానే అప్పటికప్పుడు ఏమాత్రం రైతులకు ఇబ్బంది లేకుండా ఒక లక్ష 68 వేల రూపాయలు డామేజస్‌కు ఖర్చు పెట్టడం జరిగింది. మళ్లీ అది కాకుండా రు. 9.92 లక్షలు పెర్మనెంటుగా ఆ గండిని పూడ్చడానికి శాన్‌క్షన్ చేసి పని కూడ పూర్తి చేయిస్తున్నాము. దానిని 20 రూపాయల నుంచి 30 రూపాయల వరకు పెంచడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:– బ్రేక్‌ఫర్‌కేట్ చేయమంటున్నారు.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– పరిశీలనే చేస్తాము. ప్రభుత్వ ఆలోచనలో ఉంది. పరిశీలన చేస్తాము.

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణఖేడ్):– ఈ గండి పూడ్చడానికి ఎప్పటిలోగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది?

మిస్టర్ స్పీకర్:– ఏమైనా బ్రేము లిమిట్?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– త్వరలో ప్రభుత్వం పూర్తి చేస్తుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– త్వరలో అంటే ఎప్పుడు?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– 24–6–1990 లోపల పూర్తి చేస్తాము.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు రుణాల మంజూరీలో వివక్షత మాపుట

125–

1128–సర్వశ్రీ యం. నర్సయ్య (మెడారం), టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):– సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1989–90 సంవత్సరములో రాష్ట్రములో ముఖ్యంగా గుంటూరుజిల్లాలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు రుణాలు మంజూరు చేసే విషయములో పెక్కు అవ్యాయాలకు మరియు వివక్షతకు పాల్పడిన విషయము వాస్తవమేనా;

(ఆ) సదరు విషయముపై విచారణ జరపడానికి ప్రభుత్వము యోచించిందా?

సహకారశాఖమంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):– (అ) గుంటూరు జిల్లాలో పెదరావూరు గ్రామంలో వ్యవసాయేతర రంగంలో ఒక రైతు మిల్లుకు రుణాన్ని యివ్వడం లోను మరియు సిరిపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఒక ట్రాక్టరుకు రుణాన్ని యివ్వటంలోను వివక్షత చూపినట్లు నివేదించటం జరిగింది.

(ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు మేనేజింగు డైరక్టరు గుంటూరులోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు జనరలు మేనేజరుకు తగిన ఆదేశాలు జారీచేసారు. ఆయన దానిని సరిదిద్దారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, రాజకీయాలకు అతీతంగా పని చేస్తున్న సహకార సంస్థలు పక్షపాత ధోరణితో గత ప్రభుత్వకాలంలోపల తెలుగుదేశం పార్టీకి చెందిన రైతులకే రుణాలు మంజూరు చేయడం విచారకరం. దీని గురించి రైతులు ఎంతో 9 ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. మరి మంత్రిగారు కూడా ఇది వాస్తవమని వారి ద్రుష్టికి వచ్చిందని తెలియజేసారు. దీనికి సంబంధించిన అధికారులపై ఖచ్చితమైన చర్య ఏమైనా తీసుకుంటారా అని నేను తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– గౌరవ శాసనసభ్యులు చెప్పినదానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. మరి స్పెసిఫిక్‌గా ఎక్కడయినా ఎలిగేషన్ వచ్చిన చోట్ల వెంటనే ఏక్షన్ తీసుకొని సరిదిద్దడం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:– ఆఫీసర్స్‌పైన చర్య తీసుకుంటారా అని అడిగారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– ఆఫీసర్స్ పైన చర్య తీసుకోడానికి సందేహించడం లేదు కాని అవి ప్రూవ్ అవడం చాలా కష్టముగా ఉన్నది. ఎందుకంటే నానఫీషియల్ ఉన్న దాని వల్ల వారి అధిపత్యం క్రింద జరిగే సందర్భాలలో మేము ఎంత సేపు ఉన్నా కొంతవరకు సలహాలు ఇవ్వడమే సరిపోతుంది తప్ప డైరక్ట్‌గా ఏక్షన్ తీసుకోడానికి వీలులేకుండా ఉన్నది. ఏమైనా ఉంటే సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తాము. స్పెసిఫిక్ ఎలగేషన్ ఏమైనా ఉంటే సభ్యులు తెలియజేయాలని కోరుతున్నాను.

యువజన సంఘాలకు భవనముల నిర్మాణము

126–

*564–సర్వశ్రీ ఎం. దామోదర్‌రెడ్డి (కమలాపూర్), ఎస్. వేణుగోపాలచారి (నిర్మల్):– యువజనకలాపాలు, క్రీడల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని యువజన సంఘాలన్నింటికీ పక్కా భవనాలను నిర్మించుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, వాటి నిర్మాణమును చేపట్టుటకు షరతులేవి;

(ఇ) వెనుకబడిన జిల్లాలకు ఏదైనా ప్రాధాన్యత నిస్తారా?

యువజన వ్యవహారాలు, క్రీడలశాఖ మంత్రి (శ్రీ వి. హనుమంతరావు):- (అ) 'గ్రామీణ ప్రాంతాలలోయూత్ క్లబ్ భవనాల నిర్మాణం' పథకం క్రింద రిజిష్టరు అయిన యూత్ క్లబ్బుల కార్యకలాపాల నిర్వహణకుగాను స్వంత భవనాలు నిర్మించుకోవటానికి రూ. 5,000/- ల నుండి 10,000/-ల వరకు సబ్సిడీని ఇవ్వడమవుతుంది.

(ఆ) ఆర్థిక సహాయం పొందటానికి ఈ క్రింది షరతులను పాటించవలసి వుంటుంది.

(i) యువజన సంఘం/యూత్‌క్లబ్ రిజిష్టరు అయివుండాలి.

(ii) సంఘం పేరున స్థలం కలిగివుండాలి.

(iii) యూత్‌క్లబ్ ప్లాన్లను, అంచనాలను తయారుచేసి సమర్పించాలి.

(iv) నగదు లేదా శ్రమధానంతో కలుపుకొని వస్తురూపేణాగాని మొత్తం అంచనా వ్యయంలో కనీసం 50 శాతాన్ని వారు భరించాలి. షెడ్యూల్డు కులాలవారి విషయంలో స్వచ్ఛంద విరాళాన్ని 10 శాతానికి పరిమితించడమయింది.

(v) యువజన సర్వీసుల శాఖ సాధారణంగా ఇచ్చే సబ్సిడి రూ. 5,000 ల నుండి రూ. 10,000 ల వరకు ఉంటుంది.

(ఇ) కేవలం వెనకబడిన జిల్లాలు అనే కాకుండా సహాయం పొందడానికి అన్ని జిల్లాలు సమానముగా అర్హమైనవే.

శ్రీ ఎమ్. దామోదరరెడ్డి:- మంత్రిగారు యూత్ క్లబ్స్ రిజర్వ్ చేయాలి అంటున్నారు. రిజర్వ్ కాదు రిజిస్టర్డ్ యూత్ క్లబ్స్. మంత్రిగారు రిజర్వ్‌డ్ యూత్ క్లబ్స్ అంటున్నారు. రిజిస్టర్డ్ యూత్ క్లబ్స్ ఉన్నాయి. జిల్లాలో ఇప్పటివరకు కనీసం సంవత్సరానికి రెండుమూడు యూత్ క్లబ్స్‌కు కూడా సాంక్షన్ ఇవ్వడము లేదు. మీరు 5 వేలు, 10 వేలు అంటే అవి పక్కా భవన నిర్మాణానికి సరిపోవు. ఈ మొత్తాన్ని పెంచే అస్కారం ఉందా? రెండవది, నెహ్రూ యువక కేంద్రాల ద్వారా యూత్ క్లబ్స్‌కు మంజూరు ఇస్తున్నారు. వీటి ద్వారా పార్టీపరమైన వివక్షత వారు చూపిస్తున్నారు అని మా అభియోగం. ప్రభుత్వం దీనిపై తీసుకునే చర్యలు ఏమిటి? మూడవది, యూత్ క్లబ్స్ మీగతా స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏమైనా నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వానికి ఏమైనా అభ్యంతరం ఉందా? లేకపోతే దానికి ఆదేశాలు జారీ చేస్తున్నారా? నాల్గవది, యూత్ క్లబ్స్‌కి స్పోర్ట్స్ మెటీరియల్ కాని తరువాత ఎక్సర్సైజ్‌కి సంబంధించిన ఇన్‌స్ట్రుమెంట్స్‌కి సంబంధించి నిధులు సమకూరుస్తారా?

శ్రీ వి. హనుమంతరావు:- యూత్ క్లబ్ రిజిస్టర్ చేసి ఉండాలని అన్నాను. దాని తరువాత యూత్ క్లబ్ యువక కేంద్రాలద్వారా వేయడంలో కొంత వివక్షణ ఉందని వారు చెప్పడం జరిగింది. కాని అలాంటిది ఏమీలేదు. అలాంటి వాటికి ఎవరు వచ్చినా పొలిటికల్ పార్టీలతో సంబంధంలేకుండా ఏక్టివిటీస్ తీసుకొనే యూత్‌కి సహాయం చేయాలనే ఆలోచన ఉంది. యూత్‌క్లబ్స్‌భవనాలు నిర్మించుకోడానికి రు.50 వేలనుంచి రు. 10 వేలు సరిపోదనే మాట వాస్తవం. దానిగురించి పరిశీలన చేస్తాము. నాల్గవది స్పోర్ట్స్ మెటీరియల్ యూత్ క్లబ్స్‌కి ఇవ్వాలనే ఆలోచన ఉంది. గ్రామాలకు సరిపోయేటటువంటి ఫుట్‌బాల్, నెట్స్ -

ఇలాంటి పరికరాలు కేరమ్స్‌లాంటివి ఇవ్వడానికి యూత్ సర్వీసెస్‌లో మేము ముందుకు వస్తాము.

శ్రీ ఎమ్. దామోదర్‌రెడ్డి:– నెహ్రూ యువక కేంద్రాలకు నిధులు కేటాయిస్తే గత ప్రభుత్వం ఆ నిధులను వేరే వాటికి మళ్ళించిన మాట వాస్తవమా? నల్లగొండ జిల్లాలో నెహ్రూ యువక కేంద్రమునకు బిల్డింగ్ కొరకు నిధులు మంజూరు చేయడం జరిగింది. కాని ఆ నిధులు వేరే వాటికి మళ్ళించిన మాట వాస్తవమా, కాదా? దానికి కారణాలు ఏమిటి?

శ్రీ వి. హనుమంతరావు:– ఇది సెపరేట్ క్వశ్చన్ అయినప్పటికి కొన్ని జిల్లాలలో ఇలాంటివి జరిగాయి. అది వాస్తవం. ఏలూరులో కూడా జరిగింది. దానిని స్పోర్ట్స్ పర్పస్ గురించి యూజ్ చేశారు. అక్కడ స్పోర్ట్స్ బిల్డింగ్ కట్టడానికి అవసరమనుకుంటే దానికి నిధులు ఉపయోగించారు, నిజము. అదే విధంగా కొన్ని జిల్లాలలో జరిగింది. ఈ నెహ్రూ యువక కేంద్రము అటానమస్ బాడీ. గత ప్రభుత్వములో మిగతా వాటికి ఉపయోగించడం జరిగింది. అది వాస్తవం.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం):– యువజన సంఘాలు అనేవి రాజకీయాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలు కలిసి యువజన సంఘాలు ఏర్పాటు చేసుకొని, రిజిష్టర్ చేసుకొని గ్రామాల అభివృద్ధికి మంచి దృక్పథముతో ఏర్పాటు అవుతున్నాయి. అలాంటి విప్లవాత్మకమైన మంచి దృక్పథముతో ఏర్పాటు అయినటువంటి యువజన సంఘాలకు మీరు రు. 5 వేలు రు. 10 వేలు ఇచ్చినా భవనాలు కట్టించుకోలేక పోతున్నారని ప్రభుత్వం తరఫున మంత్రిగారు స్పష్టం చేశారు. కాబట్టి ఇట్లాంటి మంచి కార్యక్రమాలకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో నిధులు కేటాయించారా? బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా భవనాలు కట్టిస్తాము అంటే నమ్మశక్యం కాకుండా ఉంది. మీరు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోతే స్పెసిఫిక్‌గా యువజన సంఘాలకు భవనాల గురించి ఎంత కేటాయించబోతున్నారో స్పష్టముగా తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. హనుమంతరావు:– ఎర్రన్నాయుడుగారు మంచి క్వశ్చన్ వేశారు. ఈ సంవత్సరం కేటాయించినది రు. 2.62 లక్షలు. న్యాయంగా అందరూ మాట్లాడతారు, యూత్, స్పోర్ట్స్ అనగానే అందరు యెంతూజియాజమ్ చూపిస్తున్నారు కాని బడ్జెట్ వచ్చే సరికి మాత్రం ఇదీ పరిస్థితి.

డా. ఎన్. వేణుగోపాలాచారి:– ఇప్పుడు కొన్ని గ్రామ ప్రాంతాలలో స్వచ్ఛంద కార్యక్రమాలు వివిధ సంస్థల ద్వారా జరుగుతున్నాయి. స్వచ్ఛంద కార్యక్రమాలు ఈ యువజన సంఘాల ద్వారా జరపడానికి ఏమైనా అభ్యంతరం ఉందా? ఎక్కడయితే యువజన సంఘాలు 50 శాతం వాలంటరీ కాంట్రిబ్యూషన్ ఇస్తే అక్కడ రు. 5 వేలు రు. 10 వేలు అంటే గ్రామాలలో కూడా లాండ్ వాల్యూ పెరిగిపోయింది. వారు రిజిస్టర్ చేసుకోవాలి. మంత్రిగారు చెప్పిన నిబంధనలు – రు. 5 వేల నుంచి రు. 10 వేలు కాకుండా దానిని పెంచి వాలంటరీ ఏజన్సీస్ 50 శాతం ఇస్తే 50 శాతం ప్రభుత్వం ఇచ్చే పథకం గురించి ఆలోచన ఏమైనా ఉందా?

శ్రీ వి. హనుమంతరావు:– దాని గురించి తప్పనిసరిగా పరిశీలన చేస్తాము. అది వాస్తవం – వారు కట్టుకోడానికి ఇబ్బంది అవుతోంది కాబట్టి ఇది పరిశీలన చేస్తాము.

Minister for Legislative Affairs (Sri D.K. Samarasimha Reddy):- Sir, for question no. 12 the Minister for Agriculture has requested for postponement, I believe.

Mr. Speaker:- Shall I postpone it to to-morrow?

Sri D.K. Samarasimha Reddy:- Yes, sir.

(Qn.No. 127 was postponed)

జూరాల ప్రాజెక్టులో విద్యుదుత్పాదన

128–

*1014–శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో విద్యుత్‌ను ఉత్పత్తి చేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, పరిమాణమెంత?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య):– (అ) అవునండీ.

(ఆ) జూరాల ప్రాజెక్టు వద్ద ఒక్కొక్కటి 36.9 మె.వా. విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఆరు యూనిట్లను స్థాపించాలని ప్రతిపాదించడమయింది.

10. శ్రీ పి. వీరన్న (మెహబూబ్‌నగర్):– అధ్యక్షా, జూరాల ప్రాజెక్టు చాలా పురాతనమైన ప్రాజెక్టు.

మిస్టర్ స్పీకర్:– పవర్ జనరేట్ చేసేందుకు ఏమైనా స్కీమ్ ఉందా అని అడిగారు.

శ్రీ పులి వీరన్న:– జూరాల ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ ఉంది. చివరికి ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ ప్రభుత్వంవారు దానికి పెద్ద ఎత్తున కేటాయింపులు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మా జిల్లాలో విద్యుత్ ఉత్పత్తి అవసరం. ఎందుకంటే అత్యధికంగా ఇప్పుడు కరెంట్ కోత వుంటున్నది.

Q.No. 127 (*307) was postponed.

అందులోనూ మాది నెగ్లెక్టెడ్ జిల్లాగా వుండబడింది కాబట్టి అందువల్ల విద్యుత్ ఉత్పాదన చేసేందుకు ఎప్పటిలోగా పని పూర్తిచేస్తారు? డబ్బు ఎప్పుడు కేటాయిస్తారు?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ప్రారంభంలో ఇది కేవలం నీటి పారుదలకోసం ఆలోచించిన ప్రాజెక్టు. లేటర్ స్టేజ్‌లో 1985 వ సంవత్సరంలో దీనిని విద్యుత్ ఉత్పాదనకు కూడా ఉపయోగించాలనే ఆలోచన కలిగి అప్పటో్ల కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ వారికి ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్మిట్ చేయడం జరిగింది. దానికి వారు కొన్ని కొర్రీస్ వేసిన తరువాత రివైజ్ చేసి 22–7–1989 తారీఖున రు. 184.62 లక్షలు అవుతుందని కేంద్ర విద్యుత్ అథారటీ వారికి నివేదించడం జరిగింది. రెండవది ఏమిటంటే ఇది కేవలం మనం ఒక్కరమే టేకప్ చేసే ప్రాజెక్ట్ కాదు. మనం, కర్ణాటక రాష్ట్రం కలిసి ఒక అంగీకారానికి వచ్చిన తరువాత మాత్రమే ఈ ప్రాజెక్టును చేపట్టడానికి అవకాశం వుంటుంది. 1978 లో ఒక పర్యాయం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాట్లాడుకొన్నారు కాని దరిమిలా వారు కొన్ని సందర్భాలలో వివరణలు కోరడం, మనం ఆ వివరణలు అన్నీ తయారుచేసి పంపించే స్థితిలో వున్నాం. సాధ్యమైనంత త్వరలో కర్ణాటక రాష్ట్రానికి వారు కోరిన వివరణలన్నీ ఇచ్చి, అవసరమైతే వారితో కూడా మాట్లాడి ఈ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరలో టేకప్ చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (ఆలంపూర్):– అధ్యక్షా, ఇరిగేషన్ కొరకు 1992 నాటికి ఇస్తామని చెప్పడం జరిగింది. అయితే పవర్ విషయం కూడా వారు నిర్దిష్టంగా చెప్పాలి. ఎప్పటివరకు కరెంటు ఉత్పత్తి చేయగలుగుతారు, ఎంత ఉత్పత్తి చేయగలుగుతారు, ఏ సంవత్సరానికి ఇవ్వగలుగుతారు అనేది చెప్పాలి. ఇక ఎస్టిమేటెడ్ కాస్ట్ ఎంత? కర్ణాటక రాష్ట్రానికి, మనకు మధ్య ఒక ఎగ్రిమెంట్ ఉంది. కర్ణాటక రాష్ట్రానికి ఏ దామాషాలో ఇస్తున్నాం? మనకు ఎంత దామాషాలో వస్తుంది? బడ్జెట్ ఎవ్వువల్ ఎంత ఉంది. అసలు వాళ్ల షేర్ ఎంత? వారికి ఇవ్వవలసిన కరెంటు ఎంత?

శ్రీ కె. రోశయ్య:– నేను మొదట్లోనే మనవిచేశాను. ఇది 220 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి ఉద్దేశించిన పథకం. విద్యుచ్ఛక్తి ఉత్పత్తికోసం రు. 184 కోట్ల 62 లక్షలు అవుతుందని మనం అంచనా వేయడం జరిగింది. కాని మన రాష్ట్ర ప్రభుత్వంలోనే ఒక భాగమైన ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు రిజర్వాయరు నిర్మాణం చేస్తారు కాబట్టి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఆ రిజర్వాయరు నీటిని విద్యుచ్ఛక్తి శాఖ విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగిస్తుంది కాబట్టి ఆ కాస్ట్ ఆఫ్ ది హెడ్ వర్క్స్‌లో కూడా మీరు 72 కోట్ల రూపాయల మేరకు భరించడం ఉచితంగా వుంటుందని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌వారు చెప్పడం జరిగింది. కాని కర్ణాటక రాష్ట్రంతో ఇది ముడిపడి వున్నందున కాస్ట్ షేరింగ్ మొదలైన విషయాలలో వారితో ఒప్పందానికి రావాలి. స్థూలంగా వచ్చిన అంగీకారం ప్రకారం అక్కడ ఉత్పత్తి అయ్యే 220 మెగావాట్ల విద్యుచ్ఛక్తిలో ఫిఫ్టీ, ఫిఫ్టీ పర్సెంట్ అంటే వారు సగం, మనం సగం తీసుకొనేటట్టు, అట్లాగే ఈ పథకానికి అయ్యే ఖర్చులో చెరి సగం భరించేటట్టు చర్చలు జరుగుతున్నాయి. వారు కోరిన వివరణలో సబ్‌మర్షన్ ఎంత అవుతుందని అడిగారు. కర్ణాటక రాష్ట్రంలో 11,504 ఎకరాలు సబ్‌మర్షన్ అవుతుంది, అట్లాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 11,644 ఎకరాలు సబ్‌మర్షన్ అవుతుంది. మన రాష్ట్రంలో

సబ్‌మర్జ్ అయ్యే గ్రామాలు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. దానికి కూడా వివరణ తయారుచేసి పెట్టాము. కర్ణాటక రాష్ట్రంలో ఒక్క గ్రామం కూడా సబ్‌మర్జ్ కావడం లేదు. మన రాష్ట్రంలో మాత్రం 5 గ్రామాలు, 7 హేమ్లెట్స్ సబ్‌మర్జ్ అయ్యే అవకాశం ఉంది. ఏమైనప్పటికీ కర్ణాటక రాష్ట్రంతో ఒక ఫైనల్ ఎగ్రిమెంటుకు రావడానికి మనం త్వరపడుతున్నాం. వారు కోరిన వివరణలు ఇచ్చి ఫైనల్ ఎగ్రిమెంట్ చేసుకొని సాధ్యమైనంత త్వరలో ఈ ప్రాజెక్టు మీద పని ప్రారంభించాలనే ఆతృత రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఉంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఒక్క జూరాల ప్రాజెక్టుకు సంబంధించే కాకుండా రాష్ట్రంలో ఎన్ని హైడ్రో ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం అనుమతిచ్చింది? ఎన్ని ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయగలనని వరల్డ్ బ్యాంక్ చెప్పింది? అవన్నీ ఎప్పటిలోగా పూర్తి చేయగలుగుతారు?

శ్రీ కె. రోశయ్య:– దానికి సెపరేట్ ప్రశ్న వేయాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఇది దానికి సంబంధించిన ప్రశ్నే. మీరు సమాధానం చెప్పగలరు కూడా.

మిస్టర్ స్పీకర్:– మీరు అడిగింది జనరల్ క్వశ్చన్. డిమాండ్స్‌పై మాట్లాడేటప్పుడు అడగండి.

శ్రీ పి. రాంభూపాల్ చౌదరి:– జూరాల ప్రాజెక్టుమీద ఒక్కొక్కటి 36.9 మెగావాట్ల కెపాసిటీగల 6 యూనిట్స్ ఏర్పాటుచేయగలమని మంత్రిగారు చెప్పారు. అలాకాకుండా ఒక్కొక్కటి 210 మెగావాట్ల కెపాసిటీ గల 6 యూనిట్స్‌ను ఎందుకు ప్రపోజ్ చేయకూడదు? ప్రపోజల్స్ కన్జర్వేటివ్‌గా ఎందుకు వుండవలసిన అవసరం ఉంది? ఇప్పటికైనా 210 మెగావాట్ల కెపాసిటీ కలిగిన ఆరు యూనిట్లను ప్రభుత్వం ప్రపోజ్ చేస్తుందా?

శ్రీ కె. రోశయ్య:– రిజర్వాయరులో వుండే నీటిని ఏ మేరకు యుటిలైజ్ చేసుకోగలుగుతామన్న విషయం ఎక్స్‌పర్ట్స్ స్టడీ చేసి నిర్ణయం చేసేది. వున్నటువంటి వాటర్‌తో ఏ మేరకు పవర్ జనరేట్ చేసుకోగలుగుతామన్నది ఎక్స్‌పర్ట్స్ నిర్ణయం చేయాలి. అందువల్ల 36.9 మెగావాట్ల శక్తి కలిగిన 6 యూనిట్లను వారు ప్రపోజ్ చేశారు.

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు ప్రీవియస్ క్వశ్చన్‌ను అంటే క్వశ్చన్ నెం. 127 ను టేకప్ చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– పోస్ట్‌పోన్ చేయమని అడిగానని చెప్పి మంత్రిగారు హౌజ్‌ను తప్పుదారి పట్టించారు. పి హాజ్ గాన్ అన్ రికార్డ్.

Mr. Speaker:- The Minister sent a message that he will be reaching the Assembly late, and that his Question may be postponed.

శ్రీ పి. నాగేశ్వరరావు:– వారు పోస్ట్‌పోన్ చేయమని అడిగారని మాకు తెలియాలి కదా? వారు చెప్పింది సత్యదూరమైన విషయం కాదా?

Mr. Speaker:– Even the message reached me lately. I will take up Question No. 127. ఏనుగులు మనుషులను చంపివేస్తున్నాయట. ఇదీ ముఖ్యమైన ప్రశ్న.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– సమాధానం వచ్చిన తరువాత కూడా మంత్రులు ప్రశ్నలను వాయిదా వేయాలని కోరడం సమంజసంగా లేదు. ఇదివరకు అలాంటి సాంప్రదాయం లేదు.

Mr. Speaker:– Thank you for your advise.

చిత్తూరు జిల్లాలో ఏనుగుల బెడద

127–

*307–శ్రీమతి జి. అరుణ (చంద్రగిరి), ఎన్. చంద్రబాబునాయుడు:– వ్యవసాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిత్తూరు జిల్లా పశ్చిమ భాగంలో, ఏనుగులు మనుషులను చంపుతూ, పంటలను నాశనం చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ విషయములో ప్రభుత్వం తీసికొన్న చర్య ఏమి?

వ్యవసాయ, అటవీ శాఖా మంత్రి (శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) ఈ క్రింది చర్యలను తీసుకోవటమయింది. అవేవంటే:–

1. అటవీ ప్రాంతాలు, వ్యవసాయభూముల మధ్య విద్యుత్ కంచెను ఏర్పాటు చేయటం.

2. ఏనుగుల కదలికను గుర్తించి, గ్రామస్థులను జాగ్రత్తం చేయటానికి ట్రాక్టర్లను నియమించడం

3. ఏనుగుల కదలిక పై గట్టి నిఘావేసి వుంచటానికిగాను ఆ ప్రాంతంలో వైర్‌లెస్ నెట్‌వర్కును పటిష్టం చేయడం.

4. తిరుపతి దగ్గర ఏర్పాటు చేసే ఏనుగుల సఫారికి ఏనుగులను తరలించడం.

5. మానవ మరణాలకు, పంట నష్టాలకు పరిహారం చెల్లించడం.

శ్రీమతి జి. అరుణ:– తిరుపతి దగ్గర ఏనుగుల సఫారిని ఏర్పాటుచేసి ఏనుగులను తరలించాలి అన్నారు. కాని అందుకు ఏమీ ఏర్పాట్లు చేశారు? ఇంతవరకు ఏనుగుల సఫారీ

ప్రకటించలేదు. అక్కడ కూడా చనిపోయినవారు, ఇంతవరకు 32 మంది గుర్తించబడ్డారు.

మిస్టర్ స్పీకర్:- ఏమవుతుందో చెప్పండి, అది జరగకుండా చేస్తారో లేదో.

శ్రీమతి జి. అరుణ:- నేను వెళ్ళి చూశాను. ఏనుగులు పశువులకు వస్తున్నాయి. పలమనేరులో రోడ్డు ప్రక్క ప్రాంతాలకు వచ్చాయి, చెరకు తోటలు, ఇతర పంటలు నాశనం చేస్తున్నాయి. నష్టపరిహారం ఇస్తున్నామంటున్నారు కాని నష్టపరిహారం 200, 300 రూపాయలకు మించి ఇవ్వడంలేదు. ఆ నష్టపరిహారం రైతులు ఎక్కడ నుంచి తెచ్చుకోవాలి? ఏమీ తెచ్చుకోవాలో తెలియడంలేదు. ప్రతిసారి నిఖార్సు పెళ్ళడానికి, రావడానికి వారు ఇచ్చే కట్నాలు సరిపోవు. కాబట్టి, ఎంత నష్టపరిహారం చేయగలుతున్నారు? చనిపోయిన మనుషులను ఏమి చేయబోతున్నారు? తరువాత ఏనుగులు ఎక్కడికి పంపిస్తారు? ఏ చర్య లేసుకోబోతున్నారు? తరువాత, ఇంతవరకు తిరుపతిలో సఫారీ లేదు. అది ఎప్పుడు తయారు చేస్తారు?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- ఇప్పటివరకు నష్టపరిహారం షుగర్‌కేన్‌కు రు. 1250, మిగతా పంటలకు 500 వరకు ఇస్తున్నారు. చనిపోయిన వ్యక్తులకు నష్టపరిహారం చెల్లిస్తున్నారు. తరువాత, ఇవన్నీ గతప్రభుత్వంలో నిర్ణయించినటువంటి రేట్లు ....

(ఇంటరప్షన్)

Mr. Speaker:- You mention always 'My Government'. If you do not mention that and say 'Previous Government', that leads to choas. Because the Government is a continuous one.

Sri D.K. Samarasimha Reddy:- We are aware that the Government is a continuous process.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రులు గత ప్రభుత్వం అంటున్నారు – సభ్యులు గత ప్రభుత్వం అంటున్నారు – ఇది ఆశ్చర్యంగా ఉన్నది. ప్రభుత్వం అనేది ఎప్పుడూ ప్రభుత్వమే – గతం ఏమిటి? ఇప్పటిది ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- చెప్పండి...

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోవడం వల్ల యీ మధ్య ఎప్పుడూ మనుషులను చంపడం జరగలేదు. గతంలో జరిగాయి. తరువాత, కంపెన్‌సేషన్ రు. 10 వేలు చనిపోయిన వ్యక్తికి ఇస్తున్నాము. ఫెర్మనకు రు. 500 తరువాత షుగర్‌కేన్‌కు రు. 1250 ఇస్తున్నాము. దీన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇది నా నియోజకవర్గము. కుప్పంలోనే ఎక్కువ డామేజి జరిగింది. ఏనుగులు రావడం వల్ల మూడు 20-30 మంది మనుషులు చనిపోవడం జరిగింది. ఏనుగులు చాలా ఇంటిలిజెన్స్. వాటికి ఏదైనా వేసి చేస్తే

కనికట్టి, వారి ఇంటికి వచ్చి చంపి వెళ్ళుతాయి. పెద్ద పెద్ద మామిడి తోటలు, కొబ్బరి తోటలు కూడా లాగేస్తున్నాయి. దీనికిగాను, గత ప్రభుత్వం ఒక కరెంటు ఫెన్సింగు చేయడం జరిగింది. ఇటీవల మెయింటెనెన్సు లేదు. దాని వల్ల ఫెన్సింగు స్పాయిల్ అయిపోయింది. రిపేర్ చేయాలని కోరుతున్నాను. రెండవది–తిరుపతి–సఫారి అంటున్నారు. ఇది ఎప్పుడు వస్తుంది? ఎప్పుడు పోతుందో తెలియదు. ఎప్పటికి ప్రారంభిస్తారు? ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించారా? ఎప్పుడు కంప్లీట్ చేస్తారు? రు. 1250 షుగర్ కేన్‌కు, రు. 500 పెరు పంటలకు, నష్టపరిహారం ఇవ్వడం ఇది చాలా తక్కువ. షుగర్‌కు కనీసం రు. 5 వేలు, పాడికి రు. 2,500, 3,000 ఇవ్వాలని కోరుతున్నాను. మానవ మరణాలకు ఎక్కువ కాంపెన్‌షేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– గత ప్రభుత్వమని నేను అంటే తమకు ఇబ్బంది అన్నారు.....

మిస్టర్ స్పీకర్:– నాకు ప్రాబ్లమ్ అవుతుంది. రియాక్షన్ వస్తుంది .....

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– ఇట్ యీజ్ ఎ ఫ్యాక్ట్ ... గౌరవ సభ్యురాలు అడిగినప్పుడు నేను చెప్పాను ... యోజన చేస్తున్నాము .....

(ఇంటరప్షన్)

ఫెన్సింగు చెడిపోయింది అన్నారు. కంప్లీట్ చేయడం జరుగుతుంది. తిరుపతిలో సఫారి గురించి అన్నారు. రు. 4.1 కోట్లు తిరుపతి దేవస్థానం వారు ఇవ్వడానికి సూత్ర ప్రాయంగా అంగీకరించారు. కాని, వారు బోర్డులో పెట్టి క్లియర్ చేయాలి. అది ముందు కావాలి. గవర్నమెంటు ఆఫ్ ఇండియా సఫారిని పెట్టుకోవడానికి పరిశీలన ఇవ్వాలి. వెల్ట్ లెఫ్ శాంక్చ్యురీ ప్రకారం వారికి వ్యాసము. ఆ ప్రపోజల్ వస్తే, యీ మని ద్వారా త్వరగా చేయడానికి ప్రయత్నం చేస్తాము. వెంటవెంటనే కాదు కదా? .....

మిస్టర్ స్పీకర్:– మీ జిల్లాలో ఏనుగులు మనుష్యుల కంటే వేగంగా పరుగెతుతాయా? .....

(నవ్వులు)

శ్రీ ఎన్. వందబాబునాయుడు:– మీరు వినవలసింది ఒకటి ఉంది – ఏనుగులు ఏ విధంగా తయ్యారు అయ్యాయంటే .....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఖర్మ కొద్ది ఏనుగులు చిత్తూరు జిల్లాకే పోవాలెనా .....

శ్రీ ఎన్. వందబాబునాయుడు:– ఏనుగులు ఎట్లా ఉంటాయంటే, చాలా ఇంటిలిజెంట్ అధ్యక్షా. మామూలుగా ఎవరు అయినా కొట్టినా, ఏమ్మెనా మాని చేసినా మనిషిని గుర్తించుకుని ఇంటికి వచ్చి చంపి వేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ ఏనుగులను మాస్తే కాంగ్రెసు వారి కంటే ఎక్కువగా పని కట్టుకుని చేస్తున్నాయి అధ్యక్షా.

(నవ్వులు)

మంత్రిగారు ఇమ్మీడియేట్‌గా ఏక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికింద్రాబాద్):– నష్టపరిహారం చెల్లిస్తున్నారన్నారు. ఇంకొక క్లారిఫికేషన్ కావాలి. వీటిని ఏ విధంగా కంట్రోలు చేస్తారు? కంట్రోలు చేయ వలసి ఉంటుంది. శ్రీ చంద్రబాబునాయుడు చెప్పిన విధంగా రివెంజ్ తీసుకోవడానికి నష్టం చేసి వెళ్తుతున్నాయి. వాటిని ఏవిధంగా కంట్రోలు చేస్తారు? ఇట్‌యీజ్ ఎ వేరీ ఇంపార్టెంటు క్వశ్చన్.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– నా తొలి జవాబులోనే షేటికి కంట్రోలు చేయడానికి తీసుకున్న చర్య .....

శ్రీ ఎం. రాఘుమారెడ్డి (నల్గొండ):– ఏనుగులన్నీ కాంగ్రెసులో చేరాయి అంటున్నారు .....

మిస్టర్ స్పీకర్:– లెట్ అజ్ స్టాప్ దేర్ .... వుయ్ ఎంజాయిడ్ ఇట్ .....

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– నా తొలి జవాబులోనే ఏనుగులను ఏవిధంగా కంట్రోలు చేస్తున్నామో చెప్పాను. ఎలక్ట్రిక్ వైర్ ట్రాకర్స్‌ను పెట్టి, వైర్‌లెస్ సెట్‌ను పెట్టి కంట్రోలు చేయబడింది. ఇప్పుడు పెద్దగా ఇవి మనుషులను చంపడం లేదు. చంద్రబాబు నాయుడుగారు చెప్పారు. తరిమి తరిమి కొడుతున్నాయని. 27 మందిలో ఎక్కువ మంది ఏనుగులు కనిపియ్యగానే టెంకాయలు కొట్టడానికి వెళ్లినవారు, వినాయకుడిగా భావించి పూజలు చేశారు. దాంతో చంపాయి. వాటికి హారమ్ చేయడం అనేది ఉంటే యీ విధంగా కూడా జరిగాయి. వైల్డ్ లైఫ్ యొక్క పద్ధతి అది. దానికి కాంగ్రెసు, తెలుగుదేశం అనే బేధం లేదు. అట్లా అనుకుంటే చంద్రబాబునాయుడుగారి దగ్గర ఎక్కువగా ఉన్నాయి.

డా. జి. కుతూహలమ్మ:– అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా మంత్రివర్యులు మానవ మరణాలకు, పంటల నష్టానికి పరిహారం చెల్లిస్తారని చెప్పారు. గత ప్రభుత్వం అని చెప్పితే బాధ అని చెప్పారు. గతించిన ప్రభుత్వం అని చెప్పాలా? ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. 1985–86లో కుప్పం శాసనసభ్యులు శ్రీ రంగస్వామి నాయుడుగారు వారు నేను ఇదే శాసనసభలో అప్పుడు 1985–86లో యీ ప్రశ్నను వేశాము. అప్పటి నుంచి తీసుకున్న చర్యలు ఏమిటి? అమలులో లేదు. మేము ఇది వింటారు జిల్లాపరిషత్తులో – మీటింగులో కూడా మాట్లాడాము అప్పట్లో. ఎకరా వెరుకుకు రు. 1250 ఇస్తామన్నారు. కాని మేము 2 వేలు, 5 వేలు పెంచే సదుపాయం చేయాలని కూడా కోరుతున్నాము. ఒక రెజల్యూషన్‌ను కూడా ప్రభుత్వానికి పంపించాము. అది పరిశీలించి ఆ విధంగా 2 వేలు, 5 వేలు రేషియోలో యివ్వడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? రెండవది – మానవ మరణాలకు రు: 10 వేలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. కాని, రు. 20 వేలు అయినా ఇవ్వాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, గతంలో మూడు కేటగిరీలకు కాంపెన్‌జేషన్ యిచ్చేవారం. భవిష్యత్తులో ఏమిచేయాలనేది ఆలోచన చేస్తున్నాము. రెవిన్యూడిపార్ట్‌మెంట్

వారి సలహా మేరకు కాంపెన్‌జేషన్ యివ్వడం జరిగింది. ఇప్పుడు ఎంత ఎన్‌హ్యాన్స్ చేస్తాము అనేది చెప్పలేను. కానీ రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారిని అడిగి ఎన్‌హ్యాన్స్ చేయడం జరుగుతుంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (పీలేరు):– అధ్యక్షా, కుప్పం ఏరియాలోని సదుముసోముల మండలంలో ఏడుమంది చనిపోయారు. కుప్పం ఏరియాలో జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. సదాశివపేట మండలంలో జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. రైతులు తమ పంటలను నష్టపోయారు. ఎంత కాంపెన్‌జేషన్ యిచ్చారనేది మంత్రిగారు వివరంగా చెప్పాలి. ఇన్స్యూరెన్సు కంపెనీల నుండి సహాయం చేస్తామని చెప్పారు. ఇంతవరకూ ఎటువంటి సహాయం చేయలేదు. ఎప్పుడు చేస్తారు? జాగ్రత్త చర్యలను తీసుకునే విషయంలో మంత్రిగారు ఏమి చెబుతారు?

శ్రీ యస్. జనార్ధన్‌రెడ్డి:–కాంపెన్‌జేషన్ విషయం అడిగారు. 1987–88 సంవత్సరంలో రూ. 3 లక్షల 626 రూపాయలు అన్నింటికీ కలిపి చేశాము. 1988–89 సంవత్సరంలో రూ. 3 లక్షల 19 వేల 967, 1989–90 సంవత్సరంలో మొన్నటివరకు ఒక లక్ష ఒక వెయ్యి 324 రూపాయలు యివ్వడం జరిగింది. అయితే యింకా ఎక్కడెక్కడ కాంపెన్‌జేషన్ యివ్వలేదనే విషయం మా దృష్టికి తీసుకువస్తే చేస్తాము.

శ్రీ సి. దాస్ (సత్యవేడు):– అధ్యక్షా, ఈ సమస్య ఈనాటిది కాదు. మూడు సంవత్సరాలుగా ఏనుగుల బెడద కుప్పం, పలమనేరు నుండి బంగారుపాలెం వరకు ఏర్పడి వుంది. ఇది తమిళనాడు, కర్నాటక బార్డర్ ఏరియా. ఏనుగులు ఆ బార్డర్ దాటి, అక్కడ నుండి వస్తున్నాయోమో. ఆ ప్రభుత్వం వారితో కూడా మాట్లాడారా? ఎంతో నష్టం రైతాంగానికి జరుగడం, మనుషులు చనిపోవడం జరుగుతూ వుంటే ప్రభుత్వం యింత జాప్యం, అలక్ష్యం చేయడానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఆ బెడదను అరికట్టడం కోసం తీవ్రమైన చర్యలను తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఏ రకంగా అయినా సరే ఆ బెడదను అరికట్టడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– వచ్చేదే తమిళనాడు నుండి. తమిళనాడు, కర్నాటక ప్రభుత్వంతో మేము టచ్‌లోనే వున్నాము. ఏనుగులను పట్టుకునే ట్రాపర్స్ అక్కడే వున్నారు. వారితో సంబంధాలు పెట్టుకొని ఆ మెసేస్‌ను కంట్రోల్ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. దాసుగారు చెప్పినట్లుగా జాప్యం జరిగినట్లు ఆమోదించను. 100 కిలోమీటర్ల దూరం ఎలక్ట్రిక్ ఫెన్సర్ చేయడంలో అప్పుడే 50 కిలోమీటర్ల దూరం వేయడం జరిగింది. ఇది చిన్న విషయం కాదు. చాలామటుకు చర్యలు తీసుకున్నాము. ఇంకా ఫర్‌దర్‌గా ఏమి చేయాలనేది ఆలోచిస్తున్నాము. ఏనుగుల సఫారీ క్రియేట్ చేయాలనుకున్నాము. ఆ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి క్లియరెన్సు రావలసి వుంది.

శ్రీ యం. నరసింహులు (ఆలేరు):– అధ్యక్షా, చిన్న విన్నపం. అధ్యక్షా, ఏనుగులకు హాని తలపెట్టటట్లుగా కనబడుతోంది. శ్రీ ఎర్రంనాయుడు, శ్రీ శివాజీ, నేను కూడా ఏనుగు గుర్తుతోనే గెలిచాము. ఏనుగులకు ఏ విధమైన హాని జరిగినా సహించలేము, బాధపడతాము.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అగ్నిక్కా, చిన్న చిన్న ఏమచుంట్స్ వున్న కాంపెన్‌సేషన్స్ కూడా, రూ. 30, రూ. 100 వుంటే కూడా జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లి తీసుకోవలసి వస్తోంది వచ్చే డబ్బు ఖర్చులకే చాలడం లేదు. ఎం.ఆర్.వో. ద్వారా కాంపెన్‌సేషన్ యిప్పించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

Sri N. Janardhan Reddy:- The compensation, hereafter, will be paid at the doorstep of the persons for whom it is meant.

Mr. Speaker:- The remaining questions are postponed.

Sri D.K. Samarasimha Reddy:- There is one postponed Question, Sir.

Mr. Speaker:- Postponed Question is also again postponed. Only Short Notice Question will be taken up now. Let us go to Government Business. Let us discuss in BAC and follow the practice obtaining in Parliament with regard to Question Hour etc.

స్వల్పవ్యవధి ప్రశ్న – సమాధానములు

3-3-1990న నిజామాబాద్ జిల్లా, జక్కింపల్లి మండలం పడ్కల్ గ్రామంలో పోలీసు కాల్పులలో ఇద్దరు వ్యక్తుల మరణం.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 1690-కె:- సర్వశ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు, ఎ. మాధవరెడ్డి, వై. రామకృష్ణుడు, డి. శివరామరాజు :- గౌరవనీయ ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 3-3-90 న నిజామాబాదు జిల్లా జక్కిన్‌పల్లి మండలం పడ్కల్ గ్రామం వద్ద వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి యివ్వాలని రైతులు రాస్తారోకో జరుపుచుండగా పోలీసు కాల్పులు జరిగి యిద్దరు చనిపోయిన మాట వాస్తవమేనా?

(ఆ) ఆ కాల్పులలో ఎంత మంది గాయపడిరి? ఎంత మంది మరణించిరి?

(ఇ) ప్రభుత్వం పోలీసులపై తీసుకున్న చర్యలేమి?

(ముఖ్యమంత్రి తరఫున) రెవిన్యూ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):-

(అ), (ఆ) తీవ్రవాదుల ప్రోత్సాహంపై, వారి పిలుపు మేరకు 3-3-1990 మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో నిజామాబాదు జిల్లా జాతీయ రాహదారి-7 పై గల

పడ్డట్ తాండ వద్ద రోజుకు 16-20 గంటలు విద్యుత్సరఫరా కోసమూ సుమారు 500 మంది రస్తారోకో ఆందోళన చేస్తూ పోలీసులపై దాడి జరుపగా పోలీసులు జరిపిన కాల్పులలో యిద్దరు వ్యక్తులు మరణించుట, ఒకరు గాయపడుట జరిగింది.

(ఇ) ఈ సంఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఉత్తర్వులివ్వడం జరిగింది. మెజిస్టీరియల్ విచారణ నివేదిక అందిన తర్వాత పోలీసు వారిపై తగు అవసరమగు ఈ విషయము పరిశీలింప బడగలదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, విద్యుత్ సరఫరా తక్కువగా వుందని, పెంచాలని కోరుతూ రైతులంతా 'రాస్తా రోకో' కార్యక్రమం చేపట్టడం జరిగింది. దాని ముఖ్యోద్దేశం సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనేది. కానీ పోలీసులు అనవసరంగా కల్పించుకొని కాల్పులు జరపడం జరిగింది. ఆ సంఘటనలో యిద్దరు వ్యక్తులు మరణించారు. పోలీసుల మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? 3.3.1990 నాడు మెజిస్టీరియల్ ఎంక్వయిరీ వేశామన్నారు. అప్పుడే 27 రోజులు అయింది. ఇది చాలా ముఖ్య విషయం. ఆ జిల్లాలోని ప్రజలు చాలా బాధపడుతున్నారు. మంత్రిగారు పోలీసుల మీద ఏమి చర్యలు తీసుకున్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, విద్యుచ్ఛక్తి విషయంలో ఇటివరకే విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు చాలా వివరంగా, సమగ్రంగా పరిస్థితులను గురించి సభ ముందుంచడం జరిగింది. అక్కడ జరిగినటువంటి సంఘటనలను గురించి చెప్పాలంటే, అక్కడున్న పరిస్థితుల్లో, నిజంగా పోలీసులు ఎంతో సంయమనం పాటించారని చెప్పక తప్పదు. ఒకవేళ అక్కడ ఆత్మరక్షణ కోసం పోలీసులు కాల్పులు జరిపి వుండకపోతే పరిస్థితి యింకొకరకంగా పరిణమించి వుండేది. ఇంకా బాధాకరమైన పరిస్థితులు ఏర్పడే పరిస్థితులు వుండేవి. మెజిస్టీరియల్ విచారణలో వుంది. మెజిస్టీరియల్ విచారణలో వున్నప్పుడు, విచారణ ఏమిటో తేలనివ్వండి. తేలిన తరువాత ఏమి చేయాలనే దానిని గురించి ప్రభుత్వం ఖచ్చితంగా ఏ పద్ధతిలో వ్యవహరించాలనే దానిని గురించి నిర్ణయం తీసుకుంటుంది. ఎవరినీ స్పేర్ చేయడం జరుగదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, రైతులు అక్కడ రాస్తారోకో ఆందోళన చేస్తున్న సందర్భంలో పోలీసులు కాల్పులు జరుపగా యిద్దరు అమాయకులైన రైతులు చనిపోవడం జరిగింది. ఆ రైతుల కుటుంబాలకు ప్రభుత్వం ఏమయినా ఎక్స్‌గ్రేషియా యిచ్చిందా? ఇవ్వనట్లయితే కనీసం రూ. 25 వేలైనా ఎక్స్‌గ్రేషియా యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– చనిపోయిన వారికి ఇద్దరికి ఒక్కొక్కరికి 9
రు. 10,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇచ్చాము. దాంతో పాటు గాయపడిన వారికి ఉ
రు. 1000 చొప్పున నష్టపరిహారంగా ఇచ్చాము. ఈ విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె. రమాకాంత్ (బోధన్):– అధ్యక్షా, అక్కడ వాస్తవంగా కరెంటు కోత ఉన్న సమయంలో, రైతులు అక్కడ ఆందోళన చేయడం జరిగింది. రైతులకు అక్కడ ఉన్న

రాడికల్స్ కానీ, ఇతర తీవ్రవాదులు కానీ పిలుపు ఇవ్వడం, ఆ పిలుపును అందుకుని, రైతులు ఆందోళనకు దిగడం, పోలీసులు వారిపై వివక్షణారహితంగా కాల్పులు జరపడం జరిగింది. రు. 10 వేలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చామన్నారు. చనిపోయిన వ్యక్తులు ఇద్దరూ పేదవారు. ఆ రెండు కుటుంబాల వారికి ఇంకా ఎక్కువ ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– పరిశీలిస్తాము.

డా. ఎస్. వేణుగోపాలాచారి:– అధ్యక్షా, అక్కడ ఫైరింగ్ జరగక ముందు, రెండు రోజుల క్రితమే సంబంధిత ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులకు రైతులు నోటీసు ఇచ్చారు. ఫైరింగ్ జరిగిన తరువాత అదిలాబాదు, కరీంనగర్, నిజామాబాదు జిల్లాలలో మూడు రోజులు బంద్ జరిగింది. రైతులకు నష్టపరిహారం కూడా ఇప్పటి వరకూ ఇవ్వలేదు. అదిలాబాదు నుంచి కరీంనగర్‌కు స్ప్రెడ్ అయింది. పార్టీల ప్రమేయంలేకుండా బంద్ జరిగింది. అన్యాయంగా పోలీసు అధికారులు ఫైరింగ్ చేశారు. ఎక్స్‌గ్రేషియా ఎక్స్‌టెండ్ చేయండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– పరిశీలిస్తామని ముందే చెప్పాను. Though there is lot of material with me, yet I am restraining myself (for want of time). I hope the hon'ble members will appreciate this.

శ్రీ ఎం. దామోదరరెడ్డి:– తీవ్రవాదుల పిలుపు మేరకు రైతులు విద్యుచ్ఛక్తి సమస్య గురించి ఆందోళన చేశారని మంత్రిగారన్నారు. తీవ్రవాదుల గురించి ఇప్పుడు గల ప్రభుత్వం వారి పట్ల ఏ రకమైన పక్షపాత ధోరణి లేకుండా, కక్ష లేకుండా వ్యవహరిస్తోంది. రైతులు ఎంతో ఓపికతో ప్రదర్శన చేశారు. ఇంటెన్షనల్‌గా పోలీసు అధికారులు ప్రోవోక్ చేసి, అనవసరంగా ఫైరింగ్ చేశారు. ఇద్దరు చనిపోయారు. వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. కానీ ఇంత వరకూ ఆ పోలీసు అధికారులపైన చర్య తీసుకోలేదు. చర్య తీసుకోవాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– గౌరవ సభ్యులు ఈ ప్రభుత్వం తీవ్రవాదులతో కుమ్మక్కు అవుతోందనే రకంగా ఆరోపణ చేశారు. అది భావ్యం కాదు. ఎవరితోనూ కుమ్మక్కు అయ్యే ఖర్మ పట్టలేదు. ప్రభుత్వ యంత్రాంగాన్ని బాధ్యతతో నడుపుతున్నాము. ఇంకా ఎక్కువ చెబితే బాధ కలుగుతుందని చెప్పడం లేదు. చెప్పను కూడా.

(ఇంటరప్షన్స్)

ఈనాడు ఆ ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితులకు ఎవరు బాధ్యులో, ఏ పద్ధతిలో ఈ రాష్ట్రంలో ఇంతవరకూ ఈ వ్యవహారం వచ్చిందో చెప్పాలంటే ఎంతో బాధాకరంగా ఉంటుంది. వినడం వారికే, చెప్పడం నాకూ బాధాకరం. కనుక దీనిలోకి పోను. చనిపోయిన వారికి నష్టపరిహారం పెంచాలని అడిగారు. పరిశీలిస్తామని చెప్పడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

డా. ఎస్. వేణుగోపాలాచారి:- రైతులపై కాల్పులు జరిగిన తరువాత అడిగారు, నిజామాబాదు, కరీంనగర్ జిల్లాలలో మూడు రోజులు బంద్ జరగడం వాస్తవమేనా?

శ్రీ ఎం. దామోదరరెడ్డి:- కుమ్మక్కు అని అనలేదు. ఆ విషయాన్ని నేను ప్రస్తావించలేదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్ధతిని హర్షిస్తున్నాము. ఎవరి అభిప్రాయం లేదు. ఇటువంటి పనులు చేస్తూ, అన్యాయంగా రైతులపై ఎందుకు కాల్పులు జరపాలి? వారిని ఎందుకు బాధ పెట్టాలి?

Sri D.K. Samarasimha Reddy:- If he has not said that, then I take it as a compliment. They have, really, done a commendable job by acting with restraint.

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – సమాధానములు

LINK CANAL FROM GOTTA BARRAGE ON VAMSADHARA RIVER

21-

22 Q.-Sarvasri K. Yerrannaidu and G.S.S. Sivaji:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that construction of link canal from Gotta Barrage on Vamsadhara river is not completed; and

(b) if so the steps taken for its completion?

21-

22 A.-(a) and (b) The Link Canal as envisaged in Vamsadhara Project Stage-II Report connects the Hiramandalam Reservoir and Gotta Barrage. However administrative approval was accorded in G.O.Ms.No. 485, dt 2-12-82 for right main canal to a length of 32.7 KM to protect the riparian rights of ayacutdhars under three open head channels covering an ayacut of 20,000 acres affected since completion of the Barrage. The work was devided into three reaches. The work in

reach-II except CM&CD works has been completed. The work in reaches-I and III could not be taken up as a writ petition was pending in High Court. The writ petition filed in the High Court by the contractor was dismissed on 30-11-89 and the estimates for reaches-I and III are now being revised with current SSRs to ground the works.

In G.O.Ms.No. 108, Irr. & C.A.D. (P.W.) Dept., dt. 12-2-90 Government accorded approval to take up a temporary canal to a length of KM. 1.65 along the alignment of link canal starting from Barrage up to location of Head Regulator of the right main canal proposed above, to serve the ayacut of 20,000 acres under the three open head channels.

DEATH OF CIRCLE INSPECTOR AT VIZIANAGARAM

22-

26 Q.-Sarvasri K. Yerrannaidu and G.S.S. Sivaji:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that Sri Srinivasa Rao, Circle Inspector of Anti Corruption Bureau who received many Government Awards died in suspicious conditions at Vizianagaram: and

(b) If so, the action taken by the Government in the matter?

22-

26 A.-(a) Yes, Sir.

(b) A case in Cr. No. 64/88 U/S 174 Cr.P.C. was registered in Railway Police Station, Vizianagaram Crime Branch. Criminal Investigation disclosed that it was a case of suicide.

IRRIGATION FACILITIES THROUGH GALERU-NAGARI CANAL

23-

277 Q.-Smt. G. Aruna:- Will the Chief Minister be pleased to state:

(a) the number of villages in Chandragiri and Tirupathi Rural Mandals to which Irrigation facility will be provided through Galeru-Nagari Canal; and

(b) whether it is possible to provide irrigation facility to some more villages?

23-

277 A.-(a) The number of revenue villages covered under Galeru-Nagari Sujala Sravanthi in the said mandals are:-

(1) Chandragiri Mandal:
One Village.

(2) Tirupathi Rural Mandal:
Fifteen Villages.

(b) No. Sir, This will be known after the detailed investigation is completed.

CLEANING OF THE KRISHNA RIVER

24-

682 Q.-Sarvasri K. Yerrannaidu, G.S.S. Sivaji and A. Madhava Reddy:- Will the Chief Minister be pleased to state;

శ్రీ కె. చంద్రశేఖరరావు (సిద్ధిపేట):– సభ్యులందరూ ఆతృత తెలియజేస్తున్నప్పుడు చెప్పాలి కదా. గతంలో శాసన సభలో యేకగ్రీవంగా ఒక రిజల్యూషన్ పాస్ చేసి గవర్నరు అనుమతికి పంపించడం జరిగింది. గవర్నరు యే కారణం చేతనో అంగీకరించలేదు.

(2) వెంకటరావు పబ్లిక్ పాఠశాలలో ఆరోపిత అనుచిత పాలన
మరియు పాలనా మండలి అధ్యక్షుని నిదాకరణను గూర్చి.

ఇప్పుడు దీనిని యీ ప్రభుత్వం పునరుద్ధరించడానికి తిరిగి గవర్నరు పంపించడానికి చర్య తీసుకుంటారా? లేదా?

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు చెప్పింది పిని వుంటారు. ఓల్డ్ ఎడ్యుకేషన్ పేట్రన్‌లో ఎడ్యుకేషన్ సెక్రటరీ బోర్డు చెర్మన్‌గా ఉండి అఫిషియల్ రిప్రజంటేటివ్స్ ఉన్నారో అది పాతది ఉండి ఉండవచ్చును. నెల రోజులలో యీ ఎకడమిక్ యియర్ మొదలు అయ్యే వరకు నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అది ఆటోమేటిక్‌గా కంటిన్యూ కాదు.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:- స్పష్టంగా చెప్పాలి.

Mr. Speaker:- If the Hon'ble Chief Minister wants to say? The Bill on the Hyderabad Public School passed by the last Assembly was not consented by the then Governor. Mr. Chandrasekhar Rao is asking whether we introduce another Bill or this Government will adopt that Bill.

డా. ఎం. చెన్నారెడ్డి:- ఏ నిర్ణయం తీసుకోవడానికి సాధ్యం అవుతుందో దానిని బట్టి అవసరం అయిన లీగల్‌గా సలహా వొంది ఆ బిల్లు గురించి యేమి చేయాలి వగైరా ముందు యెట్లా పెట్టాలి ఆలోచిస్తున్నాను. ఏమీ కుదరకపోతే యీ పబ్లిక్ స్కూలు గవర్నమెంటు తీసుకోవడానికి వెనుకకు పోదు. ఏమి అయినా బాగా చేద్దామనే ఉద్దేశ్యంతో ఒకసారి ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారి సమాధానంలోనే స్పష్టంగా ఉంది. వారు చెప్పింది కాక దీనిలో డెరెక్టర్ బోర్డు మీద ఒక సమావేశం ప్రభుత్వానికి తెలియ చేయకుండానే జరిగింది. అందులో నామినీ గవర్నర్ల బోర్డులో ప్రభుత్వ నామినీలను మార్చడం, నామినీ మౌలిక వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చి నామినీ బెనిఫిట్‌లను సవరించడం జరిగింది. దీని వల్ల ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి గవర్నర్ల బోర్డుకు యిక చెర్మన్‌గా ఉండరు ఆస్థి అంటే భూమి, భవనాలు ప్రభుత్వానికి చెందిన వెనకటికే దానిపై ప్రభుత్వానికి నియంత్రణ హక్కు లేకుండాపోయింది. టేకోవర్ చేయడానికి కాని పాతది రీయినిస్టేట్ చేయడానికి ఒప్పుకుంటున్నామని మీ రిటెన్ ఆన్సరు లోనే ఉంది. మన గవర్నమెంటు భూమి కాదు. 185 ఎకరాలు రూ. 1 కోటి ఆస్థి పై వారు ప్రత్యేకమైన హక్కు వొందినారు. దానిని రీయినిస్టేట్ చేయాలి. మీకు సలహా కావాలంటే మేము తెలుసుకుని 15 రోజులలో యిస్తాము. లేకపోతే పాత పద్ధతి తీసుకుని రావడానికి అంటే యీ ఎకడమిక్ యియర్ అయిపోతుంది. వెంటనే చేయాలి.

మిస్టర్ స్పీకర్:- బిఫోర్ ఎకడమిక్ యియర్ అన్నారు కదా.

 రూల్ 304 క్రింద సభ దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (2) హైదరాబాదు పబ్లిక్ పాఠశాలలో ఆరోపిత అనుచిత పాలన మరియు పాలనా మండలి అధ్యక్షుని నిరాకరణను గూర్చి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– బిఫోర్ ఎకడమిక్ యియర్ అంటే యెట్లా అవుతుంది? ఈ హౌస్ డిస్సియల్ 26వ తేదీతో అయిపోతుంది కదా. ఒకవేళ బిల్లు తేసుకుని రావడానికి యిబ్బంది కలుగుతుంది అనుకుంటే it is already there, Sir. Already, you have gone on record. ఈ హౌస్‌లో బిల్లు పెట్టవలసి వస్తుంది అంటే అభ్యంతరం లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– తోటి సభ్యులు స్పష్టంగా చెప్పినారు. ఇందులో తమాషా యేమిటంటే గత శాసన సభలో యేకగ్రీవంగా ఒప్పుకోవడం జరిగింది. తమరు వ్యతిరేకించ వచ్చును. మేము తీర్మానం చేసినాము. 2004 సంవత్సరం దాకా ఎకరం ఒక్కంటికి రూ.1 లేక్ ప్రభుత్వం నుంచి పొందిన సహాయం. అప్పు రూ. 1,32,65,240 లు. ఇంత పెద్ద యినిస్టిట్యూషన్ యెవగికీ తెలియకుండా ప్రభుత్వాధికారులను మార్చి వేసి సవరణ తీసుకుని వచ్చినట్లు చెప్పినారు. అందువల్ల ముఖ్యమంత్రిగారికి చెప్పేది యేమిటంటే మీరేమైనా చేయదలచుకుంటే యీ శాసన సభలో బిల్లును తీసుకుని రావాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రిగారు అక్కడ ప్రిన్సిపాల్ గురించి చెప్పినారు. మేము చెప్పేదేమిటంటే – We do not want to criticise the policy of the Government. On the other hand, we want to strengthen the hands of the Hon'ble Chief Minister. ప్రిన్సిపాల్ గురించి అన్నారు. ఒక ప్రిన్సిపాల్ కాదు మేనేజిమెంటు వారు పరస్పరం కొట్లాడుకుని హైకోర్టు వరకు పోయినారు. వచ్చే ఎకడమిక్ యియర్‌లో అని మీరు యింటర్‌ఫియర్ అవుతున్నారు. ఏ విధంగా అవుతారు? ఒక బిల్లు వాపసు వచ్చింది. దానినీ యింట్రడ్యూస్ చేసే పరిస్థితి లేదు. ఏ విధంగా దీనిని కంట్రోలు చేసుకుంటారు? గత ప్రభుత్వం కూడా ప్రయత్నం చేసింది. విఫలం అయింది. అది మంత్రిగారే చెప్పినారు. నేను మననవిచేసేదేమిటంటే దీనికి ఒక సభా కమిటీని యేర్పాటు చేయండి లేకపోతే రెండు నెలల్లో ఆ ప్రాపర్టీస్ అమ్ముకొనే ప్రమాదం ఉంది. కక్షలు కార్పణ్యాలతో దీనిని నాశనం చేసే అవకాశం ఉంది. దీనికి మీరు రెండు నెలలు లెఫ్ యిస్తామంటున్నారు. ఆ విధంగా కాకుండా గవర్నర్ల బోర్డు అధ్యక్షతన పెట్టండి. Already, the Management passed resolution. Let him go and interfere with it. ఒక హౌస్ కమిటీని వేయండి. ఆ విధంగా వేస్తే 15 రోజులలో ఆ కమిటీ రిపోర్టు యిచ్చే అవకాశం ఉంటుంది. దీనికి చట్టం చేయలేని పరిస్థితి ఉంది. తమరు కూడా సలహా చెప్పాలి కదా. గతంలో ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేసినారు. విఫలులు అయినారు. చట్టం పాస్ అయి యాక్ట్ చేయలేకపోయినాము. గవర్నరు తిప్పి పంపించడం జరిగింది. కనుక ప్రభుత్వం పరంగా యే చర్య తీసుకుంటుంది? మేనేజ్‌మెంటు 3,4 సంవత్సరముల నుంచి కొన్ని లక్షల రూపాయలు ఫీజులు, బోర్డింగు క్రింద వసూలు చేస్తున్నారు. కనుక హౌస్ కమిటీని వేస్తే యివన్నీ పరిష్కారం అవుతాయి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– గౌ. ముఖ్యమంత్రిగారు చెప్పినారు. ఇప్పుడు సెక్రటరీగారిని అవసరం అనుకుంటే సెక్షన్ 12 ప్రకారంగా తిరిగి సెక్రటరీగా అనుమతిస్తామని చెప్పినారు. నా మనవి యేమిటంటే వెంటనే స్పెషల్ ఆఫీసరును గవర్నమెంటు తరఫున నియమించి ప్రస్తుత యాజమాన్యం యిచ్చే కార్యక్రమాన్ని రద్దు చేసి ఆ విధంగా ముఖ్యమంత్రి చర్య తీసుకుంటే బాగుంటుంది. గత ప్రభుత్వం పెట్టిన బిల్లును యీ సభలో పెట్టి ఆమోదం పొందడానికి యే చర్య తీసుకుంటారో ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

డా. ఎం. చెన్నారెడ్డి:– అధ్యక్షా, యీ సందర్భంలో రెండు విషయాలు అందరూ ఏకీభవిస్తున్నారు. ఒకటి స్కూలు బాగా నడవాలి. రెండవది ఆస్థి నష్టం కలుగకుండా బాగా చూసుకోవాలి. ఈ రెండింటిలో గవర్నమెంటు సంపూర్ణంగా యేకభవిస్తున్నది. ఏ విధంగా చేయవలసి వస్తుంది అన్నప్పుడు యిప్పుడు ఉండే కోర్సు తగాదాలు పోయిన తర్వాత పుణ్యకాలం వస్తుంది. ఆ పుణ్యకాలంలో ఎకడమిక్ యియర్ కన్నా ముందే చేయడం సాధ్యం అవుతుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు కూడా ఘనవిచేసేదేమిటంటే యేమైనా చేయవలసి వస్తే లీగల్ యాక్షన్ యేమి తీసుకోవాలో నేను చెప్పలేను. నిర్ణయాన్ని బట్టి ఉంటుంది. మనుషుల తీరుగా చాలా జాగ్రత్తగా ప్రభుత్వపరమైన వ్యక్తి అధ్యక్షులుగా ఉండే వ్యవస్థను యేర్పాటు చేసి కట్టుదిట్టంగా చేయాలని ప్రిన్సిపాల్ యెటువంటి వ్యవహారాలు చేయకుండా ఎటువంటి సంబంధాలు ఉండని విధంగా ఆలోచన చేస్తున్నాము. అది ఎట్లా సాధ్యం అవుతుందో లీగల్‌గా కాన్‌స్టిట్యూషన్‌గా కోర్టులు వ్యవహారం బట్టి పరిశీలన చేస్తాము. తప్పనిసరిగా అవసరం అయి బిల్లు తేవాలంటే మీకు తెలుసు హౌస్ లేకపోతే అవసరం అయినప్పుడు ఆర్డినెన్స్ చేసుకోవడానికి సాధ్యం అవుతుంది. ఆ యిబ్బంది యేమీ లేదు.

ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల విషయములు

(1) చిన్న సన్నకారు రైతులకు ఇచ్చిన 10,000 రూపాయలలోపు ఋణాలను మాఫీ చేయుటకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి.

సహకారశాఖామాత్యులు (శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి):– అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పథకం వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను నుంచి రూ. 10,000/– ల వరకు రుణం తీసుకొని 1989 అక్టోబరు 24 నాటికి వాయిదా కోరిన బకాయిలను మాఫీ చేయడానికి వీలు కల్పిస్తున్నది. రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యం ఉన్నప్పటికీ, గతంలో రుణాలను తిరిగి చెల్లించని ఉద్దేశ్య పూర్వక బకాయి దారులు ఈ సహాయానికి అర్హులు కారు. ఈ పథకం 1989 అక్టోబరు 24 తేదీ నాటికి చెల్లించవలసి ఉన్న ప్రస్తుత రుణాలకు, అటు పిమ్మట పొందిన రుణాలకు వర్తించదు.

328 30 మార్చి, 1990 ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల విషయములు : (1) చిన్న సన్నకారు రైతులకు ఇచ్చిన 10,000 రూపాయలలోపు ఋణాలను మాఫీ చేయుటకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి.

2. ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకులకు వర్తించే మార్గదర్శక సూత్రాలనే ఆధారం చేసుకొని సహకార బ్యాంకుల విషయంలో రుణ సహాయాన్ని కల్పించడానికి ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రవేశ పెట్టవచ్చునని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించారు. వనరుల లభ్యతకు లోబడి, ఈ పథకాన్ని అమల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సహాయపడే సూచనలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించ గలదని తెలియ జేశారు. ఈ పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అందించే సహాయ వివరాలు ఇంకా అందవలసి ఉన్నాయి.

3. రుణాన్ని మాఫీ చేయడం వల్ల రైతాంగం తమ ఉత్పాదకతను పెంచుకోడానికి వీలు ఉంటుంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సహకార పరపతి సంస్థలకు కూడా ఈ పథకాన్ని విస్తరింప చేయాలని, ఈ పథకానికి నిధులను ఏర్పాటు చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

4. కేంద్ర ప్రభుత్వం ప్రకటించవలసి ఉన్న ప్రతిపాదిత రుణ విమోచన పథకం కారణంగా గత మూడు మాసాలలో రాష్ట్రంలోని సహకార పరపతి సంస్థల రుణాల వసూళ్ళు సంతృప్తి కరంగా లేవు. 1990 ముమ్మర ఖరీఫ్ పరపతి ఉద్యమాన్ని ప్రారంభించడానికి వీలుగా కాలిక పరమైన, తదితర రుణాల వసూళ్లకు సంబంధించినట్టి నియమాలను సడలించ వలిసిందిగా మేము 'నాబార్డు'కు విజ్ఞప్తి చేస్తున్నాం.

5. నాబార్డు ఆమోదిత మార్పు చేసిన వడ్డీ రాయితీ పథకం అమలులో కొనసాగుతుంది. అందుచేత, ప్రస్తుత రుణ గ్రహీతలు ఈ పథకపు ప్రయోజనాన్ని వినియోగించుకోవచ్చును.

6. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రుణ విమోచన పథకం ప్రస్తుత రుణాలకు వర్తించదు. కాబట్టి గత 70 సంవత్సరాలుగా పరపతి అవసరాలను సమకూర్చుతున్న సహకార పరపతి సంస్థలను పటిష్ట పర్చడానికై ప్రస్తుత రుణాలను తిరిగి వసూలు చేయడానికి సంబంధించి గౌరవనీయులైన శాసన సభ్యులను తమ సహకారాన్ని అందించ వలసిందిగా కోరడమైయింది.

శ్రీ యం. రఘుమారెడ్డి:- మాకు యిచ్చిన స్టేటుమెంటు వేరుగా ఉంది. వారు చదివిన స్టేటుమెంటు వేరుగా ఉంది. వారు చదివినది రిపైడ్ స్టేటుమెంటు అనుకుంటాను. ఒక స్టేటుమెంటు సభకు యిచ్చి వారు వేరే స్టేటుమెంటు చదవడం భావ్యమా? దీని మీదే తమరే రూలింగు యివ్వండి – నన్ను మాట్లాడవద్దు అంటే మాట్లాడను.

Mr. Speaker:- The House is so kind to co-operate to-day Don't interrupt.

శ్రీ యం. రఘుమారెడ్డి:– వారు యిచ్చిన స్టేటుమెంటు వేరుగా ఉంది. ఒక కాపీ యివ్వమనండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– రూలు 74–క్రింద యివ్వవలసిన అవసరం లేదు. అయినా కాపీలు సభ్యులకు పంపుతున్నాను.

(కాపీలు ప్రతిపక్ష సభ్యులకు అందచేశారు)

శ్రీ పి. వెంకటరావు (నూజీవీడు):– అధ్యక్షా, మా దగ్గర ఏ కాపీ లేదు.

శ్రీ సి. రామచంద్రారెడ్డి (అదిలాబాద్):– ఎంతవరకు ప్రతిపక్ష సభ్యులకే, ఫ్లోరు లీడర్సుకే యివ్వడం జరుగుతున్నది – మాకేమీ యివ్వడం లేదు. నా పేరు కూడా ఉంది.

మిస్టర్ స్పీకర్:– రూలు 74 క్రింద 27 మంది పేర్లు ఉన్నాయి. లిస్టు నా దగ్గర ఉంది. తమరికి కాపీ కావాలంటే తీసుకోండి. మీరు చదివి ఇంటరెస్ట్ ఉన్న వారికి వేరే వారికి పాసు ఆన్ చేయండి. Daily I am announcing to the House before the business in the Agenda, whatever names are there. Because there are 27 names, I said there are additional names. Your names are there. రాంభూపాల్ చౌదరిగారూ మీరు స్పెసిఫిక్‌గా అడగండి. మంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానం యిస్తారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, గత రెండు సంవత్సరాల క్రితము రాష్ట్రములోని చిన్నకారు, సన్నకారు రైతుల రుణాల మాఫీ చేయాలనే సందర్భములో యిదే హౌస్‌లో డిస్కషన్ వచ్చినప్పుడు యిక్కడ ఒక రిజల్యూషను పాసు చేయడం జరిగింది. ఆ రోజున ఈ విధంగా హౌస్‌లో రిజల్యూషను పాసు చేయడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంటు షెడ్యూల్డ్ బ్యాంక్సు లోన్సు మాఫీ చేస్తే – రాష్ట్ర ప్రభుత్వము కోఆపరేటివ్ లోన్సు మాఫీ చేయాలని తీర్మానం పాసు చేయడం జరిగింది. అప్పుడు కాంగ్రెసు పార్టీ శాసన సభ్యులమైన మేము రాష్ట్ర ప్రభుత్వమే షెడ్యూల్డ్ బ్యాంక్సు లోను, కోఆపరేటివ్ బ్యాంక్సు లోను మాఫీ చేయాలని మేము కోరడం అందుకు తిరస్కరించడంతో మేము వాకౌట్ చేశాము. మన రాష్ట్రములో ఉన్నటువంటి రైతులు గురించి వారి రుణ భారాన్ని తగ్గించ వలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వము రైతుల రుణాల మాఫీ గురించి కేవలం 1000 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మొన్న పార్లమెంటులో మధుదండావతే గారు మాట్లాడుతూ 2,842 కోట్ల రూపాయలు రైతులరుణ మాఫీ కోసము సరిపోతుందని చెప్పారు. 1–10–1989 వ తేదీ కన్నా ముందు రుణాలు తీసుకున్న వారికి వర్తిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వము యిచ్చినా యివ్వకున్నా రైతులు రుణాలు మాఫీ చేయాలని

డిమాండు చేస్తున్నాను· రాష్ట్ర ప్రభుత్వమే కమర్షియల్ బ్యాంక్సు లోను, కోఆపరేటివ్ బ్యాంక్సు లోన్సు మాఫీ చేయవలసిందిగా కోరుతున్నాను· ఎంతోమంది ఇండస్ట్రియలిస్ట్స లోన్సు మాఫీ చేసిన సందర్భములో పూర్ ఫార్మర్సు రుణాలు మాఫీ చేయాలని, అయిదున్నర పర్సంటు వడ్డీని రుణాలు మాఫీ డెట్‌ను ఎక్స్‌టెండ్ చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను·

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– ఎన్నికల ప్రణాళికలో కేంద్రములో అధికారములోకి తమ ప్రభుత్వము వస్తే రైతులకు రుణాలను మాఫీ చేస్తామని యిప్పుడు కేంద్రములో అధికారములో ఉన్న పార్టీలు ప్రకటించాయి· కాబట్టి ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం మేరకు వారు ఎన్నికలలో విజయం సాధించి అధికారంలోకి వచ్చారు కాబట్టి రుణాల మాఫీ భారము కేంద్ర ప్రభుత్వము పైన ఉంటుందని మనవి చేస్తున్నాను· యిప్పుడు అధికారములో ఉన్న కేంద్ర ప్రభుత్వము ఎన్నికల ప్రణాళికలో సన్నకారు రైతులకు 10 వేల రూపాయల వరకు ఉన్న అప్పును మాఫీ చేస్తామని వాగ్దానము చేశారు· యిప్పుడు ఏమో కమర్షియల్ బ్యాంక్సు మీద చేసిన రుణాలు మాత్రమే అని అంటున్నారు· యిదో కట్ ఆఫ్ పాయింటు పెట్టారు· ఎన్నికల ప్రణాళికలో ముందు ఈ విధంగా చెప్పలేదు· కాబట్టి ఎన్నికల ప్రణాళికలో పేసిన వాగ్దానం ప్రకారం సన్నకారు, చిన్నకారు రైతులకు ఉన్నటువంటి అప్పులను కేంద్ర ప్రభుత్వమే మాఫీ చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని ఆ 00 విధంగా అభ్యర్థించాలని నేను కోరుతున్నాను· సహకార సంఘాలలో తీసుకొన్న రుణాలను కేంద్రమే మాఫీ చేయాలని మన ప్రభుత్వము రెకమెండ్ చేయాలని కోరుతూ

(ఇంటరప్షన్)

మూడవది, రైతులు ఎంతో అందోళనకరంగా నిరాశా, నిస్పృహలతో వున్నారో మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను· అన్ని రుణాలు మాఫీ అవుతాయని రైతులు సంతోషముతో వున్న సమయంలో మాకు మాఫీ జరగదు, ఎటువంటి సహాయం దొరకదు' అనే విధానంగా పార్లమెంటులో బడ్జెటులో ప్రొవిజన్ పెట్టడం గాని, డబ్బు పెట్టిన విధానం గాని చూస్తే కనబడుతుంది· ఇప్పుడు ఏమీ జరుగుతుందనేది మాడకుండా, ఇవన్నీ పెండింగులో పెట్టి రిఎడ్జస్టు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము చొరవ తీసుకుంటుందా అని సహకార శాఖ మంత్రిగారిని అడుగుతున్నాను?

శ్రీ పి· వెంకటరావు:– అధ్యక్షా, ఈ లోటు కేంద్రానికి వచ్చిన ఆలోచనకు అనుగుణంగా వుంది ఇది· దానిలో నాకు అర్థమైంది ఏమిటంటే, దేశములో ఇప్పుడు ఏ కన్‌ఫ్యూజన్ అయితే ప్రివెయిల్ అవుతున్నదో, రైతులకు అప్పులకు సంబంధించి ఆ కన్‌ఫ్యూజన్ ఇంకా కాంపౌండ్ అవుతున్నది· కాని ఆ కన్‌ఫ్యూజన్ ఎక్కడ అవుతున్నదో గాని క్లియర్ కావడం లేదు· ఇందులో ఏ ఒక్క పాయింటులో కూడా రైతులకు మాకు గాని

క్లారిటీ లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వము నుండి, నాబార్డ్ నుండి సరియైన గ్రెడ్‌లెన్స్ వున్నట్లు దీనిలో అర్థం కావడం లేదు. ఒక ప్రక్క కమర్షియల్ బ్యాంక్సుకు ఏవయితే అప్లయి అవుతాయో, అగ్రికల్చర్ క్రెడిట్ బ్యాంక్సుకు కూడా అవే అప్లయి అవుతాయని అన్నప్పుడు, అగ్రికల్చర్ బ్యాంక్సు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి ఏమీ అప్పులు ఇవ్వడం లేదు. నాబార్డ్ నుండి, సెంట్రల్ అపెక్స్ బ్యాంక్సు నుండి వచ్చే డబ్బులు మనమే గ్రామాల్లోని బ్యాంకులకు ఇస్తున్నాము. స్టేట్ గవర్నమెంటు ఎట్లా ఇందులో ఇన్వాల్వ్ అవుతున్నదో నాకు అర్థం కావడం లేదు. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వము ఢిల్లీలో ఎలెక్షన్‌కు ముందు ప్రామిసెస్ చేశారు. దానికి అనుగుణంగా వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా, ఎకనామిక్ సిచ్యుయేషన్ ప్రివెయిల్ కాకుండా, వారి మీద ఎంత భారము పడుతుందో ఆ భారాన్ని వారు తరువాత అయినా మోస్తేనే తప్ప, ఈ రాష్ట్ర ప్రభుత్వము ధాన్ని అమలు చేయడానికి వీలు లేదు. ఇది మరీ వెస్టెడ్ ఇంటెర్స్టుగా మొన్న బడ్జెటు ప్రతిపాదనలోనే కనబడింది.

Mr. Speaker:- You speak anything in support of the cause, the Minister will reply. You are trying to reply, t job of the Minister.

శ్రీ పి. వెంకటరావు:- కేంద్రము ఏదయితే చెప్పిందో మంత్రిగారు చెప్పారు. చివరకు రైతులకు చేయగలిగింది ఏమీ లేదని అంటున్నారు. ఇంతవరకు ఎవరేవరు అప్పులు తీసుకున్నారో ఎనాలిసెస్ లేవు. అప్పులు తీసుకుంటే, ఎలాటి అప్పులను ఫార్మర్స్‌కు వెయివ్ అవుట్ చేస్తామో సమాచారము లేదు. ఏ ఏ ఫార్మర్స్‌కు చేస్తామో లేదు. సెంటర్ చెప్పిన దానిలో స్కాబ్ లేదు. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ లేకుండా, ఏ ఫార్మర్ అయినా అనే మాట చెప్పింది వుంది. దీనిలో ఎవరికి బెనిఫిట్ వస్తుంది? ఫర్చే ఆ డబ్బు కూడా ఎంత వస్తుంది? అసలు ఏమీ రాకుండా – ఇదివరకటి ముఖ్యమంత్రిగారు మనవి చేస్తూ స్టేట్‌నే భరించమని చెప్పినట్లు ఫయినాన్స్ మినిస్టరుగారు అనేకసారులు చెప్పిన మాట వుంది. ఇవన్నీ కూడా క్లారిఫయి చేయడం మంచిది. అనవసరమైన కన్‌ఫ్యూజన్ రైతులలో లేకుండా వుండుటకుగాను, క్లియర్ పొజిషన్ ఏమి జరుగుతున్నదో దాన్ని స్టేట్ గవర్నమెంటు బయట పెడితేనే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఇది మావల్ల కాదని అన్నట్లు జవాబులో వుంది. కేంద్రమే భరించాలి, మేము ఏమి చేయగలుగుతాము అని అంటున్నారు. ఇదివరకు ఇదే శాసనసభలో ఒక తీర్మానము పెడుతూ, కేంద్ర ప్రభుత్వము షెడ్యూల్ బ్యాంకులకు మొత్తం అప్పులను రైతాంగానికి మాఫీ చేసినప్పుడు, మీరు కోఆపరేటివ్ బ్యాంకులకు మాఫీ చేయాలని మేము ప్రభుత్వము మీద తీర్మానము పెడితే, అనాడు కాంగ్రెసు మిత్రులు చేసింది ఏమంటే 'అట్లా కాదు, రాష్ట్ర ప్రభుత్వము అన్ని

బ్యాంకులకు మాఫీ చేయాలని అట్లా అయితే చేయాలి, లేకపోతే లేదని తీర్మానము పెట్టారు. ఎందుకంటే ఆనాడు రాష్ట్ర ప్రభుత్వము వారిది కాదు; కాబట్టి ఇప్పుడు వారిది కనుక ఏది చేయడానికి వీలులేదని ఇప్పుడు ఇటు తిరిగారు. ఇదేమి పద్ధతి? కేంద్ర ప్రభుత్వము ఈవాళ షెడ్యూల్డ్ బ్యాంకుల అప్పులన్నీ రద్దు చేసింది. అట్లాంటప్పుడు మీరు కూడా, వారు పెద్ద రైతులకు చిన్న రైతులకు అందరికి చేస్తామని అన్నారు. కనీసం మీరు సన్న, చిన్నకారు రైతుల వరకు మాఫీ చేయండి. మిగతా రైతులకు వడ్డీ మాఫీ చేయండి. అంతకంటే ఎక్కువ అడగం. దయచేసి ఈ మాత్రం చేస్తారా? లేకపోతే ఆనాడు ఇదే దివాకరరెడ్డిగారు అన్నమాటకు ఈవాళ ఎందుకు తిరిగి మాట్లాడడం అనేది ఎంతవరకు సబబో, ఏ మొరాలిటీయో అదే దివాకరరెడ్డిగారిని అడుగుతున్నాను?

శ్రీ కె. చంద్రశేఖరరావు:– దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, ఈ రైతు లోకానికి దేశంలో మొట్టమొదటిసారిగా అంధకారంలో ఆశాకిరణంగా లోన్ను మాఫీ చేస్తామని వచ్చింది. మొన్న బడ్జెట్‌లో నేను అడిగాను. దానికి రిప్లయి రాలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి అప్పుల మాఫీ విషయంలో సహకరించాలనే ఉద్దేశముందా లేదా? వారే ఎన్నో సందర్భాలలో ఎన్నో సభలలో, పత్రికా విలేఖరుల సమావేశాలలో వారుగాని ముఖ్యమంత్రిగారు కాని చెప్పారు. మాఫీ చేయాలనేది మంచి ఉద్దేశ్యము. రైతు బక్కచిక్కి, కరువు, వరదలతో నానా అవస్థలతో సతమవుతున్న రైతులకు ఏదయినా మేలు జరిగితే రైతాంగము బాగుపడుతుంది. ఇది మంచి ప్రతిపాదన. ఇంతకు ముందు పెద్దలు మాట్లాడారు. వాళ్లంతా ఇది మీమీదున్న బాధ్యతని అన్నారు. ఫయినాన్స్ మినిష్టరుగారు మేమే చేస్తామని చెప్పడం దానికి బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించారు. అయా రాష్ట్రాలలో మీకున్న పరిస్థితి ఏమి? మార్గదర్శక సూత్రాలను కొన్ని రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని అడిగాము. కనీసం మన ప్రభుత్వము నుండి సూచన గాని, సలహా గాని, మన రాష్ట్రములో రైతుల అప్పుల పరిస్థితి గురించి ప్రకటన చేయడం మున్నగువాటికి సంబంధించి సూచనలు గాని కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందా? కేంద్ర ప్రభుత్వానికి సహకరించి, ఆ కార్యక్రమాన్ని సమన్వయం చేసుకొని ఇక్కడి రైతులోకానికి సహాయం చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి వుందా? దాన్ని క్లారిఫయి చేయాలి. దయచేసి మీరు తీసుకోబోతున్న చర్యలు ఏమిటో స్పష్టంగా చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వము ఏదయితే వడ్డీ మాఫీ ఇస్తామని అన్నారో, దానికి నేను అభినందిస్తున్నాను. రూ. 10 వేల లోపుల వరకు కమ్మర్షియల్ బ్యాంకు ఇస్తామన్న దాన్ని మేమంతా అభినందిస్తున్నాము. అక్కడొక క్లాజ్ పెట్టారు. ఎవరయితే విల్‌ఫుల్‌గా డిఫాల్టర్స్ వారికి వర్తిస్తుందని అన్నారు. ఎప్పుడు కూడా కట్టకూడదని విల్‌ఫుల్‌గా కట్టనివ్వకుండా వుండరు. విధిలేని పరిస్థితులలోనే పేదరికం కారణం మూలంగా కట్టలేకపోవడం జరిగింది. ఈ విషయాన్ని ఈ హౌస్ యునానిమస్‌గా రెకమెండ్ చేస్తూ సెంట్రల్ గవర్నమెంటుకు ఒక రెజుల్యూషన్ పంపవలెనని కోరుతున్నాను.

దివాకరరెడ్డిగారు చాలా మీటింగులలో, ప్రెస్‌లో ఇది ఎట్టి పరిస్థితులలోనూ మాకు సంబంధము లేదని అంటున్నారు. ఎలాటి పట్టుదలకు పోకుండా మీరు ఆలోచన చేయండి. మీరు ఎలెక్షన్స్ ముందు రాజస్థాన్‌లో గాని, మధ్యప్రదేశ్‌లో గాని పోటీలు పడి ఒక రు. 12 వేలు అంటే, యింకొక రు. 14 వేలు అంటే 15 వేలు అంటే ఆ విధంగా అనౌన్స్ చేశారు. రైతు మీద కనికరం వుంచి పట్టింపులకు పోకుండా, సెంటిమెంట్‌తో నెగోషియేట్ చేసి, ఇది చేయవలసిన బాధ్యత మీమీద వుంది. మీరు చేస్తారని నేను ఆశిస్తున్నాను. రోజు పది లక్షలు సంపాదించే కంట్రాక్టర్లు, పెద్ద పెద్ద డబ్బు కలిగిన వారున్నారు. వారితో కలుపుకొని ఇది సంఖ్య. స్వతంత్ర భారత దేశ పరిస్థితి ఇట్లా వుంది. నేను చెప్పడం కాదు. మీ ఆర్థిక మంత్రిగారు ఇచ్చిన లెక్కలు ఇవి. అయన కూడా తప్పుడు లెక్కలు ఇవ్వ లేదు. వాస్తవమైన లెక్కలు ఇచ్చారు. ఆ వాస్తవమైన లెక్కలను దృష్టిలో పెట్టుకొని భారత దేశపు దౌర్భాగ్యపు పరిస్థితిని మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను తమ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, సరే గౌరవనీయులు రాఘవరెడ్డిగారు చెప్పారు. గతంలో ఏకగ్రీవంగా ఇక్కడ తీర్మానం జరిగిందండి. ఆ తీర్మానం సారాంశం షెడ్యూల్డ్ బ్యాంకులు కనుక కేంద్రం రద్దు చేస్తే ఇక్కడ మీరు రద్దు చేయాలి అని వారు చెప్పారు. సరే ఆ రకమైనటు వంటి తీర్మానం ప్రకారంగా కేంద్రం షెడ్యూల్డ్ బ్యాంకులను తీసి వేసింది. మీ తీర్మానానికి మీరు కట్టుపడాల్సిన నైతిక బాధ్యత గౌరవనీయ కాంగ్రెస్ సభ్యులు కూడ చెప్పారు. నైతిక బాధ్యత మీరు వహించాలండి. ఎందుకని అంటే కనీసం సన్నకారు, చిన్నకారు రైతులు, ప్రతి రైతులు ఆత్మహత్య సందర్భాలు ఈ సంవత్సరం చాలా తీవ్రంగా వచ్చినప్పుడు, ఆ విషయంలో ఇక్కడ దాదాపు కాంగ్రెస్ సభ్యులు చాలెంజిగా మాట్లాడారు. నేను తమద్వారా విజ్ఞప్తి చేసేది ఏమిటంటే నైతిక బాధ్యత మీ పైన ఉన్నది. సన్నకారు చిన్నకారు రైతులకు అయినా కనీసం దీన్ని వర్తింపచేయండి అని చెప్పి నేను తమ ద్వారా మంత్రిగారిని అడగ దలచుకున్నాను.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇంతకు ముందు చంద్రశేఖరుగారు అడిగినట్లు మేము 10 వేల లోపు రుణాలు మాఫీ చేస్తాము మాకు మరి సహాయ సహకారాలు అందించండి అంటే ప్రభుత్వానికి అంటే దాదాపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యొక్క ఈ వినతిని ఖాతరు చేయడం లేదు. దీనిని దిక్కరిస్తున్నారు. దివాకర రెడ్డిగారు ఏమి అన్నారు అంటే శాసనసభ్యులు అందరు కూడ ఈ రుణాలు వసూలు చేయడం కోసం మాకు సహకరించండి అని చెబుతున్నారు. He has taken advantage and misused the rule 74.

మిస్టర్ స్పీకర్:– రివెన్యూ రికవరీ ఏక్టు పవర్సు డెలిగేట్ చేస్తున్నారా?

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అప్పీలు చేశారు మా అందరికి. ఇప్పుడు నా మనవి ఏమిటంటే రాంభూపాల్‌చౌదరిగారు రిజల్యూషన్ పెట్టినప్పుడు మా పార్టీ పరముగా మేము

334 30 మార్చి, 1990 ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల విషయములు : (1) చిన్న సన్నకారు రైతులకు ఇచ్చిన 10,000 రూపాయలలోపు ఋణాలను మాఫీ చేయుటకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి.

ఏమి అన్నాము అంటే కేవలము పది వేల లోపు రుణాలు కాదు, లేకపోతే ఇంత రిబేటు ఇవ్వడం కాదు టోటల్ రైటాఫ్ చేయండి అన్నాము సర్. టోటల్గా రైటాఫ్ చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఏడ్ ఆన్ దట్ డే ఈ కోపరేటివ్ బ్యాంకుగాని ల్యాండు మార్టగేజి బ్యాంకు కానివ్వండి ఈ రెండు బ్యాంకులు కలిపి సింగిల్ విండో సిస్టమ్లో మొత్తం రైతులు ప్రభుత్వానికి బాకీ ఉన్నటువంటి డబ్బు కేవలం 600 కోట్లు మాత్రమే. మొత్తం రైటాఫ్ చేసినా రెండు రూపాయలు కిలో బియ్యానికి ఒక సంవత్సరన్నర ఖర్చు పెట్టే డబ్బులు మీరు త్యాగం చేస్తే మొత్తం లోన్ను విముక్తి చేయవచ్చు. రెండవది, కేంద్రప్రభుత్వం రూరల్ రీజినల్ బ్యాంకుల ద్వారా గాని లేకపోతే కమ్మర్షియల్ బ్యాంకుల ద్వారా గాని రాష్ట్ర ప్రజలు తీసుకున్న లోను దాదాపు రు. 2,900 కోట్లు అన్నిటి కంటే రు. 3,000 కోట్లు అంటే రు. 600 కోట్లు మీరు మాఫీ చేస్తే రు. 300 కోట్లను కేంద్రప్రభుత్వాన్ని మాఫీ చేయమని మనందరము అడగాలని మనం అనాడు ప్రతిపాదన చేశాము. మరి అదృష్ట వశాత్తు ఈనాడు కేవలం కొంత వరకు అయితే పది వేల లోపు రుణాలను మాఫీ చేస్తామని గాని ప్రకటించింది. కొంత డబ్బు కేటాయించింది. దానికి కూడ మేము వ్యతిరేకం చెప్పినాము. మరి మీ పరంగా మీరు ఒక వైట్ పేపరు ప్రకటించండి. రాష్ట్ర ప్రజల మీద మీ ప్రభుత్వం మీద ఎంత భారము పడుతుంది మీ కోపరేటివ్ రుణాలు దీనికి ఈ బెనిఫిట్ పొందగలిగిన వారియొక్క లిస్టు ఎంత, ఎన్ని వేలు, ఎన్ని వేల రుణభారము పడుతుంది, మీరు ఇది ఏమీ చేయకుండా గుడ్డిగా కూర్చుని మాట్లాడితే ఏమి లాభము? మీరు దానికి రీవిక్టు కావాలి. మొత్తం భారతదేశంలో ఎక్కడా లేదు. మన రాష్ట్రంలోనే రుణాలు కట్టలేక చనిపోయినారు. చనిపోయినప్పుడు మీరు బాగా గొంతుకు చించుకుని మీరు మాట్లాడినారు. మరి ఇప్పుడు నిశ్శబ్దంగా మీరు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రాయితీకి కూడా ప్రతిబంధకముగా తయారవడం మంచిదా కాదు. మీరు ఒక వైట్ పేపరు ప్రకటించండి. మీ డెరెక్షన్స్ గురించి అని కోరుతున్నాను.

శ్రీ సిపెచ్. విఠల్‌రెడ్డి:– కేంద్రప్రభుత్వం ఏమో జాతీయ బ్యాంకులకు పది వేలు పది వేల లోపు ఉన్న రుణాలు పేదవారు బలహీన వర్గాలు, వృత్తి వారు, ఎవరెవరు ఉన్నారో వారికి మాఫీ చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. దానితో బాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడ దానిలో వ్యాసి ఉన్నారు – ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకులకు వర్తించే మార్గదర్శక సూత్రాలనే ఆధారము చేసుకుని సహకార బ్యాంకుల విషయంలో రుణ సహాయాన్ని కల్పించడానికి ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడ ప్రవేశ పెట్టవచ్చును అని. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించారు; ఇది అంతా. వారు స్పష్టంగా వ్యాశారు. దీనిని ప్రవేశ పెట్టేందుకు కూడ కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయం చేసేందుకు కూడ కొంత సహాయము చేసేందుకు సిద్ధముగా ఉన్నారు. ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం దానికి కూడ ముందుకు రావడంలేదు. కేంద్రప్రభుత్వానికి ఎందుకు పంపించడం లేదు. వివరాలు పంపించవలసిన అవసరం ఉన్నది. అదే విధంగా గౌరవనీయులైన దివాకరరెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల పట్ల ఎంతో ప్రేమ ఎంతో ఉదారం మాపించిన వారు

ఈనాడు రైతుల పట్ల ఇంత కఠినంగా వసూలు చేసే దానికి ఎందుకు పూనుకున్నాడో చూడండి. అదీ గాక రైతులు ఈనాడు కుంగిపోతున్నారు. బలహీన వర్గాలు చెల్లించే పరిస్థితిలో లేరు. మంత్రిగారు మా సహాయం కావాలి అంటున్నారు. మా సహాయం ఎట్లా ఉంటుంది. గౌరవనీయ అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారు ఒక సూచన అంగీకరించారు. ఏమిటది? సహకార సంఘంలో ఎవరికైన అసలు కన్న మిత్తి అదనంగా అయినట్లయితే అసలు కూడ మాఫీ చేయమని ఆదేశాలిచ్చారు. కాబట్టి ఆ దృష్టితో కూడ ఈ సహకార సంఘంలో ఉన్నవారు ఎవరూ కూడ బాకీ చెల్లించవలసిన అవసరం లేదు. కాబట్టి వారు వసూలు చేయడానికి వీలులేదు. కాబట్టి నేను కోరేది ఏమిటంటే ఇప్పటికైనా ఉదారత తోను కనీసం పది వేల రూపాయలు ఉన్న, లోబడి ఉన్న వారు పది వేలు తీసుకున్నవాడికి వెంటనే మాఫీ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించాలి. మిగతావాళ్లకి మీరు టైమ్ బౌండు పెట్టండి. ఇంత టైము లోపల మీరు చెల్లించినట్లయితే అపరాధ మిత్తి, మిత్తి మాఫీ చేయించండి. అప్పుడు మీకు కోట్ల రూపాయలు వసూలు అవుతాయి. మీకు మా సహాయము అవసరము లేదు. మీ సహాయం అవసరం. మీరు రైతుల పట్ల ప్రేమ చూపించండి. దయచూపించండి. మంత్రిగారు క్యాబినేట్‌లో పెట్టి డెసిషన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి.ఎం. గడ్డన్న :- యే జో మీడ్ కిసానోం కా హై జో మెహనత్ ఔర్ కష్ట్ ఉఠాతే హైం వో దిన్ రాత్ మెహనత్ కరతే హైం ఉన్కే బారే మేం సోచనా జరూరీ హై ఇస్లియే మైం ఉఠ్ కర్ బాత్ కర్ రహా హూం. ఉన్కీ మెహనత్ కీ వజహ్ సే ఆప్ ఔర్ హమ్ అచ్ఛే అచ్ఛే ఖుష్బూదార్ చావల్ ఖా రహే హైం. జబ్ ఉన్కే తాల్లుక్ సే సోచనే కా సవాల్ ఆతా హై తో గవర్నమెంట్ ఆఫ్ సెంట్రల్ ఔర్ స్టేట్ సర్కార్ ఏక్ దూసరే పర్ ఢకేల్ రహే హైం యే హమారా ఫర్జ్ హై కి ఉన్ కే మసాయిల్ పర్ గౌర్ కరేం. కేంద్ర సర్కార్ ఇలెక్షన్ సే పహలే ఐలాన్ తో కియా థా సబ్ హీ లోగోం కో మాలూమ్ హై లేకిన్ ఇలెక్షన్ జీతనే కే బాద్ వో కిస్ తరహ్ అప్నా వాదా కా పాలన్ కర్ రహే హైం వో సబ్ హీ లోగోం కో నజర్ ఆ రహా హై. యే కిసాన్ హమారే స్టేట్ కే కిసాన్ హైం. మైం చీఫ్ మినిస్టర్ సాహబ్ ఔర్ కోఆపరేషన్ మినిస్టర్ సాహబ్ సే కహ్తా హూం కి కిసానోం కీ భలాయీ కే లియే కుఛ్ కేంద్ర సర్కార్ కో మనాయీం ఔర్ కుఛ్ యహాం సే సహూలియత్ దేకర్ కిసానోం పర్ జో కర్జ్ హై ఉస్ కో మాఫ్ కియా జాయే. యే ఆప్ కే ద్వారా గవర్నమెంట్ కో బోల్ రహా హూం. కమ్ సే కమ్ ఛోటే కిసానోం కో పూరా మాఫ్ కియా జాయే ఔర్ జితనే బడే కిసాన్ హైం ఉన్ లోగోం పర్ జో కర్జ్ కా సూద్ హై ఉస్ కో మాఫ్ కర్ తే హుయే జో అసల్ రఖం హై ఉస్ కో ఇన్‌స్టాల్‌మెంట్ పర్ కియా జాయే. యే కిసానోం కా దేశ్ హై. దూసరీ బాత్ యే హై కి కేంద్ర సర్కార్ నే జో ఆశాదీ థీ ఉస్ కీ వజహ్ సే పైసా బాంధ్ నే వాలే భీ నహీం బాంధ్ రహే హైం. ఉన్ గరీబ్ కిసానోం కో కరాప్ లోన్ దేనే కా ఇంతజామ్ కరేం. మైం ఆప్ కే జరియే గవర్నమెంట్ సే దరఖాస్త్ కర్తా హూం.

శ్రీ ఎస్. చన్నారెడ్డి (పెనుకొండ) :- అధ్యక్ష, ఈ రైతుల రుణాల మాఫీ విషయం ఈనాడు కేంద్రములో అధికారములో ఉన్నటువంటి జనతాదళ్ ప్రభుత్వం ఎన్నికల కన్నా ముందరే వారు ప్రకటించడం జరిగింది. అందరికీ కూడా ఆశ ఉండే. ఈనాడు కేంద్రములో ఎన్నికల కన్నా మొదట వాగ్దానం చేసిన పార్టీ అధికారంలోకి వచ్చింది. రైతుల రుణాలు

 ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల విషయములు : (1) చిన్న సన్నకారు రైతులకు ఇచ్చిన 10,000 రూపాయలలోపు ఋణాలను మాఫీ చేయుటకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి.

మాఫీ అవుతాయని అనుకున్నారు. కాని దురదృష్టవశాత్తు ఈనాడు పార్లమెంట్‌లో వారు సమర్పించిన బడ్జెట్‌లో మాత్రం ఈ రుణాల మాఫీకి కావలసినటువంటి ఎలాంటి కేటాయింపులు చేయలేదు. అంచనాల ప్రకారం, దేశం మొత్తం మీద కూడా ఈ రు. 10 వేల లోపు ఉండేటటువంటి రుణాలు మాఫీ చేయాలంటే ఇంచుమించు రు. 14 వేల కోట్లు, రు. 16 వేల కోట్లు అవుతాయని చెప్పడం జరిగింది. కాని బడ్జెట్‌లో మాత్రము వెయ్యి కోట్ల రూపాయలే కేటాయించారు. వారికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని దీనితో తెలుస్తోంది. కానీ ఈనాడు అసెంబ్లీలో ఉన్న ప్రతిపక్ష పార్టీల సభ్యులు మాత్రం .....

మిస్టర్ స్పీకర్:- మీరు కయ్యానికి పోకండి. You are the first M.L.A., I hope. Please here my advice. ఈ రు. 10 వేలు మాఫీ చేయాలి, తక్కిన వారికి మీత్తి మాఫీ చేయాలని గడ్డన్నగారు చెప్పారు. మీరు ఆ లెన్స్‌లో పడండి. దానికి మంత్రిగారు చెప్పుకుంటారు, మీకెందుకు?

శ్రీ ఎస్. వన్నారెడ్డి:- ఒకవేళ కేంద్ర ప్రభుత్వం మాఫీ చేయడానికి ఒప్పుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వమే ఆ భారాన్ని మోయాలని వారు చెపుతున్నారు. కాని నా సలహా ఒక్కటే. ప్రిన్సిపల్ ఎమౌంట్ వెయివ్ చేసేదానికన్నా పెనాల్టీ అయిన ఇంటరెస్ట్ ఉంది. అది కాంపౌండ్ ఇంటరెస్ట్‌గా ఈ రోజు ఉంది. కొన్ని స్థలాలలో ఈ ప్రిన్సిపుల్ కన్నా ఇంటరెస్ట్ ఎక్కువగా ఉంది. ఇంటరెస్ట్ వెయివ్ చేసే దానికి రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా చొరవ తీసుకొని ఒకవేళ కేంద్ర ప్రభుత్వం సహాయం చేయకున్నా కూడా మన రాష్ట్రములో ఉండే రైతులకు ఇంటరెస్ట్ మాత్రం మాఫీచేసి అసలు వసూలు చేసే కార్యక్రమం ఏమైనా ఉంటే ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:- అధ్యక్షా, నేను ఒకటే ఒక విషయాన్ని చెపుతున్నాను. ఇదివరకు తాము ప్రతిపక్షములో ఉన్నప్పుడు ఒక అనధికార తీర్మానాన్ని తీసుకువచ్చాము. అది రాంభూపాల్‌చౌదరిగారు తీసుకువచ్చారు. దానికి నేను సవరణ పెట్టాను. అందులో సన్నకారు, చిన్నకారు రైతులకు మాఫీ చేయాలన్నాము. ఇప్పుడు రు. 10 వేల రుణాలను మాఫీ చేయలేని పక్షములో కనీసం రు. 5 వేల లోపు లేకపోతే రు. 3 వేల లోపు అయినా చేస్తారా? చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నేను ముందుగా భారత ప్రధాని వి.పి.సింగ్ గారికి, ఉప ప్రధాని దేవీలాల్ గారికి .....

+

మిస్టర్ స్పీకర్:- భారత ప్రభుత్వము వద్దు, మీరూ వద్దు, వారు వద్దు - సమస్యకు చక్కగా రండి.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:– రెండే నిమిషాలు. నేను కాంట్రవర్సీలోకి పోవడం లేదు. ఈ నిర్ణయాన్ని అమలు చేసినందుకు ఆర్థికశాఖామంత్రిగారికి ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 10 వేల లోపు రుణాలు మాఫీ ప్రకటించినందుకు, వారు ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పింది చేసినందుకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆ రోజు కమిటీ ఏదయితే నేషనల్ ఫ్రంట్ ఈ రుణాలు మాఫీ కావాలనే కమిటీలో ఒక సభ్యుడిగా ఆరోజు నేను సిఫార్సు చేశాను. చాలామందికి చాలా అభిప్రాయాలు ఉన్నాయి. ఏమి ఉన్నాయి అనేది వివరంగా ఒక్క రెండు నిముషాలలో చెప్పదలచుకొన్నాను.

మిస్టర్ స్పీకర్:– రు. 10 వేల లోపు రుణాలు మాఫీ కావాలా, లేదా – ఇంటరెస్ట్ మాఫీ కావాలా లేదా అనే దాని మీద కాన్‌సెన్‌సెస్ తీసుకోండి.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:– ఆ రోజు చేయడం జరిగింది. దానిలో మాత్రం సన్నకారు, చిన్నకారు రైతులకు అక్కొబరు సెకండ్, 1989 వరకు ఎవరైతే అప్పులు తీసుకున్నారో అనే నిబంధన మేనిఫెస్టోలో ఉంది. కొంతమంది మిత్రులు వదవకుండా ఉండవచ్చు. ఆ రోజు ఉన్న మేనిఫెస్టోలో మేము వ్రాసినది కరక్ట్ అని మాత్రం చెపుతున్నాను. మరి చంద్రబాబునాయుడుగారు చెప్పినట్లు ఒకటి మాత్రం విల్‌ఫుల్ డిఫాల్టర్స్ అనే వర్డ్ ఆ రోజు మేము వ్రాసిన మేనిఫెస్టోలో లేదు. వారు చెప్పినట్లుగా 'విల్‌ఫుల్ డిఫాల్టర్స్' తీసివేయాలనే ఇంకోటి మనవి చేస్తున్నాను. వారు వెయ్యి కోట్లు పెట్టారా, రెండు కోట్లు పెట్టారా అనేది నిమిత్తంకాదు. అన్నమాట నిలుపుకున్నారు అనేది సత్యం. దానికి ఆ రోజు ఉన్న మేనిఫెస్టోలో మాట వారు అనుకున్నారు. అది పత్రికలలో రు. 14 వేల కోట్లు అని రావచ్చు, రు. 20 వేల కోట్లు అని రావచ్చు. ఏదైనా కావచ్చు. అన్నమాట ప్రభుత్వం నిలుపుకున్నది. కాని ఇక్కడ దానికి కాంట్రరీగా ఈ ప్రక్కన ఉన్నప్పుడు మొత్తం మాఫీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకపోయినా రాష్ట్ర ప్రభుత్వం భరించాలనే మాట మాట్లాడిన పెద్దలకు మాత్రం వారు ఆ మాటను నిలుపుకోవాలని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. అది ఏదైనా ఎదుటి వారిని దుమ్మెత్తి పోసే పరిస్థితి వచ్చినప్పుడు రాంభూపాల్‌చౌదరిగారు చెప్పింది నేను నూటికి నూరుపాళ్లు సమర్థిస్తున్నాను. ఆ రోజు ప్రతిపక్షముగా వారు ఏదైతే తీర్మానం పెట్టారో ఆ తీర్మానాన్ని వారు మాట నిలుపుకొనే మనుష్యులు, ప్రభుత్వ స్థానములో ఉన్న మనుష్యులుగా, ప్రభుత్వాన్ని పాలించే వ్యక్తులుగా నిలుపుకోవాలి. ఆ మాట నిలుపుకోలేకపోతే ప్రజలకు, రైతులకు, రైతాంగానికి ఈ సభ ద్వారా చెప్పాలని మీ ద్వారా వారికి విన్నవిస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– ప్రజాస్వామ్యములో .....

మిస్టర్ స్పీకర్:– చాలా సీరియస్‌గా చెప్పండి. ఇది సీరియస్ సబ్జక్టు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– సీరియస్‌గానే – అషామాషీగా చెప్పవలసింది ఏమీ లేదు. ఎందుకంటే కోట్లాది ప్రజలకు సంబంధించిన విషయం కాబట్టి సీరియస్‌గానే చెపుతున్నాను.

ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల విషయములు : (1) చిన్న సన్నకారు రైతులకు ఇచ్చిన 10,000 రూపాయలలోపు ఋణాలను మాఫీ చేయుటకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి.

మిస్టర్ స్పీకర్:- వారు రెండు మూడు పాయింట్స్ రెయిజ్ చేశారు. రు. 10 వేల వరకు రైటాఫ్ అన్నారు. ఇంటరెస్ట్, పెనాల్ట్ ఇంటరెస్ట్ మాఫీ చేయాలన్నారు. ఆ రెండు పాయింట్స్‌కి రిఫర్ చేయండి. I know that you are a very senior Legislator.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, ప్రజాస్వామ్యములో మరి ముఖ్యంగా మన దేశములో ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకమారు ఎలక్షన్స్ జరుగుతున్నాయి. జరిగినప్పుడు ప్రతి పార్టీ కూడా వారి మేనిఫేస్టో అనేది ఒకటి తీసుకొస్తుంది. మరి ఆ మేనిఫేస్టో చూచి ప్రజలు హర్షించినప్పుడు వారికి అధికారాన్ని కట్టబెడతారు, లేనప్పుడు తోసిపుచ్చుతున్నారు. ఇది జరుగుతూ వస్తోంది. జనతాదళ్ వారు మరి వారి మేనిఫేస్టోలో ...

Sri M. Raghuma Reddy:- Sir, I take strong objection. It is National Front.

Sri J.C. Divakar Reddy:- Sorry, National Front. ఎన్నికలకు ముందు వారు మేనిఫెస్టో రిలీజ్ చేస్తూ మేము అధికారంలోకి వస్తే రు. 10 వేల లోపు ఉన్నటువంటి వారి రుణాలు మాఫీ చేస్తాము అన్నారు. ఆ రోజున వారు మరి కేవలం నేషనలైజ్డ్, గ్రామీణ బ్యాంకులు అన్నది కాకుండా అన్నిటిలో ఉన్నటువంటి రుణాలను అని స్పష్టంగా చెప్పడం జరిగింది. కాని మేము మాత్రం రాష్ట్రములో మా మేనిఫెస్టో ఇచ్చినప్పుడు ఆ ప్రస్తావన ఎక్కడా తీసుకురాలేదు. కాబట్టి దానికి మేము కట్టుబడి ఉండవలసిన అవసరం లేదని మొట్టమొదటగా చెపుతూ - అయితే అక్కడ కూర్చున్నా, ఇక్కడ కూర్చున్నా రైతు సంక్షేమం విషయములో మాత్రం వారికి మేము ఏమాత్రం కూడా తీసిపోమని నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. ఇక్కడ ఒక చిన్న విషయాన్ని మీరు దయ చేసి సహృదయముతో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. సహకార రంగానికి ఇస్తున్నటువంటి రుణాల విషయములో ఆర్థిక వసతులు కల్పిస్తున్నది ఎవరన్నది ఒకమారు అర్థం చేసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. 'నబార్డ్' వారు ఇస్తున్నారు. మరి 'నబార్డ్' ఇచ్చేటటువంటి ఈ డబ్బుకు కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తూ ఉన్నది - షోప్‌ఫీస్ బిజినెస్ చేస్తోంది తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఏ మాత్రం లేదు. మరి కేవలం 'నబార్డ్' ఇస్తున్న దానిపైన, ప్రజల నుంచి వచ్చిన డిపాజిట్స్ పైన ఈ కోపరేటివ్స్ జరుగుతూ ఉన్నాయి. మరి ఈ సందర్భముగా 'నబార్డ్' వారేమో ఒక వైపున మీరు తీసుకున్నటువంటి డబ్బు కట్టండని వొత్తిడి చేస్తున్నారు. మరి ఇది ఒక సైకిల్. ఈ వేళ రు. 10 కోట్లు కడితే నెక్స్ట్ మంత్‌లో మరి కొంత - ఇలా సైకిల్‌గా ఉంటుంది. మరి మొత్తం రేపే వేయలేకపోతే వారు ఇవ్వకపోతే ఎక్కడి నుంచి తీసుకొని రావాలనేది ఒకటి ఉంది. నిన్నటి రోజున అటువైపు ఉన్న ప్రతిపక్ష నాయకులు ప్రతి రంగములోను తక్కువ

డబ్బు కేటాయించారు, మరింత ఎక్కువ కేటాయించాలని ఒక వైపున గోలపెడుతున్నారు, మరొక వైపున మాఫీ చేయాలంటే ఏ రకంగా చేయాలి.

Mr. Speaker:- Mr. Divakar Reddy there are three questions. 1. If it is not possible by the Central Government, are you going to implement write off upto Rs. 10,000 and then interest waiver.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఇప్పుడు ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితులలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెల్గించేదానికి వీలులేని పరిస్థితిలో ఉంది. అది మీకు స్పష్టంగా తెలుసు, ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరం లేదు.

Mr. Speaker:- Are you going to request the Central Government to take up this issue and they come to your rescue.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఈ విషయమ్మె మరి గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ప్రధానమంత్రిగారికి లెటర్ వ్రాయడం జరిగింది - అయ్యా, మీరు ఇచ్చిన వాగ్దానం ప్రజలందరికి ఇచ్చారు కేవలం కోపరేటివ్స్ లేకపోతే నేషనల్మైజ్డ్ బ్యాంక్స్ అని మీరు ఆ రోజున డిస్టింగ్విష్ చేయలేదు కాబట్టి అందరు అర్హులైన వారికి ఇవ్వాలని కోరుతూ ఒక లెటర్ వ్రాయడం జరిగింది.

శ్రీ ఎం ఓంకార్:- అధ్యక్షా.....

శ్రీ జె సి. దివాకర్రెడ్డి:- ఆ విషయానికే వస్తున్నాను, మీరు తొందరపడితే ఎట్లా? ఓంకార్గారూ దయచేసి ఒక్క నిమిషం కూర్చోండి. మాకు రైతులపై సంపూర్ణమైన ప్రేమ, అభిమానం, రైతు సంక్షేమంపట్ల శ్రద్ధ వుంది.

(అంతరాయము)

శ్రీ యం. ఓంకార్:- మూడు వేల రూపాయలవరకైనా మాఫీ చేస్తారా?

మిస్టర్ స్పీకర్:- మీరు దయచేసి కూర్చోండి. మీరు అవసరం వున్నది కన్విన్స్మెంట్గా, బ్రీఫ్గా నేను అడిగాను, దానికి సమాధానం వచ్చింది. ఐ హావ్ ఆల్రెడీ పుట్ దట్ క్వశ్చన్.

శ్రీ యం. ఓంకార్:- మీరు ఆ ప్రశ్న వేయలేదు. ఆల్టర్నేటివ్గా మూడు వేల వరకు లేదా ఐదు వేల వరకు అయినా మాఫీ చేస్తారా?

ప్రభుత్వ దృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల విషయములు : (1) పిన్న సన్నకారు రైతులకు ఇచ్చిన 10,000 రూపాయలలోపు ఋణాలను మాఫీ చేయుటకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి.

మిస్టర్ స్పీకర్ (మంత్రిగారిని ఉద్దేశించి) :- ఓంకార్‌గారు అడిగేది 10 వేల రూపాయలు మాఫీ చేయకున్నా టోకన్‌గా 1 రూపాయి, 10 రూపాయలు, 100 రూపాయలు - ఎంతో కొంత మాఫీ చేస్తామని అంటారా?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- నేను ఆ విషయానికే వస్తున్నాను, అంత తొందరపడితే ఎట్లా? ఎంతో సీరియస్ విషయాన్ని చెపుతున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ రైతుల సంక్షేమం కొరకు, రైతులకు మేలుచేయకపోగా కొంత నష్టమే కలుగజేసిందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

Mr. Speaker:- No controversies please.

(Interruptions)

Nothing will go on record.

శ్రీ యం. రఘుమారెడ్డి:- తాను చేయలేని అసమర్థత ఉంది, చేసే వారిని విమర్శించడం రాజకీయ దురుద్దేశంతో తప్ప మరొకటి కాదు.

Mr. Speaker:- No controversies.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- నేను కాంట్రవర్సీలోకి పోవడంలేదు. ఉన్న విషయాన్ని చెపుతున్నాను. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి మేలు చేయడానికి బదులు ఈ ప్రజలకు XXX చూపించిందని చెపుతున్నాను. XXX చూపించడమే కాదు ...

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, శ్రీ యం. రఘుమారెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

Mr. Speaker:- It will not go on record. You are a responsible Minister, as a responsible Minister, you must co-operate with me. I will take up C.A. No. 2.

(Interruptions)

శ్రీ. జె.సి. దివాకర్‌రెడ్డి:- ఏగ్జాక్టలీ, నేను నా పరిధిని దాటిపోవడంలేదు.

***Expunged as ordered by the Chair.

Mr. Speaker:- No.1. Calling Attention matter is over.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులంతా ఒక్కమారుగా లేచి నిలబడ్డారు)

గౌరవ ప్రతిపక్ష సభ్యులు:- మమ్మల్ని చెప్పనివ్వండి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- మైకు రావడంలేదు.

Mr. Speaker:- (To Sri D.K. Samarasimha Reddy) Kindly help me. Advise you colleagues not to interrupt and help me to proceed further.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I quite see a point in it. What the Minister meant was the expected results could not be achieved. Possibly, he did not say in the terminology what you expected.

Sri M. Raghuma Reddy:- Sir, I am not getting mike.

Mr. Speaker:- Unless I call, mike will not come to anybody.

Sri M. Raghuma Reddy:- But you are giving mike to everybody in the Treasury Benches.

Mr. Speaker:- It is not correct. Do not attribute anything to the Chair.

(Interruptions)

ఆర్డర్‌లో వున్న హౌజ్‌ను డిజార్డర్‌లోకి తేవడానికి ప్రయత్నిస్తే మాపని కష్టతరమవుతుంది. అలాంటి పదజాలం వాడి మీరు ఎంజాయ్ చేయవచ్చు. You are a senior Member. When it is delayed, why are you mentioning?

Sri M. Raghuma Reddy:- Sir, I am taking back my words.

ప్రభుత్వ దృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల విషయములు : (1) చిన్న సన్నకారు రైతులకు ఇచ్చిన 10,000 రూపాయలలోపు ఋణాలను మాఫీ చేయుటకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు గౌరవ అమాత్యవర్యులు చెప్పిన దానిలో ఏమైనా వుంటే తాము ఎక్స్‌పండ్ చేయండి, మాకు అభ్యంతరంలేదు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- నా కంప్లెయింట్ చెపుతాను. మేము లేచినప్పుడు మాకు మైక్ రాకపోవడంపట్ల అబ్జక్షన్ చెపుతున్నాను.

Mr. Speaker:- Unless I call, mike will not come to anybody.

శ్రీ యం. రఘుమారెడ్డి:- రూలింగ్ పార్టీవారు లేచినప్పుడు వారికి మైక్ రావడం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:- దిస్ ఈజ్ ఇన్‌కరెక్ట్.

శ్రీ యం. రఘుమారెడ్డి:- మీ రూలింగ్ ప్రకారం మాకు రావాలి, దానికి ఒప్పుకుంటున్నాం. ఇక కేంద్ర ప్రభుత్వం తాను చేయదలచుకొన్నది చేసింది, ఇవ్వదలచుకున్నది కొంత ఇచ్చింది. స్పష్టంగా ఆర్థిక మంత్రి, ప్రధాన మంత్రి, వ్యవసాయ మంత్రి చెప్పారు. మీ చేతకాని తనానికి, మీరు ఇవ్వలేని దానికి నువ్వు ఏమి ఇస్తావని అనడం ...

మిస్టర్ స్పీకర్:- మీ పదజాలాన్ని కంట్రోల్ చేసుకోండి. హౌజ్‌ను ఆర్డర్‌లో ఉంచండి. అడగవలసింది అడగండి. ఎక్కువ పదజాలం వాడి హౌజ్ టైంను వేస్ట్ చేయకండి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- కేంద్ర ప్రభుత్వం ఇంత ఇస్తామని చెప్పి ఇవ్వింది. నువ్వు ఏమి ఇస్తావు, ఏమి ఇవ్వదలచుకొన్నావు అని మేము అడిగితే కేంద్ర ప్రభుత్వము మొండిచేయి అని, రైతాంగానికి వ్యతిరేకంగా చేస్తున్నారు అని అంటున్నారు.

Mr. Speaker:- You are a senior Member. Why are you mentioning that? ఈ విధంగా ఇన్‌సిస్ట్ చేసే విధంగా మాట్లాడడం మంచిది కాదు.

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారు మాట్లాడేందుకు లేచి నిలబడ్డారు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు రఘుమారెడ్డిగారు మాట్లాడారు. మీరు తరువాత వారిని పిలిచారు. Why should another Member from a party should be allowed to speak. Kindly put an end to this practice.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు అందరికీ, అన్నింటికీ చెప్పనక్కరలేదు.

Mr. Speaker:- Please create good atmosphere.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో వున్న ఆరుకోట్ల మంది రైతాంగాన్ని గురించి మాట్లాడుతున్నాం. ఇప్పుడు అపొజిషన్‌వారుగాని, అలాగే రూలింగ్ పార్టీవారు కాని కనీసం చిన్నకారు, సన్నకారు రైతులకు పది వేల రూపాయల లోపు వున్న రుణాలను మాఫీ చేయాలని మంత్రిగారిని కోరడం జరిగింది. ఇంతమంది కోరుతున్నా వినకుండా ప్రభుత్వం మొండి వైఖరినే అవలంబిస్తున్నందుకు మేము నిరసిస్తున్నాం. ఇది చాలా అన్యాయం, దీనికి తీవ్రంగా గర్హిస్తూ వారు సహకరించనందుకు మేము అందరం వాకౌట్ చేస్తున్నాం.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు)

Sri D.K. Samarasimha Reddy:- Who is the Leader of that party; and the Members are walking out.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- గత శాసన సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన ప్రకారంగా అన్ని రకాల రుణ భారాలను రద్దు చేయనందుకు నిరసనగా ఆనాడు సభనుంచి వాకౌట్ చేసిన ఈనాటి మంత్రిగారు ఇచ్చిన సమాధానానికి నిరసనగా మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఎం. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ సివెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వలేకపోయారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో కొంత 10 వేల రూపాయల లోపు వున్న రుణాలను మాఫీ చేసింది. నాలుగు కాలాల పాటు మీరు అక్కడ వుండదలచుకొంటే కేంద్ర ప్రభుత్వం 10 వేల రూపాలయ లోపు రుణాలను మాఫీ చేసింది. మేము పూర్తిగా మాఫీ చేస్తామనే భావంతో సమాధానం వచ్చేది వుండె. కాని సరైన సమాధానం చెప్పలేదు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రదేశంలో రైతులు రుణాలు కట్టలేకుండా ఆత్మహత్యలు చేసుకొన్నారు. అన్ని పార్టీలవారు తల వంచుకొనే దురదృష్టకరమైన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది. అయినా మీకు చీమ కుట్టినట్టు కావడంలేదు. మీరు బాధ్యతారహితంగా సమాధానాలు ఇస్తున్నారు కాబట్టి అందుకు వ్యతిరేకంగా మా పార్టీవారం వాకౌట్ చేస్తున్నాం.

(బి.జె.పి. కి చెందిన గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వలేక పోయారు. కేంద్ర ప్రభుత్వం 10 వేల రూపాయల లోపు రుణాలను మాఫీ చేసింది. కేంద్ర ప్రభుత్వం యొక్క సలహా ప్రకారంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం 10 వేల రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడానికి ముందుకు రావడంలేదు. వారు XXX మాపిస్తున్నారు, దౌర్జన్యంగా వసూలు చేయడానికి పూనుకొన్నారు.

మిస్టర్ స్పీకర్:– అలాంటి పదాలు వాడకండి. ఆ పదాన్ని మంత్రిగారు వాడితే నేను రికార్డ్‌లోంచి తీసివేశారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రెడ్డి:– ఈ ప్రభుత్వం పేద రైతుల పట్ల, బలహీన వర్గాల పట్ల, చేతి వృత్తులవారి పట్ల నిర్దాక్షిణ్యం వహించడమే కాకుండా వారికి తీరని నష్టాన్ని కలుగ జేస్తున్నారు: కాబట్టి ఈ ప్రభుత్వం విఫలమైనందుకు మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఐ.కి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ యం. ఓంకార్:– అధ్యక్షా, ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక వైఖరికి, మూడు వేల రూపాయలకు వున్న రుణాలను అయినా మాఫీ చేయడానికి అంగీకరించనందుకు నేను కూడా వాకౌట్ చేస్తున్నాను.

(యం.సి.పి.ఐ. సభ్యుడు ఓంకార్‌గారు సభనుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– ఈ రోజు జరిగినటువంటి చర్చలు వాస్తవం కాదు. కేంద్ర ప్రభుత్వం వాస్తవంగా రు. 10 వేలు తీసేస్తామని సంపూర్ణంగా చెప్పలేదు. కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో కూడా సంపూర్ణంగా చెప్పలేదు. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏ రకంగా కూడా రైతులకు పూర్తిగా రుణాలను తీసేస్తామని, పాక్షికంగా తీసేస్తామని గాని ఏ రకమైన హామీ ఇవ్వలేదు. అయితే, నేను చెప్పేది ఏమిటంటే – ఇక్కడ కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కానీ రైతులను కేవలం మాటల్లో మోసం చేస్తున్నారు; కాని ఆచరణలో సహాయపడడం లేదు. కాబట్టి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యొక్క దుర్మార్గమైన వైఖరికి నిరసనగా మేము (సిపిఎంఎల్) ఇద్దరం కూడా వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఎంఎల్ పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేసారు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఇద్దరు తరపున ఒకరే చెప్పుతున్నారు ...

శ్రీ జి. శ్యామ్‌సుందర్ శివాజి (నోంపేట):– అధ్యక్షా, ...

XXX Expunged as order by the Chair.

మిస్టర్ స్పీకర్:- మీరు కూడా వాకౌట్ చేస్తున్నారా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:- మినిష్టర్ నీడ్ నాట్ రిప్లయి ... ప్లీడ్ కోపరేట్ ....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఒక మనవి. మేము కోపరేట్ చేస్తాము సార్. ఇప్పుడు జనరల్‌గా తమకు తెలుసు. నేను చెప్పవలసిన అవసరం లేదు. Just I am referring to the memory of the Chair. The Minister had made a statement. In the midst of the statement, an objection was raised. The Minister would like to add something to his statement. Let him not be stopped.

Mr. Speaker:- Let him add anything to his statement. But one word has created choas. You tell your collegue. They have taken up a very big responsibility. My problem is that your intention may be good or bad, there should be no reaction after a statement is made.

Sri D.K. Samarasimha Reddy:- Sir, Reactions are bound to come for everything.

Mr. Speaker:- People must be tolerable.

Sri K. Yeerannaidu:- We want to say something.

Mr. Speaker:- I am not allowing anybody.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- దురదృష్టవశాత్తూ ...

(శ్రీ కె. ఎర్రన్నాయుడు మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ స్పీకర్:- ఎర్రన్నాయుడుగారూ నేను ఎవరినీ ఎలౌ చేయలేదు.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు మరియు శ్రీ శ్యాంసుందర శివాజీ వాకౌట్ చేసారు)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– దురదృష్టవశాత్తూ నేను చెప్పేది పూర్తిగా వినకుండానే వాకౌట్ చేశారు. అన్నిటికంటే ముఖ్యమైనది చెప్పాల్సి ఉన్నది. ప్రజలపైన, రైతులపైన వాళ్లు ఇంటరెస్టు ఉన్న ప్రభుత్వం కాబట్టి, ఇంటరెస్టు రిబేట్ విషయంలో కొంతమందికి వీమో జనవరిలో అయిపోయింది. 31–3–90 కి మరికొంత మందికి అయిపోతుంది. దాన్ని మరొక నెలపాటు అంటే, ఏప్రిల్ నెలాఖరుకు ఎక్స్‌టెండు చేస్తున్నాము. 5, 5 శాతం రిబేటు ఇవ్వడం జరుగుతుంది.

(2) ఆయకట్టు అభివృద్ధి శాఖలో వ్యవసాయ ఇంజనీరింగ్ పట్టభద్రులను విలీనం చేసుకొనుటను గూర్చి.

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి):– సేట్‌మెంటు వారి దగ్గర ఉన్నది కాబట్టి పదువకుండా క్లుప్తంగా చెప్పుతాను. తమరు కాలాన్ని పొదుపు చేస్తున్నారు కాబట్టి. కమాండు ఏరియా డెవలప్‌మెంటులోని ఎగ్రికల్చరు ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్‌ను పెట్టాలని అక్కరలేదు. వారికి ఇతర ఎవెన్యూస్ కూడా ఉన్నాయి. యధార్థానికి ఎగ్రికల్చరు యూనివర్సిటీలో – బాపట్లలో 1983–84 లో ఫస్టు బ్యాచ్ ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్ కొరకు స్టూడెంట్స్‌గా రిక్రూట్ కావడం జరిగింది. ఫస్టు బ్యాచ్ 1987లో పూర్తి అయింది. కమాండు ఏరియా డెవలప్‌మెంటు అనేది వేరియస్ డిపార్టుమెంట్సుతో కూడినది. ఎగ్రో ఇండస్ట్రీస్ ఉన్నాయి. వాటన్నిటినీ పరిశీలించడానికి ఒక హైపవర్ కమిటీని వేయడం జరిగింది. దానిలో సెక్రటరీ ఫుడ్ అండ్ ఎగ్రికల్చరు, కమాండు ఏరియాకు సంబంధించిన ఒకతను, వైస్ ఛాన్సలర్ ఒకరు, (అనాటి ఎంఎల్ఏ) బాపట్ల ఎంఎల్ఏ శ్రీ యు.వెంకటేశ్వర్లు గారిని నియమించడం జరిగింది. వారు రిపోర్టు 24–2–1990 న ఇవ్వడం జరిగింది. 14–3–1990వ తేదీన సెక్రటరీ ఎగ్రికల్చరుగారు యీ క్రింది అధికారులతో సమావేశం జరపడం జరిగింది. డైరెక్టరు ఆఫ్ హార్టికల్చరు, కమీషనరు ఆఫ్ పంచాయతీరాజ్, కమీషనరు ఆఫ్ మార్కెటింగు, డైరెక్టరు ఆఫ్ సెరికల్చరు, మేనేజింగు డైరెక్టరు ఆఫ్ ఎగ్రో ఇండస్ట్రీస్, ఆంధ్రప్రదేశ్ సీడ్స్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ మేనేజింగు డైరెక్టరు, పంచాయతీరాజ్ సెక్రటరీ, సెక్రటరీ ఇరిగేషన్ అండ్ కమాండు ఏరియా డెవలప్‌మెంటు, ఇంజనీర్ ఇన్ చీఫ్, మేనేజింగు డైరెక్టరు ఎ.పి. ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఉన్నారు. వీటన్నిటిలో కూడా యీ ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్‌ను ఎకామడేట్ చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లుగా ప్రిలిమినరీ మీటింగులో తేలింది. త్వరలో మీటింగు వేసి ఎగ్రికల్చరు గ్రాడ్యుయేట్స్‌కు గేన్‌ఫుల్ ఎంప్లాయిమెంటు వేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, హైపవర్ కమిటీ యొక్క సిఫార్సులను మాకు కుడా అందించాలి. రెండవది – ఇప్పటికే 95 మంది మూడు బ్యాచీలుగా ఉన్నారు. ఎగ్రికల్చరు ఇంజనీర్సు బయటకు వచ్చారు వడివి. మీరు అన్నట్లుగా ఇది కేవలం కమాండు ఏరియా

డెవలప్‌మెంటు ఒకటే కాదు. ఎగ్రో ఇండస్ట్రీస్ ఉన్నదీ, స్మాల్ ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఉన్నది. వారు కూడా అప్పుడు హామీ ఇచ్చారు. వీటి ఆధారంగా ఈ కోర్సును ప్రారంభించడం జరిగింది. ఇప్పటికే 95 మంది ఉత్తీర్ణులు అయి బయట ఉన్నారు. కనీసం ఒక నెల రోజుల్లో అయినా వీరిని అబ్‌సార్బ్ చేసుకునే విధంగా నిర్ణయింతేసుకుంటారా? హామీ ఇస్తారా?

శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి:– ఒక్క కమాండు ఏరియా డెవలప్‌మెంటు నుంచి మాత్రమే లెటరు వెళ్ళింది. అది కూడా పాసిబుల్, ఎగ్రికల్చరు గ్రాడ్యుయేట్స్ అని'.. మేము తేసుకుంటామని చెప్పలేదు.

శ్రీ ఎం. ఓంకార్:– అన్నారు. వారు వ్రాసిన జి.వో.ఆర్.టి. నెం. 330, dt. 17-12-1977, దీంట్లో ఏ రకంగా వీరిని అబ్‌సార్బ్ చేసుకోవడానికి వీలు ఉంటుంది, రెగ్యులర్ ఇంజనీర్సును తొలగించి వీరిని తీసుకోవాలని చెప్పారు. బి.ఇ., బిటెక్ వారిని తేసేసి ఎగ్రికల్చరు ఇంజనీర్సను తేసుకొంటున్నామని రాశారు. రెండు లెటర్స్ ఉన్నాయి. లెటరు నెం. 869, రిజిస్ట్రార్ ఎగ్రికల్చరు యూనివర్సిటీకి వ్రాసిన లెటర్‌లో కూడా మేము ఎగ్రికల్చరు గ్రాడ్యుయేట్స్‌ను రిక్రూట్ చేస్తున్నామని అన్నారు. ఖచ్చితంగా పాజిటివ్ హామీ ఇచ్చారు. ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ వారు హామీ ఇచ్చారు. సంవత్సరానికి 10 మందిని తీసుకుంటామని; ఎగ్రో ఇండస్ట్రీస్‌వారు 5 సంవత్సరాలలో, సంవత్సరానికి 5 మందిని తీసుకుంటామని చెప్పారు. అందువల్ల బాపట్లలో యీ కోర్సును ప్రారంభించడం జరిగింది.

శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి:– కమాండు ఏరియా డెవలప్‌మెంటు ఒక సెపరేట్ డిపార్ట్‌మెంటు. వారి కేడర్ ఎక్కడా లేదు మన రాష్ట్రంలో. కమాండు ఏరియా ఒక ఆయకట్టు ప్రాజెక్టు క్రింద లక్ష ఎకరాలు సాగులోకి తేసుకురావాలంటే ధనవంతులు, శక్తి గలవారు చేసుకుంటారు. ఆఫ్‌ది ప్లెపుల్నెన్, బిలోది ప్లెపుల్నెన్ క్రింద సాగుచేయడానికి ఒక కమాండు ఏరియా ఏజెన్సీని క్రియేట్ చేయడం జరిగింది. దానిలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంటు మొదలు కొని ఎగ్రికల్చరు డిపార్ట్‌మెంటు, కోపరేటివ్ డిపార్ట్‌మెంటు నుంచి కొంతమందిని తేసుకుంటారు. వీరే కాకుండా స్టాటిస్టిక్ డిపార్ట్‌మెంటు నుంచి కూడా తేసుకుంటారు. వీరందరూ కలిసి ఆ లక్ష ఎకరాలను లోన్ ద్వారా, ఎగ్రికల్చరు డిపార్ట్‌మెంటు ఇన్‌పుట్స్ ఇచ్చి, పని చేసి మూట కట్టుకుని ఇంకో ప్రాజెక్టుకు పోతున్నారు. అలాగే, జరుగుతున్న దాంట్లో ఒక డిపార్ట్‌మెంటు అంటూ, కమాండు ఏరియా కేడర్ అంటూ సెపరేట్‌గా లేదు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంటు వారి మీటింగు జరుగుతున్నది కాబట్టి హౌసులో చెప్పడం మంచిది కాదు. దీని నిర్ణయంతేసుకోలేదు. కాని డెప్యూట్ చేయడానికి ప్రిఫరెన్సు ఎగ్రికల్చరు గ్రాడ్యుయేట్స్‌కు ఇవ్వడంజరుగుతుంది. 95 మంది తమరు అన్నారు. వేరియస్ డిపార్ట్‌మెంట్సులో ఇప్పటికే, ఇక్కడ కాదు, వేరే దగ్గర ఎంప్లాయి అయ్యారు. వీరిని త్వరగా

ఎక్కడెక్కడ అబ్‌సార్బు చేయడానికి అవకాశం ఉందో దాని గురించి యోచన చేసి తప్పకుండా అబ్‌సార్బ్ చేయడానికి చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్:– కనీసం టెన్‌మే బౌండు పెట్టండి? రెండు నెలలలో చేస్తారా? హైపవర్ కమిటీ రెకమండేషన్స్ కాపీ అందించాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– డిస్కషన్‌లో ఉన్నప్పుడు, ప్రభుత్వం ఆమోదించక ముందే రెకమండేషన్స్ కాపీ ఇవ్వడం జరగదు.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్):– వాటర్ మేనేజ్‌మెంటు ఫీల్డు లెవెల్ అండర్ కమాండు ఏరియా క్రింద అభివృద్ధి చేయాలనే 1978లో రెకమండ్ చేయడం జరిగింది. ఎగ్రికల్చరు యూనివర్సిటీస్‌కు రెకమండ్ చేయడం జరిగింది. వీటి ఉద్దేశ్యంతోటే యీ డిగ్రీ కోర్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు 95 మంది బయటికి వచ్చారు. వారికి డిపార్ట్‌మెంటులో ఉద్యోగం చూపించక పోతే దె విల్ బి కన్‌సిడర్డ్ యాజ్ ఇంటర్ మీడియేట్ స్టూడెంట్స్. వారికి ఎక్కడ కూడా ఉద్యోగాలు దొరికే పరిస్థితి ఉండదు. ఖచ్చితంగా వివిధ గవర్నమెంటు డిపార్ట్‌మెంట్సులలో తీసుకోవడం అత్యవసరం. అయితే, మంత్రిగారు త్వరలో ఒక హైలెవల్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రెకమండేషన్స్ ఇవ్వడం జరిగింది. ఆ రెకమండేషన్స్‌ను తు.చ. తప్పకుండా మీరు పాటిస్తారా? ఇంప్లిమెంటు చేయడానికి ముందుకు వస్తారా? మీ కాంప్రహెన్సివ్ రిక్రూట్‌మెంట్ పాలసీ ఏమిటి? వీరి విషయంలో నిర్దుష్టమైన ఆలోచన ఏమిటి? ఫిబ్రవరి 17 నుండి వారు యిన్‌డెఫినెట్ హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారు. వారి మీద రిపెర్‌కసివ్ మెజర్స్‌ను, క్యాన్సిల్ చేయడం, రిటెస్ట్రిక్షన్ చేయడం, మొదలైనవి వైస్–ఛాన్సిలర్ ద్వారా చేయడం జరిగింది. అటువంటి మెజర్స్‌ను తీసివేయవలసిందిగా కోరుతున్నాను.

ఒక గౌరవ సభ్యుడు:– అధ్యక్షా, ప్రభుత్వపరంగానే కాకుండా ఏదైనా ప్రైవేటు సంస్థ నుండి, ఫైనాన్షియల్ యినిస్టిట్యూషన్స్ నుండి ఉదారంగా లోన్స్ యిచ్చే అవకాశం ఈ ప్రభుత్వ దృష్టిలో వుందా? అదే విధంగా ఏమీ అవకాశం లేనప్పుడు కోర్సును వైండ్ అప్ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, సభ్యులందరూ అడిగిన విషయం నిజంగా వుంది. బాపట్లలోని అగ్రికల్చరల్ యూనివర్సిటీ వారు ఈ కోర్సును మొదట ప్రవేశపెట్టారు. ఇది నాలుగు సంవత్సరాల కోర్సు మంత్రిగారు వివరాలన్నీ చెప్పారు. ఇప్పటికి దాదాపుగా మూడో, నాలుగో బ్యాచెస్ వచ్చాయి. ఈ కోర్సును ప్రారంభించి ఏడు సంవత్సరాలు అయింది. ఒక్కో బ్యాచ్‌కి 30 నుండి 35 మందిదాకా విద్యార్థులు వుంటారు. వారిని కన్వీనర్స్ చేయడం కోసం, ఆలోచించి, ఆ దృష్టితో అనాటి ప్రభుత్వం హైపవర్ కమిటీని

వేయడం జరిగింది. ఆ కమిటీ వారు కొన్ని రికమండేషన్స్ చేశారు. వీరిని అబ్జార్బ్ చేసుకోవడానికి ఏ పద్ధతులు అవలంబించాలన్న విషయంలో వ్రా పవర్ కమిటీ వారు కొన్ని గ్రేడ్‌లెన్స్ యిచ్చినట్లుగా అర్థం అవుతోంది. ఇంకా చర్చలు ఎందుకో నాకు అర్థం కావడం లేదు. నేను మంత్రిగారికి ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. ఇప్పటికే రోజులు గడిచాయి. సంవత్సరాలు గడిచాయి. వీరికి ఉద్యోగాలు వచ్చే అవకాశం లేదు. ఇకముందు కూడా యిదే పద్ధతి కొనసాగుతే లాభం లేదు. ఆనాడు కావాలని ప్రభుత్వం ఆ కోర్సును యింట్రడ్యూస్ చేసింది. ఏజ్ బార్ సమస్య కూడా వుంది. వీరి విషయం సాను భూమ్‌తో పరిశీలించి వ్రా పవర్ కమిటీ యిచ్చిన సూచనల మేరకు, వీరిని అబ్జార్బ్ చేసే ప్రయత్నాలు చేస్తారా?

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఎగ్రికల్చరల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ గురించి 304 రూల్ క్రింద అడిగాను. వ్రైస్ ఛాన్సలర్ తోటి ఎక్స్‌పర్ట్ కమిటీని వేశారు. డిపార్ట్‌మెంట్‌ను కన్‌సల్ట్ చేసి వారు ఒక తుది నిర్ణయానికి రావలసి వుంటుంది. కాడా, యింకా సంబంధిత డిపార్ట్‌మెంట్స్‌ను కన్‌సల్ట్ చేసి, ఒక ఫ్రెనాలిటీకి వచ్చింది. రిక్రూట్‌మెంటు ఎప్పుడు ఎరయిజ్ అయితే అప్పుడు వారికి అవకాశం యివ్వండని యిన్‌స్ట్రక్ట్ చేయడం జరిగింది. ఇది చాలా సింపుల్ యిస్యూ మరలా కమిటీ అవసరం లేదు.

శ్రీ జి. చిన్నారెడ్డి:– అధ్యక్షా, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సు 1983 లో ప్రారంభించబడింది. కాలేజీని ప్రారంభించే ముందే ప్రభుత్వానికి ఒక అవగాహన వుండాలి. ఈనాడు ఒక కాలేజ్ తెరుస్తున్నామంటే, ఆ కాలేజ్ ద్వారా పాస్ అయి వచ్చే గ్రాడ్యుయేట్స్ సర్వీసెస్ ప్రభుత్వానికి అవసరం వుండి, వారిని అబ్జార్బ్ చేసుకునే కెపాసిటీ వుంటేనే ఆ కాలేజీ ఓపెన్ చేయవలసి వుంటుంది. ఇప్పటికి మూడు బ్యాచెస్ బయటకు వచ్చినా, యింత వరకూ ఎవరినీ ప్రభుత్వ ఉద్యోగాలలో అబ్జార్బ్ చేసుకోలేదు. తమ ద్వారా మంత్రి వర్యులకు ఒక సలహా ఇవ్వదలచుకున్నాను. వీరికి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లోను, అగ్రో యిండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌లోను ఉద్యోగావకాశాలు వున్నాయి. అంతే కాకుండా ఈనాడు కర్షక పరిషత్, సింగిల్ విండో సంస్థలకు బదులుగా ప్రతి మండల హెడ్‌క్వార్టర్స్‌తో అగ్రో సర్వీస్ సెంటర్‌ను ఓపెన్ చేయగలుగుతే, మనం ఎగ్రికల్చరల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ను ఎంప్లాయ్ చేయడానికి అవకాశం వుంటుంది. ఇందాకా గౌరవసభ్యులు వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ వీరికి వయోపరిమితి కూడా దాటిపోయే ప్రమాదం వున్నట్లుగా చెప్పారు. ఇప్పటివరకు 3 బ్యాచెస్ బయటకు వచ్చాయి. 1978 తరువాత యింతవరకు రిక్రూట్‌మెంట్స్ లేవు. 12 సంవత్సరాలుగా ఫ్రెష్ రిక్రూట్‌మెంట్స్ లేకుండా వున్నాయి. 22, 23 సంవత్సరాల వయసులో పాస్ అయినారనుకుంటే, పన్నెండు సంవత్సరాలు తరువాత వారికి వయోపరిమితి దాటి పోతుంది. వీరి విషయంలో ప్రభుత్వాన్ని సానుభూతి చూపించవలసిందిగా కోరుతున్నాను. ఈ సందర్భంగా ఒక సలహా ఇవ్వదలచుకున్నాను. ఎగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్స్ విషయంలో స్పెషల్ అసిస్టెంట్, గ్రేడ్ – వన్ పోస్టులు చాలావరకు ఖాళీగా వున్నాయి. ఎగ్రికల్చరల్

వేయడం జరిగింది. ఆ కమిటీ వారు కొన్ని రికమండేషన్స్ చేశారు. వీరిని అబ్జార్బ్ చేసుకోవడానికి ఏ పద్ధతులు అవలంబించాలన్న విషయంలో వ్రా పవర్ కమిటీ వారు కొన్ని గ్రేడ్‌లెన్స్ యిచ్చినట్లుగా అర్థం అవుతోంది. ఇంకా చర్చలు ఎందుకో నాకు అర్థం కావడం లేదు. నేను మంత్రిగారికి ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. ఇప్పటికే రోజులు గడిచాయి. సంవత్సరాలు గడిచాయి. వీరికి ఉద్యోగాలు వచ్చే అవకాశం లేదు. ఇకముందు కూడా యిదే పద్ధతి కొనసాగుతే లాభం లేదు. ఆనాడు కావాలని ప్రభుత్వం ఆ కోర్సును యింట్రడ్యూస్ చేసింది. ఏజ్ బార్ సమస్య కూడా వుంది. వీరి విషయం సాను భూమ్‌తో పరిశీలించి వ్రా పవర్ కమిటీ యిచ్చిన సూచనల మేరకు, వీరిని అబ్జార్బ్ చేసే ప్రయత్నాలు చేస్తారా?

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఎగ్రికల్చరల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ గురించి 304 రూల్ క్రింద అడిగాను. వ్రైస్ ఛాన్సలర్ తోటి ఎక్స్‌పర్ట్ కమిటీని వేశారు. డిపార్ట్‌మెంట్‌ను కన్‌సల్ట్ చేసి వారు ఒక తుది నిర్ణయానికి రావలసి వుంటుంది. కాడా, యింకా సంబంధిత డిపార్ట్‌మెంట్స్‌ను కన్‌సల్ట్ చేసి, ఒక ఫ్రెనాలిటీకి వచ్చింది. రిక్రూట్‌మెంటు ఎప్పుడు ఎరయిజ్ అయితే అప్పుడు వారికి అవకాశం యివ్వండని యిన్‌స్ట్రక్ట్ చేయడం జరిగింది. ఇది చాలా సింపుల్ యిస్యూ మరలా కమిటీ అవసరం లేదు.

శ్రీ జి. చిన్నారెడ్డి:– అధ్యక్షా, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సు 1983 లో ప్రారంభించబడింది. కాలేజీని ప్రారంభించే ముందే ప్రభుత్వానికి ఒక అవగాహన వుండాలి. ఈనాడు ఒక కాలేజ్ తెరుస్తున్నామంటే, ఆ కాలేజ్ ద్వారా పాస్ అయి వచ్చే గ్రాడ్యుయేట్స్ సర్వీసెస్ ప్రభుత్వానికి అవసరం వుండి, వారిని అబ్జార్బ్ చేసుకునే కెపాసిటీ వుంటేనే ఆ కాలేజీ ఓపెన్ చేయవలసి వుంటుంది. ఇప్పటికి మూడు బ్యాచెస్ బయటకు వచ్చినా, యింత వరకూ ఎవరినీ ప్రభుత్వ ఉద్యోగాలలో అబ్జార్బ్ చేసుకోలేదు. తమ ద్వారా మంత్రి వర్యులకు ఒక సలహా ఇవ్వదలచుకున్నాను. వీరికి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లోను, అగ్రో యిండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌లోను ఉద్యోగావకాశాలు వున్నాయి. అంతే కాకుండా ఈనాడు కర్షక పరిషత్, సింగిల్ విండో సంస్థలకు బదులుగా ప్రతి మండల హెడ్‌క్వార్టర్స్‌తో అగ్రో సర్వీస్ సెంటర్‌ను ఓపెన్ చేయగలుగుతే, మనం ఎగ్రికల్చరల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ను ఎంప్లాయ్ చేయడానికి అవకాశం వుంటుంది. ఇందాకా గౌరవసభ్యులు వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ వీరికి వయోపరిమితి కూడా దాటిపోయే ప్రమాదం వున్నట్లుగా చెప్పారు. ఇప్పటివరకు 3 బ్యాచెస్ బయటకు వచ్చాయి. 1978 తరువాత యింతవరకు రిక్రూట్‌మెంట్స్ లేవు. 12 సంవత్సరాలుగా ఫ్రెష్ రిక్రూట్‌మెంట్స్ లేకుండా వున్నాయి. 22, 23 సంవత్సరాల వయసులో పాస్ అయినారనుకుంటే, పన్నెండు సంవత్సరాలు తరువాత వారికి వయోపరిమితి దాటి పోతుంది. వీరి విషయంలో ప్రభుత్వాన్ని సానుభూతి చూపించవలసిందిగా కోరుతున్నాను. ఈ సందర్భంగా ఒక సలహా ఇవ్వదలచుకున్నాను. ఎగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్స్ విషయంలో స్పెషల్ అసిస్టెంట్, గ్రేడ్ – వన్ పోస్టులు చాలావరకు ఖాళీగా వున్నాయి. ఎగ్రికల్చరల్

గ్రాడుయేట్స్‌ను ఆఫీసర్లుగా వేసుకోలేకపోయినట్లయితే, ఈ యొక్క స్పెషల్ అసిస్టెంట్ గ్రేడ్-వన్ పోస్టులలో ఎపాయింట్ చేసి, తరువాత ప్రమోషన్ యిచ్చి అగ్రికల్చరల్ ఆఫీసర్స్‌గా అబ్జార్బ్ చేసుకోవచ్చు.

శ్రీ యస్. జనార్ధనరెడ్డి:- నేను గతంలో మనవి చేసినట్లుగా, కమిటీ నిర్ణయించిన తరువాత, ఫిబ్రవరి 24వ తేదీనాడు రిపోర్టు యిచ్చారు. మార్చి 14వ తేదీనాడు ఎగ్రికల్చరల్ సెక్రటరీ గారిని, శ్రీ నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా యితర అధికారులను అందరినీ పిలిచి మీ డిపార్ట్‌మెంట్స్‌లో ఏమి ఖాళీలు వున్నాయి? అబ్జార్బ్ చేసుకుంటారా అని అడిగాము. నా వ్యక్తిగత అభిప్రాయం కూడా, అగ్రో యిండస్ట్రీస్ ద్వారా, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కానివ్వండి, అగ్రికల్చరల్ బేస్డ్ యిండస్ట్రీస్, లేదా అగ్రో యిండస్ట్రీస్‌లో ఎంప్లాయ్‌మెంటుకు అవకాశాలు వున్నాయి. నెసనరీ మీటింగ్ పెట్టుకొని, ఆ తరువాత వారిని అబ్జార్బ్ చేసుకోవడానికి, వారిని ఎంప్లాయ్ చేసుకోవడానికి అవకాశం వుందని మనవి చేస్తున్నాను. ఓంకార్ గారు చెప్పినట్లు పది రోజులా, నెలా అని అనుకుంటే సరిపోదు. ఇంత త్వరగా మూవ్ అవుతున్న ప్రభుత్వాన్ని తరమ వద్దని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- I am adjourning the House for the tea-break.

(The House then adjourned at 12-00 noon)

సభ తరిగి మధ్యాహ్నం 12-20 గం.లకు సమావేశమ్మైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

అనధికార తీర్మానము

o **మిగులు భూమిని, భూమిలేని పేదలకు, అవసరమ్మైన వారికి పంపిణీ చేయుటకు సుప్రీం కోర్టు తీర్పులో యిచ్చిన ఆదేశాలు ప్రకారం, భూసంస్కరణల చట్టాన్ని సవరించవలసిందిగా సిఫార్సు చేయుటకు.**

మిస్టర్ స్పీకర్:- చిన్నమల్లయ్య గారూ, మీరు నాన్ అఫిషియల్ రెసల్యూషన్ మూవ్ చేయండి.

శ్రీ డి. చినమల్లయ (ఇందుర్తి):- అధ్యక్ష, "మిగులు భూమిని, భూమిలేని పేదలకు, అవసరమ్మైన వారికి పంపిణీ చేయుటకు సుప్రీంకోర్టు తీర్పులో యిచ్చిన ఆదేశాల ప్రకారం, భూసంస్కరణల చట్టాన్ని సవరించవలసిందిగా" నేను ప్రతిపాదిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- రెజల్యూషన్ మూవ్డ్.

ప్రభుత్వ బిల్లు

1990 ఆంధ్రప్రదేశ్ ధన వినియోగ బిల్లు

Mr. Speaker:- Now, the Minister for Finance will move the Appropriation Bill.

Sri K. Rosaiah:- Sir, I beg to introduce the Andhra Pradesh Appropriation Bill, 1990.

Mr. Speaker:- Motion moved. Now, Mr. Purushotham Reddy will speak.

శ్రీ బి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, దుర్భర వారసత్వ భారంలో, అత్యంత కిష్ట పరిస్థితిలో ఈ బడ్జెటును ప్రవేశపెట్టడం జరిగిందని ఆర్థిక శాఖామంత్రిగారు తమ బడ్జెట్ ప్రసంగంలో సుదీర్ఘంగా చెప్పారు. గవర్నరుగారి ప్రసంగంలో కానీ దానిపైన ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమాధానంలో కానీ, వారు కూడా బహుముఖమైన అన్ని రంగాలలో కూడా వత్తిడి ఉందనేది అర్థం చేసుకుని, ఆ సమస్యలను పరిష్కారం చేసుకోడానికి జాగ్రత్తగా మెలగాలని ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ఏదైనా కానీ, ఒక రోగికి, ఆ రోగానికి చికిత్స చేయాలంటే, ముందు ఆ రోగాన్ని అర్థం చేసుకుంటూ, దానికి కారణాలు తెలుసుకుంటూ చికిత్స చేయాలి కానీ లేకపోతే చెయ్యలేరు. అదే విధంగా ఈనాడు సమస్యల అవగాహన లేకుండా, వాటిని అర్థం చేసుకోకుండా, సమస్యలకు కారణాలు తెలుసుకోకుండా, సమస్యలను పరిష్కారం చెయ్యలేము. ఈ నాడు సమాజంపై గల వత్తిడి అనేక రకాలుగా ఉంది. గతం ఎప్పుడయినా వర్తమానం మీద తన ప్రభావాన్ని చూపకుండా ఉండదు. వర్తమానం భవిష్యత్తుకు మార్గదర్శం అవుతుంది. ప్రధానంగా ఈనాడు వత్తిడిని ఎదుర్కుంటున్న కొన్ని రంగాలను మీ దృష్టికి తెస్తాను. ఆర్థిక వత్తిడి, సాంఘిక సమస్యలపై వత్తిడి, రాజకీయంగా - డైనమిక్స్ ఆఫ్ గ్రూప్స్, ప్రెషర్స్ వల్ల జరిగిన వత్తిడి, యువకులలో, విద్యార్థులలో - గత కాలంలో జరిగిన కొన్ని ఉద్యమాలు - యాంటీ రిజర్వేషన్స్ ఉత్తరోత్తా వత్తిడి వల్ల సమాజపరంగా జరిగిన ఘర్షణలు, ప్రధానంగా నక్సలైట్స్ సమస్యలు, పరిపాలనా సంస్కరణల పేరుతో పరిపాలనలో వచ్చిన వత్తిడి, గ్రామీణ వ్యవస్థలో పాలనా వ్యవస్థ లేకపోవడం వంటి ఆరు విధాలైన వత్తిడులు, ఏ విధంగా సమాజాన్ని ఉక్కిరి బిక్కిరి చేసాయో, సమాజం పైన ఎంత భారం వేయబడిందో సభ దృష్టికి తెస్తాను. మొదటిది, ఆర్థికపరంగా వత్తిడి: కొన్ని ఉదాహరణలు మీ దృష్టికి తెస్తాను: అతివృష్టి వల్ల, అనావృష్టి వల్ల కానీ విధానాల వల్ల కానీ, వాటి ఆచరణల వల్ల కానీ వచ్చిన వత్తిడిని గురించి ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను. 1988-89, 1989-90 సంవత్సరాలకు సంబంధించి పంటల విషయంగా మాస్తే ఖరీఫ్ 4 లక్షల టన్నుల వరకూ ఆహారధాన్యాల ఉత్పత్తి 1989-90లో తగ్గిందని ఆర్థిక మంత్రిగారు చెప్పారు.

పారిశ్రామిక ఉత్పత్తిలో 1989-90 5.1 శాతం తగ్గినట్లు చెప్పారు. విద్యుత్ కొరత ఎక్కువగా ఉంది. ఉత్పత్తి తగ్గింది. ఈ విధంగా తగ్గిన పరిస్థితులలో, తిరిగి పెంచడానికి కావలసిన ప్రయారిటీల గురించి, దేనికి ఏ విధంగా సర్దిన ప్రయారిటీ ఫిక్స్ చేయాలి అనేది సభకు వివరంగా చెప్పారు. రాష్ట్ర ప్రణాళికను, పన్నులను పోల్చి చూస్తే గత 7 సంవత్సరాలలో విధానాల అవగాహన, రాష్ట్ర ప్రణాళికలో అవగాహన ఏ విధంగా ఉందనేది తమ దృష్టికి తెస్తాను. 1982-83లో రాష్ట్ర పన్నులు రు. 808 కోట్లు. రాష్ట్ర ప్రణాళిక రు.650 కోట్లు. 1989-90లో రాష్ట్ర పన్నులు రూ.2,399 కోట్లు. రాష్ట్ర ప్రణాళిక రు.1400 కోట్లు అని చెప్పి రు. 1250 కోట్లకు తగ్గించారు. అదేవిధంగా 1990-91లో పన్నులు ఒక్క నయాపైసా కూడా పెంచకుండా రు. 1445 కోట్ల నుంచే దాదాపు రు.1617 కోట్ల వరకూ ఈ రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి ప్రయత్నం జరుగుతున్నదని భావించవచ్చు అని ఆర్థిక శాఖామాత్యులు తెలిపిన విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఒకప్రక్క విధానాలు, విధానాల అవగాహనలు అభివృద్ధి మధ్య రాష్ట్ర పన్నుల ప్రణాళికా విధానం యొక్క అవగాహనలో ఎలాంటి అవగాహన లేకుండా కేవలం అభివృద్ధి మధ్య, సంపద మధ్య అభివృద్ధితోబాటు సాంఘిక న్యాయం, సమతుల్యం మాడడానికి, ఈ రెండింటినీ రెండు కళ్లగా చూడడానికి సరిపోయే విధానాలూ లోప భూయిష్టంగా జరిగాయని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. దాని వక్తిడి అతి భారంగా ఉంది. దానితోబాటు ఆచరణ విధానాలలో గవర్నమెంటు ఏవిధంగా ఆచరించడం అన్న విషయం నేను మీకు చెబుతున్నాను. ఏ వ్యవస్థలోనైనా రాజకీయ ప్రభావం సమాజం మీద పడుతుంది. సమాజం యొక్క ప్రభావం వ్యక్తిపైన పడుతుంది. ఈ మూడూ అవిభాజ్యమైన విషయాలు, రాజకీయాలు అన్నప్పుడు, ఆయా రాజకీయాల్లో వచ్చిన ప్రభుత్వాల విధానాలు, ఆచరణలూ, ముఖ్యంగా అది ప్రజలకు విశ్వాసం కలిగించడంలో గానీ, అవిశ్వాసం కలిగించడంలో గానీ ప్రభావము ప్రజలపైన పడుతుందీ అన్న విషయం మాత్రం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఆ విధంగా ఆచరణ సంభవించినప్పుడు మనం ఆ ప్రభుత్వం యొక్క విధానాలు 7 సంవత్సరాల నుంచీ తీసుకొన్నప్పుడు – వైట్ పేపర్‌ద్వారా కానీ, గవర్నరు ప్రసంగం ద్వారా గానీ బడ్జెటు ప్రసంగంద్వారా గానీ లేదా ముఖ్యమంత్రి ఇతరత్రా బయట చెప్పిన ఉపన్యాసాలద్వారా సవివరంగా, ఏమాత్రం రెచ్చగొట్టకుండా పరిస్థితిని పూర్తిగా అర్థం చేయడానికి మాత్రమే ప్రయత్నం చేశారు. వైట్ పేపర్ ఇచ్చినప్పుడు దానిమీద ఏవిధమయిన విషయాలూ చెప్పకుండా అంకెలు అడుగుతున్నారు. ఆ అంకెల గారడీలోకి పోదలచుకోలేదు. అంకెలకన్నా ప్రధానమయినది అవగాహన. ఆ అవగాహన యొక్క ప్రభావం సమాజం మీద ఏవిధంగా పడుతుంది అన్న విషయం మాట్లాడుతున్నాను. వైట్‌పేపర్ సంబంధించి కొన్ని డి.ఓ.ల ద్వారా గతంలో వచ్చిన పరిస్థితులూ, ఎంత డబ్బు దుబారా అయిందీ అన్న విషయం మీదృష్టికి తీసుకు వస్తున్నాను. దాని కాపీ ఒకటి మీకు పంపిస్తున్నాను. అది ఆర్థిక శాఖామాత్యుల వారికి పంపించి దానిపైన సవివరంగా వివరణ ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

(ఉప సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

(ఒక పేపర్ అధ్యక్షుల వారికి అందచేయడమైనది)

149 డి.ఓ.ల ద్వారా కొన్ని వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయినట్లు వైట్ పేపర్‌పై ఇచ్చిన ఒక రియాక్షన్, ఒక రెవ్యూ ప్రముఖ దినపత్రికలో వచ్చిన ఆర్టికల్ మీ

దృష్టికి పంపించినాను. దానిలో ఉన్న కొన్ని జి.ఓ.లను ఈ సభాదృష్టికి మీద్వారా తేసుకు వస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- టెన్ లిమిటెడ్‌గా ఉంది. క్లుప్తంగా చెప్పండి.

శ్రీ టి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, అందులో ఉన్న పాయింట్స్ చెబుతాను. చీఫ్ విప్‌గారు నాకు అరగంట సమయం కేటాయించారు. ఇవన్నీ వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది. మీరు ఎప్పుడు కూర్చోమంటే అప్పుడు కూర్చుంటాను.

"G.O.Ms.No. 332 of March 1989, with retrospective effect, resulting loss of Revenue to Government upto Rs.2.00 crores - G.O.Ms.No. 8175 dated: 13.2.80 with retrospective effective resulting loss of Revenue to Government - and beneficiaries are a few individuals. -

G.O.Ms.No. 174, dated: 13.2.80 resulting loss of Rs. 2 crores-beneficiaries a few individuals -

G.O.Ms.No. 398, dated 22.4.80 - loss of 1 crore of rupees - beneficiaries are a few individuals -

G.O.Ms.No. 120, dated 20.7.88 loss of Rs. 30 crores - beneficiaries are a few individuals -

G.O.Ms.No. 938, dated 16.9.89, loss of Rs. 30 crore - beneficiaries are a few individuals. -

G.O.Ms.No. 78, dated 24.1.87 - loss of Rs. 10 crores -

Sir, Of all the 149 G.Os., on various occasions issued by the N.T.R. Government, we could lay our hands on half a dozen G.Os. When all the G.Os. are analysed, the loss may be upto a few hundred crores of rupees ....." దీనిని మీద్వారా సభాదృష్టికి తేసుకు వస్తున్నాను. విధానాల ద్వారా, ఆచరణ ద్వారా ఆర్థికమైన వత్తిడి ఈ రాష్ట్రంపైన ప్రజలపైన, ఈ రోజున ఉన్న పరిస్థితుల పైన ఎంత వత్తిడి కలిగిందో మీ దృష్టికి తేసుకు వస్తున్నాను.

రాజకీయ వత్తిడి, అంకెలలోకి పోవడం లేదు. నేను మొదటే చెప్పాను. ఎవరినీ విమర్శించడానికి కాదు. ఒక అవగాహన కొరకు మనవి చేస్తున్నాను. రాజకీయ వత్తిడి గ్రూప్స్ ప్రకారంగా జరిగిన వత్తిడి నేను సవివరంగా దానిపైన ఒక పరిశీలన చేయడానికి దానిపైన ఒక వివరణను అర్థం చేసుకోవడానికి గాను నేను మనవి చేస్తున్నాను కాని నేను గతాన్ని త్రవ్వడానికి మాత్రం ప్రయత్నం చేయడం లేదు. ముఖ్యమంత్రి గవర్నరు అడ్రసుపైన ఉపన్యాసము ఇచ్చిన సందర్భంలో సవివరంగా మాట్లాడినప్పుడు మొత్తం సీరియస్ అయిన విషయం మీ దృష్టికి వచ్చింది. అందులో ఉన్న ప్రధానమయిన విషయం.. మనం ఈ రోజు ప్రధానంగా పరిపాలనా యంత్రాంగం యొక్క విశ్వాసం మారగొనడం, రాజకీయపార్టీ పరంగా ప్రజల విశ్వాసాన్ని చూరగొనడం, గ్రామీణ ప్రజల్లో ఉన్నటువంటి

అస్తవ్యస్తమయిన వ్యవస్థను తిరిగి కాపాడడానికి విశ్వాసం కల్పించడానికి ఏవిధమయిన నిర్ణయాలు ఎంత జాగ్రత్తగా చేయవలసి వస్తుందో అన్నది స్పష్టంగా మనవి చేస్తున్నాను. రాజకీయ వత్తిడి గ్రూపు వత్తిడి చాలా సున్నితమయిన విషయం అయినప్పటికీ కాస్త జాగ్రత్తగా ఆలోచించవలసిందిగా సభకూ, ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులకూ, పెద్దలకూ అందరికీ మనవి చేస్తున్నాను. మీ అందరకు తెలుసు. మన దగ్గర ఈనాడు యువత కొన్ని రాజకీయ విధానాల్లో వ్యామోహం కావడం, ఎంత వత్తిడి సమాజం మీద జరుగుతున్నదీ అన్న విషయం మీకు తెలుసు. ఈ సందర్భంలో ముఖ్యంగా రంగా హత్య జరిగిన పరిస్థితిని పూర్వాపరాలలోకి ఒక్కసారి మీ దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను. నేను అందులో ఎవరు ఏమి చేసారన్న విషయం మనవి చేయడంలేదు. రంగా హత్య విషయం మీరు ఆలోచించండి. డాక్టరు వెంకటేశ్వరరావుగారు గౌరవసభ్యులూ ఆ సందర్భంలో రంగాగారి సంఘటన జరగకముందు యిచ్చిన ఒక ఉపన్యాస భాగాన్ని కూడా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. రెండు గ్రూపుల రాజకీయాలను, ఈనాడు సమాజపరమైన విషయం. ఇంత గందరగోళం జరుగుతున్నదీ, ఇంత చర్చ ఎందుకు జరుగుతున్నదీ ఇంత ఆందోళన ఎందుకు జరుగుతున్నదీ అని ఆయన అనాడు అన్న మాటలను నేను సవినయంగా ఒప్పుకొంటూ దానిని ఆలోచించాలని కోరుతున్నాను. కానీ రంగా హత్య జరిగిన తరువాత రు.1000 కోట్ల ప్రభుత్వ ఆస్తి నష్టం కలగడానికి పరిస్థితులు ఏమిటి? వారు చెప్పవచ్చు. ప్రతిపక్షంలో ఉన్నవారు కావచ్చు. కానీ ప్రతిపక్షంలో ఉన్న ఒక్క నాయకుడు కనుక చెబితే ఇంత ప్రభుత్వ ఆస్తి కానీ, ప్రజల ఆస్తి కానీ ఇంతమంది హత్యలు జరిగి, పోలీసుల ఫైరింగు జరిగినటువంటి రాజకీయ పరిణామం ఏమిటి? ఆ పరిణామ ప్రభావం ఆలోచించ కుండా కేవలం వాళ్లను మేము అనడం, మేము వారిని అనుకొనడం ఇది సమస్యకు పరిష్కారం అవుతుందా? వాళ్లు అడిగారు. బాలగోపాల్‌లాంటివాడు స్టేటుమెంటు ఇస్తున్నాడు. మాఫియా గ్యాంగులు ఇవ్వాళ రాష్ట్రంలో అధికారంలో ఉండీ, ఈ మాఫియా గ్యాంగులు చేసే ఘోర చర్యలకు సమాధానం ఏమిటీ అని అడుగుతూ మరొకసారి సవినయంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు అయిన తరువాత ఈ మాఫియా గ్యాంగులకు అతీతంగా, ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితులకు అతీతంగా రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకొని ఆయన క్యాబినేట్ ఏర్పాటు చేసినప్పుడు ఆయన రాష్ట్ర అభివృద్ధికే, ఎంత జాగ్రత్తగా ఆలోచిస్తున్నారో గమనించవలసిందిగా నేను అడుగుతున్నాను. ఆంధ్రరాష్ట్రంలో గత ముప్పది సంవత్సరాలలో, స్వరాజ్యం వచ్చినప్పటినుంచీ ఇప్పటివరకు ఎన్నడయినా యాంటీ రిజర్వేషన్‌కు ఉద్యమం వచ్చిన పరిస్థితి వున్నదా అని అడుగుతున్నాను. ఈ ఉద్యమం రావడానికి గల కారణాలు ఏమిటీ? ఎన్.టి.రామారావుగారు చేయించారని చెప్పడం లేదు. కానీ పరిణామాలు, ప్రభావాలు ఏమిటని అడుగుతున్నాను. తెలుగుదేశ ప్రభుత్వం రాకముందు, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక హరిజనుడు ఏదయినా గ్రామంలో ఎవరినయినా 'అరే' అని సంబోధిస్తే వాడు ఎంత పెద్ద పటేలు అయినా, రెడ్డి అయినా, పెద్ద పెత్తందార్ అయినా వాడిని పోలీసు స్టేషన్‌కు పిలిపించి 'అరే' అని ఎలా అన్నావు అని కేసు పెట్టి, విచారణ జరిపించిన విషయాలు వారికి తెలియదా? అలాంటి పరిస్థితి నుంచి ఈరోజు మరల చివరకు వచ్చి హరిజనుల దగ్గర నుంచి పదిరికుప్పం, కారంచేడు, దేవవరం, నీరుకొండ వరకు వచ్చిన పరిస్థితులను అర్థం చేసుకోవాలని చెబుతున్నాను. ఈ విషయంలో ఈనాడు పరిశీలన లేకుండా, కారణాలు తెలుసుకోకుండా అసలు పరిపాలనా యంత్రాంగం విశ్వాసం

ఎక్కడ పోయిందనే విషయం మన విధానాలలో లోపాలువున్నాయనే విషయం మనం అర్థం చేసుకోకుంటే సమస్యలను పరిష్కరించలేము. మొట్టమొదటిసారి ఈ దేశంలోను, ఈ రాష్ట్రంలో నక్సలైట్స్ విషయం కానీ, చార్జిషీట్ లేకుండా చాలా కాలంగా పోలీస్ స్టేషన్ లలో లాకప్ డెత్స్ కానీ, ఇతరత్రా జైళ్ళలో వున్నవారిని పిడిబిపెట్టిన విషయం కానీ ఇక్కడ సాహసమైన విషయమే, కాదనను, ఓంకార్‌గారిని నేను అభినందిస్తున్నాను. ఆయన ఈ విషయాన్ని సభకు చెప్పారు. ఈ విషయంలో ఒకవైపు పోలీసు విశ్వాసం పోయి, వారి క్రెడిబిలిటీలో గ్యాప్‌వచ్చి సిద్ధాంతం ముసుగులో జరుగుతున్న అరాచకాలు, హత్యలు రెండింటి విషయంలో ఈ ప్రభుత్వం ఒక త్రాటిమీద నడిచే విధానంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలా, లేదా అనేది ఆలోచించాలి. ఒక విసయం చెప్పాలంటే ఈ ఆందోళనలో వారు కొన్ని విషయాలు తీసుకురావచ్చు. అవి ఎంతవరకు సమంజసంగా వుంటాయి? ఈరోజు సిద్ధాంతపరంగా లెఫ్ట్ మూమెంట్‌లో పెద్ద విప్లవాత్మకమైన మార్పులు జరిగే రోజులలో, విపరీతమైన సంక్షోభంలో పునరాలోచన వచ్చే రోజులలో ఉద్యమం ఎంతవరకు ఉంటుందో నాకు తెలియదు కానీ ఆ వున్న కాలంలోకూడా ఎన్నోరకాలుగా, ఎన్నో సంఘర్షణలలో, ఎన్నో వైరుధ్యాలతో నలుగుతున్నదో తెలియదు కానీ, ఈ రోజు చెన్నారెడ్డిగారు తీసుకొన్న నిర్ణయంవల్ల సామాజికపరమైన విశ్వాసం కలిగించడంలో కానీ, ఒక స్పృహ కలిగించడంలో కానీ మార్పు తీసుకువచ్చినారా, లేదా చెప్పమని అడుగుతున్నాను. ఓంకార్‌గారిని కూడా అడుగుతున్నాను. వారిని చెప్పమనండి. వారిని ఆలోచించమనండి. సమాధానం చెప్పమనండి. పరిష్కార మార్గం చెప్పమనండి. ఆవిధంగా దానికి ప్రయత్నం చేయాలని.....

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మళ్ళీ మధ్యలో ఎందుకు ఓంకార్‌గారు. మీరు మాట్లాడే టప్పుడు చెబుదురు కానీ, వారు మిమ్ములను అనడం సంమజసం కాదు. మీరు మధ్యలో చెప్పడం సమంజసం కాదు. మీరు మద్యలో చెప్పడం సమంజసం కాదు. వివరకు మీ స్పీచ్‌లో చెబుదురుగానీ.

శ్రీ టి. పురుషోత్తమరావు:– ఇప్పుడు చెప్పవలసిన అవసరం లేదు. తరువాత చెప్పమనండి. ఈ విషయాన్ని పరిష్కరించడంలో ముఖ్యమంత్రి చాలా అనుభవంతో కూడిన నిర్ణయం తీసుకొన్నారని మనవి చేస్తున్నాను. కాకపోతే 2, 3 మాసాలలో కానీ, 5, 6 మాసాలలో కానీ కొంత వత్తిడి జరగవచ్చు. నేను ఒక మాట మాత్రం చెబుతున్నాను. ఏ రోజు కానీ మార్పు వచ్చేప్పుడు కొంత త్యాగం కానీ, వత్తిడులు కానీ జరగకుండా ఏమీ జరగదు. అలాంటి పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు చాలా అనుభవంతో తీసుకొన్న విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. పరిపాలనా సంస్కరణల పేరుతో ఈవాళ మండల వ్యవస్థలో కానీ, లేదా జిల్లా పరిషత్తులో వచ్చిన మార్పుల విషయంలో కానీ ఆలోచన చేయాలి. ఈవాళ గ్రామాలలోవున్న వ్యవస్థ పునాది స్థాయిలో వుండకుండా పరిపాలన లేకుండా అరాచకమైన పరిస్థితులలో వున్నది. చివరకు ఎవరయినా వచ్చిపోతే, ఎవరయినా ఆత్మహత్య చేసుకొంటే పోలీసుస్టేషన్‌కు వెళ్ళి రిపోర్టు ఇచ్చే నాధుడుకూడా గ్రామంలో లేకుండాచేసి ఈవాళ పరిపాలనా సంస్కరణలు అంటే ఎంతవరకు న్యాయంగా వుంటుంది? అంతేకాదు అధ్యక్షా, ఏదయినా ఒక బేసిక్ అండర్‌స్టాండింగ్ వుండాలి. ఈవాళ

పునాది స్థాయిలో పరిపాలన వుంటే బేసిక్ యూనిట్‌గా గ్రామం అవుతుందా, లేక మండలం అవుతుందా చెప్పాలి. ఆ గ్రామం వెయ్యి జనాభాతో, ఐదు వందల జనాభాతో బేసిక్ యూనిట్ గనక అయితే అది సెకెండ్ టయర్ లక్ష జనాభాకన్నా తక్కువ గలిగిన వ్యవస్థ. అది నిలబడ గలుగుతుందా చెప్పాలని అడుగుతున్నాను. పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌లు చాలా శాస్త్రీయంగా, ఫస్ట్ టయర్ యూనిట్ ఏమిటి, సెకెండ్ టయర్ యూనిట్ ఏమిటి, అని ఆలోచించి ఇవన్నీ చేసిన తరువాత, వ్యవస్థను సర్వనాశనం చేసి పూర్తిగా అస్థవ్యస్థం చేసిన పరిస్థితులలో, ఈ వేళ గ్రామాలలో ఎంత భారం వున్నదో చెప్పాలని అడుగుతున్నాను. చెన్నారెడ్డిగారు పంచాయతీరాజ్ మినిష్టర్‌గా వున్నప్పటి నుంచి ఆయన ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా పదే, పదే ఒక మాట చెప్పినారు. రాజకీయం మీద, అభివృద్ధి మీద, యంత్రాగం మీద ఒక సమన్వయం జరగాలి. అలా సమన్వయం జరగడానికి అసెంబ్లీ కాన్‌స్టిట్యూట్ చేసి ఒక బేసిక్ యూనిట్‌గా తీసుకొని శాసన సభ నియోజక వర్గాన్ని, పరిపాలనా వ్యవస్థను, అభివృద్ధిని ఈ మూడింటిని క్రింది స్థాయిలో రెండవ దశలో సమన్వయం చేస్తే ప్రజలకు పూర్తిగా పరిపాలన అందుబాటులో వుంటుందని ఆయన చెప్పిన విషయాన్ని ఈ వాళ కాదు, ఆయన 20 సంవత్సరాల నుంచి చెప్పిన విషయాన్ని సభ దృష్టికి తీసుకవస్తున్నాను. నేను ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి పేరు చెప్పడం ఆయనను కేవలం వ్యక్తిగా చెప్పకుండా, ఆయన అనుభవాన్ని సభ దృష్టికి తీసుకవచ్చాను. అలాగే ఇప్పుడున్న పరిస్థితులలో ఒక ప్రక్క పెరుగుతున్న అవసరాలు, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, తరుగుతున్న పెట్టుబడి, పరిమిత జనాభా, పరిమిత వనరులు వీటన్నిటి ఒత్తిడుల మధ్యవున్న సమాజ సమస్యలు పరిష్కరించడానికి ఏమి చేయాలి? వాటిని పరిష్కరించడానికి అవకాశం వుంటుందా? గత 50 సంవత్సరాలుగా ప్రణాళికా విధానంలో, పారిశ్రామిక విధానంలో మన దేశంలోనే కాదు, ప్రపంచంలో వస్తున్న ఒత్తిడులు, ఆర్థిక సంక్షోభంతో ఇవన్నీ మనం చర్చిస్తున్నాం. ఇందిరా గాంధీ 1980 సంవత్సరంలో ప్రధాన మంత్రిగా ఆమె ఒక మాట చెప్పారు. ఈనాడు ఈ వ్యవస్థ సమాజాన్ని జీర్ణించడం లేదు, కనుక ఏ విధంగా మార్పులు చేయాలనే విషయాన్నే గనుక ఆనాడు సరిగ్గా చర్చించి వుంటే బహుశ పరిస్థితులు మరొక విధంగా వచ్చి వుండేవేమో. కానీ కేవలం అపనిందవేయడానికి, అనువంశ పరిపాలన – ఏదో ఒక విధంగా చర్చ సరిగ్గా జరగకపోవడం వలన ఈ రోజు ఈ విధంగా వచ్చిందని చెబుతున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో 1983వ సంవత్సరంలో మొట్టమొదటిసారి తెలుగుదేశ ప్రభుత్వం వచ్చినప్పుడు ఇందిరా గాంధీ తిరుపతిలో మూడువేల మంది స్టెంటిస్టుల సభలో ఒక మాట చెప్పింది. ఈనాడు మనం అవలంభిస్తున్న శాస్త్రీయ విధానంలో విదేశీయుల విధానాలను, మౌళిక విధానాలను అనుకరించడం వలన జరిగే పరిస్థితులు మనం ఎంత చేసినా మార్పులు కావడం లేదు. మన వనరులకు అనుగుణంగా, మన విధానాలకు అనుగుణంగా, పద్ధతులకు అనుగుణంగా శాస్త్రీయ విధానాలను మార్చుకోవలసిన అవసరం వున్నది. తరువాత రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి అయిన తరువాత ఆయన ఒక మాట చెప్పారు. విధానాలలో వున్న పరిస్థితినంతా అవగాహన చేసుకొని దేశంలో వున్న ఆర్థికమైన దుర్బలత్వాన్ని, దౌర్బాగ్యాన్ని తొలగించడానికి అవకాశం వున్నదని చెప్పారు. ముఖ్యంగా దేశాన్ని 21వ శతాబ్దానికి తీసుకపోవడానికి రాజీవ్‌గాంధీగారు ఇచ్చిన ఒక డైరక్షన్ నేను మరీ, మరీ చెబుతున్నాను. ఇప్పటి వరకు మనం సేకరిస్తున్న వనరులు కానీ, మనం వినియోగించుకొంటున్న వనరులు కానీ, భూవనరుల వరకే పరిమితంగా వుండనిస్తున్నాం

కాన్షీ వనరుల యొక్క మల్టిప్లికేషన్, (ఒక్క గింజను వేస్తే వంద గింజలు, వెయ్యి గింజలు అయినట్లు) ప్రాపర్‌గా గనుక చేస్తే స్పేస్ ఎనర్జీ వరకు వున్న విషయాలలో మన శాస్త్రీయ విధానాల వల్ల మన దేశం యొక్క జ్ఞానం వల్ల మహత్తరమైన మార్పులు చేయడానికి అవకాశం వుందని చెప్పడమే కాదు, దేశం అయిదు సంవత్సరాలు స్వర్గతుల్యమైన పరిస్థితులకు కాంగ్రెస్ పునాది వేసిందని నేను మనవిచేస్తున్నాను. కాని యీ విషయాలను అర్థం చేసుకోకుండా చక్రం వెనక్కు తిప్పడానికి ప్రయత్నం చేస్తూ, సెల్ఫ్ రిలయన్స్ అనే పదబంధాలు అర్థం చేసుకొకుండా, రాబోయే శాస్త్రీయ, ఆర్థిక రాజకీయ, సాంఘిక సంబంధమైనటువంటి మార్పులను సరైన అవగాహన చేసుకోకుండా మృత్తిపరంగా, వారసత్వంగా వస్తున్న సంకోచాలను సరిగా దృష్టిలో పెట్టుకోకుండా, గ్రామీణ మార్పులను దృష్టిలో పెట్టుకోకుండా, యింకా 50 సంవత్సరాల క్రిందట వున్న వినాదాలను చేస్తున్నాను. ఇక వివరి మాట. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రి అయిన నాడు – ఆయనపట్ల వ్యక్తిగతంగా నాకు చాలా గౌరవం వుంది, మర్యాద వుంది – కాని ఒక్క మాట– Is he not a by-product of political reaction? Is he not a by-product of political negation? మీరే చెప్పండి, ఆయన రాజకీయాలలోకి వచ్చి ఒక్కసారే ముఖ్యమంత్రి అయినాడు. రాజకీయ వైఫల్యం కాదా? మా వైఫల్యం, మన వైఫల్యం, వారి వైఫల్యం అని చెబుతున్నాను. ఆ విధమైనటువంటి బైపోడక్ట్ కావడం గాకుండా, ఆ బైపోడక్ట్ యొక్క నెగేషన్‌లో ఆయన ఓడిపోయిన పరిస్థితి కనిపిస్తున్నది. విశ్లేషణ చేసి మాడండి. దేశవ్యాపిత మైన పరిస్థితులలో, అస్సాంలో గాని మిగతా చోట్ల గాని యీ నెగేషనలో వచ్చినటువంటి ప్రభుత్వాలు ఎట్లా వచ్చాయి, మళ్లీ ఎట్లా పడిపోయాయి, వాటి బ్రతుకు ఏమిటి యీ దశాబ్దములో జరిగిన రాజకీయ పరిణామాల విచ్ఛిన్నాన్ని, వారసత్వ దుర్భర భారాన్ని మనము ఆలోచించకుండా రాజకీయాలు చేయలేమని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. రఘుమారెడ్డి:– కేంద్రములో రాజీవ్ గాంధీగారు ఎట్లా వచ్చారు? వైమానికుడిగా వుండి అక్కడ వచ్చాడనేది గుర్తుంచుకోవాలి.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాతానగర్):– అధ్యక్షా, టైము తక్కువ వుంది, ఫిగర్సు అండ్ ఫ్యాక్ట్స్‌లోకి వెళ్లను గాని కొన్ని విషయాలకు పరిమితమై యీ ఎపోప్రియేషను మీద మా అభిప్రాయాలు చెబుతాను. మంత్రిగారికి వాక్చాతుర్యం వుంది. వారు వ్రాసినటువంటి బడ్జెటును చదివాము. వారి ఆలోచనా విధానము – ప్రజలు వారికి ఓట్లు వేసి గెలిపించారు, కాని వారు స్పందించిన మేరకు – రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమమునకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు బడ్జెటులో మాపడం జరిగింది. ఇదీ తూర్పు దిశగా లేక ఉత్తరాది కాని రాష్ట్రములో కాంగ్రెస్‌వారికి ఎందుకో ఓట్లు వేశారు. మన రాష్ట్రములో యీ లోటు అనేది చాలా కాలము నుండి వస్తున్నది. అది నీరు వదిలి పెట్టిన శేషవస్త్రం దీనిని మోసుకుంటూ యీనాటి వరకు – 71/2 ఏండ్ల కాలము గడిచింది. ఈలోపు వారు శ్వాస తీసుకున్నారు. వారు వదలిపెట్టినటువంటి శేషం యిప్పటి వరకు వచ్చింది. అది తడిసి ముప్పందం అయి రు. 400 కోట్లు యీ రాష్ట్రములో లోటు అనేది ఏర్పడింది ఏడ్నెనా అడిగినప్పుడు – ఆర్థిక శాఖ మంత్రిగారు అయినటువంటి

రోశయ్యగారు, ఆయనకు తల మీద వెంట్రుకలు లేవు అని చెబుతున్నారు – తల మీద వెంట్రుకలు వుంటే ఏ కొప్పు అయినా పెట్టుకోవచ్చు. అందుకని ఏ ప్రభుత్వం వున్నా కూడా యీ రాష్ట్రములో అంతకన్నా ఎక్కువ పనులు చేయలేదుగదా. తలలు బోడులు అయితే తలుపులు బోడులా అనేది వుంది. నిర్ణయాలు అయితే పెద్ద ఎత్తున ప్రకటించుకున్నారు. కాని వాటికి అనుగుణంగా మీరు బడ్జెట్టును రూపొందించ లేదనే దానికి కొన్ని విషయాలు, మిమ్ములను చూస్తే జాలి వేసి చెప్ప బుద్ధి అవుతున్నది. రాష్ట్ర ప్రగతి కొరకు మీరు నిర్ణయించి చూపించిన పద్ధులు ఒక్కొక్కటి చూస్తే – వ్యవసాయాన్ని గురించి, విద్యుచ్ఛక్తిని గురించి, రైతులు పండించే పంటల గిట్టుబాటు ధరల గురించి, పన్నుల విధానం గురించి, పేద రైతులు, వ్యవసాయ కార్మికులకు చెందిన రుణాల మాఫీ గురించి, అదివాసుల సంక్షేమం విషయములో గాని, శాంతిభద్రతల విషయంలో గాని భూసంస్కరణల విషయములో గాని, రాష్ట్రములోని – మూడు ప్రాంతాలలో – వెనుకబడిన ప్రాంతాలలో నీటి అభివృద్ధి కొరకు – మీరు అనుకున్న, మీరు చెప్పినటువంటి స్పందన ఏదైతే వుందో, దానికి అనుగుణంగా యీ అంకెలు లేవు. మీరు బలంగా యీ బడ్జెట్టును బలపర్చుమని మమ్ములను కోరుతున్నారు – మేము కాదన్నా, కూడదు అన్నా ఏదో రకంగా చేసుకుంటారు, అందులో సందేహం లేదు – కాని మా కోరికలు మీరు వినవలసిన అవసరం వుంది. ఈ రాష్ట్రములో ఒక ఏడు సంవత్సరాల నుండి మీరు లేరు. అంతకు ముందు మూడు దశాబ్దాలకు పైగా మీరే పరిపాలన చేశారు. చేసినప్పుడు యీ రాష్ట్రము యొక్క అభివృద్ధి గురించి మీరు ఆలోచించిన విషయాలు చూస్తే లేకపోతే యిప్పుడు మీరు చేయడానికి ఉపక్రమించే తీరు చూస్తే ప్రజలు బేరీజులు వేసుకుంటున్నారు. పాపం మూడున్నర సంవత్సరాలు వారు చేశారు. ప్రజల సంక్షేమం గురించి చాలా పెద్ద మాటలు చెప్పారు, అన్ని చేశారు, చివరకు ఈనాడు కూడ అదే రకంగా మళ్ళీ యిక్కడకు వచ్చారు. భారతదేశ వ్యాపితంగా మీ పార్టీ లేకపోయినా దక్షిణ ప్రాంతాలలో ఒక మూడు రాష్ట్రాలలో ఎందుకో మిగిలి వుంది. ఈ మిగిలి వున్నటువంటి మీ పార్టీకి – ఒక శాస్త్రం జ్ఞాపకం వస్తున్నది రైతులది, విత్తనం మళ్ళితే వెరవక చేయరా వ్యవసాయం అని – విత్తనం మళ్ళింది యీ ప్రాంతములో. దానిని ఆధారము చేసుకొని మీరు చేసే అభివృద్ధి కార్యక్రమాలు గాని, సంక్షేమ కార్యక్రమాలు గాని – మీ మీద ఆశలు పెట్టుకున్న కొందరు, మీ మీద మొత్తం అందరు ఆశలు పెట్టుకోలేదు, ఆశలు పెట్టుకుంటాన్నారనుకుంటే పొరపాటు, వెనుకటి గుణమేకదా, కొత్త గుణం కాదు, పాత గుణమే, అందరికి తెలిసిన వ్యవహారమే గనుక – ఏ రంగములో మాపినా ప్రజలు బేరీజు వేసుకొని మూస్తే, దానిలో సంక్షేమం కనబడడం లేదు. కరంటు విషయం చూద్దాము. కరంటు కొరకు కేటాయించిన నిధులు వున్నవి. ఆ ఫిగర్సులోకి వెళ్ళను. దాని కారణంగా ఎన్ని పరిశ్రమలు మూలపడుతున్నవి, వ్యవసాయం ఎంత కంటుపడుతున్నది, అందులో పని చేసే కార్మికులకు ఉపాధి లేకుండా ఏ రకంగా బాధపడుతున్నది, అందుకుగాను మీరు కేటాయించిన నిధులు సంగతి చెప్పాలంటే లోతుగా వెళ్ళాలి. పెచ్చవేతలు, తీసివేతలు, భాగాహారాల్లోకి పోవాలి. అలా వెడితే బోర్ అవుతుందనే వుద్దేశముతో ఆ విషయాన్ని ఓవర్సుక్ చేశాను. దానిని నివారించడానికి ప్రయత్నం చేయలేదు. అంకెల గారడీ వుంది. పోయిన సంవత్సరం కంటే యీ సంవత్సరం పెంపొందింప చేశామన్నారు. ఒక మేరకు పెరిగింది అన్నారు. పెరిగిందని జనరల్ డిస్కషన్‌లో మా నాయకుడు చెప్పారు. వ్యవసాయరంగం ఉంది. వ్యవసాయరంగములో

మీరు చేసింది నామమాత్రమైనటువంటిది. రైతుల గురించి మీరు ఏమి చేస్తున్నారని అడుగ దలచుకున్నాను. వ్యవసాయ ఉత్పత్తి ద్వారా ఆంధ్రదేశానికి, భారత దేశానికి 80 వంతుల ఆదాయం వస్తున్నది. 80 వంతుల ఆదాయం యిచ్చే రైతులపట్ల మీరు చూపించిన ఆదరణ ఏమంటే, ప్రతి రైతులను ఆత్మహత్యలు చేసుకోమన్నారు, మీర్చి పండించే రైతులను దివాళా ఎత్తుమన్నారు, వరి పండించే రైతులను నాశనం కమ్మన్నారు మీ ఎకౌంట్సు చూపినప్పుడు – మీకు మంజూరు యివ్వకపోయినా మీరు ఖర్చు పెడుతారు. మీకు అధికారము ఎలాగో వుంది, దుర్వినియోగం చేయకుండా వుండడానికి ప్రిపింటివ్ మెజర్సు కొరకు మేము చెప్పే సూచనలు. రైతులను గాలికి వదిలిపెట్టేసారు. ఈవేళ పొగాకు రైతులు ఏడుస్తున్నారు. ఒకనాటి ధర ఒకనాటికి లేదు. రైతులను గురించి మీరు ఏమి ఆలోచించారు? ఆలోచించినటువంటి ఆలోచనలు ఇక్కడ కనిపించలేదు. ప్రజల ఎడల మీరు తీసుకున్నటువంటి వైఖరి ఏమిటి? మీ పరిపాలనలో, 35 సంవత్సరాలలో ధనిక వర్గాలు – మిల్లు యజమానులు, బస్ యాజమానులు, కాంట్రాక్టర్లు, ప్రయివేటు పారిశ్రామిక వేత్తలు – ఇటువంటివారికి అనుగుణంగా లాభాలు చేకూర్చే విధంగా మీరు ఆలోచించారు. కాని రైతాంగానికి కానవచ్చే విషయాలు ఇందులో కానరావడం లేదు. మీరు తెలుగు దేశం పార్టీవారి వైపు అంటూ ఉంటారు. రెండు రూపాయలు కిలో బియ్యం మొదలైనవి జనాకర్షణ పథకాలు ప్రారంభించారని వారిని మీరు అంటున్నారు. నేను ఒక విషయం మంత్రిగారికి జ్ఞాపకం చేయాలి. వారు మొదటి నుంచీ కాంగ్రెస్‌లో ఉన్నారు, నేను మొదటి నుంచి కమ్యూనిస్టు పార్టీలో ఉన్నాను. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో సమ కాలీకులంగా ఉంటూ వచ్చాము. శ్రీమతి ఇందిరా గాంధీగారు 1971–72 లో కొన్ని ప్రయోగాలు చేసారు ప్రజలను ఆకర్షించడానికి. బ్యాంకులను జాతీయకరణ చేసారు – తద్వారా ప్రజలకు అప్పులు ఇప్పించి ఏదో చేద్దామని. కాంగ్రెస్‌కు జీవం పోయడానికి కావలసినటువంటి పథకాలన్నీ, మందులన్నీ తయారుచేసారు. 1978 ఎన్నికలలో కొన్ని రాష్ట్రాలను నిలబెట్టుకోలేని విధంగా మీ పార్టీని నశింపచేయడానికి అది ఉపయోగ పడ్డాయి. మనం ఎవరిన్నైనా నిందించేటప్పుడు ఇటువంటివి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఈ జనాకర్షణ పథకాలు ఈవేళ వారు చేసారని, రెండు రూపాయలు కిలో పథకంతో దివాళా ఎత్తించారని అన్నా మీరు జాతీయం చేసి బ్యాంకులను దివాళా ఎత్తించారు. మీ వరిత్ర మీరు మరచిపోతే గురిపిందగింజ ఏదో అనుకున్నట్లుగా ఉంటాయి అవి. మీరు ఎందుకోసం చేసారు? మీ పార్టీని బాగు చేసుకొనడానికి చేశారు. పార్టీ ఎక్కడ మిగిలింది? 1978వ సంవత్సరం వచ్చేప్పటికి కొన్ని రాష్ట్రాలలో మీ పతాకం ఎగిరి పోయింది. ఇప్పటికి వచ్చేప్పటికి మొత్తం ఎగిరిపోయింది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, పెద్దలు, గౌరవనీయులు శ్రీ మహమ్మద్ రఫీ ఆలీగారి పార్టీ సిద్ధాంతం ఏమిటి? వారికి బాగా తెలుసు, నేను క్విటిసిజం చేయడం లేదు. కమ్యూనిస్టు పార్టీకి బ్యాంకులను నేషనలైజు చేయడంలో పూర్తి విశ్వాసం ఉంది. శ్రీమతి ఇందిరా గాంధీగారు చేసినప్పుడు వారు వారికి బిజినపరులుగా పని చేసారు. ఇప్పుడు బ్యాంకులు నేషనలైజు చేస్తే తప్పు అని వారు చెప్పడం ఏమిటి?

శ్రీ పి. నాగేశ్వరరావు:– తప్పు అని చెప్పలేదు. We are for bank nationalisation. We supported it at that time and we continue

to support them on that point. There is no point in discussion. జనాకర్షణ పథకాలద్వారా ఈ గవర్నమెంట్ను నిలబడ లేవని చెప్పదలచుకున్నాము.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:- వారు వారి పార్టీకి జీవం పోసిన విధానం చెప్పాను. ఈ బడ్జెట్లో నీటిపారుదల కాని విద్యుచ్ఛక్తి కాని పారిశ్రామిక రంగాలలో కాని తప్పుడు అవగాహనతో మీరు కేటాయించిన డబ్బులు ఏవైతే ఉన్నాయో వాటిగురించి మనవిచేస్తాను. దానివల్ల మీకు కొంచెము జ్ఞానోదయం – జ్ఞానోదయం ఉన్నా లేకపోయినా – కలిగించే ఉద్దేశంతో విషయాలు మాత్రమే నేను మనవిచేస్తున్నాను. దీనివల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. పూర్వపు చరిత్ర పునరావృతం అవుతుంది. మీ పార్టీ అంటే వారు అర్థం చేసుకుంటారు – చాలాకాలంనుంచి ఉన్నవారు కనుక, ఇవన్నీ కూడా ముదురులు. ముదురు పార్టీ కదా, దానిని అర్థం చేసుకుంటారు. మీరు మూపించినటువంటి అంకెల వ్యవహారం మాస్తే కొత్త పరిశ్రమలు రాకపోగా విద్యుత్ కొరత ఏర్పడుతున్నది, పరిశ్రమలు మూత పడిపోతున్నాయి, నిరుద్యోగం పెరుగుతుంది. వీటిని కాపాడడానికి ఈ బడ్జెటును సద్వినియోగం చేసుకుంటే మళ్లీ ఒకసారి గెలుస్తూ ఉంటారు. 5 సంవత్సరాలకు ఒకసారి కదా మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మనకున్నటువంటి అయుస్సు. వీటిని మనం సరిగా చూడకపోతే – ఎప్పుడైనా నేను చాలా పైన ఉన్నానని ఎవరైనా గర్విస్తే అంతకన్నా పైన ఉన్న నక్షత్రాలు కూడా క్రింద పడినవి మనం చూస్తున్నాము. చంద్రుడే ఉన్నాడను కోండి చంద్రలోకంలో. కాని అంతకన్నా పైన ఉన్నటువంటి నక్షత్రాలు రోజూ ఒకటి కూలిపోతూ ఉండడం మనం ఈ దేశంలో చూస్తున్నాము. అందువల్ల చెప్పే విషయాలు జాగ్రత్తతో కాస్త గుర్తించడానికి ప్రయత్నంచేసి కాస్త జ్ఞానోదయం కలిగి ఈ విషయాలలో జాగరూకత వహించవలసిన అవసరం ఉంది. మీరు మాకు చిన్న కాగితం ఇచ్చారు. ఆ కాగితంతో మీరు నిర్ణయించిన నిర్ణయాలలో శాంతిభద్రతల విషయం ఉంది. ఇప్పుడు శ్రీ పురుషోత్తమరావుగారు చెప్పారు. అయన మాకు చిరకాల మిత్రులు. 10 సంవత్సరాలు నాతోబాటు రెండు టరమ్ను శాసనసభ్యులుగా ఉన్నారు. తరువాత తెరమరుగై ఇప్పుడు మళ్లీ వచ్చారు. శాంతిభద్రతల విషయంలో వారు కొన్ని విషయాలు చెప్పారు. ముఖ్యంగా రంగా మర్డరు విషయం చెప్పారు. ఈ 100 రోజులకు పైగా ఉన్న మీ పరిపాలనలో ఎన్ని జిల్లాలలో అసలు శాంతిభద్రతలు కొరవడిపోయాయి? జిల్లాలవారీగా చెప్పాలంటే చెప్ప వచ్చు, మీరు వినవచ్చు. శాంతిభద్రతలు క్షీణించాయి. మీ పార్టీ కార్యకర్తలు పోలీసు మీలాఖత్ అయినారు. గ్రామాలలో గృహదహనాలు, లూటీలు, రాబరీస్ – చేయలేనటువంటి పనులన్నీ చేస్తున్నారు, మీరు కిమ్మనకుండా కూర్చున్నారు, ఈవేళ శాంతిభద్రతలు లేవు. 100 రూపాయలు ఇంటిలో పెట్టి మనం కూర్చున్నాము అన్నట్లు లేదు. పోలీసులు నెర్వస్ అయిపోయి ఉన్నారు. ఎందుకు నెర్వస్ అయినారు? ఏమిటి అంటే – వాటికన్నింటికి మమ్ములను లాగవద్దు. పోలీసులకు వేసే కళ్లాలు పోలీసులకు వేసి ప్రజల యొక్క ధనమాన ప్రాణాలను కాపాడవలసినటువంటి మీరు 100 రోజులలో ఇంత నగ్న స్వయిర విహారం చేస్తే శాంతిభద్రతలు ఎక్కడ ఉంటున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణా? కావాలని అంటే చెప్పగలం. జిల్లాకు ఒక్క కథ ఉంది. నిన్న, మొన్న మనం చూస్తూ వచ్చాము. అనంతపురంలో ఒక గొడవ, వీర్రూరులో ఇంకొక గొడవ, మహబూబ్నగర్లో ఇంకొక గొడవ. ఈ గొడవలు ఏకరువు పెట్టి చెప్పాలంటే అధ్యక్షులవారు పర్మిట్ చేయరు కనుక

నేను చెప్పడం లేదు. దీని విషయంలో మీరు ఏమి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు? నాకు తెలిసినంతవరకు ఈ బడ్జెటులో పోలీసులు చాలామంది కావాలని అన్నారు, సబ్ ఇనస్పెక్టర్లు చాలామంది కావాలని అన్నారు. అసలు వారికి జవసత్వాలు వెలిగించే డైరక్షను కావాలని అన్నారు. దానిని గురించి ఇందులో ఏమి చెప్పారు? శాంతిభద్రతలను గాలికి వదలి వేసారు. 7 వేల మంది పోలీసు కానిస్టేబుల్సు కావాలని అన్నారు. దీనిని మెటీరిలైజు చేయడానికి మీ ప్రయత్నం ఏమిటని అడుగుతున్నాను. మీకున్నటువంటి ఒత్తిడి ఏమిటి? ఒత్తిడి, ఒత్తిడి అంటున్నారు. దృఢ సంకల్పం, దృఢ సంకల్పం అంటున్నారు. కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు చేసినప్పుడు మహాగ్రంథమో ఏదో గానీ ఏ గ్రంథానికి దీనిని అప్లయ్ చేసినట్లు కనిపించదు. బ్యూట్ మెజారిటీ ఉంది కనుక విమర్శించకూడదు. పేద రైతులు, వ్యవసాయ కార్మికులు నూటికి అరవైమంది ఉన్నారు. వారి సంక్షేమం కోసం మీరు తీసుకున్న చర్యలేమిటి? రెండు రూపాయల బియ్యానికి ఎసరు పెట్టారు. మీరు రాజ్యానికి వచ్చి ప్రతీది ఆపడమే గాని ఏమీ లేదు. కార్మికులకు కావలసిన విషయం ఒక్కటి కూడా ఇందులో లేదు. భూసంస్కరణల విషయంలో – మీ హయాంలోనే సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చింది. పెండింగ్‌లో పడిపోయింది – మీ ప్రయత్నం కూడా మీరు చేయవచ్చు కదా? ఎమెండ్‌మెంట్ తీసుకురావచ్చు కదా? భూసంస్కరణల విషయంలో మీరు తీసుకున్న శ్రద్ధ ఏమిటి? మిగులు భూమి పది లక్షల ఎకరాల భూమి పంపిణీకి మీ కార్యక్రమం ఏమిటి? పేదలు పేదలుగానే ఉండిపోవాలా? మీరు థీల్స్ వరకు పోతారు, విస్తరిస్తారు – అయితే రాడికల్ చర్యలు కొన్నైనా తీసుకోవాలా అక్కర్లేదా? మీరు తీసుకోవడం లేదు. ఏ ప్రభుత్వం అయితే అంతే చేస్తుంది – డబ్బు అంతే ఉంది కాబట్టి. కొన్ని కనీసమైన విషయాలన్నా చేసి రాడికల్ దుక్కధం మాది అని నిరూపించుకోవచ్చు కదా? నిరుద్యోగులు ఉన్నారు – వారికి 25 కోట్ల రూపాయలు మూపించడం ఏమన్నా సహాయం చేసే దుక్కధమా? స్వయం ఉపాధి కల్పనకు కొంతమందిని నేమ్ చేస్తే జరిగేటటువంటి పనేనా? వారి ఆశలు చిగురించడానికి కూడా ప్రయత్నం చేయడం లేదు. మీ మీద ఆశలు పెట్టుకున్నారు – వారి ఆశలు చిగురింపచేయడానికి మీ ప్రయత్నాలు ఏమీ లేవు. లోటు బడ్జెటు విషయంలో – ప్రజల మీద పన్నులు వేసి వసూలు చేయదలచుకున్నారు. గతంలో ఉంది కాబట్టి చేస్తారు. రైతాంగము, వ్యవసాయ కార్మికులు, గనులలో పనిచేసే కార్మికులు, పరిశ్రమల్లో పని చేసే కార్మికులు ఇప్పటికే పన్నుల భారంతో చచ్చిపోతున్నారు – వారు ఇంక భరించే శక్తి లేదు. మీ లోటు పూడ్చుకోడానికి పన్నుల దాడి ప్రారంభం చేస్తే, దానివల్ల ఏమి జరిగింది తెలుసు – అక్కడి వారు ఇక్కడికి, ఇక్కడి వారు అక్కడికి పోతున్నారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాల సేకరణకు పూనుకొంది – ఆ మంచి పని ఒక్కటి చేశారు. ఈ బడ్జెట్‌లో ఇంత డబ్బు కేటాయించాము, ఇంతమందికి ఇళ్ల స్థలాలు లేవు అనే స్టేటిస్టిక్స్ మీ దగ్గిర ఉన్నాయి. గతంలో ఎన్ని ఇళ్లు కట్టారు, ఎంతమందికి ఇళ్లు లేవు మీకు తెలుసు. లిఫ్ట్ చేశారు అని అందరు కొబ్బరికాయ కొట్టి సంతోషిస్తున్నారు గాని దానికి ఏర్పాట్లు ఏమి చేశారు? ఎంతమంది ఇళ్లు లేని వాళ్లు ఉన్నారో వారికి అందరికి మీరు ఇళ్లు ఇవ్వలేరు. లిఫ్ట్ చేసినంత మాత్రాన ఏమి జరుగుతుంది? స్పెషల్ టీచర్స్ ఉన్నారు – ఇంకా 398 రూపాయల జీతం చాలున ఇంకా ఎంత కాలం ఉండాలి – వారికి ఏమి చేశారు? స్పెషల్ టీచర్స్ లక్షలాది మంది ఉన్నారు – 398 రూపాయల జీతం తీసుకొంటున్నారు. అనాడు సెలక్షన్ కమిటీలో నేను కూడా ఉన్నాను. మీరు 398 రూపాయలే అంటున్నారు – వారి విషయంలో మీరు తీసుకున్న శ్రద్ధ ఏమిటి?

శ్రీ కె. రోశయ్య:– వారందరు ఈ 90 రోజుల్లో మేము పెట్టిన వారా? గతంలో ఉన్న వారా వారందరు? నా క్లారిఫికేషన్ కోసం అడుగుతున్నాను – ఎందుకంటే నేను నోట్ చేసుకుని జవాబు చెప్పడానికి – ఆ లక్షా 48 వేల మందిని మేము వచ్చాక ఎప్పాయింట్ చేశామా అని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– ఎవరు నియమించిన వారు అన్నది ప్రశ్న కాదు – ఆ పంతుళ్ల కోసం, వారు పిల్లాజెల్లతో బ్రతకడానికి వారికి ఫుల్‌ఫెండ్‌డ్‌గా తీసుకుని వారి జీత భత్యాలు సవరించండని కోరుతున్నాను. విద్యాధికులైన అధ్యాపకులు ఉన్నారు. నేను రాఘవరెడ్డిగారు ఒక మీటింగుకు వెళ్లాము. పదేళ్ల నుంచి వారి జీతభత్యాల విషయం పరిష్కారం అయివున్నా వాటిని అమలు చేయడం లేదు. వాటిని అమలు చేయకపోతే వారు ఎండిపోవడం, మనం బిగురించడం జరుగుతుంది. మనమూ బిగురించాలి, వారూ బిగురించాలి. కనుక మీకు ఇచ్చిన డబ్బు దుర్వినియోగం జరగకుండా, సద్వినియోగం అయ్యేలా చూడండి. నేను ఇచ్చిన సూచనలను అన్యథా భావించకండి. ప్రజలు బడ్జెటు తమకు అనుకూలంగా లేదని అంటున్నారు. దీంట్లో ఉన్న లొసుగులను ఎత్తి చూపడానికి మమ్మల్ని పంపించారు. అందుకే మా అభిప్రాయాలను మీకు తెలియజేస్తున్నాము. మీరు వాటిని సరైన దృక్పథంతో అర్థం చేసుకుంటారనే ఆశా భావాన్ని వ్యక్తం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):– అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు రు. 421,59,34,000ల ద్రవ్య వినియోగానికి అధికారాన్ని కోరుతూ బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ సభ ఎట్లాగో వారికి అనుమతి ఇస్తుంది. ఇందులో ఒక్క పైసా కూడా మిగల్చకుండా ఖర్చు పెడ్తాం – నాకు తెలుసు. ఒక్క పైసా కూడా మిగల్చరు – ఖర్చు పెడ్తారు, వారికి ఆ శక్తి ఉంది. ప్రభుత్వ ధనం అంటే కబళించడానికి సిద్ధంగా ఉంటారు. దుర్వినియోగం, అవినీతి పొంచి ఉంటుంది. వాటికి కబళంగా కాకుండా సక్రమంగా ఖర్చు పెట్టాలని కోరుతున్నాను. దుర్వినియోగానికి ఒక ఉదాహరణ – రంగారెడ్డి జిల్లాలో డి.హెచ్.ఎమ్.ఓ. స్వాధీనంలో ఉన్న ఒక మెడికల్ స్టోర్సు ఉంది. కొనుగోళ్లలో దుర్వినియోగం జరిగిందని ఏ.సి.బి. వారు, ఇంటలిజెన్స్ వారు కూడా చెప్పారు. మా లీడర్ వెంకటేశ్వరరావుగారు మంత్రిగారికి వ్రాసినా ఇంతవరకు చర్యలేదు. చర్యలేకపోతే ఈ దుర్వినియోగం ఎట్లా ఆరికడ్తారు? ప్రతి పైసా జాగ్రత్తగా ఖర్చు అవుతుందన్న నమ్మకం లేదు. ఈ విషయం మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి. అజగరస్వనం లాగా ఉండే శాసన మండలిని పునరుద్ధరిస్తారట. అది మళ్లీ ఏర్పడబోతున్నది. ఆ శాసన మండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులకు ఎనిమిది స్థానాలు ఉన్నాయి. ఉపాధ్యాయ వర్గంలో అరవై శాతంగా ఉన్న ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓటు హక్కు లేదు. ప్రజాస్వామ్య సూత్రం ప్రకారం ఏర్పాటు చేసుకుంటున్న సంస్థలో – 60 శాతంగా ఉన్న ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓటు హక్కు లేకుండా ఆ స్థానాలు ఎలా నింపుతారని, అది ఏమి ప్రజాస్వామ్యమని అడుగుతున్నాను. అందువల్ల ప్రభుత్వం దీనిని పరగణనలోకి తీసుకుని వీరికి ఓటు హక్కు కల్పించడానికి చర్యలు తీసుకోవాలి. అట్లాగే నియోజకవర్గాల విషయానికి వస్తే అవి కొన్ని ఒక జిల్లాతో, కొన్ని 3 జిల్లాలు, 6 జిల్లాలతో కలిపి ఉండి

సమంగా లేకుండా ఎగుడుదిగుడుగా ఉన్నాయి. ఇక సాంఘిక సంక్షేమ పథకాల గురించి చెప్పాలంటే యీ సమాజం సెటప్ మారి ఒక నూతనమైన సమాజం వైపు పోవలసిన అవసరం ఉంది. ఆ పథకం మీది అని మాది అని అరమకునేదానికంటే దానిని ప్రజలకు వినియోగించాలి రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ఉంది. ఈ పథకం మీరు పెట్టినారని, వారు పెట్టినారని అరుచుకున్నారు. ఇప్పుడది అమలులో ఉంది. దీనిని వీకి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనిని కొనసాగిస్తామని ఆర్థికశాఖమంత్రిగారు చెప్పినారు. ఉన్న కార్డులలో సగానికి పైగా వీకివేసి కార్యక్రమం పెట్టుకున్నారు. ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వం రూ. 6000 లు లోపు ఆదాయం ఉన్నవారికి కార్డు పొందడానికి హక్కు కల్పించింది. కాని యీ ప్రభుత్వం యెన్ని వేల రూపాయల ఆదాయం ఉన్న వారికి కార్డులు ఉండాలని ఆదేశం జారీ చేసినారో చెప్పాలి. కాని యిందులో వ్యవసాయ కార్మికుడు యింటికి ఒక బల్బు కాని నాపరాయి కాని, ఒక రేకు కాని ఉంటే వారికి కార్డు లేకుండా చేస్తే వారి కడుపు కొట్టినట్లు అవుతుంది.

శ్రీ కె. రోశయ్య:– గౌరవ సభ్యులకు నేను మనవిచేస్తున్నాను. మేము యీ ప్రభుత్వంలోకి వచ్చి బాధ్యత తీసుకున్న తర్వాత యెటువంటి యినస్ట్రక్షన్స్ యిచ్చి ఉండలేదు. ఇంతకు ముందు ఉన్నవి ఉంటే చెప్పండి.

(యింటరప్షన్)

అర్హులైన వారి అందరికీ కార్డులు యివ్వాలి. ఒకవేళ పెద్ద ఆదాయం ఉన్నవారు అక్రమమైన పద్ధతిలో కార్డు పొంది ఉంటే వాటిని రద్దు చేయడానికి ప్రయత్నం చేయడం వేరు గౌరవ సభ్యులు చెప్పిన యినస్ట్రక్షన్స్ Those instructions were issued by the earlier Government. Government instructions are there. కాని మేము వచ్చిన తర్వాత యిచ్చినామనేది వాస్తవం కాదు.

శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, అవి అప్పుడయినా కాని యిప్పుడయినా ఆ విధంగా నడుస్తూనే ఉన్నాయి. అటువంటి కార్డులను తొలగించండి. బోగస్ కార్డులను తొలగించి అర్హులైన వారికి క్రొత్త కార్డులు యివ్వండి. అట్లాగే ఫించను 60 సంవత్సరములు దాటిన ప్రతి వ్యవసాయ కార్మికునికి గండిసీరు త్యాగేదానికి యివ్వడం సామాజికమైన బాధ్యత. ఆ విధంగా యింతకు ముందు వారికి యిచ్చి క్రొత్తవారికి యిచ్చే పరిస్థితి లేదు. ఇంతకు ముందు యిచ్చిన వారిలో కొంతమంది బ్రతికి ఉన్నట్లు సర్టిఫికేట్ తెమ్మకోమని గతంలో చెప్పినారు. ఇప్పుడు కూడా చెబుతున్నారు. ఈ పెన్షను రూ. 30 నుంచి రూ.60 లకు పెంచండి. దీనిని ఆలోచిస్తున్నారా? అని అడుగుతున్నాను. హౌసింగ్ విషయానికి వస్తే తలదాచుకోవడానికి నీడ కల్పించాలి. ఈనాడు సామాజికంగా పేదవారికి యిళ్లు అవసరం. ఇంతకు ముందు 4,5, సంవత్సరములుగా దీనికి రూ. 1 లక్ష 45 వేలు వస్తూనే ఉంది. కట్టుకుంటేనే ఉన్నారు. కాని యిక్కడ దీనిని రూ. 75 వేలకు కుదించినారు. మంత్రిగారు లే ఔటు ఉండాలన్నారు. మారుమూల హరిజన వాడలో లేఔటు యెట్లా ఉంటుంది? ఎక్విజిషన్ చేసిన స్థలాలకు లేఔటు యెట్లా ఉంటుంది? అటువంటివి

యేమ్మైనా ఉంటే ఆ నిబంధన తీసివేయండి. సంవత్సరానికి 2,000 యిళ్లు కట్టించి యీ విధంగా సాంఘిక సంక్షేమం ప్రోత్సహించడానికి కృషి చేయాలి. ఈ స్థలాలకు రూ.1 కోటి యిచ్చినారు. కాని యీ రూ. 11 కోట్లు మొత్తం బాకీ ఉన్న దానిలో 3వ వంతు తీర్చడానికే సరిపోదు. అటువంటప్పుడు వీరికి స్థలాలు కేటాయించి మీరు వారికి యే విధంగా యిళ్లు కట్టించి యివ్వగలరు? ఈ స్థలాలు యిస్తున్నామంటే యెక్కడా కూడా కేటాయింపులు లేవు. ఈ సంక్షేమ పథకాలను మీరిచ్చిన గ్యారంటులు యీ వివరాలు మానినట్లయితే కరి మింగిన వెలగపండులాగ యీ పరిస్థితి ఉంది. అట్లాగే పథకాలు పథకాలుగానే ఉంటాయి. ఆ పథకాల వల్ల జరిగే పని లేదు. దీనికి తగిన చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు నేను చేప్పే లాండ్ సీలింగ్ మాట కొందరికి సంతోషంగా ఉంటుంది. ఆ లాండ్ సీలింగ్ ఎగ్జమ్పషన్ వద్దు అని అంటే కొందరికి బాధగా ఉంటుంది. ఆ లాండ్ సీలింగ్ గురించి 1934లో ఇండియన్ నేషనల్ కాంగ్రెసు రిజల్యూషన్ పాస్ చేసింది. దీనిమీద చట్టం వచ్చిన తర్వాత దానిని మన రాష్ట్రంలో అమలు జరపాలని అడిగినాము. తర్వాత కొంత మంది పెప్పలు కోర్టుకు పోవడం జరిగించి. దీనివల్ల మన రాష్ట్రంలో దాదాపు 8 లక్షల 35 వేల ఎకరముల భూమి పంచకుండా చిక్కుకొని ఉంది. వీటి మీద చర్య తీసుకోలేదు. 1974 తర్వాత తెలంగాణాలో పెద్ద ఉద్యమం వచ్చింది. నెల్లూరులో రైతులు ఉద్యమం జరిపితే ఆ రోజున వారిమీద కాల్పులు కూడా జరిగినాయి. 3000 మంది మీద కేసులు 3 సంవత్సరముల వరకు జరిగి వారిని తిప్పడం జరిగింది. అప్పుడు చెన్నారెడ్డిగారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు యీ బినామీ భూములను వెలికితీసే దానికి కలక్టర్లకు సుమోటోగా అధికారం యిచ్చేటట్లుగా యీ చట్టానికి సవరణ తీసుకొని వస్తామని నెల్లూరులో హామీ యివ్వడం జరిగింది. ఏ చర్య లేదు. ఇప్పుడు మరల వీరు ముఖ్యమంత్రిగా వచ్చినారు. దీనిమీద చర్య తీసుకుంటారా అని అడుగుతున్నాను. రెండవది, దేవాలయ భూములు ఉన్నాయి. ఇవి 3 లక్షల 50 వేల ఎకరములు వరకు ఉన్నాయి. ఇంతకు ముందు దీనికి చట్టం వచ్చింది. దాని ప్రకారం యీ భూములు వేలం వేయాలి. దీనిని వేలం వేసి విక్రయిస్తాము, దీనిని 4 దఫాలుగా చెల్లించండి అంటే రైతులు కట్టలేక యింకా దానిని సాగు చేస్తున్నారు. అదీకాకుండా మరియు అతను యింకొక లీజ్‌హోల్డర్ దగ్గర సబ్ లీజ్ హోల్డర్‌గా పని చేస్తున్నాడు. రికార్డులో వారి పేర్లు లేవు. మీరిచ్చే సౌలభ్యం వారికి 30 చేరదు. లీజుకు తీసుకున్న వారు ఎవరు ఎగవేసిన వారు ఉండరు. వారి పేర్లు లిస్టు తయారు చేయమని రికార్డ్స్ తయారు చేయమని చెబితే యింతవరకు చేయలేదు. ఆ భూములు చేస్తున్న వారికి వారి పేరన అమలు చేయాలని కోరుతున్నాను. యింతకుముందు ప్రభుత్వం యిందుకు అంగీకరించింది. సబ్‌లీజుకు తీసుకున్న సాగుదార్ల పేర్లు రికార్డు చేయండి. వారికి ఇవ్వండి. 1 ఆఫ్ 78 రెగ్యులేషనుద్వారా గిరిజనులకు రక్షణ కల్పించారు. దాని వలన వారికి ప్రయోజనం జరిగింది. గతములో ముఖ్యమంత్రిగా చెన్నారెడ్డి గారు ఉన్నప్పుడు ఒక జీ.ఓ. రెండు మూడు యకరాలు వారికి 1 ఆఫ్ 70 ద్వారా రక్షణ కల్పించడం జరిగింది. దానిని పట్టించుకున్న వారు లేరు. దానిని సక్రమంగా అమలు చేయాలి. స్టాట్యుటరీ పవర్సు కల్పించి వారికి రక్షణ కల్పించాలి. రాష్ట్రములో దుర్భిక్ష పరిస్థితులు ప్రారంభమైనవి. కడప, నెల్లూరు జిల్లాలలో రాబోతున్నాయి. మంచి నీటి ఎద్దడి ప్రారంభమైనది. కాని బడ్జెట్‌లో మానినట్లయితే ఎట్లాంటి ఎలోకేషను లేదు. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే లాభం లేదు. దీని గురించి రాష్ట్ర ప్రభుత్వము

ముందుగానే జాగ్రత్త పడాలి. ఏ విధంగా వారికి మంచినీరు అందించాలో యిప్పటినుంచే ప్రభుత్వము ఆలోచనలు చేయాలి. ఆఫీసర్లు ఉన్నారు – కలెక్టర్లు ఉన్నారు – యస్పీలు ఉన్నారు – వీరు ఒకే చోటనే రెండు మూడు సంవత్సరాలు ఉంటే అక్కడ పరిస్థితులు అర్థము అవుతూ ఉంటాయి. అట్లాంటిదీ వారికి ఐదు నెలలలోగానో, మూడు నెలలలోగానో ట్రాన్సఫరు చేయడం జరుగుతున్నది. వారి యిష్టము వచ్చినట్లు మార్చుతున్నారు. ప్రభుత్వానికి యిష్టము అయిన వారిని ఉంచుకోవచ్చు. కాదనడంలేదు. కాని దేనిక్కానా ఒక పద్ధతి అంటూ ఉండాలి. తరుచు ట్రాన్సఫరులు చేయడం వలన అక్కడ అస్తవ్యస్త పరిస్థితులు ఏర్పడి ప్రజలకు అధికారులకు మధ్యన ఉండవలసిన సమన్వయం కుదరకుండా ఉండే అవకాశం ఉంటుంది. ప్రభుత్వము తమ విమ్స్, ఫేసిస్ ప్రకారం చోవడం అనేది నిషేదించాలి. శాసనసభలో శాసనసభ్యులు అన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావాలంటే సాధ్యము అయ్యేది కాదు. డిపార్టుమెంటుల కన్సల్టేటివ్ కమిటీస్ ఏర్పాటు చేస్తే అక్కడ ఉన్న సమస్యలు అక్కడున్న శాసనసభ్యులు, అక్కడున్న అధికారులతో ఈ సమస్యలు గురించి చర్చించుకుని కొంత ఆలోచన చేయడానికి వీలుపడుతుందని మనవి చేస్తున్నాను. పార్లమెంటులో పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీస్ ఉన్నాయి. అట్లాగే శాసనసభ్యులతో కూడా డిపార్టుమెంటల్ కన్సల్టేటివ్ కమిటీస్‌ను ఏర్పాటు చేయండి. ఏమైనా సమస్యలుంటే వాటిని చర్చించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడానికి వీలు ఉంటుంది. అప్పుడు ప్రభుత్వానికి సౌలభ్యము అవుతుంది. డిపార్టుమెంటల్ కన్సల్టేటివ్ కమిటీస్ ఏర్పాటు ప్రయత్నం చేస్తున్నారా లేదా అని అడుగుతున్నాను. వ్యవసాయ కూలీలు ఉన్నారు. వారు దేశవ్యాప్తంగా ఆందోళన జరుపుతున్నారు. వారికి ఎన్నో హక్కులు కావాలి. వారికి హక్కులు సాధించుకునేందుకు యూనియన్లు లేవు. వారికి ఎవరూ లేరు. వారి కోర్కెలు కోసము వారి హక్కులు కోసము యిటు కేంద్రంతోను, అటు రాష్ట్ర ప్రభుత్వాలతోను వారు పోరాడుతూనే ఉన్నారు. గత పది సంవత్సరాలుగా ఈ పోరాటం సాగుతూనే ఉంది. దీని గురించి మొన్నీ మధ్యన ఒక సదస్సు జరిగింది. కేంద్ర ప్రభుత్వ లేబరు మినిష్టరు ఈ సదస్సుకు హాజరయ్యారు. వారు వీరి గురించి ఒక చట్టాన్ని తీసుకుని వస్తామని చెప్పారు. వారు ఎంతవరకు వీరి గురించి చట్టాన్ని తేగలుగుతారో చూడాలి. వెస్ట్రెడ్ ఇంటరెస్టెడ్ పీపుల్ లాబీ వర్గాల వారు వీరి గురించి చట్టాన్ని తీసుకుని రాకుండా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యవసాయ కూలీలకు రాయతీలు, హక్కులు, వారికి ప్రయోజనాలు కల్పించడానికి వారి గురించి చట్టము చేయవలసిన అవసరం ఉంది. శాసనసభలో కూడా వీరి గురించి ఒక బిల్లు ఉంది. ప్రభుత్వము దీని గురించి సానుభూతితో ఆలోచించాలని కోరుతున్నాను. శాంతిభద్రతలు గురించి చెప్పదలచుకున్నాను. ఈ రోజున రాష్ట్రము అంతటా శాంతి భద్రతలు విషయం మాస్తే చాలా ఆందోళనకరంగా ఉంది. శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వము విఫలమైందని చెప్పదలచుకున్నాను. "తమ్ముడు మనవాడైనా తగవు మనది కాదు" అన్నట్లు తప్పుడు ఆ పార్టీ వారు చేసినా మీ పార్టీ వారు చేసినా న్యాయంగా వ్యవహరించాలి. విజయవాడలో హింసాకాండ జరిగితే ఒక కమీషను ఏర్పాటుచేస్తే ఆ కమీషను రిపోర్టు యిస్తే దానిని సక్రమంగా ఆమోదించి అమలు చేయడం ధర్మము. అట్లాంటిది అట్లా కాకుండా విజయవాడ హింసాకాండ గురించి కమీషను వేస్తే దానిని రద్దు చేసి ఎన్ని వేల కేసులు ఉంటే వాటిని ఎత్తి వేసారు. ఆ విధంగా చేయడం అనేది రౌడీలకు, గూండాలకు వత్తాసు యిచ్చినట్లు అవునా కాదా అని నేను అడుగుతున్నాను. ఎవర్నైనా సరే– తప్పు చేస్తే కఠినంగా శిక్షించవలసినదే. వారి మీద చర్యలు తీసుకొనకపోతే శాంతిభద్రతలు

మీరు కాపాడలేని పరిస్థితులు వస్తాయి. రేపు పొద్దున అది భస్మాసుర హస్తము లాగ మీ పాలిటి ఏర్పడుతుంది. కాబట్టి చాలా జాగ్రత్తగా ఆలోచించి చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తూ నాకు సమయాన్ని కేటాయించినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ యస్. వి. కృష్ణయ్య:– అధ్యక్ష, నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. నాకు బడ్జెట్‌లో మాట్లాడడానికి అవకాశం యివ్వలేదు, గవర్నరు గారి ప్రసంగముపై ధన్యవాదాలు తెలిపే తీర్మానము మీద మాట్లాడడానికి అవకాశం యివ్వలేదు. కాబట్టి అధ్యక్షులు వారు నాకు కొంత టైము యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజున బడ్జెట్ మీద మాట్లాడిన పాలక పక్ష సభ్యులు గాని, ప్రతిపక్ష సభ్యులు చేసినటువంటి ప్రసంగాలు మీద గాని – ఈ రెండింటికి ప్రత్యామ్నాయమైన ఆలోచనను ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టదలచుకున్నాను కాబట్టి నాకు ప్రత్యేకంగా టైము యివ్వవలసిందిగా కోరుతున్నాను. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రారంభమై దాదాపు ఒక ఎనిమిది ఎసెంబ్లీలు పూర్తి చేసుకున్న తరువాత 9వ అసెంబ్లీలో మొదటి సంవత్సరం మొదటి బడ్జెట్‌లో ఉన్నాము. దాదాపు 40 బడ్జెట్‌లు చూసి 41వ బడ్జెట్‌లో – నాకు గుర్తు ఉన్నంత వరకు – ఈ శాసనసభలో 41వ బడ్జెట్ ఈనాడు ఈ శాసనసభలో మనం చర్చించుతున్నాము. అయితే ఈ సందర్భములో దాదాపు మనం అనేక పంచవర్ష ప్రణాళికలు చూశాము. మొదటి పంచవర్ష ప్రణాళిక మొదలు 7వ పంచవర్ష ప్రణాళికాంతము వరకు చూశాము. 8వ పంచవర్ష ప్రణాళికలో అడుగుపెడుతున్నాము. ఈ సందర్భములో స్వతంత్ర్యము వచ్చిందని చాలామంది అంటున్నారు. కొంతమంది సంపూర్ణ రాజకీయ స్వాతంత్ర్యము, ఆర్థిక స్వాతంత్ర్యము రేఖాభాయగా ఉన్నట్లు మాట్లాడుతున్నారు. భారతదేశములో ఆంధ్రదేశము ఒక భాగము. భారతదేశములో పార్లమెంటు, అసెంబ్లీ అన్నీ మొత్తం ఒకటిగానే కానవస్తున్నాయి. మమ్మల్ని తప్పు పట్టవద్దని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మనం 40 బడ్జెట్ సమావేశాలు జరిగిన పరిస్థితి అంతా చూసినట్లయితే అదే ప్రయాణము అన్ని పార్టీలు అధికారములోనికి వచ్చిన తరువాత చేయడం వలన కేంద్రములో గాని, రాష్ట్రములో గాని భారతదేశములో ఉన్నటువంటి మౌళిక సమస్యలకు పరిష్కారమార్గము
40 కనిపిస్తున్నదా? భారతదేశములో వున్న మౌళిక సమస్యలకు ఏదయినా పరిష్కార మార్గం అంటూ ఒకటయినా కనబడిందా అంటే దాదాపు ఈ నగ్న సత్యాన్ని ఇక్కడున్న 290 శాసన సభ్యులు నాతో ఏకీభవించకతప్పదు. అందువల్ల భారతదేశములో వున్న మౌళిక పరిస్థితులలో దానిలో కూడా ఒక్కొక్క దానిలో కూడా మార్పు రాలేదు. ఈ పార్లమెంటరీ ప్రజాస్వామ్యము ఈ రకంగా కొనసాగితే ఈ మౌళిక సమస్యకు పరిష్కార మార్గాలు ఈ బడ్జెటులో ఎక్కడయినా కనిపిస్తాయా? అంటే అవి నూటికి నూరు పాళ్లు కనిపించడం లేదు. అందువల్ల వాటి యొక్క ఓరియెంటేషన్‌లోనే తప్పనిసరిగా ఈ బడ్జెటులో వున్నటువంటి ఓరియేంటేషన్ ఈ మూలంలోనే మార్పులు రాకపోతే, ఈ దేశంలో ఎవరు ఏమి చెప్పుకొన్నా, ఏది ఏమైనా, శాంతి భద్రతల గురించి ఎవరు ఎన్ని చెప్పుకొన్నా, ఎవరు కూడా దాన్ని ఆపలేరు. తప్పని సరి వచ్చి తీరుతుంది. పరిమితమైన ఈ బడ్జెటులో ప్రధానంగా ఈ బడ్జెటు రు. 1400 కోట్లకు కేటాయిస్తామని మొదట అనుకొన్నారు. దాన్ని రు. 1251 కోట్లకు కుదించారు. ఈ బడ్జెటులోనే ఒక్కొక్క పేజీ చూస్తే, నేను సిద్ధాంతాలలోకి ఎక్కువగా వెళ్లదలచుకోలేదు. అట్లా వెళ్లితే ఈ బడ్జెటుకు న్యాయం చేయలేను. అందువల్ల, ఈ బడ్జెటుకు పరిమితమై మాట్లాడదలచుకొన్నాను. మొదటి పేజీలో 1989 నవంబరులో జరిగిన

ఎన్నికలలో అశేష ప్రజానీకం ఆమోదంతో ప్రశాంతంగా ఎన్నికయిన ప్రస్తుత ప్రభుత్వమని ఇది అని అన్నారు. ఇది వాస్తవమేనా? ఎన్నికలు ఆంధ్రప్రదేశ్‌లో ప్రశాంతంగా జరిగాయా? 600 పోలింగ్ బూత్స్‌లో రిపోలింగ్ జరిగింది. అనేక మంది పోలీసు ఆఫీసర్లను కొట్టడమో, చంపడమో, లేదా దౌర్జన్యము చేయడమో జరిగింది. బాంబులు పేల్చుకున్నారు, తుపాకులు పేల్చినారు. ఈ రకంగా ఎన్నికలు జరిగితే, ఇక్కడ ఏమి వ్రాసుకొన్నారంటే ప్రశాంతంగా జరిగాయని వ్రాసుకొన్నారు. ఆంధ్రదేశములో జరిగిన ఎన్నికలు గాని, దేశ వ్యాప్తంగా జరిగిన ఎన్నికలుగాని, వాటిల్లో ప్రధానంగా విపరీతమైన దొంగ డబ్బు ప్రవేశించింది. విచ్చలవిడిగా కులాలను, మతాలను రెచ్చగొట్టుకున్నారు. ప్రాంతీయ తత్వాలతో రెచ్చగొట్టుకున్నారు. అనేక రకాలైన వ్యవహారాలను – ఇవి చాలకపోతే కల్లు, సారా బ్రాంది విచ్చల విడిగా ఉపయోగించారు. సారా, బ్రాంది, కల్లు పారించినా, కుల, మత ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టినా వీలుకాని కొన్ని ప్రాంతాలలో, ప్రదేశాలలో రౌడీలను ఉపయోగించి బూత్స్‌ను స్వాధీనం చేసుకొని దొంగ ఓట్లు గుద్దుకోలేదా? ఈ 294 మంది ఎన్నికయిన సభ్యులలో ఎంత మంది డబ్బును, కులాలను, మతాలను, ప్రాంతీయ తత్వాలను ఉప యోగించలేదో గుండె మీద చేయి వేసుకొని చెప్పమనండి. ప్రశాంతంగా జరిగిన ఎన్నికలా ఇవి? వాస్తవంగా ప్రశాంతంగా జరగలేదు. ఈ శాసన సభకు మనవి చేస్తున్నాను. కరీంనగరు జిల్లా, సిరిసిల్లాలో నేను పోటీ చేశాను. అక్కడ ఏమైనా పీపుల్స్ రెప్రజెంటేటివ్ యాక్ట్ అమలు జరిగిందా? నేను అక్టోబరు 30న దివరిన నామినేషన్ వేశాను. అయితే మా మహా సభ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ యూనియన్ మహాసభ నిజామాబాద్‌లో జరుగు చున్నది. ఆ కారణంగా నేను నవంబరు 11వ తేదీవరకు నా నియోజక వర్గానికి పోలేదు. అయితే నేను పోయేటప్పటికి సిరిసిల్లా నియోజకవర్గంలో 70 గ్రామాలలో పోలీసు మొత్తం జనాన్ని భయపెట్టి, వాలంటీర్లను ఎవరినీ కూడా పని చేయనీయకుండా, సిరిసిల్లా నియోజక వర్గములోని గ్రామాలలో గొడవలు చూడండి. ఏ బోర్డు మీద గాని, ఏ గోడ మీద గాని నా పేరు వుందా? లేదా నా పేరు బానర్స్ మీద పెట్టడానికి అవకాశమిచ్చారా? ఇంటింటికి పోవడానికి అవకాశమిచ్చారా? మొత్తం పోలింగులోపల కూర్చొని, అక్కడున్న మా ఏజెంట్లను పోలీసులు గల్లా పట్టుకొనే లాగి, తరిమి తరిమి కొట్టి, మీరు సగ్గలెట్స్ కావడానికి వీలు లేదు, వేస్తే కాంగ్రెసు పార్టీకి వేయండి, అది లేకపోతే యింకో వేరే పార్టీకి వేయండి కానీ సిపియం పార్టీకి మాత్రం వేయకండి అని పోలీసులు చెప్పడం ఇది నగ్న సత్యం. పోలీసు వారు కాంగ్రెసు పార్టీకి పని చేశారా లేదా? ఇది నేను ఇక్కడ చెప్పడం కాదు, ఆనాడే జిల్లా కలెక్టరుగారికి రిపోర్టు చేశాను. ఎలెక్షన్ కమీషనర్‌కు రిపోర్టు చేశాను. దేశం వ్యాప్తంగా వచ్చిన కొంత మంది మేధావులకు నేను రిపోర్టు చేయడం జరిగింది. రెండో వైపు అక్కడ కరీంనగరులో అక్కడ ఏమైనా సరే సగ్గలెట్లను మొత్తం అసెంబ్లీకి పోనీయకూడదని – ఏ ప్రభుత్వమైనా అనాడు అధికారంలో తెలుగు దేశం ప్రభుత్వము అయినా పోలీసు వారు కాంగ్రెసు వారికి ఓటు వేయమని అన్నారు. ఇది నగ్న సత్యం, అక్కడ బయటపడిన విషయం.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి (తుంగతుర్తి):– పోలీసు బలగం వుంది కదా...మీరు...

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్.పి. కృష్ణయ్య:– అప్పటికే పోలీసు వారిని మీరు కొనేశారండి.

(ఇంటరప్షన్)

బడ్జెట్‌లో ఇది ఒక భాగమే. వాస్తవంగా బడ్జెట్‌లో మాట్లాడేటట్లువంటిది. పీపుల్స్ రెప్రజెంటేటివ్ యాక్ట్ అమలు చేయకుండా మీరు అనేక మంది మీ చేతిలో వున్న దొంగ డబ్బుతో సారాయి, బ్యాంది, కల్లుతో, కుల, మత తత్వాలతో రెచ్చగొట్టుకొని మీరు ఇక్కడకు వచ్చినప్పుడు నేను దానిని గురించి చెబితే మీరు అంత కోపం ఎందుకు? ...

(ఇంటరప్షన్) ... బెల్ ...

శ్రీ ఆర్ దామోదరరెడ్డి:– దొంగ ఓట్లు వేసుకున్నది మీరే?

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్.పి. కృష్ణయ్య:– నేను ఫాలెండ్ చేస్తాను. ఏ సియోజకవర్గంలోన్నైనా ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు చేసిన రిమార్క్స్ అందరికి అప్లయి అయ్యేట్లు చేస్తున్నారు. సభ్యులనందరిని అట్రిబ్యూట్ చేస్తున్నారు. ఆ విధంగా మాట్లాడకూడదు. సభ్యులు చిన్నబుచ్చుకొనేటట్లు మాట్లాడకూడదు.

శ్రీ ఎన్.పి. కృష్ణయ్య:– నేను సభ్యులను చిన్నబుచ్చదలచుకొలేదు. సభ్యులు అప్పుడే చిన్నబోయి వున్నారు. ఇవన్నీ ప్రజలకు తెలుసు.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి:– వాటిని రికార్డుల నుండి తొలగించాలి అధ్యక్షా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను చూస్తాను.

శ్రీ ఎన్.పి. కృష్ణయ్య:– ఎంత డబ్బు – కుల మత తత్వాలు – దొంగ డబ్బు దానిని గురించి నేను చెప్పవలసిన అవసరం లేదు. మొత్తం యావత్ భారతదేశ ప్రజలకు తెలిసిన విషయమే. ఈ బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి రోశయ్యగారు ...

(ఇంటరప్షన్)

ఆర్థిక శాఖ మంత్రి రోశయ్యగారు ఇక్కడ ఒక నగ్న సత్యాన్ని బయట పెట్టారు. 43 సంవత్సరాల తరువాత భారత దేశ స్వాతంత్ర్యం ఇది. బ్రహ్మాండమైన స్వాతంత్ర్యము తరువాత భారతదేశములో తలసరి ఆదాయం 1987–88 లో 1988–89 లో ఎంత అంటే 1,692 రూపాయలు అంటే ఇద్ది 4.70 రూపాయలు తలసరి ఆదాయం భారతదేశంలో 43 సంవత్సరాల స్వాతంత్ర్యము తరువాత. ఒక రోజుకు – సంవత్సరానికి రు. 1,692 అయితే దాన్ని భాగిస్తే రు. 4.70లు రోజు తలసరి ఆదాయం మాత్రమే వస్తుంది ...

(ఇంటరప్షన్)

భారతదేశంలో ఆంధ్రదేశం భాగము. ఇది ఆంధ్రదేశం సంగతి నేను చెబుతున్నాను. 4.70 పైసలు మాత్రమే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఐదు నిమిషాలలో పూర్తి చేయండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– ఈ ఎసంబ్లీలో నేను మాట్లాడడానికి వీలు లేదు. అంటే, నాకు అవకాశం లేదు అంటే నేను బయట మాట్లాడుతాను. చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 295 మందికి మీకు ఉన్నహక్కు ఉంది ఎసంబ్లీలో. మీరు తొందరగా పూర్తి చేయండి.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– అధ్యక్ష, నేను మాట్లాడే విషయాలు చాలా మందికి కష్టము అయినా వినక తప్పదు. నేను వాస్తవమే మాట్లాడుతున్నాను. భారతదేశంలో ఆంధ్రరాష్ట్రంలో 43 సంవత్సరాలు తరువాత 4.70 పైసలు తలసరి ఆదాయం. అది రోజుకి దాదాపు 10 లక్షల రూపాయలు సంపాదించుకునే వారినికూడా కలుపుకొని. కాబట్టి నేను ఒక అంచనా ప్రకారం చెబుతాను. ఆంధ్రరాష్ట్రంలో ఉండే వ్యవసాయ కూలీలు ఒక నివేదిక ప్రకారం వారి యొక్క ఆదాయం ఎంత అయ్యా అంటే నెలకు 50 రూపాయల కంటే తక్కువ ఆదాయం వచ్చే వారు ఒక నివేదిక ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో నూటికి 36.8 మందిగా ఉన్నటువంటి వ్యవసాయ కూలీలలో నెలకు 50 రూపాయలకంటే తక్కువ ఉన్నటు వంటి ఆదాయం వచ్చే వారు ఎవరయ్యా అంటే.

శ్రీకాకుళంలో 90.63, విశాఖపట్టణంలో 73.81, తూర్పు గోదావరిలో 62.97, పశ్చిమ గోదావరిలో 57.97, నెల్లూరులో 61.70, చిత్తూరులో 72.24, కడపలో 63.28, అనంతపూర్‌లో 91.64, కర్నూలులో 85.95, మహబూబ్ నగరులో 71.30 హైదరాబాదులో 86.38, మెదక్‌లో 88.34, నిజాంబాద్‌లో 64.12, అదిలాబాద్‌లో 19.09, కరీంనగరులో 90.70, వరంగల్లులో 95.83, ఖమ్మంలో 55.85, నల్గొండలో 48.90. ఇది వ్యవసాయ కార్మికుల యొక్క పరిస్థితి 43 సంవత్సరాల తరువాత ఆంధ్రదేశంలో, అధ్యక్ష, 1,2 విషయాలు మీ దృష్టికి తీసుకురావాలి. భారత దేశంలో భూసంస్కరణలు అమలు జరగలేదు అనే మాట చెప్పేది నేను కాదు ఇక్కడ ఉన్నటు వంటి అందరూ కూడ, మనకు ఉన్నటువంటి న్యాయస్థానం, అత్యున్నత న్యాయస్థానం సుప్రీము కోర్టు చెబుతుంది. భారతదేశంలో భూసంస్కరణలు అమలు జరగలేదు , ఈ భూసంస్కరణలు అంతా భూస్వాములు వాళ్ళు అంతా కుక్కల పేరుతో, పిల్లుల పేరుతో నక్కల పేరుతో ముండల పేరుతో రండల పేరుతో కాగితాలలో పంపకున్నారు తప్ప

(ఇంటరప్షన్)

కాగితాల మీద పంపకం తప్ప వాస్తవంగా భూసంస్కరణలు అమలు జరగలేదు అని చెప్పారు.

అందుకని ఈ భూసంస్కరణలు మొత్తం ఆంధ్రరాష్ట్రంలో భూమి ఎట్లా ఏ రకంగా ఉంది అంటే అధ్యక్షా, ఈనాటికి ప్రభుత్వ లెక్కల ప్రకారం నూటికి 11 మంది భూస్వాముల చేతిలో నూటికి 47 ఎకరాల భూమి ఉంది. నూటికి 52 మంది చిన్న చిన్న వ్యవసాయదారుల చేతిలో నూటికి 13 ఎకరాలు మాత్రమే ఉంది. నూటికి 36.86 మందికి అసలు భూమి లేదు. భూమి లేని పేదలు నూటికి 36.86 మంది 43 సంవత్సరాల తరువాత ఉన్నారు. అధ్యక్షా, అయితే అందుకనే ఈ దేశంలో మహత్తరమైన తెలంగాణా పోరాటం వచ్చింది. సమస్య పరిష్కారం కాలేదు. అనేక కారణాలు నేను దాని చరిత్రకు పోదలచుకోలేదు. అందుకని కమ్యూనిస్టు ఉద్యమంలో కూడ చీలికలు వచ్చినాయి. దాని కారణంగానే. అందుకనే 1968 లో బ్రహ్మాండమైన నక్సలరీ మూవ్‌మెంటు మొత్తం వెస్టు బెంగాలులో ప్రారంభం అయింది. అది నక్సల్బెటులు అంటారు. మా పార్టీ మాత్రం సి.పి.ఎం.ఎల్. పార్టీయే. నక్సల్బెటులు అని ప్రభుత్వం పెట్టినటువంటి ముద్దుపేరు తప్ప మరి మేము నక్సల్బెటులము అని పెట్టుకోలేదు. మా పార్టీ మాత్రము భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు లెనినిస్టు అనేది మా పేరు. అనాడే ఇక్కడ ఏర్పడింది. ఏర్పడిన తరువాత ఇందిరా గాంధీగారు ఏమని చెప్పారు, ఇది మొత్తము గిరిజనోద్యమాన్ని హరిజనులు, గిరిజనులు, ఆర్థికంగా వెనుక బడినటువంటి వారిని ఆకర్షిస్తుంది ఈ ఉద్యమం అని ఇందిరాగాంధీగారు ఒకవైపు రాక్షసి చట్టాలు పెట్టి అణచివేస్తే మరొక వైపు జనాకర్షణ పథకాలు మాత్రము ఇచ్చిన మాట వాస్తవం. అందుకనే గిరిజనులకు సంబంధించి రెగ్యులేషన్ నంబరు 1 ఆఫ్ 17 అని చెప్పి మొత్తము ఆమె ఆనాడు తీసుకువచ్చింది. దాని ప్రకారం భూ బదలాయింపులు జరగ కూడదు. గిరిజనుల భూములు గిరిజనులకే దక్కాలి గిరిజనేతర భూస్వాముల చేతిలో ఉన్న భూములు అన్నిటిని పేద గిరిజనులకు పంచాలి అని చెప్పి ఈ భూబదలాయింపుల చట్టాన్ని శ్రీమతి ఇందిరాగాంధీ 1970 లో రాజ్యాంగ బద్ధమైనటువంటి చట్టాన్ని తీసుకు వచ్చింది. ఈ రిగ్యులేషన్ తీసుకువచ్చింది. అధ్యక్షా, నేను అనుకున్నాను, 20 సంవత్సరాల తరువాత దీని గతి ఏమి అయింది? 20 సంవత్సరాలు తరువాత మన ఆంధ్రరాష్ట్రములో ఉన్నటువంటి షెడ్యూల్డు భూములలో 8 లక్షల 50 ఎకరాలలో ఇంకా రెండు లక్షల 50 వేల ఎకరాలు గిరిజనేతర భూస్వాముల చేతిలో ఉన్నాయి అంటే అది వాస్తవం కాదా? లెక్కలు చెప్పండి. ఏ నెల్లూరో, గుంటూరో, ప్రకాశమో, లేకపోతే కృష్ణా గోదావరి జిల్లాలలో ఉన్నటువంటి భూస్వాములు అంతా ఆ ప్రాంతానికి వెళ్ళి గోదావరి నదీ తీరమున ఉన్నటువంటి పుష్కలమైనటువంటి సారవంతమైనటువంటి భూములు, గిరిజనుల, భూములు అన్నిటిని వారు కొట్టేయలేదా? నేను లెక్కలు చెబుతాను, మీరు అనుమతిస్తే పేరు పేరు వరుసగా నేను లెక్కలు చెబుతాను. ఈ శాసనసభలోని సభ్యులు ఎవరెవరికి ఎన్నెన్ని భూములు ఉన్నాయి మరి మంత్రివర్గంలో ఉన్న మంత్రివర్యులు ఎంతమందికి అక్కడ అక్రమంగా గిరిజనుల కడుపులు కొట్టి సంపాదించారు, మీరు అనుమతిస్తే నేను చెప్పడానికి సిద్ధమే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పెరసనల్ ఏలిగేషన్సు లోనికి పోకుండా తొందరగా పూర్తి చేయండి శ్రీ ఎన్.వి. కృష్ణయ్య అయితే రిగ్యులేషన్ 1 ఆఫ్ 70 అనాడు కాంగ్రెస్ ప్రభుత్వము గాని, గతించినటువంటి తెలుగుదేశం ప్రభుత్వం గాని వాటిని అమలు జరిపినాయా? ఎందుకు అమలు జరపలేదు? అమలు జరపకపోతే గిరిజనులు కాస్త అయినా గాని సాంఘికముగా ఆర్థికముగా, రాజకీయంగా అభివృద్ధి కావాలి అని చెప్పి అనుకోవడం

అది ద్రోహమా, అది నేరమా? అది ఏదైనా కాస్త అనుకోవడం నేరము అయింది, ఈ దేశంలో, ఈ రాష్ట్రములో, కాంగ్రెస్ పార్టీలో, తెలుగుదేశం పార్టీలో. ఆ మిగిలినటు వంటి మొత్తము అన్ని ప్రతిపక్షాలు ఎవర్నైతే నక్సలైటులను సిందిస్తున్నారో వారి దృష్టిలో మేము మొత్తము దోషులము అయినాము. ఇందిరా గాంధీగారు భూసంస్కరణల చట్టాన్ని తేసుకురావాలని చెప్పి 1971లో తేసుకువచ్చింది. అయితే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చిత్త శుద్ధితో అమలు జరిపినాయా? మన రాష్ట్రంలో ఇందిరాగాంధీగారు పెట్టినటువంటి భూసంస్కరణ చట్టాన్ని అమలు జరిపినాయా? అనాడు ఇందిరాగాంధీని మొత్తం చెప్పులు కుట్టుకునేటటువంటి అరుంధతీయ సోదరుడు మొదలుకొని రిక్షా లాగే సోదరుడువరకు ఆమె దేవత మా పాలిటికి ఆమె దిగివచ్చింది, కమ్యూనిస్టుల మాట మేము వినము, నక్సలైటుల మాటలు మేము వినము అవి ఇందిరాగాంధీకి బ్రహ్మాండంగా వోట్లు వేసి ఆమెను ఆకాశానికి ఎత్తేరు. అయితే 20 సంవత్సరాల తరువాత భారతదేశంలో భూసంస్కరణల పరిస్థితి చెప్పవలసిన అవసరం లేదు. భూసంస్కరణలు భారతదేశంలో ఆంధ్ర దేశంలో ప్రధానంగా అమలు జరపలేదు అని. అంతేకాదు, పట్టణ ఆస్తులు కూడ అమలు జరగలేదు. అంతేకాదు పట్టణ ఆస్తులు ఎవరెవరు, ఎంతెంత ఎవరెవరి పేరుతో ఎవరెవరికి ఉందో అది అందరికి తెలుసు. అధ్యక్షా, బ్యాంకుల జాతీయకరణ జరిగింది. బ్యాంకుల జాతీయకరణ గురించి వాస్తవంగా అనాడే చెప్పాము. మేము ఇది స్టేటు కేపిటలిజమ్ తప్ప. అది మనిషూని మారేడు కాయ చేయడం తప్ప ఇంకొకటి కాదు అని చెప్పి బ్యాంకులు జాతీయం చేసిన తరువాత జాతీయం చేసిన బ్యాంకులలో డబ్బు 20 సంవత్సరాల తరువాత లెక్క చేయండి ఎవరికి ఎక్కువ పోయిందో. నూటికి 5 మంది, 10 మంది ఉండేటటువంటి పెద్ద పెద్ద కంట్రాక్టర్లు, పెద్ద పెద్ద ఫైవ్ స్టార్ హోటల్స్ వారు, బీర్లాలు, తాతాలు, మఫత్‌లాల్స్, జెయిన్స్, పెద్ద పెద్ద భూస్వాములు – వీరికే నూటికి 75 వంతుల అప్పులు ఇచ్చారు. నూటికి 90 మంది ఉండేటటువంటి అట్టడుగున ఉన్న రైతు కూలీలు, చేతి వృత్తుల వారు, చేనేత పనివారు, ఇంకా అనేక మధ్య తరగతి వారికి, చిన్న చిన్న రైతులకు వీరందరికి నూటికి 25 రూపాయలు మాత్రమే ఇచ్చారు. బ్యాంకుల లెక్కలు తీయండి – ఇది అవునా, కాదా? అధ్యక్షా, ఇందిరాగాంధీగారు మూడవ చట్టం కూడా తేసుకువచ్చారు. రాజభరణాలు రద్దు చేస్తాను, రాజులకు ఉండేటటువంటి సౌకర్యాలు నేను రద్దు చేస్తాను అన్నారు. ఆమె రాజభరణాలు రద్దు చేసిన మాట వాస్తవం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వైండ్ అప్ చేయండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– మీరు అట్లాగ చెబితే ఎట్లాగ. నేను ఇంకా బడ్జెట్ గురించి మాట్లాడాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అప్రోప్రియేషన్ బిల్లు మీద – స్పీకరు గారు ఎక్కువ టైమ్ ఇస్తానని చెప్పారన్నారని ఎక్కువ టైమ్ ఇచ్చాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– నక్సలైట్స్ మనస్సులో ఏమి ఉందో వినాలని అందరూ అనుకుంటున్నారు. ప్రధానంగా గౌరవనీయులైన ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు నేను ఏమి మాట్లాడతానోనని వారు కూడా ఓపికగా వింటున్నారు. నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు చెప్పేది శ్రద్ధగా వింటున్నారు, చెప్పండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– అందుకని రాజభరణాలు రద్దు అయిన మాట, రాజులకు సౌకర్యాలు రద్దు చేసిన మాట వాస్తవమే. కాని ఆ రాజులు మళ్లీ తిరిగి ఎమ్.ఎల్.ఏలు, ఎం.పీలు, ఎమ్.ఎల్.సీలు, లేకపోతే గవర్నర్స్, విదేశములకు రాయబారులుగా చేయ బడిన మాట వాస్తవం కాదా? ఇందిరాగాంధీగారు 5వ కోర్కె ఇచ్చింది. 'గరీబీ హఠావో' – మన సమాజం నుంచి పేదరికాన్ని తొలగిస్తానని అన్నారు. మీ లెక్కల ప్రకారంగా చెప్పండి. ఇప్పుడు భారత దేశములో, ప్రధానంగా ఆంధ్రరాష్ట్రములో నూటికి 56 మొదలుకొని 60 వరకు దారిద్ర్య రేఖ క్రింద ఉన్నారా, లేదా అన్నది చెప్పండి మీరు. అధ్యక్షా, నేను చెపుతున్నాను. తెలుగుదేశం, కాంగ్రెస్, లేకపోతే మిగిలిన ప్రతిపక్షాలు These are all separate brands of the same company. Company is the same but the brands are different. చెట్టు ఒక్కటే కొమ్మలు మాత్రం వేరు. అందుకు నాకు ఎవరూ వ్యతిరేకం కాదు, ఎవరూ అనుకూలం కాదు. అందుకని నేను చెప్పదలచుకున్న ఒక్క విషయం – నక్సల్బెట్స్ ఈ దేశములో ఇంత త్యాగాలు చేస్తున్నారు, వారు ప్రాణాలు ఇస్తున్నారు, కొంతమంది ప్రాణాలు తీసుకుంటున్నారు. ఎందుకు తీసుకుంటున్నారు – ఆ విషయం మాత్రం చెప్పి ముగిస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– డిమాండ్స్ మీద అవకాశం ఉంటుంది. ఇది అప్రో ప్రియేషన్ బిల్లు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– మీరు రాజ్యాంగము బాగా చదువుకున్న వారు. రాజ్యాంగములో ఉన్నటువంటి ఒక ఆదేశములో 1950 జనవరి 26వ తేదీ నాటికి ఈ దేశానికి, ఈ జాతికి ఏమి చెప్పింది? పది సంవత్సరాల లోపల భారతదేశములో ఉన్నటువంటి మొత్తం నూటికి నూరు మందికి నిర్బంధ ఉచిత విద్య నేర్పబడును అని రాజ్యాంగము ఆదేశించింది. 1960 జనవరి 26 నాటికి భారత దేశములో నిర్బంధ విద్య షూర్ అయి ఉండాలి. 1960 పోయింది, 70 పోయింది, 80 పోయింది, 90 పోయింది. భారతదేశములో నూటికి 36 మంది కంటె ఎక్కువ మంది చదువుకున్న వారు లేరు. ఆంధ్రరాష్ట్రములో ఇంకా అన్యాయం – నూటికి 29 మందే చదువుకున్నారు. ఈ చదువుకున్న వారిలో కూడా నూటికి 29 మంది అగ్రకులాల మంచి, సంపన్న వర్గాల నుంచి మాత్రమే. ఈ హరిజనులు, గిరిజనులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి మీరు ఎన్ని రిజర్వేషన్స్ ఇచ్చినా వారు మాత్రం నూటికి 8.5 – 8, 9 మంది మాత్రమే చదువుకున్నారు. ఈ చదువుకున్న నిరుద్యోగులు భారతదేశములో 5 కోట్లు, 6 కోట్లు ఉంటే ఆంధ్రరాష్ట్రములో 32 లక్షల మంది ఉన్నారు. ఈ 32 లక్షల మంది నిరుద్యోగుల సమస్య పరిష్కారం చేయకుండా, గిరిజనుల సమస్య పరిష్కారం చేయకుండా, మీరు భూముల సమస్య పరిష్కారం చేయకుండా మీరు ఈనాడు నక్సల్బెట్స్ సమస్య ఎట్లా పరిష్కారం చేయాలని చెప్పి అనుకుంటున్నారు? నేను ప్రత్యక్షంగా ఈ ప్రభుత్వాన్ని, ప్రధానంగా గౌరవనీయులైన డాక్టర్ చెన్నారెడ్డిగారిని నేను ప్రత్యేకంగా ప్రశ్నిస్తున్నాను. ఎట్లా? ఈ నక్సల్బెట్స్ సమస్య దేనికి ముడిపడి ఉంది. గిరిజనుల సమస్య పరిష్కారం కాలేదు. భూసంస్కరణల సమస్య పరిష్కారం కాలేదు. నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతోంది. నిరుద్యోగం పెరిగిపోవడమే కాకుండా చెప్పిన

పరిశ్రమలు మూతపడిపోతున్నాయి. ఇప్పటికే భారతదేశ వ్యాప్తముగా 1.87 లక్షల పరిశ్రమలు మూతపడితే ఒక్క ఆంధ్రరాష్ట్రములో కనీసం 30 వేలు, 40 వేలు పరిశ్రమలు– చిన్నవి, పెద్దవి, మధ్యతరగతివి మూతపడిపోయాయి. ఆంధ్రరాష్ట్రములోనే 50 లక్షల మంది ఈ రకంగా నిరుద్యోగులైనారు. ఈ పరిస్థితులలో భారతదేశ విధానం ఏమిటి, ఆంధ్రదేశ విధానం ఏమిటి? ఇతర దేశాల నుంచి మనము కంప్యూటర్స్ లేకపోతే భారీ యంత్రాలు దిగుమతి చేసుకోవమ్మ. చేసుకోకూడదని నేను అనడం లేదు. కాని ఇవి ఎవరికి ఉపయోగపడుతున్నాయి? ఇంకా అదనంగా లాభాలు సంపాదించుకునేటటువంటి పెట్టుబడిదారులకు, అదనపు లాభాపేక్షపరులకు ఉపయోగపడుతున్నాయే కాని నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి, లేకపోతే ఈ శారీరక శ్రమను తగ్గించడానికి – 8 గంటలు పనిచేసే వారు 6 గంటలు చేసేటట్లుగా, 6 గంటలు పనిచేసే వారు 4 గంటలు చేసేటట్లుగా ఉపయోగపడడం లేదు. ఇంకా నిరుద్యోగాన్ని పెంచుతున్నాయి. ఆఖరున ఒక చిన్న విషయం చెప్పదలచుకొన్నాను. అసలు ఈ దేశం ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వైండప్ చేయండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– వాస్తవంగా ఈ దేశం స్వతంత్రదేశమా లేకపోతే పరాన్న దేశమా అని చెప్పడానికి ఈ బడ్జెట్‌లో ఒకటి రెండు కోట్ చేసి మాత్రం నేను ముగించవలచుకొన్నాను.

(The Member searches his papers for his quotations)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంక వదిలేయండి. డిమాండ్స్ మీద అవకాశం ఉంటుంది.

Sri D.K. Samara Simha Reddy:- Sir, he has made out his case enough. I think that will suffice.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బడ్జెట్ మీద, పోలసీ మీద క్లియర్‌గా అన్ని విషయాలు చెప్పారు. డిమాండ్స్ మీద మళ్లీ అవకాశం ఉంటుంది.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– బడ్జెట్ 25వ పేజీలో ఏమి వ్రాశారంటే "..... ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణ సహాయంతో 70 కోట్ల రూపాయల ఖర్చుతో హైదరాబాద్ – కరీంనగర్ – రామగుండం రోడ్డు పునరుద్ధరణ, అభివృద్ధి పనులు ....." అదే పేజీలో ఆఖరి పేరాలో "..... ఆసియా అభివృద్ధి బ్యాంకు సహాయంతో కాకినాడ – రాజానగరం (54 కిలో మీటర్స్) రోడ్డు అభివృద్ధి పరచాలని సంకల్పించడం జరిగింది ... 27వ పేజీలో ఏమి వ్రాశారు అంటే "... ఇందుకు మొత్తం 124.08 కోట్ల రూపాయల మేరకు పరిపాలనా సంబంధమైన మంజూరు లభించింది. ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణ

సహాయంతో ఈ పథకాన్ని అమలుపర్చడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు కోసం 1990-91 బడ్జెట్‌లో రు. 5 కోట్లు కేటాయించడం జరిగింది" అని 'రేవులు' క్రింద వ్రాశారు. అంతేకాదు...

మిస్టర్ స్పీకర్:- కృష్ణయ్యగారు, దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- వ్వెండప్ చేస్తాను. ఆంధ్రరాష్ట్రములో జిల్లాలు కావాలన్నా, మంచినీళ్లు కావాలన్నా, కుళాయిలు కావాలన్నా, రోడ్లు కావాలన్నా, లేకపోతే ఇంకొటి కావాలన్నా ప్రపంచ బ్యాంకు మీదనో, మంచినీళ్లు కావాలంటే నెదర్‌లాండ్స్ మీదనో, బ్రిటన్ మీదనో, ఇంకా విదేశాల మీదనో, రష్యా మీదనో, అమెరికా మీదనో, జర్మనీ మీదనో దాదాపు ఈ బడ్జెట్‌లో ఉన్నటువంటి 17 అంశాలలో విదేశాల సహాయం లేకుండా 43 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత కూడా ఈ దేశం ఇతర దేశాలను చిప్ప పట్టుకొని అడుక్కుతింటూ ఉంది అంటే ఇది నిజంగా వాస్తవంగా స్వతంత్ర దేశమా, ఇది పరాధీన దేశమా అని నేను పాలక వర్గాలను అడుగుతున్నాను. అందుకనే ఈ విషయాలన్నీ పరిష్కరించడానికి ఈరోజు నక్సల్లైట్లు త్యాగాలు చేస్తున్నారు. నక్సల్లైట్లను అణచడానికి మీరు ఎన్ని రాక్షస చట్టాలు తెచ్చినా, ఎన్ని వందల మందిని చంపినా, ఎన్ని వేల మందిని చిత్రహింసలు పెట్టినా, ఎంత మంది స్త్రీలను మానభంగాలు చేసినా ఆగదు. మీకు కొంత స్వేచ్ఛ ఇచ్చామని ఇక్కడ చెన్నారెడ్డిగారు చెప్పారు. నిన్నకాక మొన్న కన్నాభిరామన్‌గారు, బాలగోపాల్‌గారు చెన్నారెడ్డిగారికి ఒక లేఖ వ్రాశారు. కరీంనగర్ జిల్లాలో కోర్టులో మొగిలయ్య అనే ఒక ఎస్.ఐ. ఏ తీరుగా వ్యవహరించారో ఛీఫ్ మినిస్టర్‌గారి దృష్టికి వచ్చింది.

Mr. Deputy Speaker:- Do not misuse the indulgence of the House.దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- మా రాజకీయాలు పూర్తిగా చెప్పడానికి ఈ అసెంబ్లీలో అవకాశం లేదు కాబట్టి అందుకు నిరసనగా నేను కూర్చుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పూర్తి అవకాశం ఇచ్చాను, అంతకంటే రాదు. మీకు ఇచ్చిన అవకాశాన్ని మిస్‌యూజ్‌చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తారు.

ముఖ్యమంత్రి ప్రకటన

తాడిపత్రిలో జరిగిన తగాదా గురించి

+

డాక్టర్ యం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, రెండు రోజులకు పూర్వం అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగిన తగాదా గురించి గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తపరిచారు. ఆ

సందర్భంలో నేను కలుగజేసుకొని అక్కడి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేయ బడుతుందని మనవిచేశాను. ఆ విధంగా పరిష్కారం అయిందని గౌరవ సభ్యులకు తెలుపడానికి సంతోషంగా ఉంది.

ఈ విధంగా తిరిగి పరిస్థితి చిక్కు వివాదాల్లోకి రాకుండా వుండడానికి అన్ని ప్రయతాలు చేయబడ్డాయి. కాబట్టి గౌరవ సభ్యులకు ఆందోళన వుండవలసిన అగత్యం లేదని మనవిచేస్తున్నాను.

Sri N. Chandrababu Naidu:- Sir,

(Interruptions)

Mr. Deputy Speaker:- You must thank the Chief Minister.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, చాలా సంతోషం. ముఖ్యమంత్రిగారు కలెక్టరు మరియు ఎస్.పి.లకు ఈ పనిని ఎంట్రిస్ట్ చేసి – వారు రెండు రోజుల లోపల ఇరు పార్టీలవారిని కూర్చోబెట్టి ఎమికెబుల్ సెటిల్‌మెంట్ చేయించి ప్రశాంత వాతావరణాన్ని కాపాడడానికి కృషిచేసారు. అందుకు మా పార్టీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను. అయితే ఈ సందర్భములో మేము ముఖ్యమంత్రిగారికి ఒక రిప్రజెంటేషన్ చేశాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సబ్జక్ట్‌లోకి పోకండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేము ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాం. ఏడు మంది శాసన సభ్యులు అక్కడికి వెళ్ళినప్పుడు అక్కడి ఎస్.ఐ.గారు కనీసం మాకు ఒక కుర్చీ కూడా అఫర్ చేయకుండా బిహేవ్ చేయడం జరిగింది. ఆ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తే దానిపై చర్య తీసుకుంటామన్నారు. వారు హోమ్ ఇచ్చారు. ఏమైనా చర్య తీసుకొన్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జరిగింది చెప్పారు. అందరూ సాటిస్ఫై అయ్యారు. It is for the entire satisfaction of all you, he has done it.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇంకా ఏమీ అడగకూడదంటే అడగము. వారు చేసిన పనిని అభినందించాం. అలాగే మరో విషయం చెప్పాము. దానిని క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్:- థ్యాంక్ మినిస్టర్‌గారు పోలీసు అధికారి మీద చర్య తీసుకొంటామని చెప్పారు. గౌరవ శాసనసభ్యులు అక్కడికి వెడితే కనీసం కూర్చొమ్మని అనకుండా, మర్యాదపూర్వకంగా మాట్లాడకుండా వున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఆ విషయంపై విచారణ జరుగుతుంది. ప్రస్తుతం అక్కడ కావలసింది ప్రశాంతత.

(Interruptions)

He has done maximum. Now we have another subject to take up.

శ్రీ యం. ఓంకార్:- పోలీసు అధికారి మీద ఏమి చర్య తీసుకొన్నారని అడుగుతున్నారు.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, పరిస్థితి ప్రశాంతంగా వుందని ఇక్కడ స్టేట్‌మెంట్ చదివిన తరువాత అన్నీ సర్దుబాటు అయినాయనే అర్థం తీసుకొంటున్నాను. అంతేకాకుండా ఇంకా ఏమైనా అర్థం వురదంటున్నారా? పోలీసు అఫీసరుపై చర్య అవసరం లేదనే అర్థం వుంది. కాని ఒకవేళ గౌరవ సభ్యులు తప్పనిసరిగా అది కావాలంటే దాని గురించి కూడా కనుక్కొంటాను.

ప్రభుత్వబిల్లు

1990, ఆంధ్రప్రదేశ్ ధన వినియోగబిల్లు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఎప్రాప్రియేషన్ బిల్లుపై తిరిగి చర్చ ప్రారంభిద్దాం.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇంతకు ముందు కృష్ణయ్యగారు మాట్లాడుతూ వారి పార్టీ తప్ప మిగతా పార్టీలన్నీ ఒక కంపెనీకి చెందినవనీ, బ్యాండ్‌లు మాత్రం వేరనీ చెప్పారు. దానిపై తీవ్రమైన అభ్యంతరం తెలియజేస్తున్నాను. వారి కంపెనీ ఈ భారతదేశంలో ఎప్పుడు దివాళా తీస్తుందో, వారి పార్టీ ఏన్ని పార్టీలుగా విడిపోతుందో మనం చెప్పలేని పరిస్థితి వారికి తెలుసు. ఏమైనప్పటికీ రాజ్యాంగబద్ధంగా వున్నటువంటి పత్రికా స్వాతంత్ర్యాన్ని వారు ఉపయోగించుకొంటున్నట్టుగా మరెవరూ ఉపయోగించుకోవడంలేదు. ఒకవైపు రాజ్యాంగబద్ధంగా వున్న అవకాశాలను ఉపయోగించుకొంటూనే మరోవైపు ప్రజాస్వామ్యం గురించి, ప్రజాస్వామ్యవాదులగురించి, ఇతర పార్టీల గురించి ఈ విధంగా మాట్లాడడం సముచితం కాదని తమద్వారా మనవిచేస్తున్నాను. ఇక ఎప్రాప్రియేషన్ బిల్లు విషయానికి వస్తే రోశయ్యగారు చాలా జాగ్రత్తగా దీనిని ప్రిపేర్ చేశారని గతంలోనే చెప్పాము. అయితే కేంద్ర ప్రభుత్వము ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికను తయారు చేస్తున్నటువంటి పరిస్థితిలో రాష్ట్రంలో ఇది మొదటి బడ్జెట్ కావడంవల్ల వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొనక తప్పదు. కేంద్రంనుంచి ఎలాంటి వనరులు వస్తున్నాయో, ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో ప్రజోపయోగకరమైన కార్యక్రమాలు ఏ విధంగా వుంటాయో, దానికి అనుగుణంగా ప్రణాళికా రచన చేయడమన్నది కష్టమైనప్పటికీ – ఏ ప్రణాళికా రచన మనం చేసినప్పటికీ ఈనాడు రాష్ట్రంలో వున్న కోటి మంది రైతు కూలీలు గాని, వికలాంగులుగానీ, బాలకార్మికులుగానీ – వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచే

విధంగా ప్రణాళికా రచన వుండాలి, వారికి కేటాయింపులు వుండాలన్న విషయాన్ని మేము మనవిచేశాము. అధ్యక్షా, గౌరవనీయులైన రోశయ్యగారు ప్రవేశపెట్టినటువంటి వైట్ పేపరు చర్చకు వచ్చింది. చాలా భూషణలు, భూషణలు జరిగాయి, దానిలోకి పోవడంలేదు. కాని యీ విధంగా ఏ ప్రభుత్వం అయినా అధికారంలోకి వచ్చిన తరువాత ఇటువంటి అధికారులతో శ్వేతపత్రాన్ని రచనచేయించి ఒక పార్టీ మీద దుమ్మెత్తిపోయడానికి దాన్ని ఉపయోగించడం సమంజసం కాదు. గత కొన్ని రోజుల క్రితము రోశయ్యగారు రు.500 కోట్లు లోటు ఉంటుందని, అందులో ప్రకటించారు. వారిచే రచించబడిన యీ బడ్జెట్‌లో లేదు. అది ఎందుకంటే, రోశయ్యగారు, వారు సింపుల్‌గా చెప్పుతున్నారు, మేము అధికారంలోకి వచ్చాము, పూర్తి చేశామని అంటున్నారు. ఏ విధంగా పూర్తి చేశారు వారికే తెలియాలి. ఈ అవకాశాన్ని యీ అధికారులను ఉపయోగించుకుని యీ పద్ధతులను అవలంభించవద్దని మనవిచేస్తున్నాను. ఈనాడు తెలుగుదేశం పార్టీ, కాంగ్రెసు పార్టీ, ఏ ఇతర పార్టీలకో చెందిన ప్రజలే కాదు. ఏ పార్టీకి చెందని ప్రజలు ఈనాడు కోట్లాది మంది ఉన్నారు. ఆ ప్రజలు చూస్తున్నారు. వారికి అనుగుణంగా ప్రణాళికారచన చేయాలని మనవి చేస్తున్నాను. రోశయ్యగారు స్పష్టంగా చెప్పారు. కేటాయింపుల్లో కేవలం ఎలక్ట్రిసిటీకి ఎక్కువ చేశారు. మీరు హీరో అయిపోయారు. మిగతామంత్రులను మీరు జీరో చేశారు అని అంటే, మీ ముందే పెడతాము కేటాయింపులు, దేనికి తక్కువ అయింది? దీనికి ఎక్కువ అయిందని అంటున్నారు. దేనికి కోత కోస్తారో కోయండని అంటున్నారు. ఇది సమంజసమైన విషయం కాదని, విజ్ఞత కాదని మనవి చేస్తున్నాను. ఈనాడు మీరు అన్నం పెట్టండని అంటున్నాము, అన్నం లేదు సున్నం పెడతాము తినండని అంటే ఏమి చెప్పాలి. బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు ప్రణాళికా పెట్టుబడి గురించి మీరు ఎన్ని కేటాయింపులు చేశారో వాటిని నిర్ణయించి చేసినప్పటికీ ప్రణాళికా కమీషన్‌ను కన్‌విన్స్ చేయడంలో విఫలం అయ్యారు. ఈనాడు రిసోర్సెస్‌ను చూపించండి. ముఖ్యమంత్రిగారు ఒక సమావేశంలో అన్ని పార్టీలు విమర్శిస్తున్నాయి బడ్జెట్ గురించి అని అన్నారు. నిజమే విమర్శనాత్మకంగానే ఉన్నది. ప్రణాళికా పెట్టుబడి చాలా తక్కువ పెట్టాము. ఎందుకంటే, వనరులు లేవు మా దగ్గర అనే అభిప్రాయం చెప్పారు. మొదటి సంవత్సరంలోనే ఆదిలోనే హంసపాదు అయితే 5 సంవత్సరాలు మీ ప్రయాణం ఏ దిశకు ఉంటుందో చెప్పాలని మనవి చేస్తున్నాను. ఏదో చెప్పినప్పటికీ, ఖచ్చితంగా ప్రణాళికా పెట్టుబడి ఎక్కువ కావాలి. రాష్ట్ర ప్రజలయొక్క అవసరాలు తీర్చడానికి, వనరులను సమీకరించడానికి రిసోర్సెస్ ఏమిటి? కేవలం మన బడ్జెట్ కాకుండా లోటు బడ్జెట్ మీద ఆధారపడకుండా ప్రజలు ఏదో వారి కష్టాలు వారు పడుతున్నారు. ప్రభుత్వం చేసే ప్రణాళికగాని, మీ విధానపరమైన ప్రకటనలు గాని, చర్యలకు అతీతంగా, వారి జీవితాన్ని వారు గడుపుతున్నారు. లా అండ ఆర్డర్‌గాని మిగతా ఆర్థిక కార్యక్రమాలుగాని చివరకు స్కూళ్ళు కూడా యీనాడు రాష్ట్రంలో వేలాది గ్రామాల్లో గ్రామ ఎడ్యుకేషన్ కమిటీలను వారు స్థాపించుకొని, టీచర్స్‌ను ఫ్రీ ఫైండ్ చేసుకొని, బల్లలు ఫ్రీ ఫైండ్ చేసుకొని, నడుపుకుంటున్నారు. గ్రాంటు ఇన్ ఎయిడ్ కూడా మీరు యివ్వడం లేదు. ఈనాడు మొత్తం మన రాష్ట్ర ప్రజల యొక్క గౌరవం కేవలం మీ బడ్జెట్ పై ముడిపడి లేదు. ఖచ్చితంగా ప్రయత్నం చేస్తున్నారు? నల్లబడ్జెట్ మీ బడ్జెట్‌కు సమాంతరంగా ఉన్నది. దాన్ని వెతికి తీయండి? ఉన్నవారి నుంచి డబ్బు తీసి లేనివారికి ఏ విధంగా పంచిపెడతాము అనే విధానపరమైన ప్రకటన ఉండాలి. నాకు ఇంత ఉన్నది డబ్బు,

మీ ముందు పెడుతున్నాము. మీరు పంచండి అనేటటువంటి పద్ధతి మంచిది కాదని మనవి చేస్తున్నాను. రెండవది – రినోర్సెస్‌కు వచ్చినప్పుడు రోశయ్యగారికి ఏమి రినోర్సెస్ ఉన్నాయో ఇంతవరకు అర్థం కావడం లేదు. ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇన్‌కం టాక్సు గాని, ఫ్యాక్టరీస్‌గాని మిగతా నల్లధనం లెక్కకట్టే సోమత ఉన్నదా? కమ్మర్షియల్ టాక్సెస్ గాని, మిగతా ఎన్నో చట్టాలలో లూప్‌హోల్స్ ఉన్నాయి, వాటిని ప్లగ్ చేయకపోతే డబ్బును ఆదా చేసుకోలేము. ఆలోచించి, ప్లానింగు కమీషన్‌ను కన్‌విన్సు చేయాలి. ఇప్పటికైనా కన్‌విన్సు చేయడానికి సిద్ధంగా రండి? మంత్రులు వారి వారి యొక్క ఆస్తులను చాలా బ్రహ్మాండంగా ప్రకటించారు. నేను వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. గతంలో కూడా తెలుగుదేశం వారు మేము చాలా సార్లు మనవి చేయడం జరిగింది. వారు ఆస్తులను ప్రకటించారు. మీరు అసెంబ్లీ ప్రారంభం కాకముందే ఆస్తులను ప్రకటించారు. అది పేపరులో ప్రకటించారు. మీకు తెలుపలేదు, మాకు తెలుపలేదు, ఎవరికీ తెలుపలేదు. ఇన్‌కంటాక్సు వారి ముందు ఎటువంటి డిక్లరేషన్ ఇచ్చారో తెలియదు కాని మంత్రులు ప్రకటనలు ఇచ్చేటప్పుడు మీరు నిజంగా హృదయం మీద చేయివేసుకుని ఆస్తులు ప్రకటన చేశారా? మనమే సరిగా ప్రకటన చేయకపోతే, నల్లధనం, దొంగధనం ఏవిధంగా బయటకు తీసి ఉపయోగిస్తారు? మన రెవిన్యూశాఖ మంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డిగారు వారి ఆస్తులను డిక్లేర్ చేశారు. వారికి ఒక రైఫిల్, రివాల్వర్ ఉందన్నారు, వాటికి గుళ్లు ఉండక్కర లేదా? ఆ గుండ్లు మంత్రిగారు చెప్పలేదు ఏమండి సమరసింహారెడ్డిగారు అంటే, నా మాటలే తుపాకీ తూటాలు, మా చర్యలే రివాల్వర్ దెబ్బలు అంటారు. వారు ఏదో డిక్లేర్ చేశారు. రినోర్సెస్, కంపీటీ ఎసెట్స్ కన్‌ఫ్యూజన్‌లో ఉంటే, రాష్ట్రంలో నల్లధనాన్ని పోగు చేసుకున్నవారిని ఏవిధంగా బయటకు తోసేటటువంటి ధైర్యం మీ దగ్గర ఎట్లా ఉంటుంది? చాలా మంత్రులు ఇళ్ల గురించి చెప్పారు. చిన్న ఇళ్లు, పెద్ద ఇళ్లు ఉన్నది అన్నారు – ఇంటి పిలువలు కట్టలేదు. దేవాదాయ మంత్రిగారు మాత్రం వారు దేవుడి మీద భయం ఉండో చాలా చక్కగా డిక్లేర్ చేశారు. అధ్యక్షా, అది కాదు, పేపర్లో చిన్న కార్టూన్ వచ్చింది. దానిలో గౌరవనీయ మంత్రులు బాగా ఉన్నారు. ఆ కార్టూనులో గీతారెడ్డిగారిని గుర్తించుకోవాలి. మంత్రిగారు అప్పడాలు చేస్తున్నట్లు చూపించారు. నాకు కూడా అనిపించింది, మా మంత్రిగారి అప్పడాలు తినాలి అనిపించి మేము అక్కడికి పోతే, అక్కడ మంత్రిగారు అప్పడాలు చేయడం లేదు, ఆపరేషన్ చేస్తున్నారు అధ్యక్షా... అక్కడ చాలా పెద్ద హాస్పిటల్ ఉన్నది. ఇవన్నీ సమస్యలు ఉన్నాయి. సరిగా డిక్లేర్ చేయాలని, హృదయపూర్వకంగా తీసుకురావలసిన అవసరం ఉన్నది. మనం ఎప్పుడు అయితే స్పష్టంగా భయం లేకుండా డిక్లేర్ చేయలేమో, మిగతా రినోర్సెస్‌ను ఫ్రెండ్ ఔట్ చేయడంలో డిఫెక్ట్ అవుతుందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ఆస్తులు అవన్నీ మాస్తుంటే, గత ప్రభుత్వంలో శ్రీ ఎన్.టి. రామారావుగారు ప్రవేశపెట్టిన యీ రెండు రూపాయల కిలో బియ్యం, జనతావస్త్రాలను పొందే విధంగా వీరి ఆస్తులు ఉన్నాయి. వీరు గ్రీన్‌కార్డు హోల్డర్స్‌గా క్యూలో నిలబడితే మిగతా వారికి కష్టం అవుతుందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా, ఆర్థికశాఖామాత్యులవారు మాట్లాడుతూ...

+

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఏమైనా ఆస్తులు ఇస్తుంటే చెప్పండి, పునరాలోచన చేసి తీసుకుంటాం ... ఇవ్వమనండి? ...

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, రోశయ్యగారు చక్కగా చెప్పారు. కేవలం కేటాయింపులు చేయడం ముఖ్యం కాదు. గత ప్రభుత్వంలో రు. 100 కోట్లు శ్రీశైలం కెనాల్‌కు కేటాయిస్తే, రు. 8 కోట్లు మాత్రమే ఖర్చు అయింది. కాబట్టి కేటాయింపులను మాసి మాట్లాడవద్దని స్పష్టం చేశారు. ఇది పాత విషయం. గత 5 సంవత్సరాల నుంచి యివి ఉన్నాయి. కొత్త విషయం కాదు. కాని, యీనాడు శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు మీరు ఏమి కేటాయించారు, ఒకసారి ఆలోచించాలి. రాయలసీమ, మహబూబునగర్, నల్లగొండ జిల్లాల గురించి ఆలోచించినప్పుడు మీరు ఏమి చేశారు? శ్రీశైలం కెనాల్ గురించి అప్పటి ముఖ్యమంత్రి రు. 100 కోట్లు శాంక్షన్ చేసినప్పటికీ సాంకేతికపరమైన ఇబ్బందుల వల్ల ఎస్యూర్డ్ వాటర్, టన్నెలా, లిఫ్ట్ ద్వారా అనే తతంగం వల్ల ఖర్చు చేయలేకపోవచ్చు. తప్పు చేసి ఉండవచ్చు. మీరు ఒక్క నయాపైసా చేయలేదు. మీరు శ్రద్ధ చూపలేదు. లెఫ్ట్ కెనాల్ గురించి దాదాపు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. చాలా అపహాస్యం ఉన్నది. ఈనాడు కెనాల్ తీసేశారు. వాటర్ నోర్సెస్ ఐడెంటిఫై చేయలేదు. కామన్ పాయింటు ఐడెంటిఫై చేయలేదు. మొన్న ముఖ్యమంత్రిగారు గోదావరి డైవర్షన్ టు ట్విన్ సిటీస్ అన్నారు. చాలా మంది బాధపడుతున్నారు. ఈనాడు క్రొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి కెనాల్ త్రవ్వి నోర్సెస్ ఐడెంటిఫై చేయలేదు. ఎస్యూర్డ్ వాటర్ ఎక్కడ ఇస్తారు? 30 టిఎంసి ఎస్యూర్డ్ వాటర్ నల్లగొండ జిల్లాకు లెఫ్ట్ కెనాల్ ద్వారా మీరు ఎస్యూర్ చేస్తున్నారా లేదా చెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం చేసినటువంటి ఎన్నో కార్యక్రమాలను యీ ప్రభుత్వం తిరిగతోడడం చాలా తీవ్రమైన చర్య. మండల ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రజాపరిషత్తులకు ఉన్న అధికారాలను హస్తగతం చేసుకోవడానికి జీవోలు ఇచ్చారు. ఆ జీవో ప్రకారం మంత్రిగారు చెంగారెడ్డిగారు ఏ పని చెప్పితే ఆ పని ఎండివోగారు చేయాలి. అంతేకాదు, డిడివోగారు మంత్రిగారు ఏ పని చెప్పితే ఆ పని చేయాలి. డిడివోకు తన జిల్లాపరిషత్తు అధ్యక్షులు చెప్పవలసిన అవసరం లేదు. He can inform the Chairman, Zilla Parishad, after the work is completed. ఇటువంటి దుస్థితి యీనాడు ఉంది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి మీరు ప్రత్యక్షంగా ఇక్కడ నుంచి .....

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అప్పటి ముఖ్యమంత్రిగారు వేశారు ఆర్డరు ... నేను కాదు.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:– అప్పటి ముఖ్యమంత్రిగారు సమీక్షా మండలి పెట్టినప్పుడు చేశారు. చెంగారెడ్డిగారు స్పష్టంగా చెప్పారు. అప్పుడు మేము వ్యతిరేకించాము. అది ఏదో నడుస్తున్నది. ఇప్పుడు ఆ సమీక్షా మండలులకు ఉండే అధికారాన్ని ఎందుకు హస్తగతం చేసుకుంటున్నారు? మీరు జీవోలు తీసుకువచ్చే అవకాశం ఎందుకు ఏర్పడింది? గత రెండు, మూడు సంవత్సరాలుగా తెలుగుదేశం మంత్రులకు సివిల్ సప్లయిస్ అధికారాలు ఉండేవి. ఫేర్‌ప్రైస్ షాప్స్ ఎప్పాయింటు చేయడంలోగాని, పరిశీలించడంలో వ్హాకోర్డు జడ్జిమెంటు ఒకటి వచ్చింది. దానికి అపార్థం కలిగించవద్దు. ఏమి చర్యలు తీసుకున్నారు? గత రెండు సంవత్సరాలుగా ఎవరెవరిని ఎప్పాయింటు చేశారో ది ఆర్ డీమ్డ టు బి తెలుగుదేశం పిపుల్. వ్హాకోర్డు ఆర్డరే వుంది. మీరు కొంచెం

ం విచారణ చేసి ఎవరు అర్హులో, ఎవరు అనర్హులో పరిశీలించమంటే, దాన్ని ఆధారంగా చేసుకొని యిన్ టో టో చాలా మంది డీలర్స్‌ను తీసివేస్తున్నారు. కక్షసాధింపు చర్యలను తీసుకుంటున్నారు. ఇటువంటి చర్యలను తీసుకోవడం సరి అయిన పద్ధతి కాదు.

రాష్ట్రంలోని టీచర్స్‌ను గురించి చాలా విషయాలు చెప్పారు. రూ. 398 శాలరీతో స్పెషనల్ టీచర్స్, తెలుగు పండిట్స్‌గా వున్న వారి విషయంలో ఒక స్పష్టమైన ప్రకటన చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు నిరుద్యోగ సమస్య గురించి మాట్లాడుతూ చాలామందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అన్నారు. ఆ విషయంలో కూడా స్పష్టమైన ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ సమస్య అప్రాప్రియేషన్ బిల్లుతో ముడిపడి వుంటుంది కనుక ఎప్రాప్రియేషన్ బిల్లు పాసు కాకముందే ప్రకటన చేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మన రాష్ట్రంలో 524 నంబర్ జీవో ఇదివరకే వుంది. మన విద్యారంగంలో చూసుకుంటే దాదాపు 26 శాతం కంటింజెన్సీ ఫండ్. ఈనాడు ప్రతి పాఠశాలలో టీచర్స్ ఉపయోగించే చాక్‌పీస్‌లు, డస్టర్స్, కూర్చునే కుర్చీ, పిల్లలు కూర్చునే బల్లలు, బ్లాక్ బోర్డు, మొదలగు వాటికి ఉపయోగించుకోవలసి వున్నది, అంతే కాకుండా మనకు విదేశీ సహాయం, 'కేర్' అనే సంస్థ నుండి పోషక పదార్థాలు వస్తాయి. వాటిని వండి పసి పిల్లలకు పెట్టవలసిన బాధ్యత కూడా వుంది. వండి పెట్టే వారికి జీతాలు యిచ్చే పరిస్థితి కూడా లేదు. రాష్ట్ర వ్యాప్తంగా, టీచర్సు అప్పులు తీసుకొని చేస్తున్నారు. వీటన్నింటి విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో, ఒక మాట కూడా మాట్లాడలేదు. ఈనాడు మన రాష్ట్రంలోని పాఠశాలలను చూస్తే, చాక్‌పీస్, డస్టర్ ఎక్కడ నుండి వస్తున్నాయో చెప్పలేని పరిస్థితి వుంది. అంతే కాకుండా జీవో నెం. 524 కు అనుగుణంగా, ఎవరయినా ప్రయివేటు పాఠశాలలను ప్రారంభం చేయాలి అనుకుంటే కొన్ని వేల రూపాయలను డిపాజిట్ చేయాలనే ఆంక్షలను విధించారు. ఆంక్షలు విపరీతంగా వున్నాయి. ఈ విద్యా విధానంలో ప్రభుత్వం కూడా విద్యనిచ్చే అవకాశం లేదు. ప్రైవేటుగా పాఠశాలలను పెట్టుకోవాలనుకుంటే విపరీతమైన ఆంక్షలను విధించారు. జీవోనెం.524 ను ఎత్తివేయడానికి ప్రకటన చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి కోరుతున్నాను. యాక్టు నంబర్ వన్ ఆఫ్ 1970 గురించి మిత్రులు చెప్పారు. గిరిజన ప్రాంతంలో alienation of land from tribals to non-tribals. అనే అంశం వచ్చినప్పుడు, ఈ విషయంలో గతంలో కూడా చాలా చర్చ జరిగింది. గతంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ రామారావుగారు చాలా సమావేశాలు జరపడం, దీని మీద చాలా చర్చలు కూడా జరిగాయి. ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత, అది అర్ధాంతరంగా ఆగిపోయింది. ఈనాడు మనం ప్రైవేట్‌ను ఎడ్యుకేట్ చేస్తున్నాము. కొన్ని అభిప్రాయాలు ఎంత విపరీతంగా పోయాయంటే, చాలా మంది, అప్పటి కాంగ్రెస్ వారు కూడా, ఈ చట్టం వుండడానికి సమర్థించారు. ఇప్పుడు ఈ చట్టం తీసివేయాలనే అభిప్రాయం కలిగినట్లుగా కనబడుతోంది. అందువల్ల మీరు ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నాను.

సహకార ఋణాల విషయం వచ్చినప్పుడు, రాష్ట్రంలో ఒక విచిత్రమైన పరిస్థితి ఈనాడు నెలకొని వుంది. ఋణాలు తీసుకున్న వారు కట్టలేక ఆత్మహత్యలు చేసుకోవడం, ప్రతి రెండు ఆత్మహత్యలు చేసుకోవడం, కరీంనగర్ జిల్లాలో సత్యనారాయణ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం, యివన్నీ మనం విన్నాము. అటువంటి వారికి రాయితీలను కల్పించాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం అసలు కట్టిన వారికి వడ్డీ మాఫీ చేసిన సంగతి అందరికీ తెలుసు. సింగిల్ విండో సిస్టంకు దీని కొరకు రూ. 18 కోట్లు రియంబర్స్ చేయడం కూడా జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఈనాడు స్పష్టంగా ఒక ప్రకటన చేసి, విధాన పరమైన నిర్ణయం తీసుకొని ముందుకు వస్తే, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈనాడు సిద్ధంగా లేకపోవడం విచారకరమైన విషయం. ఈనాడు రాష్ట్రంలో యింతమంది ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ, మీరు వచ్చిన మొట్టమొదటి నుండీ వ్యతిరేక విధానం అవలంభించి, ఈ విధమైన ప్రకటనలు చేయడం సరి అయిన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు, గతంలో కూడా చెప్పాము. గవర్నర్‌గారి అడ్రస్‌లో నీతివంతమైన పాలనను యిస్తామని ఎక్కడా అనలేదు. ఏన్నో అవినీతి ఆరోపణలు వున్నాయి. కొందరు మంత్రి వర్యుల మీద కేసులు కూడా వున్నాయి. వాటిని గురించి ప్రకటించండని కోరితే, ప్రకటించక పోయినా వూరుకున్నాము. ఒక మంత్రి మీద చర్య తీసుకున్నారు. సంతోషమే.

లోకాయుక్త, ఉపలోకాయుక్త విషయం గురించి మాట్లాడతాను. గత ప్రభుత్వం లోకాయుక్త అపాయింట్‌మెంట్ కోసం గవర్నర్‌కు పేరు ప్రతిపాదన చేసినప్పటికీ, అప్పటి ఆ ఫైలు మిస్సింగ్‌లో వుంది. ఇప్పటికీ ఆ ఫైల్ మిస్సింగ్‌లోనే వుందని అనుకున్నాము. కానీ, ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. దాని ప్రకారమే లోకాయుక్త నియామకం జరిగింది. ఉపలోకాయుక్త నియామకం కూడా జరుగుతూ వుండవచ్చు. అంతేకాకుండా పార్లమెంట్‌లో తీసుకున్నటువంటి లోక్‌పాల్ బిల్లు ప్రకారం ప్రధానమంత్రి కూడా లోక్‌పాల్ పరిధిలోకి వస్తున్నారు కనుక, రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కూడా లోకాయుక్త పరిధిలోకి రావాలని మేము కోరాము. వారు కూడా ఒప్పుకున్నందుకు సంతోషం ప్రకటిస్తున్నాము. లోకాయుక్త చట్టంలోని నిబంధనలను చూసినప్పుడు, లోకాయుక్త పరిధిలోనికి ముఖ్య మంత్రిగారు కూడా వస్తున్నప్పుడు, లోకాయుక్తగా గౌరవనీయులైన సీతారామిరెడ్డిగారిని చేయడం ...

Mr. Deputy Speaker:- Once he is appointed, it is not proper to make a mention of his name here.

Sri Ch. Vidyasagar Rao:- He is not above Assembly or Speaker. If you do not realise our position, I am very sorry.

Mr. Deputy Speaker:- We had enough of controversy yesterday. It may not be repeated again.

Sri Ch. Vidyasagar Rao:- Are we inferior to the Lok Ayaukt or the High Court Judges?

Mr. Deputy Speaker:- It is the duty of the Speaker to protect those who are not here in the House.

Sri Ch. Vidyasagar Rao:- You must protect members also.

Mr. Deputy Speaker:- We are doing that.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్ష, లోకాయుక్తపరిధి లోనికి ముఖ్య మంత్రిగారు వచ్చినప్పుడు, సీతారామిరెడ్డిగారు లోకాయుక్త కావడం, అంటే నిష్పక్ష పాతంగా వ్యవహరించలేకపోవచ్చు.

Mr. Deputy Speaker:- Integrity and honesty of Lok Ayaukt is not questionable.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అసెంబ్లీలో లోకాయుక్త ఎందుకు మెన్షన్ చేయ వద్దు అంటున్నారు? I once again say, that the Speaker must protect the rights of the members also. I have every right to make a mention.

Mr. Deputy Speaker:- No, no.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- నాకున్న వాక్కును నేను ఏ విధంగా ఉపయోగించు కోవాలో మీరు చెప్పాలి. అంతేతప్ప నా వాక్కును కాలరాచే పద్ధతి అవలంభించడం సరి అయినది కాదు. అధ్యక్ష, వారితో ముఖ్యమంత్రిగారికి XXX XXX

Mr. Deputy Speaker:- Integrity and honesty should not be questioned.

Sri Ch. Vidyasagar Rao:- According to the various provisions of the Act. మీరు ఎలా చేస్తే చదివి వినిపిస్తాను. లోకాయుక్త పరిధి లోకి ఎప్పుడయితే ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు వస్తున్నారో, ఆ సందర్భంలో, వారి సమీప బంధువు వారి మీద ఏ విధంగా చర్య తీసుకుంటారు అనేది నా పాయింట్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంతవరకు లోకాయుక్త పరిధిలోకి ముఖ్యమంత్రి రాలేదు. మీరు ఏదో ఊహించి, లోకాయుక్త ఇంటిగ్రిటీ, ఆనెస్టీ గురించి క్వశ్చన్ చేయడం సరి కాదు. ఇట్ ఈజ్ నాట్ ది పోజిషన్.

XXX Expunged as ordered by the Chair.

Sri Ch. Vidyasagar Rao:- There is nothing objectionable. Let it go on record.

Mr. Deputy Speaker:- It will not go on record.

Sri Ch. Vidyasagar Rao:- I am not against Mr. Sitharam Reddy. I have every respect for him. ప్రపంచంలో ఆయన తప్ప యింకెవరూ లేరా? ఇంకెవరూ దొరకరా? ఇంతకంటే ఇంటిగ్రిటీ, ఆనెస్టీ వున్న వ్యక్తులు లేరా సర్? నేను సీతారామిరెడ్డిగారికి వ్యతిరేకిని కాదు. నేను పర్సనల్‌గా ఆయనకు వ్యతిరేకంగా వోవడంలేదు. వారు చాలా జంటిల్‌మెన్.

Mr. Deputy Speaker:- It will not go on record.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వారు జంటిల్‌మెన్. వారి జడ్జిమెంట్ గురించి, వారిని అప్రతిష్టపాలు చేయాలని నేను చేయడం లేదు. ఇది పద్ధతి కాదు, సాంప్రదాయం కాదు అని అంటున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది ఎఫెక్టివ్‌గా పనిచేయడానికి తోడ్పడాలి తప్ప, వాటిని ఎటాక్ చేయడానికో, వీకెన్ చేయడానికో ప్రయత్నించరాదని నా మనవి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మా పార్టీ తరఫున స్పష్టంగా చెబుతున్నాను. గౌరవ సీతారామిరెడ్డిగారికి వ్యతిరేకంగా ఎటువంటి మాటలూ మేము మాట్లాడలేదు. వారి నియామకం మాత్రం అభ్యంతరకరం అని మాత్రం చెబుతున్నాను. దీనిని పునరాలోచన చేయాలని మనవి చేస్తున్నాను. ఇది ఒకటే. అధ్యక్షా, ఈ విషయం రికార్డులోకి వోయింది కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీస్ ఉంటే అవి మీరు పర్‌స్యూ చేయవచ్చును. కానీ రిలేషన్‌షిప్ గురించి చెప్పరాదు.

Sri Ch. Vidyasagar Rao:- Sir, let me know whether it has gone on record or not?

Mr. Deputy Speaker:- Yesterday it was decided to speak only about the procedure not about the person.

Sri Ch. Vidyasagar Rao:- The procedure itself is wrong as per the clauses and Act. I want to go on record.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- లోకాయుక్తగా XXX XXX అనేది "ఐ వాంట్ టు గో ఆన్ రికార్డ్ ...

Mr. Deputy Speaker:- No, no. It will not go on record. You cannot cast aspersions.

Sri Ch. Vidyasagar Rao:- If you do not allow us to speak, it is choking the Opposition. One must catch the spirit when we are speaking about the appointment of Lok Ayukt. I am not against the person.

శ్రీ పి. నాగేశ్వర రావు:- గవర్నర్ను నియామకం చేశారు. దానిని కూడా క్వశ్చన్ చేశారు. ప్రొసీజర్ క్వశ్చన్ చేయడమే తప్ప, వ్యక్తిగతంగా కాదు. Here, the procedure itself is wrong. It should go on record.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను వ్యక్తిగతంగా అనడం లేదు. ప్రొసీజర్ గురించి తప్ప, వ్యక్తిగతంగా పోవడం లేదు. రిలేషన్షిప్ ఉంది కాబట్టి .....

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ఒక విషయాన్ని క్లారిఫై చేయ్యాలను కుంటున్నాను. బహుశా విద్యాసాగరరావుగారికి వారు XXX లేదా వారికి గల ఇన్ఫర్మేషన్ ఏమిటో? 'లెట్ మి మేక్ ఇట్ వెరీ క్లియర్ ...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాంట్రవర్సీ లేకుండా మాడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నాకు తెలుసు. I want to exercise my democratic right. I want to go on record. It is important and essential, otherwise I would not have insisted. I could have spoken outside as well Let all this go on record. ఆయన బంధువైనే ఉంటేనే ఒకసారి పరిశీలించవలసిన అవసరం ఉంది. మా ఇన్ఫర్మేషన్ ప్రకారం బంధువు. అయినా బంధువు కావడంలో తప్పు లేదు.

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:- అధ్యక్షా, లోకాయుక్త సీతారామిరెడ్డిగారు అంటే మాకెంతో గౌరవం ఉంది. లేదని కాదు. వారు మంచి న్యాయమూర్తి. సందేహం లేదు. కానీ XXX ఇది వాస్తవం కాదని వ్యాఖ్యని చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

XXX Expunged as ordered by the Chair.

. Mr. Deputy Speaker:- The mention of relationship between Chief Minister and Lok Ayaukt will not go on record.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, ఒక్క విషయం .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటేశ్వర రావుగారూ, ఆ డెసిషన్ నిన్ననే జరిగింది కదా? ఇవాళ వేరే నిర్ణయం చేయమంటే చెయ్యను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- రోశయ్యగారు చెప్పింది రికార్డులోకి వెళ్ళినప్పుడు ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లోకాయుక్త నియామకంలో పేరు చెప్పి, ఆయన మీద అస్పర్షన్స్ పాస్ చేసే విషయాలు రికార్డులోకి పోవు. నిన్ననే డెసిషన్ ఇచ్చాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- దీని మీద రూలింగ్ ఇవ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- ఏ రూల్ ప్రకారం తీసేసారు?

శ్రీ పి. నాగేశ్వరరావు:- గవర్నర్స్ నియామకం మీద క్వశ్చన్ చేయచ్చా?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మీరు దయచేసి రూలింగ్ ఇవ్వండి. ఊరికే రికార్డులోకి పోదు అంటే ఎట్లా? ఏ యాక్ట్ ప్రకారం, ఏ రూల్ ప్రకారం, ఏ క్లాజ్ ప్రకారం రికార్డులోకి పోదో చెప్పండి. సంతోషిస్తాము. మీ రూలింగ్‌ను ఐడియల్ రూలింగ్‌గా పెట్టుకుని మిగతా దేశమంతా హర్షించేలా ఇవ్వండని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- ముఖ్యమంత్రిగారికి XXX మంత్రిగారు అన్నారు. మేము ఉందంటున్నాము. సి.ఎం. XXX

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అయన వారి XXX

Mr. Deputy Speaker:- All this will not go on recor l.

(ఇంటరప్షన్స్) (బెల్)

XXX Expunged as ordered by the Chair.

Sri P. Nageshwara Rao:- We want your Ruling. Let it go on record. We are protesting - your ruling please.

Mr. Deputy Speaker:- Order - - - order.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నిన్ననే డిస్మెడ్ చేశాము. మళ్ళీ అభ్యంతరం ఏమిటి?

(బెల్)

విద్యాసాగరరావుగారు మాట్లాడుతున్నారు. వారిని మాట్లాడనివ్వండి. వారు సీనియర్ అడ్వకేట్. 'హి కెన్ డిఫెండ్ హింసెల్ఫ్'.

Sri Ch. Vidyasagar Rao:- You must defend us. We are in helpless condition. I want to go on record. You have to give judgement. I seek your ruling.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారిని మాట్లాడనివ్వండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- రోశయ్యగారు చెప్పింది రికార్డులోకి పోయింది ...

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, బంధుత్వం ఉందని అన్నది రికార్డులోకి పోతుందని నేను కరెక్ట్ చేశాను. అది రికార్డులోకి పోనప్పుడు ఇది కూడా అవసరం లేదు. రెండూ తీసేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రోశయ్యగారు చెప్పింది కూడా రికార్డులోకి పోదు. దిసిజ్ నాట్ రిలెవెంట్. విద్యాసాగరరావుగారిని మాట్లాడనివ్వండి.

శ్రీ పి. అశోక గజపతి రాజు (విజయనగరం):- వన్ సబ్మిషన్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో. ప్లీడ్ రెస్యూం యువర్ సీట్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, శాసనసభలో మా సభ్యులకు అభిప్రాయాలు తెలిపే హక్కు ఉంది. మా హక్కుని కాపాడాలి. రూలింగ్ స్పష్టంగా చెప్పకుండా ఉండడం మంచిది కాదు. చట్టప్రకారం లోకాయుక్త వారి బంధువుగా ఉండడానికి వీలు లేదనే అభిప్రాయంతో ఉన్నాము. ఈ నీటి తీరువా గురించి ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో చెప్పింది. ఎన్నికల ప్రణాళిక ఆధారంగా వసూలు చేస్తున్నామనో.

ప్రభుత్వ విధానమనో, ఏదో చెప్పకుండా వసూలు చేస్తున్నారు. ఏ నిర్ణయం ప్రకారం వసూలు చేస్తున్నారంటే హైకోర్టు నిర్ణయం అంటూ హైకోర్టు మీద బురద చల్లుతున్నారు. గ్రామగ్రామాలలో ఎటాచ్‌మెంట్స్ తెస్తున్నారు. పోలీసు సహాయంతో ఎటువంటి డిమాండ్ నోటీసులు కూడా లేకుండా ఇంట్లో వస్తువులను బయట పడేస్తున్నారు. బలవంతంగా రైతాంగం నుంచి వసూలు చేస్తున్నారు. దాదాపు రు. 36 కోట్లు రావాలి కనుక దానిని రాబట్టడానికి నిర్దాక్షిణ్యంగా రైతుల నుంచి వసూలు చేస్తున్నామన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఎన్నికల మానిఫెస్టోలో చెప్పారు కదా అంటే హైకోర్టు నిర్ణయమంటారు. కానీ హైకోర్టు నిర్ణయానికి విరుద్ధంగా, డిమాండ్ నోటీసు లేకుండా చేస్తున్నారు. ఇంతవరకూ గల చట్టాలకు అనుగుణంగా కాంప్రహెన్సివ్ లెజిస్లేషన్ అవసరం. అది వారు తేవడం లేదు. 1975లో రేట్స్ ప్రకారం మాత్రమే వసూలు చేయాలి. కానీ అట్లా చేయడం లేదు. అది కూడా గతంలో హైకోర్టు చెప్పింది. ఏ వ్యక్తి భూమి ఏ చెరువు క్రింద ఉంది, ఏ కాలువ పారకంలో ఉంది అనే వివరాలు స్పష్టంగా గ్రామ స్థాయిలో చావిడిలో పబ్లిష్ చేయాలి. చెయ్యడం లేదు. చట్టప్రకారంగా సెక్షన్ 2 నుంచి 9 వరకు ఉన్న ప్రకారం గ్రామ చావడిలలో పోస్ట్ చేయాలి. 'నీ భూమి ఈ పారకంలో ఉంది, ఈ నీటి వల్ల నీవు ఈ భూమిని సేద్యం చేసుకుంటున్నావు' అనేది స్పష్టంగా చెప్పడం లేదు. దానికి భిన్నంగా ఉంటే ఆ రైతు తహసిల్దారు, ఎం.ఆర్.వో. ఆర్.డి.వో. కలెక్టరు వద్దకు పోవచ్చు. అటువంటి సదుపాయాలు చట్టంలో కల్పించినా, అందుకు భిన్నంగా నీటితీరువా వసూలు వేస్తున్నారు. దానిని వెంటనే నిలుపు చేయాలి.

లా అండ్ ఆర్డర్:- దీనిపై డిమాండ్‌లో మాట్లాడతాను. కానీ ఒక్క విషయం. విజయవాడలో, తదితర ప్రాంతాలలో జరిగిన మారణహోమానికి బాధ్యులైన వారిపై ఒక్క పెన్ సోక్రిక్‌తో ఎందుకు కేసులను విత్‌డ్రా చేశారు? ఈనాడు 'లైఫ్ ఇంప్రిజన్‌మెంట్' అంటే 'లైఫ్' అంటున్నాము. గతంలో లేదు. సి.ఆర్.పి.సి.ని ఎమెండ్ చేసి, లైఫ్ ఇంప్రిజన్‌మెంట్‌లో ఉన్న వారికి ప్రిమెచ్యూర్ రిలీజ్ చేయకుండా కట్టుదిట్టంగా చట్టం ఏర్పాటు చేశాము. గతంలో లైఫ్ ఇంప్రిజన్‌మెంట్ ఎవరికైనా పడినా, 5 సంవత్సరాల తరువాతనో, 10 సంవత్సరాల తరువాతనో విడుదల అయ్యేవారు. కానీ చట్టానికి సవరణ చేసి పకడ్బందీగా 'నీవు తప్పు చేశావు కనుక ఈ శిక్ష పడింది. కనుక జీవితాంతం అనుభవించాలి. అనే పద్ధతిని ఆలోచించాము. చాలామంది ఖైదీలు మాకు లెటర్స్ వ్రాస్తూంటారు. మళ్లీ ఒకసారి చట్టాన్ని తీసుకురమ్మని అడుగుతారు. అటువంటిది ఎందుకు ఒక్క పెన్ సోక్రిక్‌తో రద్దు చేశారు? ఇది కేవలం గత ప్రభుత్వమే అని కాదు. ఎవరయితే రంగా హత్య తరువాత మారణహోమానికి గురయ్యి ఎంతమంది తమ భర్తలను కోల్పోయారో, ఆస్తిపాస్తులను కోల్పోయారో, నానా బాధలూ పడుతున్నారో వారి గాయాల మీద కారం పొడి చల్లారు. మీరు అమానుషంగా ఇటువంటి నిర్ణయం తీసుకొన్నారు. అంతే కాదు ఈనాడు అక్కడ జరిగిన మారణహోమానికి ఎవరు బాధ్యులు అన్న విషయం గౌరవనీయ పురుషోత్తమరావుగారు తీసుకువచ్చారు. గౌరవ ఆర్థిక శాఖామాత్యులు స్టేట్‌మెంటు ఒకసారి చదవండి. అప్పటి కేంద్ర వనరుల మంత్రిగారైన శివశంకర్‌గారి స్టేట్‌మెంట్ మీరు ఒక్కసారి చదవండి. 'దె వర్ రెస్పాన్సిబుల్'. దానిని ఎక్స్‌ప్లాయిట్ చేసి మొత్తం ఆంధ్రరాష్ట్రంలో కులం పేరిట, మతం పేరిట మారణహోమం సృష్టించారు.

ఈనాడు దానిని తిరిగి శాసనసభలో సమర్పించుకోవడం సిగ్గు చేటని మీద్వారా మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఏ. వీరప్ప (నల్లమడ):– అధ్యక్షా, నాడు ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన ఈ అప్రాప్రియేషన్ బిల్‌ను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. రోశయ్య గారు తీసుకొన్నటువంటి శ్రద్ధా, ఆసక్తి చాలా జాగ్రత్తతో ఎన్నికల తరువాత బడ్జెటు ప్రణాళికా మొదటి సంవత్సరంలో ఈ బడ్జెటు ప్రజెంట్ చేసారు. అతి జాగ్రత్తగా చేసానని ప్రస్తుత ప్రభుత్వం సమర్పిస్తున్న ప్రథమ బడ్జెటు ఇదే అన్నారు అంతేకాదు 8వ పంచవర్ష ప్రణాళికలో సమర్పించిన బడ్జెటు కూడా అని చెప్పారు. అదీ కాకుండా ముందున్న ఆర్థిక పరిస్థితులను బట్టి, ఈ బడ్జెటును రచించడం జరిగిందీ, అతి కష్టసాధ్యమయిన పని అని చెప్పడం కూడా జరిగింది. అవసరమయిన జాగ్రత్తలన్నీ తీసుకొని ఎంతో శ్రద్ధతో ఈ బడ్జెటు రూపొందించడం జరిగిందని చెబుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థ ఉన్నటువంటి వనరులు అన్నీ సేకరించుకొని అతి కష్టం పైన ఈ బడ్జెటు తయారు చేసుకొన్నామని చెబితే, చాలా మంది మిత్రులు చప్పగా, ఎక్కడా రుచిలేని, పన్నులు లేని, అచైతన్యమయిన చప్పడి బడ్జెటు అనీ అనేక రకాలుగా విమర్శలకు గురి చేసారు. అయితే ముఖ్యంగా ఇందులో విద్యుచ్ఛక్తి పైన ఎక్కువగా కేటాయింపులు చేశారు. ఆ కేటాయింపులు చాల అవసరం. దూర దృష్టితో చేసినవే అని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఇంతకు ముందు అజాగ్రత్త పరిస్థితుల వల్ల, ఇప్పుడు మనం ఈ పరిస్థితిని అనుభవిస్తున్నాము. రైతాంగం మొత్తం ఈనాడు కరెంటు లేక పంటలను పోగొట్టుకోవడం జరిగింది. అదే విషయాన్ని ఈ బడ్జెటు ప్రసంగంలో చెప్పడం జరిగింది. విద్యుచ్ఛక్తి కొరత వల్ల పంటలు కూడా సరిగా పండలేదనీ దానివల్ల అనుకొన్న పంట రాలేదనీ కూడా చెప్పడం జరిగింది. కాబట్టి అగ్రికల్చర్‌కు ఎక్కువగా కేటాయించడం చాలా ముఖ్యమయిన విషయం. దానిలో కూడా విద్యుచ్ఛక్తే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్స్ వగైరాలు కూడా డిస్ట్రిబ్యూషన్ సరిగా జరగలేదనీ అందుకు గానూ వాళ్ళు ప్రత్యేకమయిన కేటాయింపులు కూడా చేయడం చాలా మెచ్చుకోతగిన విషయం. ఎందుకంటే విద్యుచ్ఛక్తి జనరేషన్ కాకుండా దానితోబాటు డిస్ట్రిబ్యూషన్ చాలా ప్రధానమయిన సమస్య. రైతులు హావీలోడ్ ఉన్న పరిస్థితుల్లో వారి మోటార్లు కాలిపోవడం, నష్టాలు జరగడం జరిగింది. అటువంటి పరిస్థితుల్లో డిస్ట్రిబ్యూషన్ వైపు కూడా లోడు తగ్గించి ట్రాన్స్‌ఫార్మర్స్ ఛేంజ్ చేసే పరిస్థితుల్లో ఎక్కువ శ్రద్ధ తీసుకున్న దానికి ఎక్కువ కేటాయింపులు చేసిన దానికే అభినందిస్తున్నాను. ఎందుకంటే మనకు ముందు ఉన్న విద్యుచ్ఛక్తి పరిస్థితి ఇతర రాష్ట్రాలకు మనం సప్లయి చేసే పరిస్థితి నుంచే ఈనాడు మనం మనకు ఇచ్చుకునే పరిస్థితి లేదు. మన పంటలకు మనం ఇచ్చుకొనే పరిస్థితి లేదు. మనం రైతాంగానికి ఇచ్చుకోలేని అద్వాన్న పరిస్థితిలో ఉందీ అంటే – ముందున్న ప్రభుత్వం తగినంత శ్రద్ధ తీసుకోలేదన్నది యదార్థం అని తెలిసిపోతోంది. గ్యాస్ ఆధారంగానూ, నూనె వగైరాలతో విద్యుచ్ఛక్తి పెంపొందివడానికి ప్రయత్నం చేయడం చాలా ముఖ్యమయిన విషయం. ఆ రకంగా ఎక్కువ శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఇప్పుడున్న పరిస్థితి మొత్తం రైతాంగానికి నష్టం వాటిల్లుతోంది. కాబట్టి ఇకనైనా ఈ పరిస్థితులను సవరించాలని మనవి చేస్తున్నాను. సేద్యం వగైరాలకు నీరు కేటాయింపులు ఎక్కువగా చేయడం జరిగింది. అయితే ఆ సేద్యపు నీటి వగైరాలలో

అనుకున్న మధ్య తరహా నీటి వనరులలో, చిన్న తరహా నీటి వనరులలో కొన్ని కేటాయింపులు చేసినప్పటికీ రాయలసీమ విషయంలో ప్రాధాన్యం ఇవ్వలేదని మనవి చేస్తున్నాను. మద్దిలేరు కదిరికి దగ్గరగా ఉన్న రిజర్వాయర్ విషయం, పెడవల్లి రిజర్వాయర్ విషయం కానీ ఇందులో ప్రస్తావించడం జరగలేదు. ముఖ్యంగా చిన్న వనరులు ఉన్నటువంటి ప్రదేశాలలో రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో ఉన్న చిన్న వనరులు కూడా దృష్టిలో పెట్టుకోలేదు. ఈ విషయం పరిశీలించి వెంటనే వీటికి కేటాయింపులు చేసి, మద్దిలేరు, పెడవల్లి రిజర్వాయర్లకు ఇంకా ప్రత్యేకంగా కేటాయించాలని ఆర్థిక మంత్రి గారికి విన్నవించుకొంటున్నాను. అంతే కాకుండా ఈనాడు రాయలసీమలో కరువు తాండవిస్తోంది. బడ్జెటు ప్రసంగంలో కూడా ఈశాన్య ఋతుపవనాలు ఫెయిల్ అయినందువల్ల అనుకున్న దిగుబడి రాలేదని చెప్పారు. ఈ కరువు పీడిత ప్రాంతమయిన రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో ప్రత్యేకంగా ఈ విధమయిన కరువుకు ప్రత్యేకమయిన కేటాయింపులు చేయాలని ముఖ్యంగా మనవి చేస్తున్నాను. బడ్జెటులో మామూలుగా జరిగే పరిస్థితుల్లో ఏదయినా ప్రకృతి వైపరీత్యాలు విషయంలో వరదలు కాకపోతే తుఫాను వచ్చినప్పుడు తీసుకొంటారు. ఈ జిల్లాకు ప్రత్యేకంగా ఏ రకమయిన చర్యలూ తీసుకోవడం లేదు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యానికి సంబంధించిన విషయం. కరువు వచ్చినప్పుడు, తుఫాను, వరదలు వచ్చినప్పుడు యుద్ధప్రాతిపదికన ఏవిధంగా తీసుకుంటామో, అలాంటి చర్యలు ఈ కరువు ప్రాంతాల్లో తీసుకోలేదు. తప్పకుండా చర్యలు తీసుకోవాలనే ఇప్పుడు అనంతపురం జిల్లాలో కరువు తాండవిస్తున్నందువల్ల వలస పోయే పరిస్థితిలో ఉన్నారు. పంటలు కూడా చేతికి అందలేదు. దానికి తగ్గట్టుగా ఎలక్ట్రిసిటీ 10, 15 నిముషాలకు ఒకసారి పోతోంది. ఇలాంటి పరిస్థితిలో పంటలకు నీరు రావడం లేదు. నీరు ఉన్నప్పటికీ కూడా ఉపయోగించే పరిస్థితులు లేకుండా ఎన్నో బాధలు పడుతున్నారు. వాళ్లు అన్నట్టుగా 68 శాతం మెట్ట ప్రాంతం ఉంది. ఎంత కేటాయింపులు చేస్తున్నామూ, వాటి అభివృద్ధికి ఎంత పెడుతున్నామూ అన్నది జ్ఞాపకం ఉండాలి. ఎక్కడయితే నీటి పారుదల విషయంలో శ్రద్ధ తీసుకొన్నామో, అక్కడ 65 శాతం భాగం మెట్ట ప్రాంతం ఉంది. వాటికి చర్యలు ఏమి తీసుకున్నారు? అభివృద్ధికి ఎంత కేటాయించాలో అన్నది ప్రత్యేకం. రాయలసీమ ఏరియాలో మొత్తం పైన 65 శాతం మాపినా, అతి ఎక్కువ ప్రాంతం రాయలసీమలో ఉంది కాబట్టి ఆ ప్రాంతానికి ఎక్కువ కేటాయించవలసిన పరిస్థితి ఉంది. మెట్ట ప్రాంతాల అభివృద్ధికి రాయలసీమకూ కేటాయించడం లేదు.

ఈనాడు మైనర్ ఇరిగేషన్‌లో జిల్లాలకు 24 వంతులు కట్ చేస్తే బాగుంటుందనే 3 భావన తీసుకొంటున్నారు. ఎక్కడయితే మైనర్ ఇరిగేషన్ అత్యవసరం వున్నదో ఆ ప్రాంతాల్లో ఖర్చు పెట్టాలనే భావన కలగడం లేదు. ఒక్క మట్టు త్వవ్వగనే నీరు వున్న స్థలంలో మైనర్ ఇరిగేషన్ ప్రాధాన్యత యివ్వాలనా లేకపోతే మట్లు తెరబడి 100 కాకపోతే, 200, 300 మట్ల వరకు తోడినా కూడా నీరు లేని ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టాలనే యోచన వుండాలనా? కాబట్టి ఇలాంటి ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలని మనవిచేస్తున్నాను. అలాగే త్రాగు నీటి విషయంలో ఇంకా ఎక్కువ కేటాయింపులు చేయాలని మనవిచేస్తున్నాను. ఎందుకంటే త్రాగు నీటి విషయంలో ముందు వున్న డీ హైడ్రేడ్ ప్లాంట్స్ గాకుండా ఇంక ఎక్కువ ప్లాంట్స్

కదిరిలో అయితే ఏమీ, నల్గొండలో అయితే ఏమీ, ఇంకా ఇతర ప్రాంతాలలో పెట్టి అక్కడ నీటిని పరిశుభ్రం చేయవలసిన పరిస్థితి వున్నది. అది చాలా అత్యవసరమయినది. వాటిలో కూడా శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

చేనేత పరిశ్రమ విషయంలో ముఖ్యంగా ఆర్థికశాఖా మంత్రిగారు చీరాల నుంచి రావడం వలన వారికి చేనేత పరిస్థితి బాగా తెలుసు. వారు వచ్చి అయినా ఈ చేనేత పరిశ్రమల వారికి మేలు జరుగుతుందని అనుకుంటే ఇందులో నాకు తెలిసినంత వరకు ఏదో నూలు మిల్లులు పెడతున్నాం. అంటున్నారే కానీ నూలు మిల్లులు పెడితే హ్యాండ్లూమ్ వర్కర్స్‌కు ఏ విధంగా ఉపయోగపడుతుందో నాకు తెలియడం లేదు. వారికి ఆర్థిక వనరులు కల్పించాలి. సెపరేట్ బ్యాంక్స్ కానీ, కార్పొరేషన్స్ పెట్టి కానీ వారికి ప్రత్యేకంగా లోన్స్ వచ్చే విధంగా మాడాలి కానీ ఏదో సెంట్రల్ బ్యాంక్స్‌కు అటాచ్ చేసి లోన్స్ యివ్వడంలో వాళ్లకు ఏ విధమైన సౌకర్యం అందడం లేదు. కాబట్టి ప్రత్యేకమైన ఆర్థిక సంస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇది మొదటి నుంచీ పెండింగ్‌లో వున్నది. వీవర్స్ ఎక్కువగా వున్న చోట ఆశ్రిత పాఠశాలలు పెట్టి వారిని ఆదుకోవాలని మనవిచేస్తున్నాను. అదే రకంగా వారికి సబ్సిడైజ్డ్ రేట్స్‌తో రంగులు, రసాయనాలు, నూలు సరఫరా చేస్తే వారిని ఆదుకున్నట్టు అవుతుంది. రిబేట్ వచ్చినా, మిల్లులు నిర్మించినా కామన్ వర్కర్‌కు ఏమి అందదు. అవి సబ్సిడైజ్డ్ రేట్స్‌కు అందినప్పుడే వీవర్‌కు ఫలితం దక్కుతుంది. అప్పుడు వారికి ఏ విధంగా బట్ట తక్కువ తయారీ అయితే ఈ రిబేట్ ఇచ్చే పరిస్థితి వుండదు. ఒక చీర రు. 100 లు అయితే ఆ రు. 100 పైన రు. 10లు పెట్టాలి. లేకపోతే రు. 200 ల నోటు అంటించి అమ్మినట్టు వున్నది. దీనికంటే వారికి రంగులు, రసాయనాలు, నూలు ఇవన్నీ సప్లయి చేసి తక్కువకు అమ్మితే అవి మామూలుగా రిబేట్ ఇచ్చే పరిస్థితి నుంచి తప్పించుకొనే అవకాశం వున్నది. అలాగే పట్టు పరిశ్రమ కూడా రాయలసీమకు చాలా ఆయువుపట్టు అయినది. ఏదో కాటన్ కార్పొరేషనో, టుబాకో కార్పొరేషనో ఎక్కడో పెడితే కాదు. ఈ పట్టు పరిశ్రమ పైన ప్రత్యేక శ్రద్ధ మాపాలి. రాయలసీమ విషయంలో ముఖ్యమైన పరిశ్రమ ఇది. మెట్ట ప్రాంతాలలో మెట్ట పైరుకు నష్టం జరిగిన పరిస్థితులలో ఇప్పుడు అక్కడ పట్టు పరిశ్రమే ప్రధానంగా వున్నది. ఏదో అర్థ ఎకరానో, ఎకరానో పెట్టుకొని మల్బరీ పంట వేసుకొని పండించుకోడానికి అనువైన పరిస్థితి వున్నది. వారికి సరైన విత్తనాలు, పట్టుపురుగులు సప్లయి చేయడం లేదు. కాస్తా శ్రద్ధ తీసుకొని ఎక్కువ ఖర్చు పెట్టి ఆ పరిశ్రమను అభివృద్ధి చేసి ఈ రాయలసీమ ప్రజలను ఆదుకోవాలని మనవిచేస్తున్నాను.

అదే విధంగా బ్యాక్‌వర్డ్ క్లాస్‌కు సంబంధించిన కేటాయింపులు రు. 75 లక్షలు, రు. 55 కోట్లు అని అన్నారు. బలహీన వర్గాల వారికి ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తున్నాము. స్కూల్స్ పెడుతున్నాము. హాస్టల్స్ ఎక్కువగా పెడుతున్నాము. ప్రతి సంవత్సరం కొత్తగా బడ్జెట్ మొదలైన సందర్భంలో 100 కానీ, 200 కానీ, అదనంగా హాస్టల్స్ సాంక్షన్ చేసే అలవాటు వున్నది. ఈ సారి బడ్జెట్‌లో అదనంగా హాస్టల్స్ ఏవీ సాంక్షన్ కాలేదు కాబట్టి ఈ సంవత్సరానికి అదనంగా హాస్టల్స్‌ను ప్రారంభించాలని కోరుతున్నాను. అలాగే ఇండస్ట్రియల్ కేటాయింపుకు గాను ఇదివరకు ప్రభుత్వ భూములే

వాడుకోవాలనే నిబంధన నుంచి తప్పించి ఇప్పుడు భూముల సేకరణ చేసుకోవచ్చు అన్నారు. అప్పుడున్న నిబంధనను తొలగించారు. చాలా సంతోషం. ఇండ్ల స్థలాలు ఇచ్చే దానిలో ఎక్కువ కమిటెడ్‌గా వున్నాము కాబట్టి రు. 11 కోట్లు చాలవని కొందరు మిత్రులు అన్నారు. అసలు మొదలే లేదు. ఇప్పుడయినా ఎక్కువ కేటాయింపులు చేసి, భూములు సేకరించి ఇండ్ల స్థలాలు ఇవ్వాలనే విషయం చాలా ముఖ్యమయినది. గృహ నిర్మాణ పథకానికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇచ్చి మన ధ్యేయాన్ని నెరవేర్చాలని మనవిచేస్తున్నాను. స్త్రీ సంక్షేమం విషయంలో ఇప్పుడున్న పెన్షన్‌ను పెంచినట్లుగా లేదు. వారు చనిపోతే ఇతరులకు రావలసిందే కానీ ఫెన్షన్ సౌకర్యం లేదు. వాటికి ఎంత వీలయితే అంత కేటాయింపులు చేసి పెన్షన్ అధికంగా ఇచ్చేటట్లు మాడాలి. మృద్ధులకు, దిక్కులేని వారికి సహాయంగా వుండాలని మనం ఉదారంగా కేటాయింపులు క్రొత్తగా చేస్తే బాగుంటుందని ప్రధానంగా మనవిచేస్తున్నాను. వైద్య రంగంలో కేటాయింపులు ఎలా వుంటున్నాయంటే చిన్న చిన్న టౌన్స్‌లలో హాస్పటల్స్ చాలా అధ్వాన్న పరిస్థితులలో వున్నాయి. అక్కడ లేడీ డాక్టరే లేరు. ఒక్కొక్క చోట డాక్టరే వుండడు. ఇలాంటి పరిస్థితుల నుంచి మనం ముఖ్యంగా చేసుకొవలసింది కేటాయింపులే గాకుండా డాక్టర్స్ వుండేటట్లు మాడాలి. అది లేని పరిస్థితులలో హాస్పటల్స్ వుండి వుపయోగం లేదు. ఎక్కడయితే హాస్పటల్స్ ఏర్పాటు చేసినామో అక్కడ లేడీ డాక్టర్స్, డాక్టర్స్ వుండేటట్లు చేసి, వైద్య రంగాన్ని అర్థవంతంగా చేయాలని మనవిచేస్తున్నాను.

ఇక పాస్ పుస్తకాల విషయంలో ఇంతకు ముందు వున్న ప్రభుత్వం అతి శ్రద్ధతో చాలా ఖర్చు పెట్టించింది. రైతుల ఫోటోగ్రాఫ్ ఆర్డర్ చేయించి, ఎక్కడెక్కడో వున్న వాళ్ల భూముల డాక్యుమెంట్స్ జీరాక్స్ తీయించి, లేనివన్నీ తెప్పించి ఇలా వారి చేత ఎంతో ఖర్చు చేయించడం జరిగింది. వెంటనే పాసు పుస్తకాలు ఇప్పించే పరిస్థితి చేయాలి. ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయడం లేదు. ముందు వున్నవే ఆ పరిస్థితులలోనే వున్నవి. వాటిని నియోజక వర్గానికంతా ఒకటిగా చేసి ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా మనం బలహీన వర్గాల పట్ల అంకితమై వున్నాము కనుక వారికి సంబంధించిన జి.ఓ. క్లోజ్ అవడానికి దగ్గరకు వచ్చింది. వారు చాలా ఆందోళనగా వున్నారు. ఆ జి.ఓ.ను వెంటనే పొడిగించి వారి ఆందోళన తొలగించి వారికి ఉపశమనం జరగాలని నేను మనవిచేస్తున్నాను. ఇదివరకు చెప్పినట్లుగా ఈ నీటి వనరుల విషయంలో ముఖ్యంగా రాయలసీమ వెనుకబడిన ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్ కేటాయింపులు ప్రత్యేకంగా జరగాలి. అది గాకుండా, యిప్పుడున్నటువంటి డిస్ట్రిబ్యూషను పద్ధతి సరైనది కాదు. జిల్లాకు యిన్ని అని యిస్తున్నారు. అది సరైన పద్ధతి కాదు. ముఖ్యంగా ఆ విషయం గమనించి, లిఫ్ట్ యిరిగేషనుకు, మైనరు యిరిగేషనుకు అక్కడ ప్రాధాన్యం కల్పించాలి. మెట్ట పైరుల విషయం యిదివరకే చెప్పాను. వాటికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి రూపొందిస్తామన్నారు, ఇన్ని నిధులు కేటాయించామని చెప్పలేదు. నిధులు కేటాయించి వాటర్‌షెడ్ పథకము పెడుతామన్నారు. కానీ సరైన నిధులు లేవు. కనీసం వారి పథకము అమలు చేయడానికి ఎరువులు, విత్తనాలు సరఫరా చేసే పరిస్థితి లేదు. ఇప్పుడున్న పరిస్థితులలో వేరుసెనగ అంతా పోయింది. ఎకరాకు రెండు బస్తాలు కూడ రాని పరిస్థితి వుంది. ఇప్పుడు విత్తనం లేదు. వారికి కొనుగోలు శక్తి లేదు. విత్తనం ఏ రకంగా సప్లయి చేస్తారు, వారికి ఏమి సహాయం చేసే

పరిస్థితి వుంది? వీళ్ళనం ఏ విధంగా సరఫరా చేస్తున్నారనేది చెప్పలేదు. అటువంటి కరువు పరిస్థితులలో వేరుసెనగ విత్తనం సప్లయి చేస్తాము, ఫర్టిలైజర్సు సప్లయి చేస్తాము, వారిని ఆదుకుంటాము అనే ఒక మాట చెప్పలేదు. వారికి ప్రత్యేకంగా సబ్సిడైజ్డ్ విత్తనాలు సరఫరా చేస్తే తప్ప వర్షం వచ్చినా వారు వేరుసెనగ పంటను వేసుకునే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను. అదే రకంగా యిండ్ల స్థలాలకు సంబంధించి, యింతకు ముందున్న అప్పులు తీర్చడానికి అన్నారు. నిధులు కేటాయించినందుకు సంతోషమే, గాని అప్పులు తీర్చడానికే ఆ కేటాయింపులు సరిపోతాయని కొంత మంది వాదించారు, అందుకని ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. కనీసము 11 కోట్ల అయినా లేకపోతే యీనాడు యిండ్ల స్థలము యివ్వడానికి వీలు కాదు. కాబట్టి ఆ పద్దు విషయములో ఎక్కువ శ్రద్ధ చూపాలి. మన పార్టీ దానికి కమిట్ అయి వున్నది. ఇండ్ల కట్టించే కార్యక్రమానికి గాని, యిండ్ల స్థలాల కార్యక్రమానికి గాని, భూసంస్కరణల విషయములో గాని ప్రత్యేకమైనటు వంటి శ్రద్ధ తీసుకొని వెంటనే ఎక్కువ కేటాయింపులు, వనరులు కల్పించాలని ప్రత్యేకంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, బడ్జెట్టు మీద మాట్లాడడానికి అవకాశం రాలేదు, ఇప్పుడు అయిదు నిమిషాలు యిచ్చారు. తమ ఆదేశాన్ని మన్నిస్తానని తెలియజేస్తూ, ఆర్థిక శాఖామంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఎప్రోప్రియేషను బిల్లును పూర్తిగా బలపరుస్తూ మీ ద్వారా కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తాను. ఈనాడు బడ్జెట్టులో విద్యా రంగానికి వేయి కోట్ల కేటాయించడం జరిగింది. ఎంతవరకు ఫలితాలు సాధిస్తా మనేది మనమందరము అవగాహన చేసుకోవాలి. ఈ రోజు భారత దేశములో విద్యారంగంలో వెనుకబడి వున్న తొమ్మిది రాష్ట్రాలలో మన రాష్ట్రం కూడ ఒకటి. కాబట్టి మంత్రిగారికి మనవి చేసేదేమంటే – యీ విద్యారంగాన్ని ఎటానమస్ బాడీగా చేసి యీ రాష్ట్రములో వుండే మొత్తం విద్యా సంస్థలను నాన్‌అఫిషియల్ బాడీస్ నుండి తప్పించాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, వాస్తవంగా గ్రామీణ ప్రాంతాలలో యీరోజు రాజకీయాలకనుగుణంగా వుండి, చదువు చెప్పని బడి పంతుళ్ల మీద యాక్షను తీసుకోలేనటువంటి పరిస్థితులలో వున్నామనేది గ్రహించాలి. వారిని చిన్నమాట మూడడం లేదు – ప్రజా ప్రతినిధులు – ఎటానమస్ బాడీస్ చేసి వాటిని అధికారుల చేతుల్లో పెట్టి వారి ద్వారా 29 పర్సంటుగా వున్నటువంటి దానిని అభివృద్ధి చేయడానికి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. రెండవది, యిండ్ల స్థలాలపైన వున్న బ్యాన్‌ను లిఫ్ట్ చేశారు. రు. 11 కోట్ల కేటాయించామన్నారు. ఇంతవరకు రాష్ట్రంలో ఎంత బకాయి వుంది, ఎంత యివ్వాలి, కొత్తగా ఎంత యిస్తున్నారనేది స్పష్టముగా రాష్ట్ర ప్రజలకు మంత్రిగారు తమ రిప్లయిలో తెలియజేయాలని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు ప్రభుత్వము, లక్షా 40 వేల యిండ్ల కట్టిస్తామని ప్రకటనలు యిచ్చింది. అయితే గౌరవనీయ ముఖ్యమంత్రిగారు దానికి తగిన బడ్జెట్టు యిందులో కేటాయించలేదని స్పష్టముగా చెప్పారు. ఏది ఏమైనప్పటికీ, లక్షా 40 వేల యిండ్ల కట్టించడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలి. దానికి తగిన బడ్జెట్టు నిధులు కూడా కేటాయించకపోతే – యింతకుముందు లక్షా 40 వేల యిండ్ల ప్రభుత్వము యిచ్చినప్పుడు డిల్లాలలో అసంతృప్తి వచ్చింది – మా ఏరియాలో రెండు వేల యిండ్ల కట్టించాలంటే ప్లానింగు బోర్డు ద్వారా 300 యిండ్ల వచ్చాయి. అప్పుడే ఆ పరిస్థితి

వుంటే, యిప్పుడు 75 వేల యిండ్లు కట్టిస్తే ఆందోళన ఏ విధంగా వుంటుందో ప్రభుత్వం గుర్తించి, పేద బలహీనవర్గాలవారికి ఇండ్లు ఎక్కువ కట్టించడానికి చర్య తీసుకోవాలి. ముఖ్యంగా మైనరు యిరిగేషను కొరకు రు. 30 కోట్ల నుండి 50 కోట్లకు పెంచారు, సంతోషం. అయితే రాజకీయాలకు తావు లేకుండా ఏ ప్రాజక్టు అయితే సకాలములో, ఒక సంవత్సరములో పూర్తి చేస్తే రైతాంగానికి వుపయోగపడుతుందో, అటువంటి ప్రాజక్టులను గుర్తించి, మీరు కేటాయించినటువంటి 50 కోట్ల రూపాయలను పూర్తి చేసి, రైతాంగానికి, ప్రజానీకానికి పనికి వచ్చే విధంగా చేయాలి. ఏదో ఎనిమిది సంవత్సరాల తరువాత వస్తుంది అని దానికి ఎక్కువ నిధులు కేటాయించి, రు. 40 లక్షలు ఖర్చు పెడితే వచ్చే సంవత్సరానికి ఫలితం యిచ్చే వాటిని నిర్లక్ష్యం చేయడం జరుగుతూ వుండేది. అటువంటి నిర్లక్ష్య విధానం లేకుండా ఏ ప్రాజెక్టు అయితే సకాలములో పూర్తి అవుతుందో అటువంటివి చేపట్టడానికి చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. పోతే రైతులకు సంబంధించిన నీటి తీరువా గురించి చట్టం చేయడం జరిగింది, వ్హాకోర్టులో వుంది. ఆ నీటి తీరువా మై పక్షములో వున్నప్పుడు ఆందోళన చెందడం జరిగింది. ఇప్పుడు ప్రజలు మీకు అధికారము యిచ్చారు, మీ మీద ఆశలు పెట్టుకున్నారు. ఆ నీటి తీరువా విషయంలో సక్రమమైన చర్య తీసుకోవాలి. నిర్భంధ విధానం ఆరికట్టండి. ఆమోదయోగ్యమైనటువంటి ఒక చట్టాన్ని ప్రవేశపెట్టి రైతాంగానికి కన్ఫ్యూజన్ లేకుండా – ఏ విధంగా అయితే ఎలక్ట్రిసిటి బిల్లును ప్రతి నెల కట్టుకుంటాడో, ఆ విధమైనటువంటి సులభమైన పద్ధతిలో – సరైనటువంటి నిర్ణయం తీసుకోండి. రైతాంగం సంతోషిస్తారు, హర్షిస్తారు. ఈనాడు విలేజ్ అసిస్టెంట్స్ అయిదు, పది గ్రామాలకు ఒకరి చొప్పున వుండి, రైతు ఎంత శిస్తు కట్టాలంటే, గత సంవత్సరం ఎంత కట్టారో యీ సంవత్సరము అంత కట్టండి అని చెబుతున్నారు, రైతు వద్ద, ఎంత శిస్తు కట్టాలనే వివరాలు లేవు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ మంది బాధ పడుతున్నారు. కాబట్టి ఒక నిర్దుష్టమైనటువంటి విధానాన్ని రైతాంగానికి కల్పించడానికి ప్రభుత్వం కృషి చేయాలని మనవి చేస్తున్నాను. పోతే మత్స్యకారుల గురించి అందరికి తెలుసు. మనకు సువిశాలమైనటువంటి తీర ప్రాంతం వుంది. ప్రత్యేకంగా ఆర్థిక శాఖ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. మీరు, ప్రత్యేకంగా ఫిషర్‌మెన్ హౌసింగు కొరకు సాంక్షను చేయండి. జనరల్ హౌసింగ్ క్రింద కట్టాలంటే, వారికి తక్కువ యిండ్లు కట్టవలసి వస్తుంది. వారికి సరైన రహదారులు లేవు. ఫ్లైర్ యాక్సిడెంట్సు జరిగితే గ్రామాలకు గ్రామాలే పూర్తిగా కాలిపోయే పరిస్థితి వస్తుంది. ఇంతకు ముందున్న ప్రభుత్వములో, ప్రత్యేకంగా ఫిషర్‌మెన్‌కు, ప్రతి జిల్లాలో రెండు వేల యిండ్లు కేటాయించిన సంగతి తెలుసు. మన జిల్లాలలో కట్టించుకున్నాము. మీరు జనరల్ హౌసింగు క్రింద కేటాయించింది గాకుండా తీర ప్రాంతాలలో వుండే ఫిషర్‌మెన్ కొరకు – వారు చాలా వెనుకబడి వున్నారు, హీనంగా వున్నారు – ప్రత్యేకంగా హౌసింగ్ స్కీమును కొత్త ప్రభుత్వం తేసుకోవాలని మనవి చేస్తున్నాను. తమరు అయిదు నిమిషాలే టైము యిచ్చారు గాబట్టి మిగతా విషయాలు డిమాండ్సు సందర్భములో మాట్లాడుతాను.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్ష, తమ అనుమతితో ఒక విషయం చెప్పవలసి వుంది. గౌరవసభ్యులు కృష్ణయ్యగారు మాట్లాడినప్పుడు, అనేక అభ్యంతరకర విషయాలు వున్నా, అడుగడుగున మేము అభ్యంతరం తెలుపవలసి వున్నప్పటికీ అభ్యంతరం తెలుపకుండా

వున్నాము. ఎందుకంటే, ఆయన మార్క్సిజం, లెనినిజం ఏదో బయటకు రావాలి, ప్రత్యామ్నాయ మార్గం ఏమిటో బయటకు రావాలి, జనానికి ఆ విషయము తెలియాలి అని వూరుకున్నాము. కాని యీ సందర్భములో ఒక విషయం చెప్పాలి. మాకు స్పష్టం అయిపోయింది. వారు మార్క్సిజానికి, లెనినిజానికి 16 ఆమడల దూరములో వున్నారు. ప్లెగా మీ మీద వేసిన ఆరోపణలు అన్నీ నిరాధారమైనవే గాకుండా నీచమైనటువంటి ఆరోపణలు కూడ అని మనవి చేస్తున్నాను. వారి నిజస్వరూపం తెలుపాలంటే, వారికి సంబంధించిన ఒక గ్రూపు నక్సల్బెట్ను నాకు పంపించిన యీ కాగితాలను మీ వద్దకు పంపుతున్నాను. (శ్రీ ఓంకార్‌గారు అధ్యక్షుల వారికి కొన్ని కాగితాలను పంపిరి) వారిని విభేదించి యింకొక గ్రూపులో చేరిన వాడిని చంపివేయడము, వారి జనం మీద పడి కాళ్లు చేతులు విరగగొట్టడము, రాక్షసులు రజాకార్లు అని ఒకరినొకరు నిందించుకోవడం. అగ్రవర్ణాల తరుఫున చేరి బలహీనులైనటువంటి హరిజన, గిరిజనుల మీద పడి నిజామాబాదు జిల్లాలోని మొట్లాంపల్లి, గడ్డకోలు వగైరా గ్రామాలలో వ్యవహారం చేసుకుంటున్నారు. వారి నిజస్వరూపాన్ని అర్థం చేయించడానికి – వాస్తవానికి యివి మీకు యివ్వకూడదు – కాని ఎందుకు అయినా మంచిదని – అంతగా వారు చెప్పిన ప్రజాస్వామ్యం ఏమిటో తెలుపుతున్నాను, అవి మూడుమని మనవి చేస్తున్నాను.

o శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– అధ్యక్షా, మార్క్సిజం, లెనినిజం గురించి ఒక మాట చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ తగాదా పరిష్కారం కావలసింది ఇక్కడ కాదు. అది శాసనసభ విషయం కాదు, దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– అధ్యక్షా, ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పార్టీల ఐడియాలజీస్ను ఇక్కడ రిలవెంటు కాదు. మీరు మాట్లాడేది రికార్డులోకి పోదు; శ్రీ ఓంకార్‌గారు ఇచ్చిన కాగితాలు గవర్నమెంటుకు పంపుతాను.

శ్రీ ఎమ్. ఓంకార్:– అధ్యక్షా, ఈ రోజున నాకు విజయవాడ నుంచి – అక్కడ జన చైతన్య వేదిక వారి దగ్గరనుంచి కొన్ని మెమోరాండాలు వచ్చాయి. ఈ రోజున విజయవాడలో ఏ ఒక్క అమ్మాయికి రక్షణ లేని దుస్థితి ఉంది. నిత్యం హత్యలు, మానభంగాలతో అట్టుడిగిపోతున్నది. వారు అనేక వివరాలు ఇచ్చారు. విజయవాడలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ మెమోరాండాలు తమకు పంపిస్తున్నాను.

(ఆ మెమోరాండాలు ఉపసభాపతికి పంపించడమైనది)

Mr. Deputy Speaker:- Please see that no provocative terms are used so that we can complete by 4.00 P.M.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నేను ఏమీ అనుకున్నానంటే 100 రోజులు అయిన వెంటనే ఈ ప్రభుత్వం శతదినోత్సవం జరుపుకొంటుందని ఆశించాను. ఎందుకంటే - 100 రోజుల పరిపాలనలో సాధించిన లక్ష్యాలకు శతదినోత్సవం చేసుకొని ప్రజలకు తెలియ జేస్తే బాగుండేదని ఆశించాను. కాని ఎందుకో వారికి సహృదయం లేకపోవడం వల్ల శతదినోత్సవాలు జ్ఞాపకం రానందుకు నేను నిజంగా విచారిస్తున్నాను. శ్రీ రోశయ్యగారు చాలా బ్రహ్మాండంగా బడ్జెట్‌ను ప్రెజంటు చేసారు. వారిని నేను ఏమీ అనదలచుకోలేదు కాని వారు దానిని కట్స్‌తో తయారు చేసారు. వారు క్యాబినెట్‌లో చేరినప్పటినుంచి వారికి కట్స్ మంత్రిగా పేరు వచ్చింది. వారు పవర్ కట్‌తో స్టార్ట్ చేసారు. ఆ పవర్ కట్‌తో ప్రారంభమై ప్రతిదానిలో కట్‌చేస్తూ వచ్చేది వారి నైజం నేను కొత్తగా వస్తుందని ఆశించ లేదు. వారి నైజాన్ని ప్రజలకు తెలియాలనే తాపత్రయంతో మాట్లాడుతున్నాను. ఈ రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. మనమందరం వేదికలమీద ఎన్నో చెబుతాము. ఇది వ్యవసాయక రాష్ట్రం, వ్యవసాయక దేశం. నూటికి 70 మంది వ్యవసాయం మీద ఆధార పడి ఉన్నారు. ఈనాడు దేశంలో అగ్రికల్చర్ నుంచి గ్రాస్ ఇన్‌కం 35 శాతం వస్తున్నది. రాష్ట్రంలో 47 శాతం వస్తున్నది. కనుక ఆ విధంగా నిధులు ఇచ్చి రైతాంగాన్ని, గ్రామీణ ప్రజలను ఆదుకోవాలని, గ్రామాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనం ఎంతో చెప్పాము. కాని చెప్పిన దానికి చేతలకు ఎక్కడా పొంతన లేదు. ఉదాహరణకు చెబుతాను. ఈ సంవత్సరం అగ్రికల్చర్‌కు, అగ్రికల్చర్ ఎల్లాయిడ్ సబ్జక్ట్స్‌కు శ్రీ రోశయ్యగారి కరకమలంతో ఎంత కేటాయించారంటే - రు. 61 కోట్ల 34 లక్షలు. ఇది వ్యవసాయ దారులమీద, వ్యవసాయం మీద ఉన్నటువంటి ప్రేమకు, పోత్సాహానికి, వాత్సల్యానికి వారు ప్రెజంటు చేసారు. గత ప్రభుత్వం దీనికి 78 కోట్ల రూపాయలు కేటాయించింది. ఇప్పుడు ఎంత తగ్గిందో చూడాలని మనవిచేస్తున్నాను. ఒక్క వ్యవసాయంలోనే 22 శాతం కట్ చేసిన ఘనత శ్రీ రోశయ్యగారికి దక్కింది కనుక ఇది కట్స్ ప్రభుత్వం అని నేను చెప్పకతప్పదు. సోషల్ వెల్ఫేరుకు గత ప్రభుత్వం 480 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఈ ప్రభుత్వం 330 కోట్ల 16 లక్షల రూపాయలు చేసింది. ఇక్కడ కట్ 32 శాతం. అదేవిధంగా ఎడ్యుకేషనులో - ప్లాన్ బడ్జెటులో గత ప్రభుత్వం రు. 151 కోట్ల 83 లక్షలు కేటాయిస్తే ఈ ప్రభుత్వం రు. 112 కోట్లు మాత్రమే చేసింది. ఇక్కడ కట్ 26 శాతం. శ్రీ రోశయ్యగారికి వచ్చిన తెలుగు నాకు రాదు, నేను తెలంగాణా వాడిని. వారు చెప్పిన భాషలో నేను ఇక్కడ చెబుతాను. 1981 నాటికి దేశం మొత్తంమీద అక్షరాస్యులు 36.23 శాతం ఉండగా మన రాష్ట్రంలో 29.94 శాతం మాత్రమే ఉన్నారు, ఇలాంటి పరిస్థితులు ఇక ముందు కొనసాగడానికి వీల్లేదు, అక్షరాస్యతా స్థాయిని పెంచడానికి నిర్దేశిత కాలంలో గట్టి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృఢంగా సంకల్పించిందని వారు చెప్పారు. దానికి వారు ఇక్కడ చేసిందేమిటి - కోత. అక్షరాస్యతను పెంపొందించడానికి వారు చెప్పారు. మా ప్రభుత్వం ఏరి, నూరిపోసి క్విన్‌క్వెన్నియంగా చేసినటువంటి బడ్జెటు అన్నారు. ఆ క్విన్‌క్వెల్‌లో ఎంత మురికి పట్టిందో దీనిని బట్టి మనకు అర్థం అవుతుంది. అదేవిధంగా ఇరిగేషనుకు ప్లానులో పెంచామని అన్నారు. ప్లాన్‌లో పెంచలేదు. నాన్‌ప్లాన్‌లో మాత్రం టి.ఎ., డి.ఏ లు పెరిగాయి కనుక దానిద్వారా కొంత పెరిగినట్లు చేసారు. ఇరిగేషనుకు వచ్చినప్పుడు వారికి తెలంగాణా ప్రజల మీద, రాయలసీమ ప్రజల మీద చాలా ప్రేమ ఉంది. ఎందుకంటే నేను ఒక ఉదాహరణ చెబుతాను. ఈ దేశంలో జనాభా 2 1/2 శాతం పెరుగుతున్నది.

మన ఉత్పత్తి 2 శాతం మాత్రమే ఉంది. దీనిని మనం పోల్చుకోవాలి. ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి గ్రీన్ రివల్యూషను రావాలని అందరం మొత్తుకొంటున్నటువంటి పరిస్థితి వారికి తెలుసు. ఈ దేశంలో సంవత్సరానికి 7 మిలియన్ టన్నుల ఉత్పత్తి మాత్రమే యావరేజ్‌న పెరుగుతున్నది. అది ఇంకా ఎక్కువ పెరగవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో 2 మిలియన్ టన్నులు కూడా లేదు. ఈ దుస్థితిని అపడానికి మెట్ట సేద్యాన్ని సేద్యయోగంగాచేసి, భూగర్భ జలాలను, నదీ జలాలను తీసుకొనివచ్చి కొత్త కొత్త ప్రాజక్టులను తీసుకొని వచ్చి ఇక్కడున్నటువంటి ప్రజలను ఆదుకోవాలి. ఈ ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు చేసింది. ఒక ఉదాహరణ చెబుతాను. శ్రీమతి ఇందిరాగాంధీగారు జనగాం వచ్చినప్పుడు పోచంపాడు హెడ్ లెవెల్ కెనాల్ తీసుకొని వచ్చి వరంగల్, నల్గొండ – ఆ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. భువనగిరి వరకు నీరు తీసుకొని వస్తామని అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని షామీరుపేటకు నీరు వస్తుందని అన్నారు. ఎందుకంటే అది ఉమా వెంకట్రామ రెడ్డి గారి నియోజకవర్గం. అది మేమందరం పిల్లలప్పుడు విన్నాం. ఇంత నిజాయతీ ఉన్న ప్రభుత్వం, చిత్తశుద్ధి ఉన్నటువంటి ప్రభుత్వం, తెలంగాణా ప్రజల మీద ప్రేమ ఉన్నటువంటి ప్రభుత్వం, రాయలసీమ ప్రజలమీద ప్రేమ ఉన్నటువంటి ప్రభుత్వం, సర్కారు ఏరియాస్‌లోని మెట్ట ప్రాంత ప్రజల మీద ప్రేమ ఉన్నటువంటి ప్రభుత్వం ఏమి నిధులు ఇచ్చిందని, ఎన్ని నిధులు ఇచ్చిందని తమద్వారా శ్రీ రోశయ్యగారిని అడుగుతున్నాను. ఈ హెడ్ లెవెల్ కెనాల్ గురించి ఏమి ఆలోచన చేసారు, ఏమి ఇస్తామని అన్నారు, మీ ప్రతిపాదిక ఏమిటని అడుగుతున్నాను. ఇంతకుముందు ఒక మంత్రిగారు చెప్పారు. అటు వంటి మాటలు నా నోటి ద్వారా వెప్పరాదు. వాళ్ళు ఆ మంత్రి చెప్పిన పరిభాషలోనే తెలంగాణాకు మాపించారేమో నాకు అర్థం కావడం లేదు. మేము ఏదో చేసామని ఇంతకు ముందు ఒక మంత్రి అన్నారు. అదే పరిభాషలో వారి లాంగ్వేజీలో అదే మాపించారా ఈ ప్రాంతానికి అని నేను అడుగుతున్నాను. నల్గొండ జిల్లాకు ఎస్.ఎల్.బి.సి. కి ఏమి ఇచ్చారని అడుగుతున్నాను. గత ప్రభుత్వం రు. 100 కోట్ల ఇచ్చింది, అందులో రు.80 కోట్ల మాత్రమే ఖర్చు అయిందని శ్రీ రోశయ్యగారు చాలా సంతోషంగా, గంభీరంగా చెప్పారు. ఎందుకంటే వారు చాలా గంభీరోపన్యాసకులు. వారి ముందు నేను చిన్నపిల్ల వాడిని. నేను వారి ముందు అంత గంభీరోపన్యాసం చేయలేను. ఎందుకు ఆ 100 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదో చెప్పి ఉంటే సంతోషించే వాడిని- ఆ రోజున 100 కోట్ల రూపాయలు – టన్నెల్స్, లిఫ్ట్ ద్వారా చేయాలని, ఈ లిఫ్ట్‌కు జపాన్ నుంచి మెటీరియల్ కొనాలని ఫారిన్ ఎక్ఛేంజి కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది. అందువల్ల ఆ డబ్బు ఖర్చు చేయలేనటువంటి స్థితి ఉందని చెబితే నేను సంతోషించేవాడిని. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇక్కడ కాంగ్రెస్ వారే ప్రయత్నం చేయలేదు. ఈ రాష్ట్రంలో వారు అధికారంలోకి వస్తారని అనుకోలేదు కనుక చేయలేదు. కనుక ఇక్కడ ఏదో చేస్తామని కాదు, అది చేసి ఉంటే మేము సంతోషించే వారం, మీరు చేయలేని పని మేము శభాస్‌గా చేసాము, డాక్టరు చెన్నారెడ్డిగారి నాయకత్వంలో, శ్రీ రోశయ్యగారు ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఉన్నప్పుడు ఇంత పెద్ద పని చేసామని చెబితే మంచిని మంచి అని చెప్పేవారం. మంచిని చెడు అనేటటువంటి కుసంస్కారం మాకు లేదు. ఇటువంటి పరిస్థితి చెప్పలేదు కనుక నాకు బాధ కలుగుతున్నది. మీరు ఆ పని ఎందుకు చేయలేదు? ఈవేళ మా శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు ఏమి ఇస్తున్నారు,

నల్గొండ ప్రజలకు ఏమి చెబుతున్నారు అని అడుగుతున్నాను. ఎన్నో గంభీరోపన్యాసాలు చేసారు పెద్ద మనుషులు. ఆ ఉపన్యాసాలన్నింటికీ అర్థం, పర్థం ఏమిటి? మీరు ఇచ్చిన దానిలో ఏమి ఉంది, ఏమి చేయబోతున్నారు, మీ నేతిసిజాయతీ ఏమిటని అడుగుతున్నాను. హౌసింగ్ స్కీములో – మేము ఉన్నంత చేస్తాము, గత ప్రభుత్వం చేయలేదు, గత ప్రభుత్వం చేయాల్సిందాంట్లో 56 కోట్ల రూపాయలు కావాలంటే 26 కోట్ల రూపాయలే ఇచ్చింది అని చెప్పారు. మరి మంత్రిగారే వప్పుకున్నారు – తొమ్మిదీ లక్షల యాభయ్ ఆరు వేల ఇళ్లు ఆరున్నర సంవత్సరాలలో కట్టింది అని చెప్పారు. నాకు లెక్కలు రావు – నేను మేధమిటీషయన్‌ను కాను, బియస్సీ అగ్రికల్చరు చదువుకున్నాను. మీరు ఇచ్చిన 75 వేల 700 ఇళ్లు దానికి సరిపోతాయా, దాని కంటే ఎక్కువ ఉన్నాయా? గ్రామాలలో ఉన్న హరిజన, గిరిజన, బలహీన వర్గాల మీద మీకు అపారమైన ప్రేమ ఉందని ప్రజలు గ్రహించాలనా, గ్రహిస్తారనా? వారి ఆదాయ వ్యత్యాసం తగ్గించారు – రు. 350 ఉన్న వారికి ఇస్తామని చెపుతున్నారు. ఎవరైనా భార్యా భర్తలు కూలీ చేస్తే రోజుకు ఒక్కొక్కరికి పది రూపాయలు వస్తాయి, ఇద్దరికి ఇరవై రూపాయలు వచ్చినా రు. 600 అవుతుంది – అంటే ఎవరికీ ఇళ్లు కట్టించే ఉద్దేశంలో లేరని అర్థం చేసుకోవాలి. రు. 350 లోపు వారికి ఇస్తాము అంటే మినిమమ్ వేజెస్ ఏక్టును కూడా ధిక్కరిస్తున్నారు అంటే ఏమిటి మీ ఉద్దేశం? మేము కట్టలేము, మేము చేయలేము, మీరు చేసిన పక్కా గృహ నిర్మాణము చేయలేము అని చెప్పండి తప్ప ఆడ లేక మద్దెల బాగాలేదు అన్నట్లు మీరు చేయలేక మద్దెల మీద చెపితే ఎట్లా? ఇళ్లు తగ్గించి చేసే పరిస్థితి ఉందంటే ఏమి చెప్పాలి? రెండు రూపాయల కిలో బియ్యం – ఇది మా పథకమే. మేమే చేశాము, రామారావుగారు మిస్ అప్రాప్రియేషన్ చేస్తున్నాడు అన్నారు పురుషోత్తమరావుగారు – వారు ఎంతో పెద్ద మనిషి, వారు ఎమ్మెల్యేగా, సమితి ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు నేను స్టూడెంటును, వారి ఉపన్యాసాలు వినేది, నాకు వారంటే ఎంతో గౌరవం ఉంది. కాని రామారావుగారు అనుభవం లేకుండా ఎక్కడి నుంచో వచ్చి ఏమీ అనుభవం లేకుండానే రాజ్యం చేసాడు కనుక ఈ పరిస్థితి ఏర్పడింది అంటే రామారావుగారు ఆకాశం నుంచి ఊడి పడలేదు. రామారావుగారికి కొంతైనా అనుభవం ఉంది ఏదో ఒక ఫీల్డులో – కానీ ఏ ఫీల్డులోను అనుభవం లేని అనుభవ శూన్యుడైన వ్యక్తి ఈ దేశాన్ని పరిపాలించ గలిగింది రామారావుగారు పరిపాలిస్తే తప్పు వచ్చిందా? రామారావుగారు ఆరున్నర సంవత్సరాలు ఏకధాటిగా ముఖ్యమంత్రి చేశారు. అన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రి చేసిన వారు – ఇంతకంటే ఆదరణ పొందిన వ్యక్తి ఈ రాష్ట్రంలో రామారావుగారి కంటే మరొకరు ఉన్నారా? వారి కంటే ఆకర్షణ ఉన్న వ్యక్తి గానీ ప్రజల ఆదరణ ఉన్న వ్యక్తి గాని ఎవరైనా ఉన్నారా అని ఛాలెంజ్ చేస్తున్నాను– ఎవరైనా ఉంటే తీసుకురమ్మని మనవి చేస్తున్నాను ...

శ్రీమతి ఎన్. రాజకుమారి (వినుకొండ):– అధ్యక్షా, ఇది ఛాలెంజిగా సవాలుగా ఉంది – ఇది సభను రెచ్చకొట్టే విధంగా ఉంది. మీరు మాట్లాడితే మాట్లాడండి గాని ప్రధాన మంత్రి గురించి మాట్లాడకండి – సభను రెచ్చకొట్టబోకండి – తీర్పు ఇచ్చి మూడు నెలలు కాలేదు. మేమే సాక్ష్యులం – ప్రత్యక్ష సాక్ష్యులం, ఆ పరిపాలనను చూసిన వారం. సభను రెచ్చకొట్టకుండా సక్రమంగా నడిచేట్లు మాట్లాడండి.....

Sri M. Raghuma Reddy:– I am not yielding to it.

Mr. Deputy Speaker:- This is not the place to speak about these things. During elections you speak about these things.

శ్రీ యమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నేను అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. ఈ సంగతి నేను మాట్లాడదలచుకోలేదు – పురుషోత్తమరావుగారు మాట్లాడినప్పుడు చీఫ్ విప్ గారు సభలో లేరు – అది నా తప్పు కాదు – మీ సభ్యులు కామెంట్ చేసిన దానికి నేను సమాధానం చెప్పకపోతే ఎట్లా? సమాధానం ఇస్తే మీరు ఎందుకు బాధపడుతున్నారు? ...

Sri T. Purushothama Rao:- He is the product of political results. రాజకీయ వ్యభిచారాల యొక్క దుష్ట సంతానం ఎన్. టి. రామారావు ...

శ్రీ యమ్. రఘుమారెడ్డి:- పొలిటికల్ రిజల్ట్స్‌కు ఎన్. టి. రామారావు పాడకట్ట అయితే రాజీవ్ గాంధీ ఏ పాడకట్ట తమరే సెలవిస్తే నేను సంతోషిస్తాను. మీకు ఉండే అనుభవం ద్వారా దానిని కూడా నిర్వచించండి – ఆ నిర్వచనం ఏదో చెప్పండి – నేర్చుకుంటాను – నేను నేర్చుకోడానికి సిద్ధంగా ఉన్నాను. నాకు వేరే ఉద్దేశం లేదు. హెల్త్ గురించి చెప్పారు – ఆరోగ్య శాఖ మంత్రి అక్కడక్కడ ప్రకటనలు చేశారు – 200 కోట్ల రూపాయలతో ఉన్న ఆస్పత్రులను సమగ్రమైన పథకం చేసి అభివృద్ధి చేస్తామని, నవీన యంత్రాంగం ద్వారా ఆధునికీకరణ చేస్తామని అన్నారు. ఈ లిమిటెడ్ బడ్జెట్‌తో ఎలా చేస్తారు? – దానికి సెంక్షిటీ ఏమిటి వివరాలు ఇవ్వాలని కోరుతున్నాను. కోపరేషన్ మంత్రి ఏమి చెప్పారు? – ఇది కోపరేషనో ఆపరేషనో తెలియదు నాకు కానీ ఇక్కడ మాత్రం ఆపరేషను చేశారు. గత ప్రభుత్వం రు. 56 కోట్ల 66 లక్షలు ఇస్తే ఈ ప్రభుత్వం రు. 33 కోట్ల 25 లక్షలు మాత్రమే ఇచ్చింది – 70 శాతం ఆపరేషన్ జరిగిపోయింది – దానికి అర్థం ఏమిటి చెప్పాలి. ఈ ప్రభుత్వానికి ప్రజల మీద కార్మికుల మీద కర్షకుల మీద ప్రేమ ఉంది అని ఏలూరులో ఆ మంత్రి ప్రకటించి, అయిదున్నర శాతం వడ్డీ మాఫీ దట్ ఈజ్ ఇన్ ఫోర్స్ అన్నారు – ఇక్కడికి వచ్చేప్పటికి ఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వం సన్నకారు, చిన్నకారు రైతులకు ఇస్తామంటే మంచిగ లేదు. అన్నారు – మరి మీకు ఏమి ఇస్తారు అంటే ఏమీ చెప్పలేదు. మా దగ్గర ఒక సామెత ఉంది – చూపండే చూపినాడు సూరమ రాజా అని, అట్లా ఉంది. అలాంటి గొప్ప తార్కాణం, సంస్కారం చూపించిన ఘనత మంత్రులకు ఉంది. ప్రజాస్వామ్యంలో మంత్రివర్యులు ఎంతో గౌరవంగా ఉండాలి, అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలి. కాని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నలుగురు మంత్రులు మాట్లాడిన మంచి పదజాలాన్ని, అధ్యక్షా, మీరు రికార్డు నుంచి తొలగించారు – స్టార్ ఎక్కడ అయింది – ముఖ్యమంత్రితో సహా స్పీకర్‌కు క్షమార్పణ చెప్పిన దుర్గతి – ఇక్కడ పబ్లిన పరిస్థితి, అట్లాంటి అవాంఛనీయ పరిస్థితి ఈ సభలో తెచ్చిపెట్టిన ఘనత రూలింగ్ పార్టీ వారికి ఉంది. మంత్రి ఒకసారి అనలేదని – అనలేదని ఇంకొక మంత్రి సపోర్టు చేసి– ఇంకొక సారి అన్నానని అనే పద్ధతి వస్తే ఏమిటి? మన స్టాండర్డ్స్ ఏమిటి? మనం ఎక్కడ ఉన్నాము ఆలోచించాలి – ఎవరిని ఇన్‌సెన్యుయేట్ చేయడం కాదు. ఈ స్టాండర్డ్స్‌తోనే మనం సభను నడిపిస్తే, ఇట్లా ప్రవర్తిస్తే, మన స్థాయి గురించి, మన

సాంప్రదాయం, మన సంస్కారం గురించి ప్రజలు ఏమనుకుంటారు ఆలోచించాలి. ఇదే సంస్కారంతో, ఇదే సాంప్రదాయంతో మాట్లాడాలని మనల్ని పంపించారని భావిస్తే దానికి సమాధానం చెప్పవలసిన పని లేదు. ఎన్నో చేశాం, మంచి మంచి పనులు చేశాం, గ్రామీణాభివృద్ధి అయిపోయింది, గ్రామాలకు ఇంకా చేస్తాం అని అంటున్నారు. కానీ ఎలాట్‌మెంట్స్‌లో చూస్తే అన్నీ కట్‌లే – జన్మానికో శివరాత్రి అన్నట్లు రోశయ్యగారికి ఒక మంచి ఆలోచన వచ్చింది – పవర్‌కు కొంత పెంచారు – దానిని ఎంతో ప్రచారం చేసుకొంటున్నారు. అదంతా చేసినప్పటి మాట – ఏమి చేస్తారో చూడాలి. సిజాయతీతో చెప్తే నేను హర్షిస్తాను. ఇటువంటి పరిస్థితులలో గ్రామాభివృద్ధి పోయింది. రైతులకు యిచ్చే రాయితీలు పోయినాయి. తెలుగు గ్రామీణక్రాంతి పథకం పోయింది. వారికి బావులు లేవు. బోర్‌వెల్స్ లేవు. ఈనాడు రాష్ట్రంలో పవర్ కట్ గురించి ఆలోచిస్తే కని విని ఎరుగని పరిస్థితి ఉంది. కరంటు కొన్ని వర్గాలకు యిచ్చి రైతులకు యివ్వకుండా గ్రామీణ ప్రజలను మట్టిపాలు చేసి ఆ పాపం యీ ప్రభుత్వానికి తగులుతుంది. ఈనాడు రైతుల కన్నీరు మీకు వస్తాయని చెబుతున్నాను. రైతుల కన్నీరుతో మీరు స్నానం చేస్తున్నారు. ఈనాడు రైతాంగాన్ని చిత్రహింస పెడుతున్నారు. ఒక వైపు ఈ విధంగా గ్రామీణాభివృద్ధి చేస్తూ మరొక వైపు రైతులను చిన్న చూపు చూస్తే సన్నకారు, చిన్నకారు రైతులు యే విధంగా ప్రయోజనం పొందుతారని అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఈ కన్నీరుకు కారణం మా 4 నెలల పాలనా కాలమేనా? అని అడుగుతున్నాను.

(యింటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా లోకానికి అంతా తెలుసు. గ్లిజరిన్ పెట్టుకొని ఎక్కడి కక్కడ కన్నీరు యెవరు కారుస్తున్నారో? మేము చెప్పవలసిన అవసరం లేదు. ఆ విద్య నేర్చుకుని యిక్కడకు వచ్చి రెండు పొడుగు చేతులు చాచి చెప్పవలసిన అవసరం లేదు. మాకు రావాలన్నా కన్నీరు రాదు. చాలా మంది ప్రజాప్రతినిధులు యెక్కడపడితే అక్కడ ఎప్పుడుపడితే అప్పుడు "హా నా తమ్ములు" అని విలవిలలాడే మీలాగా ....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– నా సంతోషం యేమిటంటే రోశయ్యగారు మంచి వక్త అనుకున్నాను. కాని యింత పెద్ద యాక్టర్ అనుకోలేదు.

(యింటరప్షన్స్)

యింత వాదోపవాదాలు చేస్తారని ఊహించలేదు. ఇంత యాక్టర్ అనుకోలేదు. వారు మేకప్ చేసుకుని వస్తే సంతోషించే వారము. ఎందుకంటే వారి తలలో వెంట్రుకలు లేవు.

శ్రీ కె. రోశయ్య:– ఆ మేకప్ సామాను రఘుమారెడ్డిగారినీ అప్పు అడగాలి తప్పు అవి నా దగ్గర దొరుకుతాయా? వస్తాయా? ఆ మేకప్ సామాను అంతా వారి యింటిలోనే దొరుకుతుంది. అది నాకు యిస్తే పెట్టుకుని వస్తాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- వారు కావాలని అడిగితే తెప్పి యిచ్చే జుమేదారీ నాది. వారిని చెప్పమనండి యెక్కడ నుంచి అయినా తెప్పి యిస్తాను.

శ్రీ ఎం.బి. చౌహాన్:- ఇది చర్చా? లేక మేకప్‌ల చర్చా?

(నవ్వులు)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఇంతవరకు గ్రామాలలో దుమ్ము ధూళి తప్ప గ్రామాభివృద్ధి లేదు. ఈ గ్రామాల నుంచి ప్రజలు పట్టణాల వైపుకు మొగ్గుతున్నారు. పట్టణాలలో అర్బన్ లాండ్ సీలింగుకు ఎగ్జెంప్షన్స్ చేసినారు. ఆ పాపం అమాయకులు కోనేరు రంగారావుగారికి తగిలి వీరిని బలి పశువును చేసినారు. ఇందులో బలి పశువును చేసింది కోనేరు రంగారావుగారిని, యింకా పెద్ద మహాత్ములు యెంతమంది ఉన్నారో తెలియదు. ఆ విషయం వారికే వదిలివేస్తున్నాను. ఇంకా ఎన్నో విషయాలు చెప్పినారు. కరెంటు యెవరికో యివ్వలేదు అన్నారు. మీరు కేశోరాం సిమెంటుకు యెందుకు యిచ్చినారో తెలియదు. కాకినాడలో ఎస్సార్ కంపెనీకి యిచ్చినారు. గతంలో నేను పార్లమెంటులో ఉన్నప్పుడు నా ప్రశ్నకు కేంద్ర మంత్రి శ్రీ జగం వెంగళరావుగారు పెద్ద పెద్ద పట్టణాలకు యే ఇండస్ట్రీ అయినా 50 కిలోమీటర్లు దూరంలో ఉండాలని చెప్పినారు. కాని 10 కిలోమీటర్ల దూరంలోనే రూ. 1000 కోట్ల ప్రాజక్టు యిండస్ట్రీ వస్తున్నది. ఆ యింటెన్సెన్ యేమిటో తెలియదు. రూ. 130 కోట్లు గ్లాబల్ టెండర్ యిచ్చిన పరిస్థితి యేమిటో దీనిలో యే యింట్రస్ట్ ఉందో? ఆర్ అండ్ బి మినిస్టర్‌గారికి ఉందో యింకా యే మినిస్టరుకు ఉందో కాని నాకు తెలియదు.

Sri K. Prabhakara Rao (Amalapuram):- It is far from truth, I must say. I know about it. It is a fantastic lie. You prove it if you have got the audacity.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, why do not you give us an opportunity to speak?

శ్రీ ఎం. రఘుమారెడి:- అధ్యక్షా, ప్రభాకరరావుగారి మీద నాకు గౌరవం ఉంది. వారితో క్రొత్త పరిచయం ఉంది. సీనియర్ సభ్యులు. గౌరవం ఉంది. కాని యిక్కడ ఒకటి జరిగింది. 10 కిలోమీటర్ల దూరంలో యెందుకు ప్రపోజ్ చేసినారు. దీనిమీద యెందుకు యింటెన్స్ చూపిస్తున్నారు? ద్వైతాంగానికి అక్కడ ప్రజానీకానికి అక్కడ పొల్యూషన్ నుంచి యెందుకు కాపాడరు? ప్రతిసారీ ఎస్సార్ అనే పేరే రాగానే మీరు ఎందుకు ఉలికిపడతారు?

Sri.K. Prabhakara Rao:- I am interested in East Godavari because I got a sense of involvement. My roots are there.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ఉంటే ఉండవచ్చును. 10 కిలోమీటర్ల దూరంలో పెట్టమని యీ ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

(యింటరప్షన్)

మీకు దీనిమీద ప్రేమ లేకపోతే మీరు మాట్లాడవలసిన అవసరం లేదు. మీకు యిండస్ట్రీస్ వస్తే మీ జిల్లా బాగుపడుతుంది, రెవెన్యూ బాగుపడతాడు అంటే హరిస్తాను. అక్కడ నిరుద్యోగులకు ఉద్యోగం రావాలి. ఎందుచేతనంటే రూ. 25 కోట్లతో ముఖ్యమంత్రిగారు నిరుద్యోగులకు లక్షలాది మందికి పుద్యోగాలు యిస్తామని చెప్పి ఒక లక్షమందికి మాత్రమే యిచ్చి మిగతా 27 లక్షల మంది గురించి మాట్లాడిన పరిస్థితి లేదు. ఈ రాష్ట్రంలో ప్రజలు అర్బన్ ఎస్టేటుకు మొగ్గుతున్నారు. అక్కడ న్యాయంగా నిజాయతీగా చేస్తున్నామని అంటే హర్షిస్తాము. కాని యే ప్రభుత్వంలో అయినా చీఫ్ ఎగ్జిక్యూటివ్ అనే వారు ముఖ్యమైన వ్యక్తి; ఆ రోజులలో ట్రాన్సఫర్ అయినారు. తర్వాత అతని లీవ్ లెటర్ వస్తే యిందులో యేది ఉందో అని అనుమానం వస్తుంది. అది న్యాయ విచారణలో ఉంది అన్నారు. అటువంటి సంస్కృతి మంచిదా? అందులో న్యాయం యేమి ఉందో రివోర్టులో తెలుస్తుంది. ఎందుకు యీ విధంగా చేసినారు? మరియు యీ ఎగ్జంప్షన్ ఆ కాలంలో చేసినారు కాబట్టి నేను చేసినాను అంటున్నారు. మేము పోడియం దగ్గరకు వెళ్లింది అబ్జక్షన్‌ను రికార్డు నుంచి తొలగించమని చెప్పడానికి కాని మేమే మొకులు పిరగగొట్ట లేదు. ఒక విషయానికి నేను బాధపడుతున్నాను. మంత్రివర్యులు గాజులు తెప్పి చూపించి నారు. ఇది మంత్రులకు మంచి సంస్కారమా అని అడుగుతున్నాను. మా దగ్గర ఉన్న మాధవరెడ్డిగారికి గాజులు యిచ్చిన సందర్భం ఉంది. వారి సంస్కారం ప్రజలు తెలుసుకోవాలి. మొన్న ఇద్దరు సోదరీమణులు మంత్రివర్యులు గాజులు తెప్పి యిచ్చిన ఘనత, మీ పార్టీలో ఉన్నటువంటి ఘనత ప్రజలకు చాటి చెప్పండి. ఈ హౌసులో ఫలానా కార్యక్రమం చేసినామన్నది యావత్ ప్రజానీకం తెలుసుకోవాలి. అనేక కార్యక్రమాలు మీరు చేస్తున్నవి వాస్తవం కాదని నేను చెప్పినది తప్పు అయితే I will take back my word. అట్లాంటి పరిస్థితి కాదు .... యింకా ఎన్నో వస్తున్నాయి. ఆరోపణలు – ఒకటి కాదు. ఈ ప్రభుత్వము అధికారములోనికి రాగానే హైదరాబాదులో ఫ్లడ్ గేట్స్ తెరిచారు అని అన్నారు. హైదరాబాదులో ఫ్లడ్ గేట్స్ తెరవడం ఏమిటి? నాగార్జునసాగరులో వాటరు లేక పవరు జనరేషను లేదు అని రోశయ్యగారు ఒక ప్రక్కన అంటూ ఉంటే – ఫ్లడ్ గేట్స్ తెరిచారో నాకు అర్థము కాలేదు. ఒక ప్రక్కన వాటరు లేకపోతే ఫ్లడ్ గేట్స్ తెరిచే సమస్య ఎక్కడ నుంచి వస్తుంది అని అనుకున్నాను. హైదరాబాదులో బారులు, హోటల్సు నిండి పోయినవి. అంతా నడుస్తున్నది. అటువంటి పరిస్థితి వచ్చింది. దానిని రెక్టిఫై చేసుకోవలసిన పరిస్థితి మీ మీద ఉన్నదని మనవి చేస్తున్నాను .....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నిరంకుశానికి ప్రజాస్వామ్యానికి అర్థే లేదా?

శ్రీ యం. రఘుమారెడ్డి:– నిరంకుశము, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నిరంకుశంతో వేసారని ప్రజలు ప్రజాస్వామ్యం వచ్చిందన్న ఆనందం వ్యక్తం చేస్తున్నారు హైదరాబాదు నగరానికి వచ్చి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– డబ్బు పట్టుకుని హైదరాబాదుకు వస్తున్నారు.

శ్రీ యం. రఘుమారెడ్డి:– లా అండ్ ఆర్డరు విషయంలో మీ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎక్స్‌ప్రెస్ చేసిన దాని విషయం గురించి ఆలోచిస్తే – ప్రజలకు శాంతి కావాలి. శాంతి లేకపోతే అభివృద్ధి ఎక్కడ నుంచి వస్తుంది? ఎప్పుడైతే మీ ప్రభుత్వం అధికారములోనికి వచ్చిందో శాంతికి స్వస్తి వచనాలు పలికారు. మీ పరిపాలనలో అశాంతి తప్ప శాంతి లేదు. బడాయిగడ్డలో గిరిజనులపై దాడి; నిన్న జరిగిన తాడిపత్రి సంఘటన వరకు అంతా అశాంతే. అత్మకూరు పరిస్థితి ఏమిటి? కుంటుకుర్తి పరిస్థితి ఏమిటి? నల్లగొండ పరిస్థితి ఏమిటి? నిన్న మొన్ననే తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి మల్లిఖార్జున రావును గుంటూరులో హత్య చేయడం జరిగింది. పోలీసులలో నిర్లక్ష్యత ఉన్న పరిస్థితి ఉంది. ఎక్కడ ప్రభుత్వము ఉంది. ఏ ఆఫీసులో ఏమి ఉంది. లా అండ్ ఆర్డరు ఉందని ప్రజానీకం అపూర్ధంలో ఉంది. ఎక్కడ న్యాయం ఉంది. హైకోర్టులో పిపి ల విషయంలో నియమ నిబంధనలు లేవా? ఏ నియమాన్ని పాటించలేదు. ఎక్కడా కూడా లా అండ్ ఆర్డరు లేదు. యిప్పటికే చాలామంది రౌడీలు, గూండాలు విచ్చలవిడిగా తిరుగుతున్నారు. గూండాల రాజ్యం అయింది. వీరందరిని ఒక కలము పోటుతో బయటకు విడిచి పెట్టారు. ఎన్నో హత్యలు, ఖూనీలు, మానభంగాలు చేసినా మమ్మల్ని ఎవరు ఏమీ చేయలేరు అనే ధైర్యము వీరికి వస్తుంది. ఇట్లాంటి సాంప్రదాయాన్ని ఎవరు హర్షించరు. ఈవాళ ప్రజలు ఏవిధంగా చేస్తున్నారనేది గమనిస్తారని మనవి చేస్తున్నాను. మా తెలుగుదేశం ప్రభుత్వములో యిద్దరు మంత్రులు శ్రీ కోడెల శివప్రసాద్, శివారెడ్డిగారు ఉన్నా – వారు ఏదో కేసులలో ఉన్నారంటే – వారి మీద తెలుగుదేశం ప్రభుత్వం కేసులుపెట్టినది. అదే కాంగ్రెసు ప్రభుత్వం ఆ టీమ్‌లో కోఆపరేటివ్ సొసైటీ వ్యవహారంలో చైర్మనుగా ఉన్నప్పుడు లాలూచీ అయినారని ఆరోపణలు ఉంటే ఆయననే సహకార శాఖామాత్యులుగా తీసుకుని మొత్తం సహకార శాఖ అప్పగించి ఏమైనా ఉంటే సర్దుబాటు చేసుకోమనే ఆలోచన సమ్మతంగా ఉందా?

గౌ. శాసనసభ్యులు:– ఆయన అప్పుడు పదవిలో లేరు.

శ్రీ యం. రఘుమారెడ్డి:– ఆయన మీద ఎంక్వరీ ఉన్న మాట వాస్తవం కాదా? అది లేదండి అంటే ఎట్లాగు? ఈ పోర్టుఫోలియో తీసుకునిపోయి ఆయనకే యిస్తే యిక ఎక్కడ న్యాయం జరుగుతుంది అనే విషయం ఆలోచించుకోవలసిందిగా కోరుతున్నాను. మన రాష్ట్రములో చాలా గ్రామాలలో ఉన్నటువంటి ప్రజానీకానికి త్రాగడానికి మంచినీటి వసతులు కల్పించాలని, అట్టడుగున ఉన్న బలహీన వర్గాలు, గిరిజనులకు, హరిజనులకు ఎక్కువగా యిండ్లను కట్టించాలని వారిని కోరుతున్నాను. అందరికంటే మిన్నగా ఉన్నటువంటి వ్యవసాయ కూలీల విషయంలో మినిమమ్ వేజెస్ విషయంలో వారికి న్యాయం కల్పించ వలసిందిగా కోరుతున్నాను. వీరి విషయంలో జరిగినటువంటి సదస్సులో పాల్గొన్నవారిలో

కొంతమంది రైతు సోదరులు పౌల్ట్రీని వ్యవసాయ వృత్తిగా ప్రకటించాలని ఆ సదస్సులో కోరడం జరిగింది. అక్కడ అందరం పౌల్ట్రీని వ్యవసాయ వృత్తిగా ప్రకటించాలని అనుకున్నాం. నీతిగా, నిజాయితీగా మంచిగా సత్ప్రవర్తన కలిగి ఉండాలని, శాంతి భద్రతలు కాపాడాలని కోరుతున్నాను. ఇటు నుంచి అపొజిషను నాయకులు మాట్లాడుతున్నప్పుడు ప్రతి విషయానికి మంత్రులు లేచి అడ్డు రావడం, మంచిది కాదు. పాయింట్ ఆఫ్ ఆర్డరు ఏనో, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషను ఏనో ఏ సభ్యుల్నైనా అధికార పక్షము నుంచి లేచినా తప్పు లేదు, ఏదో ఒకరిద్దరు మంత్రులే లేచి ప్రతి దానికి అష్టావధానం, శతావధానం చేస్తే ఎట్లాగు? అటు వైపు ఉన్న శాసనసభ్యులకు అవకాశం యివ్వాలి. అటువంటప్పుడు అక్కడ యం.యల్.ఏ లకు ఎక్కడ స్థానము ఉంది? తెలుగుదేశం పార్టీది నియంతృత్వము అన్నారు. దీనిని బట్టి మాస్తే మీది నియంతృత్వమా? మా పార్టీది నియంతృత్వమా? ఇన్‌కానిస్టెంట్ లేకుండా స్టేటుమెంట్ ఎప్పుడూ చేయరాదు. యిక్కడ హౌస్ జరుగుతూ ఉంటే ఎక్కడో ఖుతుబుల్లాపూర్‌లోను, ఏలూరులోను స్టేటుమెంట్లు యిస్తున్నారు. పాలసీ మాటర్సు అవుట్‌సైడ్ చేయకూడదని మనవి చేస్తున్నాను. మంత్రులకు ట్రైనింగు అవసరం? వారు మంచిగా నడిచే అవసరం ఉంది. అందుకు వారికి ట్రైనింగు కావాలి ...

గౌరవ సభ్యులు:– మీకు ట్రైనింగు యిస్తారు.

శ్రీ యం. రఘుమారెడ్డి:– నేను ట్రైనింగు తీసుకోవడానికి రెడీ, తెలియని విషయాలు నేను తెలుసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. ఏదో మంత్రులకే అవకాశం యివ్వకుండా అటువైపు సభ్యులకు అవకాశం యిచ్చే విధంగా ప్రవర్తించాలని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. చాలామంది అపొజిషను నాయకులు మాట్లాడుతూ లోకాయుక్త నియామకం గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఒకరికి బంధువైనటు వంటి వ్యక్తిని వేస్తే వారు ప్రజలకు ఏమి న్యాయం చేస్తారు? వారి వలన ఏమి న్యాయం జరగదు. ఫలానా వారు ఫలానా వ్యక్తి బంధువు అనే అపోహ ప్రజలలో కలుగుతుందని; ప్రజలకు న్యాయం జరిగే విధంగా మాడాలని యీ సందర్భంగా కోరుతూ అవకాశం యిచ్చినందులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్.వి. కృష్ణయ్య:– మిత్రులు శ్రీ యం. ఓంకార్‌గారు మాట్లాడుతూ మార్కజం, లెనినిజం గురించి మాట్లాడినారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సిద్ధాంతాలు గురించి మాట్లాడవద్దు.

శ్రీ యన్.వి. కృష్ణయ్య:– సిద్ధాంతాలు గురించి మాట్లాడడం లేదు. మేము ఒకే పార్టీలో ఉంటూ 1964 సంవత్సరములో సిపిఐ మితవాదాన్ని వీడి నేను ఓంకార్‌గారు సిపియం నుంచి బయటకు వచ్చినాము. వారి మార్క్సిజం ప్రపంచానికి ఎట్లాంటిదో ప్రజలు అర్థము చేసుకున్నారు. ఎర్ర జెండాని పట్టుకుని అపవిత్రం చేస్తూ భూస్వాముల, పెట్టుబడిదార్ల వారి కాళ్ల క్రింద వేసి తుడిచే ఈ విధానాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్:- వారు చెప్పదలచుకున్నది - చెప్పనివ్వండి - వారికి పూర్తి స్వేచ్ఛ ఉంది. నేను యిందాక చాలా జాగ్రత్తగా చెప్పాను. మార్కిజం, లెనినిజంను వారు రక్షించేవారు. యింకొకరు భూస్వాముల, పెట్టుబడిదార్ల కాళ్ల క్రింద ఉండేవారా? కాని భూస్వాముల కిరాయి హంతక ముఠాగా దిగజారడమన్నది క్షమించరానిదని నేను మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వాదోపవాదాలకు అస్కారం కాదు.

(ఇంటరప్షన్)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నిన్న ఈ రోజూ కూడా నిన్నటి ఎప్రాప్రియేషన్ బిల్లు మీద కానివ్వండి. సప్లిమెంటరీ డిమాండ్సు కూడా కలుపుకొని, మొత్తం మీద గౌరవ సభ్యులు పది మంది మాట్లాడారు. ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ విద్యాధరరావుగారు, తురుషోత్తమరావుగారు ఈ రోజు మొదలు పెట్టారు, రజబ్ అలీ గారు, రామయ్యగారు, కృష్ణయ్యగారు, విద్యాసాగరరావుగారు, వీరప్పగారు, ఎర్రంనాయుడుగారు, ఓంకార్‌గారు, రఘుమారెడ్డిగారు వీరందరూ కూడా ...

(ఇంటరప్షన్)

పెద్దల అనేక విషయాల గురించి ప్రస్తావించారు. ప్రధానంగా ఈ ప్రభుత్వము ప్రవేశ పెట్టిన బడ్జెటు గురించి సూచనలు చేశారు, విమర్శలు చేశారు. చాలా తక్కువ వుందనే మాట చెప్పారు. సప్లిమెంటరీ డిమాండ్సు గురించి స్పెసిఫిక్‌గా మాట్లాడుతారేమో అనుకొన్నాను. అది ఏ ఒక్కరూ కూడా దాని జోలికి పోలేదు. బహుశా ఒప్పుకొని వుంటారని అనుకొంటున్నాను. మౌనం అంగీకారమునకు సూచన. వీరందరికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

Sri P. Nageswara Rao:- We did not speak yesterday on Supplementary Demands because you are interested.

శ్రీ కె. రోశయ్య:- ఈ ప్రభుత్వానికి పేద వారిపట్ల, రైతుల పట్ల రైతాంగ సమస్యల పట్ల, రాష్ట్రాభివృద్ధి పట్ల, చాలా స్పష్టమైన ఆలోచన, అవగాహన వుంది. మేము చేపట్టుతున్న కార్యక్రమాలు రాష్ట్ర ప్రగతికి దోహదము కలిగిస్తాయనే విశ్వాసముతో మేము ఆ ఆలోచన చేస్తున్నాము. మేము బడ్జెటును ప్రవేశపెడుతున్నాము. ఒక సంవత్సరం వెయిట్ చేసి చూడండి. చూసిన తరువాత, ఇంత ప్రొవిజన్ చూపాము, కానీ చూపిన ప్రొవిజన్ ఖర్చు పెట్టలేదు ఫ్రెగా డైవర్ట్ చేశారు అని సంవత్సరం అంతానికి అడిగితే, దాన్ని ఎవరయినా అంగీకరిస్తారు. అట్లా కాకుండా, నూతన వివాహము చేసుకొని వచ్చిన వధూవరులను ఆశీర్వదించమని అంటే, ఒక వైధవ్యాన్ని పొందిన ఆవిడ, నీవు నాలాగే విధవలాగానే వీరకాలం వర్ధిల్లాలి అని అన్నదట. దయచేసి అలా ఆశీర్వదించకండి.

(నవ్వులు)

మా మిత్రులందరూ ప్రత్యేకంగా రఘుమారెడ్డిగారు ఒక మాట అన్నారు. మీరు ఎమోంట్ ప్రొవయిడ్ చేశారు విద్యుచ్ఛక్తి బాగానే వుంది; కాని ఖర్చు పెడతారనే విషయంలో నాకు నమ్మకం లేదని అన్నారు. మేకా సందేహం అక్కర లేదు. రు. 436 కోట్లే కాకుండా, శ్రీశైలం జలవిద్యుత్ పథకానికి ఇంకా 10 కోట్ల రూపాయలు మొత్తం రు. 445 కోట్లు ఖర్చు పెట్టి, అంతకు ముందు ఈ రాష్ట్రాన్ని అలముకొని, అంధకారబంధమైన చీకట్లను దూరం చేయటానికి ప్రయత్నం చేస్తానని స్పష్టంగా చెబుతున్నాను.

ఇండ్ల స్థలాలకు సంబంధించినంతవరకు తమకు తెలుసు. గత ప్రభుత్వము ఈ రాష్ట్రములో పేద వారికి, ఎక్కడయినా ప్రభుత్వ భూములలో వారు ఆక్యుపై చేసి వుండి, నివశిస్తూ వుంటే, ఏండ్లు జరిగినాకూడా, కనీసము వారికి పట్టాలు ఇచ్చే దానికి తయారుగా లేకుండా వచ్చింది. ఈ ప్రభుత్వము బాధ్యతలు తీసుకొన్న వెంటనే, మొదట చేసిన 2-3 తీర్మానాలలో మొదటి తీర్మానము ఏమిటంటే, ఎక్కడయితే ప్రభుత్వ భూములు వున్నాయో, ఖాళీ స్థలాలున్నాయో, అభ్యంతరం లేని జాగాలు అంటే ఏ స్కూళ్ళలో లేదా ఆసుపత్రులకో కేటాయిస్తే అటువంటివి కాకుండా, ఖాళీగా వున్న స్థలాలను ఇండ్ల కట్టుకొని వుంటూవున్న వారికి ఒక క్యాష్ డోల్ గ్రాము పెట్టి 3 మాసాలలో వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్నాము. అంతేకాకుండా, ఆ నిర్ణయానికి తోడుగా, పేద వారికి, ఇదివరలో కాంగ్రెసు ప్రభుత్వము ఈ రాష్ట్రములో పరిపాలన చేసినంతవరకు కూడా ఇండ్ల స్థలాల కోసము ప్రభుత్వభూములు చాలకపోతే, గ్రామ సీమల్లో వ్యవసాయ భూములు కావలసి వస్తే వాటిని కూడా తీసుకొని పంపిణీ చేస్తూ వచ్చేది. తెలుగు దేశం ప్రభుత్వము కూడా కొంత కాలము చేసింది. ఈ మధ్యలో వారు ఏమి చేశారంటే, ప్రయివేటు భూములు తీసుకోడానికి వీలు లేదని ఒక బ్లాంకెట్‌గా బ్యాన్ పెట్టి వెళ్లినారు. మన ప్రభుత్వము ప్రజల ఆమోదముతో బాధ్యతలను తీసుకొన్న వెనువెంటనే, పేద వారికి ఇండ్ల స్థలాల మీద పెట్టిన ఆంక్షను తొలగించాలని, ఎక్కడయితే అవసరముంటుందో, ప్రభుత్వానికి వున్న నిధులు, వనరులను మాసుకుంటూ, నిబంధనకు అడ్డు రాకుండా పేద వారికి ఒక క్రమ పద్ధతిలో ఇండ్ల స్థలాలను పంపిణీ చేసే ఒక అవకాశానికి వీలు కల్పిస్తూ, ఈ ప్రభుత్వము తీర్మానము చేసింది. 1989-90 బడ్జెట్‌లో ప్రభుత్వము గతములో రు. 3 కోట్ల మాత్రమే భూములను అక్వయిర్ చేయడం కోసము వీకర్ సెక్షన్స్‌కు ప్రొవయిడ్ చేస్తే, ఈ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది ఏ మాత్రము చాలదనే భావంతో మా ప్రభుత్వము బాధ్యత తీసుకున్న తరువాత ఈ 3 మాసాలలో పరిస్థితిని మదింపు చేసి, మరో 6.34 కోట్ల రూపాయలు ఇవ్వాలని మీ ముందు సప్లిమెంటరీ డిమాండ్సులో పెట్టడం జరిగింది. 3 కోట్ల రూపాయలు సంవత్సరము మొత్తానికి పెడితే, అది చాలదనే భావనతో మరొక 6.34 కోట్ల రూపాయలు అంటే, మీరు యాడాదికి మొత్తం పెట్టిన డబ్బుకు రెండు రెట్లు ఒక క్వార్టర్లు కోసమే ఈ ప్రభుత్వము పెట్టింది. నెక్స్ట్ ఫయినాన్సియల్ బడ్జెట్‌లో కూడా 1990-91 లో కూడా భూముల సేకరణ కోసము పేద వారికి ఇండ్ల కోసము 11 కోట్ల రూపాయలు ప్రొవయిడ్ చేయడం జరిగింది. కొందరు మిత్రులు అది చాలదని అన్నారు. నేను వారితో మన:పూర్వకంగా అంగీకరించడానికి తయారుగా వున్నాను. వున్నటువంటి ఆర్థిక వనరుల దృష్ట్యా, ఎంతో పెట్టాలని వున్నప్పటికీ రు. 11 కోట్ల మాత్రమే ప్రొవయిడ్ చేయగలిగాము తప్ప,

మనసులో లేక కాదు. కంపారిటివ్‌లీ 1989-90 లో ఆ ప్రభుత్వము కేవలం రు. 3 కోట్లు ప్రొవయిడ్ చేస్తే, ఈ ప్రభుత్వము 6.34 కోట్ల రూపాయలు ప్రొవయిడ్ చేసింది. ఈ విధంగా గత ప్రభుత్వము కంటే ఎక్కువ ప్రొవయిడ్ చేస్తే, ఈ ప్రభుత్వాన్ని పట్టుకొని పేద వారిపట్ల శ్రద్ధ లేదు, మాకు చాలా శ్రద్ధ వుంది అని చెబితే ఎవరు నమ్ముతారు? వాస్తవాలను తెలిసిన వారెవరూ నమ్మరు. అంతేకాకుండా, మిత్రులు కొందరు మాట్లాడుతూ, ఎన్నెన్నో చెప్పారు. ఓల్డేజి పెన్షన్, విడో పెన్షన్‌కు డబ్బు కేటాయించలేదని అన్నారు. అలాగే ల్యాండ్‌లెస్ హూర్‌కు ఏమి ఇస్తున్నారని అడిగారు. మా బడ్జెటులో ఉపాధ్యాయుల గురించి ప్రస్తావన లేదని అన్నారు. తమరికి తెలుసు. ఇది 45 పేజీల బడ్జెటు. ప్రతిసారి చాలా కాలంగా కొనసాగుతున్న పథకాలు – అందువల్ల ప్రతియొకటి ప్రత్యేకంగా మెన్షన్ చేయలేదు. అందువల్లనేతప్ప, ఈ ప్రభుత్వానికి బలహీనవర్గాల పట్ల ఆదరణ లేకపోవడం గాని, లేదా మమకారం లేకపోవడం కాని లేదు ఓల్డేజి పెన్షన్ కోసము 1989-90 లో రివైజుడు బడ్జెటు 7.31 కోట్లు ప్రొవయిడ్ చేశాము. 1990-91 లో ఒక రూపాయి కూడా తక్కువ కాకుండా, – పోనైతే ఇంకా ఎక్కువ ఇవ్వాలని వున్నామని పదే పదే మనవి చేస్తున్నాను. మనకున్న కన్‌స్ట్రయింట్స్ అన్నీ పెట్టుకొని 7.31 కోట్ల రూపాయలు ప్రొవయిడ్ చేశాము. విడో పెన్షన్ రివైజుడు ఎస్టిమేట్స్ రు. 3.25 కోట్లు వుంటే, అలాగే 3.25 కోట్లు ప్రొవయిడ్ చేశాము. ల్యాండ్‌లెస్ లేబరుకు రు. 17.37 కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రివైజుడు ఎస్టిమేట్స్ వుంటే, దానికి తగ్గకుండా రు. 17.35 కోట్లు వచ్చే ఫయినాన్సియల్ ఇయర్‌కు ప్రొవయిడ్ చేశాము. వ్యవసాయం మీద మమకారం లేదని మిత్రులు రఘుమారెడ్డిగారు తదితరులు అన్నారు. వ్యవసాయాన్ని బాగా తెలిసిన, లేదా ఆ సమస్యలో బాగా పరిచయం వున్న పెద్దలు ఈ ప్రభుత్వానికి వ్యవసాయం మీద శ్రద్ధ లేదని, మాటలు కోటలు దాటుతున్నాయి గాని, చేతల్లో ఏమీ చూపలేదని అన్నారు. అది ఏమాత్రం సత్యమ్మెంది కాదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, తమకు తెలియనిది కాదు. ఇరిగేషన్ సౌకర్యాల కోసం ఆదలో ప్రభుత్వం పెడుతూ వచ్చినటువంటి మోతాదుకంటే కూడ హెచ్చుగా 350 కోట్ల రూపాయలు ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తే అది రైతాంగానికి పరోక్షంగా సహకారం కాదా అని నేను మనవి చేస్తున్నాను. అలాగే విద్యుచ్ఛక్తి కొరతతో ఈ వేళ రాష్ట్రంలో రైతు వ్యవహారం దెబ్బ తిని పోతూ ఉంటే ఫిగిలిన వర్గాల వారు కూడా నానా ఇబ్బందులకు గురి అవుతూ ఉంటే అత్యంత అధిక మొత్తంలో ఎంతో స్వాధాన్యత ఇచ్చి 436 కోట్ల రూపాయలు 1990-91 వార్షిక ప్రణాళికలో విద్యుచ్ఛక్తి కోసం కేటాయించి అది పరోక్షంగా వ్యవసాయానికి అందేది కాదా, వ్యవసాయానిక ప్రోత్సాహం కాదా దయచేసి కొంచెము ప్రశాంతమ్మైనటువంటి మనస్సుతో నిష్కల్మషంగా, ఏదో మీమీద రాళ్లు వేయాలి అని రెండు మాటలతో అనేటటువంటి దానితో కాకుండా ఆలోచించమని మనవి చేస్తున్నాను. అంతేకాదు, గతములో అగ్రికల్చర్ అండ్ ఎల్లెడు సర్వీసెస్‌కి 1989-90 లో 42 కోట్ల 25 లక్షల రూపాయలు ప్రొవైడు చేయడం జరిగింది. అధ్యక్షా, దీనిలో ఖర్చు పెట్టింది ఎంత? 28 కోట్ల 25 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. మిగిలినటువంటిది 14 కోట్ల 69 లక్షల రూపాయలు కమిటెడ్ ఎక్స్‌పెండిచరుగా మిగిలిపోయింది నెక్స్‌టు ఇయర్‌కి వచ్చేసరికి 42.25 కి 14.69 కలిపితే రు. 56 కోట్ల 94 లక్షలు అవుతుంది. ఈ సంవత్సరం 1989-90లో ప్రొవైడు చేసింది అధ్యక్షా, నేను కరెక్టు చేసుకున్నాను –

60 కోట్ల రూపాయలు ఖాళ్చెడు చేశారు. నేను వ్యవసాయానికిగాని, లేదు ఇర్రిగేషనుకి గాని తమకు తెలుసు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 290 కోట్లు మాత్రమే ఖాళ్చెడు చేస్తే నెక్స్ట్ ఫైనాన్షియల్ ఇయర్‌లో మేము ఏర్పాటు చేసింది 350 కోట్ల 40 వేల రూపాయలు చేశాము. అది కాకుండా కమిటెడ్ ఎక్స్‌పెండీచరు ఈ సంవత్సరం మిగిలిపోయింది కోటి 80 లక్షలు కూడ కలుపుకుంటే 351 కోట్ల 12 లక్షల రూపాయలు అవుతుంది. అలాగే అధ్యక్షా, పవరు కోసము నేను ఇందాక మనవి చేశాను. ఈ సంవత్సరం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది రివిటలైషన్ అయినప్పటికి కూడ 235 కోట్ల 41 లక్షలు మాత్రమే ఖాళ్చెడు చేస్తే నెక్స్ట్ ఫైనాన్షియల్ ఇయరులో రూ. 446 కోట్ల 45 లక్షలు కమిటెడ్ స్పిల్ ఓవర్ వర్కు క్రింద మరొక రూ. 35 లక్షలు కలిపితే రూ. 446.80 కోట్లు ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షా, అంతేకాదు, నా మిత్రులు ఒక మాట చెప్పారు. రాయలసీమ వారిని చూసి అయ్యో రాయలసీమ వారికి మీరు ఏమీ ఏర్పాటు చేయలేదు, రాయలసీమ అని మీరు ఎంతో పెద్ద పెద్ద ఉపన్యాసాలు చెప్పారు, వారిని చూస్తే మీకు విచారం వస్తుంది అని రాయలసీమ ప్రాంతానికి వెళ్ళి ఒక తెలుగుదేశం నాయకుడు స్టేటుమెంటు ఇచ్చారు. తెల్లవారి ఇక్కడికి వచ్చేసరికి తెలంగాణా ప్రాంతం మిత్రులు అంతా కూడ ఏమయ్యా నీసంగతి ఏమిటి నువ్వు ఏదో స్టేటుమెంటు ఇచ్చావట అంటే ఆగు ఆగు 11 గంటలకు ప్రెస్ మీట్ పెడుతున్నాము అని తెలంగాణా ప్రాంతానికి చాల అన్యాయం జరిగిపోయింది అని ఒక స్టేటుమెంటు ఇచ్చాడు. స్టేటుమెంటువల్ల ఈ మాటల వల్ల వరిగేది కాదు. అధ్యక్షా, గతములో మీడియం ఇర్రిగేషన్ కోసం రాష్ట్రం మొత్తం మీద ఒక 1990–91వ ఆర్థిక సంవత్సరంలో 24 కోట్ల రూపాయలు ఖాళ్చెడు చేస్తే దానిలో రాయలసీమ ప్రాంతానికి 7 కోట్ల 10 లక్షల రూపాయలు మీడియం ఇర్రిగేషన్ పద్దుల క్రింద కేటాయించడం జరిగింది. అంతేకాకుండా గౌరవనీయులు అయినటువంటి వీరప్పగారు చెప్పారు. అనంతపూర్ జిల్లాకి ప్రత్యేకమైనటువంటి సమస్యలు ఉన్నాయి. కరువు వస్తుంది ఒక కంట కనిపెట్టి ఉండండి, కరువు జిల్లా ఎక్కడ చూసినా ఇబ్బందులు ఉన్నాయి అనే మాట చెప్పారు. మడ్డిలేరు ప్రాజెక్టు కోసం అధ్యక్షా, 1988లో జి.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. రూ. 3 1/2 కోట్లు ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడ ఇవ్వడం జరిగింది. దానికి గాను 1990–91లో ఒక 50 లక్షల రూపాయలు కూడ ఖాళ్చెడు చేయడం జరిగింది. అంతే కాకుండా మైనర్ ఇర్రిగేషన్ కోసం రాష్ట్రం మొత్తం మీద ఒక్క 1990–91లో 6 కోట్ల 30 వేల రూపాయలు ఖాళ్చెడు చేయడం జరిగితే దానిలో నుంచి పెద్దపల్లి స్కీమ్, అనంతపూర్ జిల్లాలో ఉన్నది. 50 లక్షల రూపాయలు దానికోసం ఖర్చు పెట్టేదానికి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా దానివల్ల 4,250 ఎకరాల ఆయకట్టు వ్యవసాయానికి అనువుగా వచ్చేదానికి వీలు ఉంటుంది. ఆ పెద్దపల్లి స్కీము టోటలు కాస్టు 379.24 లక్షల రూపాయలు అవుతుంది; అనే మాట కూడ నేను మనవి చేస్తున్నాను. అలాగే అధ్యక్షా, అన్ని పరిస్థితులను కూడ సమాదరణగా చూడాలి. అన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా పెనుకబడినటువంటి ప్రాంతాలలో ఏవైతే ఉన్నాయో కరువు కాటకాలతో సతమతమవుతున్నటువంటి ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో, వాటి అన్నిటికి కూడ ప్రత్యేకమైనటువంటి శ్రద్ధని ఏర్పాటు చేయాలి అనేటటువంటి ఆలోచన కూడ ఈ ప్రభుత్వం చేసింది అనేటటువంటి మాట కూడ నేను అధ్యక్షా, ఇది మాత్రమే కాదు. లా అండ్ ఆర్డరు గురించి మాట్లాడారు. మరి అనేకమైనటువంటి ఇతర సమస్యల గురించి కూడ మాట్లాడారు.

అధ్యక్షా, శాంతి భద్రతలు అనేటటువంటి మాట ఒక రోజుకి ఒక రోజు మార్పులు వస్తూ యవిగాని, తెల్లవారే సరికి ఏదో గారడీ చేయగలుగుతాము అని కాని, చేస్తాము అని గాని చెప్పినటువంటి వారము కాదు. ఒకటి మీ దృష్టిలో పెట్టుకోవాలి. నిన్నటి పరిస్థితి ఏమిటి, ఈ రోజు పరిస్థితి ఏమిటి, మొన్నటి పరిస్థితి ఏమిటి, ఈనాటి పరిస్థితి ఏమిటి అని కంపేరిటీవ్‌గా చూసుకుని, మెరుగుగా ఉందా, లేదా, నానాటికి దిగజారి పోతుందా, అని చూసి ఆలోచించి సూచనలు గాని, విమర్శలుగాని చేస్తే నేను సంతోషపడతాను అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, తమకి తెలుసు, సభ్యులందరికి కూడ తెలుసు. అలాగ కాదు. 1982 వరకు ఉన్నటువంటి లా అండ్ ఆర్డరు ఏమిటో – 1983, 1984, 1985, 1986, 1987 1988, 1989 వరసనే హిమవత్ పర్వత శిఖరాలలాగ మెల్లగా మెల్లగా పెరిగి ఆకాశానికి అంటే కూర్చుంటే లా అండ్ ఆర్డరు అంతగా దిగజారిపోతే ఒక 1982 పెద్దలు అందరూ కూడ చెప్పారు. ఒక అబలపైన అత్యాచారము జరిగితే ఎవర్నైనా ఎక్కడైనా ఏ దుర్మార్గుడు అయినా ఇలా చెయ్యి వేస్తే వాడి చెయ్యి నరికేస్తాను, వాడి గుడ్లు పీకేస్తా, వాడి మొండెము నరికి చెల్లో నీకాళ్లముందు వేస్తాను అంటే పాపము అడవాళ్లంతా నమ్మి వారికి ఓట్లు వేయడం జరిగింది. అధ్యక్షా, ఏమి అయింది? 1982వ సంవత్సరంలో ఈ రాష్ట్రంలో 239 మంది మహిళలపైన అత్యాచారాలు జరిగినట్టుగా ప్రభుత్వం లెక్కలు సూచిస్తూ ఉంటే అధ్యక్షా, 1983లో పట్టాభిషేకం అయినప్పటినుంచి పరిస్థితి అండి. రోజుకి ఒకటి 385. 1984 వచ్చేసరికి 413, 1985 వచ్చేసరికి 495, 1985 వచ్చేసరికి 695. అంటే రోజుకి ఇద్దరు బలికావలసిందే. ఇలాగ పెరుగుతూ ఉన్నాయి. చరిత్ర ఇంత వెనుక పెట్టుకుని నువ్వు ఏమి చేస్తున్నావు, లా అండ్ ఆర్డరు నువ్వు ఏమి చేస్తున్నావు, లా అండ్ ఆర్డరు నువ్వు ఏమి చేస్తున్నావు అంటే ఏమి చెబుతాను, ఆగు చెబుతా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీరు టేబిల్ మీద పెట్టమనండి. ఇప్పుడు వారు వచ్చిన మూడు నెలలలో ఎట్లా ఉన్నదో.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విద్యాసాగరరావుగారు ఫిగర్స్ టేబులు మీద పెట్టమంటున్నారు. పెట్టిస్తాము.

శ్రీ కె. రోశయ్య:– విద్యాసాగరరావుగారికి చెప్పేది ఒకటే. మూడు మాసాలకే కన్‌క్లూడు చేయవద్దు. మరొక మూడు మాసాలు ఆగి మీరు లెక్కలు చెప్పండి. ఒక ఆరు నెలలు తీసుకోండి. సంవత్సరం తీసుకోండి.

అధ్యక్షా, రెండు మూడు ప్రధానమైనటువంటి విషయాలను ఇక్కడ ప్రస్తావన చేయడం అవసరం. ఒకటి, పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా బలహీన వర్గాల వారికి ఇళ్ల నిర్మాణం చేసే సందర్భంలో కూడ పదే పదే గౌరవనీయులైనటువంటి సభ్యులు ఆందోళన పూర్వకంగా చెబుతూ వచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత తగ్గుతూ ఉంది, మీరు ఏర్పాటు చేసిన సంఖ్య చాలదు, ఇంకా పెంచండి అనేటటువంటి మాట అంటున్నారు. అధ్యక్షా, వారి ఆందోళనని నేను అర్థము చేసుకోగలను. వారు ఇంకా పెంచాలి అనేటటువంటి కోరికకి నా వరకు నాకు గాని ప్రభుత్వానికి గాని పేచీ ఏమీ లేదు. కాని ఇక్కడ మరల అదే వస్తుంది. ఉన్నటువంటి పిండితో రొట్టె చేయవలసి వస్తే ఎంత మనస్సు ఉన్నా

ఎంత ఉదారముగా చేయాలి అన్నా చేయలేకపోతున్నాము. అధ్యక్షా, ఏర్పాటు అని అంటే కేవలం అంకెలు ప్రకటన ఒకటే కాదు. కేవలం ఈ సంవత్సరం కూడ మేము చెప్పినటువంటి మాట కాకుండా ఇంకో లక్ష కూడ కలిపి లక్షా 75 వేల ఇళ్లు నిర్మాణం చేస్తామని పునాదులు వేసి ఆ డబ్బుతో వెళ్లి పోతే ఏమ్మైనా జరుగుతుందా? గత రెండు మూడేళ్లలో ఏమి జరిగిందన్నది ప్రభుత్వ లెక్కల పూర్వకంగా దయచేసి పరిశీలన చేయండని కోరుతున్నాను. 1987–88వ సంవత్సరములో.....

(ఇంటరప్షన్స్)

నేను గవర్నమెంట్ ఫిగర్స్ చెప్పడం మొదలుపెడితే మీకు ఇంత ఆగ్రహం, భయం అయితే ఎట్లా కొంచెం ఓపిక పట్టండి. 1987–88వ సంవత్సరంలో 1.52 లక్షల ఇళ్లు కడుతున్నామని ప్రకటన చేసి దానికి కావలసిన మొత్తం రూ. 53,38,50,000 అయితే బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసినది కేవలం రూ. 26.66 కోట్లు మాత్రమే. అలాగే మరు సంవత్సరం 1,48,940 ఇళ్లు మాత్రం టేకప్ చేశారు, కొన్ని పునాదులు, కొన్ని త్రవ్వకాలు పూర్తి అయినవి – వాటి సంఖ్య సగానికి సగం కూడాలేదు. అలాగే 1988–89లో కూడా 1,72,500 ఇళ్లు కడతామని ప్రకటించారు. దానికి అంచనా రూ.64,57,90,000 కావాలి. కాని దీనికి బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసినది రూ. 26.98 కోట్లు. అందువల్ల నేను మనవి చేసేది మేము కూడా ఆ పద్ధతిని అనుసరించడం ఇష్టంలేక చేయగలిగింది ఏదో చేస్తాము, లేనిదేదో మావల్ల కాదు. ధైర్యంగా, అయ్యా, మాకు ఉన్న పరిస్థితి – ఇదిగో ఈ సంవత్సరం ఇంత మాత్రమే చేయబోతున్నామని నేను మరీ మరీ చెపుతున్నాను. మేము బడ్జెట్‌లో ఏదైతే ప్రొవైడ్ చేశామో దానిలో ఆఖరు రూపాయివరకు పేదవారి సౌకర్యం కోసమే, ఇళ్ల నిర్మాణం కోసమే ఖర్చుపెడతాము. సాధ్యమైతే అదనపు వనరులు సేకరించగలిగినప్పుడు వాటిని పేదవారి కోసము కేటాయిస్తామనే మాట మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇందాక మీత్రులు ఒక మాట చెప్పారు. రూ. 350 మించి ఆదాయం ఉంటే వారు పేదవారు కాదు – ఎక్కడైనా ఉన్నారా – భార్యాభర్తలు సంపాదించుకుంటున్నారు. ఇది మేము పెట్టిన నిబంధనా? మహానుభావులు 1983లో మీరే పెట్టారు. ఈ నిబంధన మీరు మార్చకపోతే ఎట్లా అని ఒక మాట అడగవచ్చు. కాకపోతే మీరు వచ్చి మూడు నెలలయింది అనాడు చేసిన చట్టాన్ని మార్చవచ్చు అని ఒక మాట అడగవచ్చు. మీరు ఎందుకు రివైజ్ చేయలేదని అడిగితే అర్థం ఉంది కాని రూ. 350 నెలసరి ఆదాయం అని మీరు 1983 నుంచి రాష్ట్రములో అమలు చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

వారందరూ మాట్లాడుతూ ఉంటే నేను సిన్న, ఈవేళ ఎంత ప్రశాంతముగా నోట్ చేసుకున్నానో మీడండి. కొన్నిసార్లు కొన్ని సత్యాలు కొంచెము కటువుగా ఉంటాయి. కాస్త వాస్తవం చెపితే మీకు ఇబ్బందికరంగా ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మరొక ప్రధానమైన అంశం ఇక్కడ లేవనెత్తబడింది. ఈ ప్రభుత్వం కొత్తగా వచ్చిన తరువాత బియ్యమే కాకుండా బియ్యానికి తోడుగా – బియ్యం షష్ఠకం సక్రమంగా అమలుపరచడం లేదనే ఆరోపణ వచ్చింది. ఏదో మీరు దానికి మార్పు చేస్తున్నారు అనే మాట చెప్పారు. మీరు గోధుమలు కూడా పెడుతున్నారు అనే మాట అన్నారు. అధ్యక్షా, ఇది గవర్నమెంట్ మెమో నెం. 32428 – సివిల్ సప్లయిస్/4/84-1, తేదీ. 18-6-1984. దయచేసి గుర్తుపెట్టుకోమనండి. గౌరవనీయులైన నాగేశ్వరరావుగారికి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. విద్యాసాగరరావుగారికి కూడా గుర్తు చేస్తున్నాను. 18-6-1984లో ప్రభుత్వంలో ఎవరు ఉన్నారో మీరు గుర్తుకు తెచ్చుకోండి. వారు ఇచ్చిన ఉత్తరువు వదిలి పినిపిస్తాను. "All the Collectors are informed that with the introduction of rice supply @ Rs. 2 per Kg. the demand for wheat has come down and it is considered that it is not desirable development. It is therefore necessary that consumption of wheat has to be popularised so that atleast to certain extent that the pressure on rice which is heavily subsidised can be got reduced. Instructions have already been issued to explore the possibility of popularising consumption of wheat. Now, in the interest of fuller utilisation of wheat allotted to the State, it is considered that wheat could be linked up with the supply of rice through the public distribution system along with the rice compulsory.....

(Interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇర్రిలవెంట్.....

శ్రీ కె. రోశయ్య:– ఇదెక్కడి న్యాయం. అది చాలదని 5-7-1984వ తారీఖున మరొక ఉత్తరువు కూడా ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. దానిలో మిగతాది అంతా రీయిటరేట్ చేస్తూ లాస్ట్ పేరాలో ఏమి చెప్పారంటే "In view of the need for implementation of the above instructions scrupulously and effectively, all the Collectors and Chief Rationing Officers etc., are requested to issue strict instructions for implementation scrupulously and also give wide publicity for popularising consumption of wheat." అధ్యక్షా, మేము చేసిన నేరం ఏమిటో చెప్పమంటారా – రామారావుగారు, చంద్రబాబునాయుడుగారు, రఘుమారెడ్డిగారు – వీరంతా శ్రద్ధగా ఆలోచించి ఇది బలవర్ధక ఆహారం అనుకొని వీటిను పాపులర్నెడ్ చేయాలనుకొన్నారు. మనము కూడా ప్రతిదీ వారు చేసినది పెడ్డ పని అనడం మా ఇష్టం కాదు, మా అభిమతం కాదు, కొన్ని మంచి పనులు చేస్తున్నారు – అలాగ మేము ఒక్కటే అనుకున్నాము, ఇది ఏదో మంచి పనే పెట్టారు, దీనిని మనము కొనసాగిద్దాము, దీనిని మార్పు చేద్దాము అనుకున్నాము తప్ప మేము ఏదో పేసినట్లుగా ఇక్కడికి వచ్చి మామీద నింద వేయడం,

మామీద రాళ్లు వేయడానికి పూనుకోవడం, ఇది ఏమాత్రం సబబు కాదు, ధర్మం కాదు, న్యాయం కాదు, ఇది హేతుబద్ధమైంది కాదని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– చేసిన దానిని ధైర్యముగా ఒప్పుకోవాలి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, మరొక గౌరవనీయులైన మిత్రులు విద్యాసాగర రావుగారు చెప్పారు. బహుశా కృష్ణయ్యగారు కూడా అని ఉంటారని అనుకుంటున్నాను – నాకు గుర్తులేదు. బ్లాక్‌మనీ అన్‌ఎర్త్ చేసేదానికి ప్రయత్నం చేయాలనే మాట చెప్పారు. ఇది చిరకాలంగా ఉన్నటువంటి మాట. ప్రతి ఒక్కరూ కూడా మాట్లాడుతున్న మాటే. ఇప్పుడే కాదు, కేంద్రములో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్న రోజులలో కూడా అన్నాము. ఈవేళ కూడా అది అనడం కొనసాగుతోంది. ఏమైనప్పటికి ఈ సూచనైతే మంచిదే కాని ఇది ఆచరణలో రాష్ట్ర పరిధిలోకి వచ్చే వ్యవహారం కాదు. కేంద్ర ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం, దీనికి తగినటువంటి చర్యలు తీసుకోవాలి. విద్యాసాగరరావుగారు చెప్పడం, చంద్రబాబు నాయుడుగారు చెప్పడం – మేము కూడా ఒక రాష్ట్ర ప్రభుత్వంగా కేంద్రాన్ని కొన్ని చర్యలయినా తీసుకొని ఇది ఏదైనా బాగు చేయండని, పరిస్థితిని మార్పు చేయండని అనే మాట తప్పకుండా కోరుతున్నామని నేను మనవి చేస్తున్నాను. నేను కాగితాలు చూడకుండానే సమాధానాలు చెప్పడానికి అలవాటు పడ్డాను. కాని సమాధానం చెప్పలేదని అంటారేమోనని చూసి చెపుతున్నాను.

ఇక మిత్రులు విద్యాసాగర్‌రావుగారు మంత్రులంతా ఆస్తుల ప్రకటన చేస్తే హర్షిస్తారేమోనని అనుకొన్నాను. ఇదివరకు వున్నవారు ఊరికే మాటలు చెప్పి కాలక్షేపం చేశారు, యూ హేవ్ మేడ్ ఎ గుడ్ బిగినింగ్ అని అంటారేమో అనుకొన్నాను. మంత్రులంతా స్పష్టంగా ప్రకటించారు. మంత్రులన్న తరువాత వారికి కూడా కుమారులు వుంటారు, భార్యలు వుంటారు, బంధువులు వుంటారు. నా ఆస్తి వివరాలు మీ దగ్గర వున్నాయి, ఆ వివరాలు చూసి నేను ఏదైనా దాచిపెడితే తప్పకుండా మీరు రెయిజ్ చేయవచ్చు. దానికి నేను గాని, మరొకరుగాని సమాధానం చెప్పవలసిన అవసరం వుంటుందని మనవిచేస్తున్నాను. మంత్రులైన తరువాత కుటుంబాలు రావు. వారికి అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు, బంధువులు వున్నట్లే మాకూ వుంటారు, అందరికీ వుంటారు. ఫలానాది దాచిపెట్టారని స్పష్టంగా చెపితే సంతోషిస్తాను. ఇక ఈ సందర్భంలో కొన్ని మాటలు చెప్పవలసి వుంది. వారు శాసనసభ సాంప్రదాయాల గురించి చెప్పారు. ఆర్థిక మంత్రిగా వున్న రోశయ్యగారు గిన్నిస్ బుక్‌లోకి ఎక్కారని ఒక మిత్రులు చెప్పారు. నేను అంతగా చదువుకోలేదు, అలాంటిది ఏమైనా ఉంటే మీకు దరఖాస్తు పెడతాను, నా పేరు దానిలో వ్రాయించండి అని కోరుతున్నాను.

(నవ్వులు)

శ్రీ పి. నాగేశ్వరరావు:– వుయ్ విల్ కన్సిడర్ హిజ్ కేస్.

శ్రీ కె. రోశయ్య:– గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు నెం. 2 విద్యాధరరావు గారు మాట్లాడుతూ రోశయ్యగారి ఉపన్యాసం ఎక్స్‌పెండ్ అయింది అన్నారు. వారు అలా అని ఎక్కువ సేపు కూడా కాలేదు, అరగంట సేపు వారుచేసిన అనుచితమైన ప్రసంగాన్ని పైనుంచి క్రింది వరకు అడ్డంగా కొట్టి అవతల పారవేశారు తాము. నువ్వటయ్యా నాకు చెప్పేది? ఇందాకా రఘుమారెడ్డిగారు తన మాట ఒక్కటి కూడా రాలేదు అన్నారు. అది అనుచితమని తాము తీసిపారవేశారా లేదా? నేను అందరికంటే గర్వంగా చెప్పగలను. మిత్రులు శివరామరాజు, నాగేశ్వరరావుగారికిగాని – అనేక మందికి తెలుసు. రమారమి 17 సంవత్సరాలపాటు నేను శాసనమండలిలో వుండి ఎన్నో ప్రసంగాలు చేసినా ఒక్క మాట కూడా తీసివేయించుకోలేదు. కాని ఇక్కడికి వచ్చాక మీ సాహచర్యంతో, ఈ మహానుభావులు నిత్యం అనుసరిస్తున్న పద్ధతులవల్ల – ఆరు నెలలు స్నేహం చేస్తే అటువారు ఇటు, ఇటువారు అటు అవుతారట. అలా మీ మధ్యలో కూర్చోవడం మొదలుపెట్టాక ఇంకా ఏం వస్తాయండి?

(అంతరాయము)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, he is insulting the Assembly.

(Interruptions)

శ్రీ కె. రోశయ్య:– వారు మాట్లాడినప్పుడు నేను వింటూ కూర్చున్నాను. అలాగే నేను చెప్పేది కూడా వినాలి. శాసనసభలో ప్రభుత్వపక్షం, ప్రతిపక్షం లేక మధ్యలో వున్నవారు అనే మాట కాకుండా అన్ని పక్షాలవారం కలిసి తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం వుందన్న మాటతో నేను నూటికి నూరుపాళ్లు ఏకీభవిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసనసభకు దేశ చరిత్రలో ఇంతవరకు ఒక గౌరవం వుంటూ వచ్చింది. ఆ గౌరవాన్ని పెంపొందించుకోవలసిన అవసరం వుందని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. మనకు కొన్ని నిబంధనలు వున్నాయి. నేను ఈ సభలో లేకపోయినా, ఎగువ సభలో వున్నప్పటికి కూడా ఇక్కడ దూరంగా కూర్చుని వింటూ, చూస్తూ కొన్ని అనుభవాలు చూస్తూ వచ్చిన వాణ్ణి. మనందరం కలిసి ఆలోచించి ఒక క్రమ పద్ధతిలో సభను నడుపుకొందాం. ఏ సబ్జక్ట్‌ను అయినా రెయిజ్ చేయడానికి ఒక ప్రొసీజర్ వుంటుంది; తప్పకుండా ఆ ప్రొసీజర్ ప్రకారం సభను నడుపుకుందామని మనవిచేస్తున్నాను. గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు రామారావుగారి పట్ల గాని, ఉప నాయకుడి పట్ల గాని, మిగిలినవారి పట్లగాని ప్రభుత్వపక్షానికి సంపూర్ణమైన గౌరవ మర్యాదలు వున్నాయి తప్ప మేము ఎప్పుడూ పొరపాటున కూడా వారిని అగౌరవంగా చూడడంగాని, చూడాలనే ఆలోచనగాని మాకు లేదని మనవిచేస్తున్నాను. నిన్న వారు 2, 3 రకాల ఛార్జెస్ చేయడం జరిగింది అన్నారు. 'వైట్ పేపర్' విషయం చెప్పారు. నేను ఏమాట చెప్పినా తగు సాక్ష్యాధారాలతో మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నాను తప్ప మీమీద ఛార్జ్‌షీట్ పెట్టడంలేదు. 1989–90లో కానివ్వండి, 1988–89లో కానివ్వండి ఎకౌంట్స్ గురించి ప్రస్తావన చేసినప్పుడు చాలా స్పష్టంగా.....

(అంతరాయము)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారికి పెద్ద వాక్చాతుర్యం వుంది. చాలా సమర్థుడైన వక్త. రేపు ఫైనల్ బడ్జెట్ మీద సమాధానం చెప్పేటప్పుడు అన్ని విషయాలు చెప్పవచ్చు. ఇది ఎప్రాప్రియేషన్ బిల్లు కాబట్టి కొంచెం కుదించండి.

శ్రీ కె. రోశయ్య:– ఉతకాల్సిందంతా ఉతికి ఈ వేళ నేను మాట్లాడుతుంటే అమ్మో, నిజం జనానికి తెలిసిపోతుందేమోనని పెద్దలు వెంకటేశ్వరరావుగారు ఇట్లా అంటే ఎట్లా? వారు చెప్పినప్పుడు నేను విన్నాను కాబట్టి నేను చెప్పేది కూడా వినాలి. 1988–89, 1989–90లోగాని పబ్లిష్‌డ్ డాక్యుమెంట్ నుంచి తీసుకొన్న అంకెలు చెప్పాను, వాటిలో ఒక్కటి కూడా పొరపాటు లేదని చెప్పాను. గౌరవనీయులైన విద్యాధరరావుగారు ఏమన్నారు అంటే 1988–89 తాలూకు ఎకౌంట్స్ మీ దగ్గరకు వచ్చాయా, లేదా? బేస్‌డ్ ఆన్ ఎకౌంట్స్ చెప్పకుండా బేస్‌డ్ ఆన్ రివైజ్‌డ్ ఎస్టిమేట్ చెప్పారు అని అన్నారు. ప్రభుత్వంలో అనుభవం కలిగిన పెద్దలు ఇక్కడ వున్నారు. ఈవేళ కాకుంటే రేపైనా తెలుసుకోండి అని చెపుతున్నా. ఆడిట్ రిపోర్ట్స్ అన్నవి ఒక్క రోజు రావు. ఆడిటింగ్ అయిపోయాక పీరియాడికల్‌గా పంపుతుంటారు. ఆడిట్ రిపోర్ట్ వచ్చాక ఒక్కొక్క డిపార్ట్‌మెంట్ ఆడిట్ రిపోర్టులో 15, 16 సవరణలు కూడా వచ్చిన సందర్భాలు వుంటుంటాయి. అన్నీ కంప్లీట్‌గా వచ్చేసరికి, లాస్ట్ పేపర్ వచ్చేసరికి సంవేర్ ఇన్ జనవరి – ఫస్ట్ వరకో, థర్డ్ వరకో – ఈ సంవత్సరం దాకా కూడా వచ్చాయి. ఇట్ ఈజ్ ఎ కంటిన్యూయస్ ప్రాసెస్. ఆడిట్ అయివచ్చాక వాటన్నింటినీ కంపైల్ చేసి పబ్లిష్ చేస్తే దానిని మనం పరిగణనలోకి తీసుకోవచ్చుకాని, బిఫోర్ పబ్లికేషన్ అథారిటేటివ్‌గా తీసుకొనేందుకు వీలులేదు. ఏ రాష్ట్రంలోనైనా, ఏ ప్రభుత్వం వున్నా – ఇది పద్ధతి. అశోక్ గజపతిరాజుగారు ఫైనాన్స్ మినిష్టరుగా లేకపోయినా కమర్షియల్ టాక్సెస్ మినిష్టరుగా చేశారు. వారు ఆలోచించాలని కోరుతున్నాను. వారికి కూడా ఆడిట్ ఎకౌంట్స్ వస్తాయి. అనవాయితీ ఏమిటంటే బడ్జెట్ ప్రజెంటేషన్‌కు ముందు గత సంవత్సరం తాలూకు ఆడిట్ రిపోర్ట్స్‌ను కంపైల్ చేసి పబ్లిష్ చేయడం ఆచారం. ఒకసారి పబ్లిష్ అయినాక దానిని ఆధారం చేసుకొనడానికి వీలువుంటుంది. అంతేకాని పబ్లిష్ చేయని అనాథరైజ్‌డ్ ఎకౌంట్స్‌ను ఆధారంచేసి చెప్పడం కుదరదు. మామీద ఏదో బురద చల్లాలని చెపుతున్నారని వారు అన్నారు. అసలు బురద ఎక్కడ చల్లాలి? చొక్కా అంతా బాగుంటే బురద చల్లితే బాగుంటుంది. అసలు ఆ ప్రయత్నమే అక్కరలేదే.

(నవ్వులు)

ఇక నిన్న విద్యాధరరావుగారు మాట్లాడుతూ ఇక్కడ బూర్గుల రామకృష్ణారావు భవన నిర్మాణం చేసేటప్పుడు అందులో రెండు ఫ్లోర్స్ అంటే 1/3 ఆఫ్ ది బిల్డింగ్ నిర్మాణ విషయంలో రంగదాస్ అనే ఆయనకు మీరు ప్రత్యేకంగా జి.ఓ. ఇచ్చారు. 26 లక్షల రూపాయలు అతనికి లాభం చేకూర్చడానికి చేశారు, లక్షలాది రూపాయలు చేతులు మారాయనే ఆరోపణ చేశారు. వారి దృష్టికి ఏమైనా వస్తే నా వినయపూర్వకమైన అప్పీలు ఏమిటంటే క్రాస్‌చెక్ చేయండి. నోటినుంచి మాట్లాడటోయే ముందు ఎవరిపైనో బాధ్యత పడుతుంది అనుకొనే దానికంటే మన కొంప ఏమౌతుందో అని ఆలోచించి కొంచెం జాగ్రత్తగా చెప్పండి అని మనవిచేస్తున్నాను. ఆ భవనంలో రెండు ఫ్లోర్స్ కావాలని కేంద్ర ప్రభుత్వం అడిగితే ఆ రెండు ఫ్లోర్స్ షెడ్యూల్ బ్లం ప్రకారం కాకుండా ముందుగానే

కావాలని అడిగితే, కంప్యూటర్ సెంటర్ పెట్టుకొనడానికి తొందరగా కావాలని అడిగితే, తొందరగా నిర్మాణం పూర్తిచేయడానికి నాకు ఎక్కువ ఖర్చు అయిందని కాంట్రాక్టరు చెప్పి, ఆ డబ్బు ఇవ్వాలని దరఖాస్తు పెడితే ఆ దరఖాస్తును మొట్టమొదటిసారి 19-10-1989న అంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా ఆనాటి రోడ్లు మరియు భవనాల శాఖామంత్రిగా వున్న గౌరవనీయులు ఆ డబ్బు చెల్లించడం సబబు అని నిర్ణయం తీసుకొన్నారు. 20-10-1989న ఆనాడు ఆర్థిక శాఖ మంత్రిగా వున్న గౌరవనీయులు దానికి ఆమోదం తెలిపారు. దాని తరువాత అధికారులు ఇది సక్రమంగా లేదు అని అంటే తిరిగి రోడ్స్ అండ్ బిల్డింగ్స్ మంత్రిగారు 16-11-1989న డబ్బు చెల్లించాలని తన దృష్టిలో వున్న కారణాలను ఏకరువు పెడుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దానికి ఆధారంగా జీవో ఇచ్చే ముందు రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉంటే వారి దగ్గరికి ఫైల్ వెళితే, వారు మూడకుండా తిరిగి వస్తే, డాక్టరు చెన్నారెడ్డిగారి దగ్గరికి వస్తే అధ్యక్షా, చెన్నారెడ్డిగారు చేసినటువంటి ఘోర నేరం – రామ్‌నారాయణ్‌రెడ్డిగారు చేసింది, వల్ల కాదు అనకుండా అంగీకరించడం నేరం అంటున్నారు. దయచేసి ఇలాంటి ఆరోపణలు జుగుప్సాకరంగా ఉంటాయని మనవి చేస్తున్నాను. లక్షలు మారాయి అన్నారే, ఎవరి చేతుల్లోకి మారాయి చెప్పాలని నేను సవాలు చేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యుల నుంచి 'షేమ్ షేమ్' కేకలు)

మీ చేతుల్లోకి మారాయి?

(ఇంటరప్షన్)

అడ్డం సవాళ్లు విసిరిన స్నేహితులంతా, సిన్నా, ఈ రోజు కూడా సవాలు మీద ప్రతి సవాలు చేశారు. పెద్ద గళం పెట్టుకుని మాట్లాడారు, ఆ గళాలు ఏమయ్యాయి? ఆనాటి మంత్రులకు ఎంత? స్నేహితులకు ఎంత? ఎవరికి ఎంత చెందింది వారే లెక్కలు తేల్చి చెప్పాలి? మేము కాదని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

They cannot challenge like this. బట్ట కాల్చి తోటివారి నెత్తిమీద వేసి, మా కొంపలు తగలబడుతున్నాయని అంటే అక్కడి నుంచి లేచే అగ్ని రవ్వలవల్ల మీ కొంపలే తగలబడతాయని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- అధ్యక్షా,

Sri K. Rosayya:- I am not yielding. I will not be cowed down.

(Interruptions)

మీరు మాట్లాడినంతసేపు కూడా విన్నాను. దయచేసి;..... వినే సహనం కూడా కావాలి; ఓపిక కావాలి; గుండె ధైర్యం ఉండాలని; ఇవాళ కాదు నిన్న కూడా చెప్పాను – టానిక్ తెచ్చుకోండి, టాబ్లెట్ ఏమో బలానికి తెచ్చుకోండి; కూర్చొని వినండి ధైర్యంగా.... మీరు యిష్టం వచ్చినట్లు మాట్లాడతారా?..... They have taken their time. Let me take my time also. I am appealing my friends, let me have my say in this matter.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఒక్క మనవి సార్.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము వ్రూవ్ చేస్తాము.....

(ఇంటరప్షన్)

శ్రీ కె. రోశయ్య:– విద్యాధరరావుగారు జీవో తీసుకుని ఒకటి, ఒకటి చెప్పుతూ మా మీద బురద చల్లుతూంటే మేము నిశ్శబ్దంగా, మౌనంగా విన్నామే, మేము ఒక్క మాట కూడా అనలేదు. వాస్తవ పరిస్థితి ఏమిటి? కనుక్కొందామని మేము ఫైళ్లు చూస్తే అసలు రంగు బయట పడింది. బాధపడుతున్నారు, అంత కష్టం ఎందుకు వచ్చింది.....

(అధికారపక్షం గౌ. సభ్యుల నుంచి బల్లల చరుపులు)

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీకు భయం లేకుంటే ఎంక్వయిరీ వేయండి...

(ఇంటరప్షన్)

శ్రీ సివెచ్. విద్యాధరరావు:– అధ్యక్షా, రోశయ్యగారు చాలా ఛాలెంజ్ చేశారు. గత ప్రభుత్వంలో మిస్టేక్ అయినట్లుగా వారు స్పష్టంగా చూపించారు. ఎవరు తప్పు చేసినా కూడా వారే బాధ్యత వహించవలసి ఉంటుంది. కాని, అంత ఉచ్చస్వరంతో చెప్పనవసరం లేకుండానే చెప్పారు. వారికి సవినయంగా మనవి చేస్తున్నాను. మీరు ఎంత డబ్బు అంటున్నారో యీ డబ్బు ఎప్పుడు పేమెంటు జరిగిందో దయచేసి డేట్ ఇవ్వండి? మీ కాలంలో అయిందా? గత ప్రభుత్వ హయాంలో అయిందా? ఎప్పుడు అయింది?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా,.....

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:– నా సమాచారం ప్రకారంగా 22-2-1990లోనే – ఆ టెమ్మీలో వారికి డబ్బు ఇచ్చినట్లుగా స్పష్టముగా తెలుస్తున్నది.

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– దీనిలో దాపరికం ఏమీ లేదు. ఇప్పుడు ఆర్థికశాఖా మాత్యులు వివరంగా చెప్పడం జరిగింది. ఇప్పుడే ప్రతిపక్షాలవారు చూడవచ్చు. వారి ముందు పెడతాము. ఎట్లా జరిగిందో చూడమనండి?... ఇక్కడే, ఇప్పుడే పెడతాము.....

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను ఒక మాట మనవిచేస్తున్నాను. డాక్యుమెంట్సు అన్నీ నా దగ్గర ఉన్నాయి. యీ దొంగ సంతకాలు, యీ దోపిడీలు మీ వల్ల అవుతాయి...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, యీ సమస్యా పరిష్కారానికి ఒక్కటే మార్గం ఉన్నది. ఈ ఆరోపణ ప్రత్యారోపణలను విచారించి న్యాయం చేయడానికి ఒక హౌసు కమిటీని వేయండి?... మీరు అంగీకరిస్తున్నారు, వారిని కూడా అంగీకరించాలని చెప్పండి.... సరిపోతుంది. ఇంకా ఎందుకు?.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మేటర్ యీజ్ క్రిస్టల్ క్లియర్... ఆర్డర్స్ ఏమో గత ప్రభుత్వంలో వేయడం జరిగింది. యీ ప్రభుత్వంలో వేమెంటు జరిగింది....

శ్రీ ఎం. ఓంకార్:– ఆ ప్రభుత్వంలో జరిగిందో, యీ ప్రభుత్వంలో జరిగిందో ఒక హౌసు కమిట్టీని వేయండి? విషయాలు బయటకు వస్తాయి కదా? మీరు చేతులు మూపుతున్నారు, వారు చేతులు మూపుతున్నారు. ఎందుకు దాపరికం? ఒక హౌసు కమిటీని వేయండి?.....

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఫైల్సు మొత్తం రూమ్‌లో పెడతాము. ఇప్పుడే, రూమ్‌లో మూసుకోండి? మాకు ఎలంటి టైమ్ కూడా అవసరం లేదు. ఇక్కడికిక్కడే మూపిస్తాము.

శ్రీ కె. రోశయ్య:– హౌసు కమిటీ అంటే – జనాన్ని మోసగించడం అవుతుంది; ఆరు మాసాలు అయితే ఏమవుతుందో తెలీయని పరిస్థితి ఏర్పడుతుంది. మాకు సంబంధించినంతవరకు ఇక్కడే పెడతాము. గౌరవ ప్రతిపక్ష నాయకులు ఆరోపణ చేసినటువంటి వారు, నేనూ అక్కరలేదు. మరొకరిని చూసి నిర్ణయం చేయమనండి? హౌసు కమిటీ, జుడీషియల్ ఎంక్వయిరీ, మీ మామను రమ్మను, ఏమిటండీ? దేనికండీ హౌసు కమిటీ. ఇప్పుడే చూసి శిక్ష వేయండని అంటే, ఎప్పుడో ఆరు మాసాల తరువాత అంటారా?.....

(ఇంటరప్షన్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, సరే, ఆర్థికశాఖా మంత్రిగారు తమ దగ్గర ఉన్న ఆధారాల ద్వారా వారు ఏమి చేశారో చెప్పారు. ఎవరు ఏమి చేశారో చెప్పారు. ఎవరికి ఎంత ముట్టిందని. కాబట్టి భయం ఎందుకండి? ఏ మీట్నులకు ఎంత ముట్టింది? వేమెంటు ఎవరు చేశారు? ఒక సభా కమిటీని వేస్తే పోతుంది కదా. ఆ రకంగా చేయవచ్చు కదండి? ఎందుకు వేయరు? సభా కమిటీని వేయమనండి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నిర్ణయం గతంలోనే జరిగింది.....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా,.....

+

శ్రీ కె. రోశయ్య:– రానురాను యీ పద్ధతి మూస్తుంటే నాకు చాలా విచారం అవుతున్నది. గౌరవనీయ పెద్దలు, మీట్నులు, పిజ్జులు, ప్యాజ్జులు అయినవారు ధర్మాన్ని నిర్ణయిస్తారని అంటే, ఏదో వాయిదా వేస్తాము, తరువాత చూస్తాము, హౌసు కమిటీ

అంటే, ఇదెక్కడిది?..... గత ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రులు నిర్ణయిస్తే, మేము చేసినది.....

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:– విద్యాధరరావుగారు తొందరపడ్డారో లేదో తెలుస్తుంది. ప్రభుత్వంలో ఒక బాధ్యతగా ఉన్న ఆర్థిక మంత్రిగారు సభ ముందు పెట్టినా తేలుతుంది. కాని విద్యాధరరావుగారు తొందరపడ్డారు. వీరి ప్రభుత్వంలో కూడా బాధ్యతాయుతంగా ఉన్న ఆర్థిక మంత్రిగారు బాధ్యతారహితంగా ఇక్కడ లేనటువంటి శ్రీ రామ్ నారాయణ్‌రెడ్డి, ఇంకెవరి పేరో తీశారు. దానిలో మీకెంత? మీ మిత్రులకు ఏమి, మీ వారికి ఇంత షేర్ ఉన్నదని అన్నారు. శ్రీ సమరసింహారెడ్డిగారికి ఎంత షేర్ ఉన్నదని అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– రికార్డులో వుందని చెప్పాము. ధైర్యము వుంటే 4. యిప్పుడే చెప్పమనండి. మేము యిప్పుడే పెడతాము మీ ముందు.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– స్పీకర్‌సర్, స్పీకర్ సర్.

(ఇంటరప్షన్స్)

Mr. Dy. Speaker:- Please sit down. You must know how to behave in the House. ఊరికే అరుస్తే విషయాలు కప్పబడి పోతాయా? మీరు ఆరోపణలు చేస్తే ప్రభుత్వం సమాధానం చెప్పవద్దా?

శ్రీ డి. శివరామరాజు:– మీరు అరిస్తే హౌస్ చప్పబడిపోతుందా? మీరు అరుస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి అందరూ కూర్చోండి. ఆ రకంగా అరవడం, ఇది ఏమి పద్ధతి? మీరు చేసిన ఆరోపణలకు గవర్నమెంట్ సమాధానం చెప్పవద్దా? సిన్న మీరు ఆరోపణలు చేశారు కదా. గవర్నమెంట్ రిప్లయ్ చెబుతూ వుంటే, ఈ రకంగా అరవడం ఏమిటి? ఈ రకంగా అబ్‌స్ట్రక్ట్ చేస్తూ వుంటే హౌస్ ఎలా నడుస్తుంది? నడవదు. మీకు యిన్‌కనీవీనియెంట్‌గా వుంటే గొడవ చేస్తారా? అబ్‌స్ట్రక్ట్ టెక్నిక్స్‌తో సభ నడవదు. దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, మరొక మాట కూడా చెప్పారు. అధికారులను అక్రమంగా బదిలీ చేస్తున్నారనే మాట చెప్పారు. అధ్యక్షా, అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియెన్స్ కోసం గత ప్రభుత్వంలో జరిగాయి. ఈ ప్రభుత్వంలో జరిగాయి. భవిష్యత్ ప్రభుత్వాలు కూడా చేస్తూ వుంటాయి. అధ్యక్షా, ఒక ప్రత్యేకమైనటువంటి ఉదాహరణను పట్టుకొని, ఆయనను 13 రోజులకే మార్చారు అని ఆరోపణ చేశారు. అటువంటి సూచన ఏదయినా వారు చేస్తే, అంత త్వరగా బదిలీలు చేయవద్దు అంటే, మేము ఆ సూచనను స్వీకరిస్తాము. గత ప్రభుత్వ కాలంలో వారు ఏమి చేశారో ఒకసారి ఆలోచించుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈస్ట్ గోదావరికి ఒక జిల్లా కలెక్టరుగారిని ఎపాయింట్ చేస్తే ఆయన రెండు

ఎక్కి సామర్లకోటలో దిగి, ఈస్ట్ గోదావరికి వెళ్లబోతూ వుంటే ఆయనకు మెసేజ్ వచ్చింది. "Your order posting to East Godavari cancelled. Come Back." అని వచ్చింది. వీటన్నింటికీ ఏమి చెబుతారు?

(అధికార పార్టీ గౌ. సభ్యుల నుండి చప్పట్లు, షేమ్, షేమ్ అంటూ కేకలు)

అధ్యక్షా, మోహన రంగారావు చనిపోయిన తరువాత, కేసులను తీసివేశాము అని అన్నారు. ఇదివరలో ఎన్ని కేసులను మీరు తీసివేశారు? ఒక్క కలం పోటుతో తీసివేశారు, మోహన రంగారావుపై జరిగితే అని అన్నారు. మోహన రంగారావు తరువాత ఒక ఎక్స్ పెట్టి అతనికి తోడుగా 1400 మంది అని పెడితే, యిన్వెస్టిగేషన్‌లో ఏమీ తేలకపోతే ఏమి చేయమంటారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రోశయ్యగారూ, చెప్పే విషయం ప్రొవొకేటివ్‌గా లేకుండా, విషయం మాత్రం చెబితే బాగుంటుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మాకేమీ వినబడడం లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఒక్క మనవి, తమతో.

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యుల నుండి యింటరప్షన్స్)

తమరు ఆర్థిక శాఖామాత్యుల వారిని ప్రొవొకేటివ్‌గా వుండవద్దని అన్నారు. ప్రొవొకేటివ్‌గా వుండరాదు. ప్రొవోక్ చేయరాదనేదే మా అభిమతం కూడా. నిన్న వారందరూ ప్రొవోక్ చేసినా ఎవరూ ఏమీ అనలేదు. మేము భరించుకోని వూరుకున్నాము. వాస్తవం, సత్యం చెబితే ప్రొవోకేనా? వారు అబద్ధం చెబితే ప్రొవొకేషన్ కాదా? మేము సత్యం చెబితే ప్రొవొకేషన్ ఎలా అవుతుంది? They must be prepared to face the realities, as it is.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మాకు వారు, వీరు ఏమి అంటున్నారో వినబడడం లేదు. మీకు వినబడుతోందేమో నాకు తెలీదు. దయచేసి, ప్రశాంత వాతావరణంలో హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టిన తరువాత, ఏ సమాధానం చెప్పించినా వినడానికి సిద్ధంగా వున్నాము. వారు ఇందాక మిత్రులు, అదీ, ఇదీ అంటూ అన్నారు. వారు చేసినా, వీరు చేసినా, ఎవరు చేసినా పొరబాటు పొరబాటే. మాకు కావలసింది గత ప్రభుత్వం, అంటే గత కాలంలో వున్నటువంటి ప్రభుత్వం హయాంలో ఏదో ఆర్డర్ వేశారని శ్రీ రోశయ్యగారు అన్నారు. నేను కాదనడం లేదు. I am not going against it. మూవెట్ చేశారు. మూవెట్ చేశారనీ, అదికూడా చెబుతున్నాను. మీరు యిప్పుడు పే చేశారు. ఒకవేళ ఆర్డర్ తప్పు అయితే, లేదా అందులో ఏదయినా పొరబాటు వుంటే మీరు పేమెంట్ ఆపు చేసి వుండవలసింది. మీరు సంతకం చేశారు కదా. పేమెంట్ చేశారు కదా. నా పాయింట్ ఏమిటి అంటే గత ప్రభుత్వం తీసుకున్నదనే ఆపాదనతో, అటువంటిది ఏదయినా వుంటే పొరబాటే అవుతుంది. మీరు ఎలిగేషన్స్, కౌంటర్ ఎలిగేషన్స్, ఛాలెంజెస్ చేసుకుంటున్నారు కనుక మాకు

అనుమానం వస్తోంది. హౌస్ కమిటీని వేస్తే పరిశీలన చేయడానికి మేము సిద్ధంగా వున్నాము. మేము నిస్పక్షపాతంగా వ్యవహరిస్తాము. మాకు మిత్రులు, శత్రువులు లేరు. We want to go on record. There are not permanent friends or foes.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ఒక్కమాట మనవి చేస్తే అర్థం అవుతుంది.

(ఇంటరప్షన్స్)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the Minister himself has made one thing very clear. The file was sent by two Telugu Desham Ministers, when Telugu Desham Government was in power - one recommended and another one did not accept.

Mr. Dy. Speaker:- But, the Finance Minister accepted it.

Sri P. Ashok Gajapathi Raju:- No, he did not. This happened, only when the Government changed, and Congress took over the reigns.

Sri D.K. Samarasimha Reddy:- We were bound to pay that amount, as the previous Chief Minister had signed it.

Sri P. Ashok Gajapathi Raju:- Sri Vidyasagar Rao made the allegation that the Chief Minister has taken some amount to clear this file. This is the allegation.

The ultimate signature is that of Dr. Channa Reddy. Mr. Ram Narayan Reddy, and Sri N. Srinivasul Reddy's recommendations are also there. The true facts will come out if there is judicial enquiry. We want nothing short of judicial enquiry.

Mr. Dy. Speaker:- No judicial enquiry or House Committee. If you have any doubt, there is the file; you may peruse.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమకు అప్పీలు చేస్తున్నాను.

Mr. Dy. Speaker:- The file can be made available. The Floor Leaders can peruse.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రెవిన్యూ శాఖామాత్యులు గారు అన్నమాట రికార్డులోకి వోయింది. వారు మిత్రపక్షం అని మమ్మల్ని కూడా కలిపి అన్నారు.

Mr. Dy. Speaker:- You have taken much of time. Please resume your seat.

శ్రీ కె. రోశయ్య:- నిన్నటి నుండి నేను ఓపిగ్గా కూర్చొని అన్నీ విన్నాను. వారు ఆరోపణలు చేసినప్పటికీ నేను ఒక్క మాట అనలేదు. I want to make things very clear.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా,.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, ఆయనను ఫ్రొసీడ్ కానివ్వండి.

శ్రీ కె. రోశయ్య:- ఐ యాం ఆన్ మై లెగ్స్. నిన్నటి నుండి నాకు అవకాశం రాలేదు. ఈరోజు నేను మాట్లాడాలి. నేను మాట్లాడేటప్పుడు, ఇదంతా మంచిది కాదు. విద్యాసాగరరావుగారు యిందాకటి నుండి మాట్లాడుతూ వుంటే మెదలకుండా కూర్చున్నాను. నేను చెప్పడం అయాక, ఏదయినా వుంటే వారిని మాట్లాడమనండి. అధ్యక్షా, ఐ యాం పర్మిట్టెడ్ టు స్పీక్. నా స్పీచ్ అయాక ఏదయినా వుంటే మాట్లాడమనండి. మధ్యలో మాట్లాడడం సబబు కాదు. నేను అప్పీలు చేస్తూ వున్నాను. Let us sit together and do the business. Please co-operate. ఇది పద్ధతి కాదు. అధ్యక్షా, వారు మాట్లాడుతూ వుంటే మేము కూర్చోవాలా? అన్నీ వినాలా? మేము మాట్లాడుతూ వుంటే కూర్చొని వినే ఓపిక వారికి లేదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా,.....

Mr. Dy. Speaker:- Mr. Naidu - you have no business to obstruct like this. Please sit down. విద్యాసాగరరావుగారు, ఫైనాన్స్ మినిష్టర్‌గారు మాట్లాడడం మొదలు పెట్టాక మీకు మూడు సార్లకు పైన ఛాన్స్ యిచ్చాము. నో, నో, నో, ఎలా వేయడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సమరసింహారెడ్డిగారు రికార్డులోకి పోయారు. మిత్రపక్షంగా ఎన్ని ముట్టాయి అని అన్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను చెప్పింది తిరిగి మరొకసారి రిపీట్ చేయాలనుకుంటున్నాను. వారేమన్నారంటే "మీ షేర్ ఎంత" అన్నారు. "మిత్రపక్షంగా మీ షేర్ ఎంత" అని నేను అన్నాను. దీనిలో తప్పేముంది? 'వాటీజ్ రాంగ్ విత్ ఇట్'?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ డోంట్ మేక్ వెల్డ్ ఎలిగేషన్స్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ప్లీజ్ లెట్ మీ క్లారిఫై.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఇప్పటి వరకూ ఫైల్స్‌ని బిట్స్ చూస్తే, ఆయన (విద్యాధర రావు) విషయం తెలుసుకోకుండా ఎలిగేషన్ చేసినట్లు తెలుస్తోంది. రోశయ్యగారు కూడా విద్యాధరరావుగారు ఎలిగేషన్ చేశారని, చేశారు. తీరా చూస్తే దీనిలో ఏమీ లేదనే విషయం అర్థం అవుతోంది. డోంట్ మేక్ అన్నెససరీ ఎలిగేషన్స్. ది హోల్ రికార్డ్ షోస్ – నథింగ్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— మీరు మాకు మైకు ఇవ్వలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మూడు సార్లు మైకు ఇచ్చాను మీకు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, అది పద్ధతి కాదు. రికార్డు నుంచి తొలగించండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, వారు 'మీ షేర్ ఎంత' అనేది రికార్డు నుంచి తొలగించమని అంటున్నారు. వారు అన్నది కూడా రికార్డు నుంచి తొలగిస్తే, ఇది కూడా తొలగించండి. మాకు అభ్యంతరం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ఆయన ఎలిగేషన్ చేసిన తరువాత నేను మాట్లాడలేదు. రికార్డు చూడండి.

Mr. Dy. Speaker:- Unnecessarily, wild allegations are being made against each other.

Sri Ch. Vidyasagar Rao:- No, Sir. He has gone on record and made allegations against me.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, నేను ఇంతకుముందే మనవి చేశాను. మీరు అంత కోపానికి రావలసిన అవసరం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— కోపం కాదు.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— తమరు ఇటు చూస్తుండగా, సమరసింహారెడ్డిగారు ఛాన్స్ తీసుకుని, మీకు తెలియకుండానే, ఛాన్స్ దొరికిందని, 'మిత్రపక్షంగా మీకు వచ్చిన షేర్ ఎంత' అని అన్నారు. వారు నాకు మిత్రులే. ఈ రూ. 26 లక్షల 11 వేల 155 డబ్బు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చారు. వారెంత షేర్ తీసుకున్నారో చెప్పమనండి. గతంలో సంతకాలు చేశారు కనుక, ఆ గత ప్రభుత్వానికి మిత్రపక్షం కనుక ఇట్లా ఆపాదించడంలో ఏ మాత్రం సమంజసం ఉంది? డబ్బు వారు తీసుకుంటారు, అనడం మమ్మల్నా? నేను ఒక ఫైల్ నెంబరు కూడా ఇస్తాను. మెమో.నెం. టిఎ–9/పి.డబ్ల్యు.డి/డె-ఇ–2(21702), తేదీ. 22–2–1990. ఫిబ్రవరిలో వారు డబ్బు ఫైల్ చేసి, ఎంత షేర్ తీసుకున్నారో చెప్పమనండి. ఎన్నికల మొత్తం పెట్టుకున్నారు కనుక ఎంత షేర్ తీసుకున్నారన్నట్లు అనడం ఏ మాత్రం సమంజసం కాదు. దీని మీద జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయండి.

శ్రీ కె. రోశయ్య:– సరేలే, ఇటువంటి ఎంక్వయిరీలు ఎన్నో పెట్టడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఎంక్వయిరీ వేయమనండి. వారు డబ్బు తిన్నారో లేదో తేల్చమనండి. డబ్బు తినలేదని రుజువు చేసుకోమనండి. నిర్దోషులుగా నిరూపించుకోమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రతీదానికి జ్యుడీషియల్ ఎంక్వయిరీ ఏమిటి? క్రిస్టల్ క్లియర్‌గా కనిపిస్తోంది. కళ్లకి కనిపిస్తోంది. ఊరికే బేస్‌లెస్ ఎలిగేషన్స్ చేయడం ఏమిటి? ఏవో బేస్‌లెస్ ఎలిగేషన్స్ చేయడం, హవుస్ కమిటీ అనే, జ్యుడీషియల్ ఎంక్వయిరీ అనే.....

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యుల నుండి తీవ్రంగా అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, గౌరవ విద్యాసాగరరావుగారు ఒక బి.వో. చదివి వినిపించారు.

(ఇంటరప్షన్స్)

ఇది సరైన పద్ధతి కాదు. 'ఐ యాం అన్ మై లెగ్స్'. నన్ను నా బిజినెస్ కంప్లీట్ చేయనివ్వండి. సహకరించండి.

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు, ఇంకా ఇతర గౌరవ సభ్యులు తమ స్థానాల నుండి లేచి నిలబడి ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి అందరూ కూర్చోండి. ఏంటండీ ఇది? ఎంత మంది లేస్తారు? మీ పార్టీ తరఫున అశోక గజపతిరాజుగారు చెప్పారు. వారికి సమాధానం వచ్చింది. అయిపోయింది. You cannot obstruct the proceedings like this. This is not the way. Please sit down.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, చిన్న సబ్మిషన్.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ యాక్సెప్ట్ క్లోజ్ అయింది. An allegation has been made.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఒక్క మాట వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒక్క మాటతో పోదు. పది మాటలు వస్తాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అప్పుడు సంతకాలు పెట్టడమే. ఈ ప్రభుత్వం రూ. 100 కోట్లు చేసుకుంది. చెప్పనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వెంకటేశ్వరరావుగారూ ఏమిటి చెప్పండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నా విజ్ఞప్తి. దయచేసి సభా వ్యవహారాల మంత్రిగారు కూడా వినాలి. 'మమ్మల్ని అన్నారు. వారిని అన్నారు' అని కాదు. ఎవరు తప్పు చేసినా తప్పు తప్పే. దానిని నిర్వంద్వంగా ఖండిస్తున్నాము. మంత్రిగారు సమాధానం చెప్పాలి. సభా సమితి వేయండి. లేదా జ్యుడీషియల్ ఎంక్వయిరీని పెట్టించండి. దయచేసి మీరు తీర్పు ఇవ్వద్దు. మంత్రిగారిని చెప్పనివ్వండి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఒక్కమాట. నేను గౌరవ సభకు మనవి చేసేది ఒకటే. విద్యాసాగరరావుగారు ఒకమాట అన్నారు. జి.వో. ఫలానా తేదీన ఇచ్చామన్నారు. అదొకటే కాదు. రూ. 26 లక్షలు విడుదల చేసిన జి.వో. ఒకటే కాదు. గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాల కోసం, తీసుకున్న నిర్ణయాల కోసం కానీ, ఏదయినా కానీ కొన్ని వందల కోట్ల రూపాయలు తరువాత చెల్లించవలసి వచ్చింది. ఇది కంటిన్యూయస్ ప్రాసెస్. మరొక విషయం మనవి చేస్తాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. నాగేశ్వరరావు:– చెడు అయితే చేయకండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– చెయ్యకండి.....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె.రోశయ్య:– "అంత తినబట్టే ఇంత వచ్చింది ఈ వయసుకి. ఊరుకో చాలు", అయన కూర్చుని "ఇంత తింటావు" అన్నాడు. తినడానికయినా ఉండాలిగా? వారే బయటకు గంట గంటకూ వెళ్లి తిని వస్తున్నారు. ఇదేం పద్ధతి?

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీ నుండి పలువురు సభ్యులు లేచి అభ్యంతరం తెలుపసాగారు)

(ఈ దశలో శ్రీ ఎం. రఘుమారెడ్డి మైకు వంచడం జరిగింది, తీవ్రంగా అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రఘుమారెడ్డిగారూ, ఏమిటిది? ఏవో ప్లేట్లు ఎలిగేషన్స్ చేయడం... దానిపై రిప్లయి వచ్చింది. మీకు తృప్తిగా లేకపోతే వేరే రిమిడీస్ ఉన్నాయి. ఎలిగేషన్స్‌పై వారు సమాధానం ఇస్తుంటే వినవలసిన బాధ్యత మీకు లేదా? నిజం కాకపోతే తరువాత యాక్షన్ తీసుకునే అవకాశం ఉంది. అబ్స్ట్రక్ట్ చేయడమేమిటి? ఇది సభా సంప్రదాయమా? ప్రధాన ప్రతిపక్షంగా మీకిది తగునా? మీకిది తగునా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– వారికి మైకు ఇస్తావు. మాకు మైకు ఇవ్వవు. ఇది పద్ధతా?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఒకేసారి 10 మంది, 15 మంది లేచి మాట్లాడడం మొదలు పెట్టారు. ఇది సభా సంప్రదాయం కాదు. ఇట్లా అయితే సభ నడవదు. ఒక్కరు ఒక సమయంలో లేచి మాట్లాడడం మీరు నేర్చుకోవాలి. ప్లీజ్ రెజ్యూం యువర్ సీట్స్. దయచేసి కూర్చోండి.

(ఈ దశలో శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు లేచి మాట్లాడే ప్రయత్నం చేశారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏ రూల్ ప్రకారం ఎలవ్ చేయాలి? Have you got any 'special privilege'? You are one amongst other; you are equal to others.

(At this stage several members from T.D.P. got up and started shouting)

(Interruptions)

Mr. Dy. Speaker:- I request all the Members to resume seat, so that we go to business proper.

Dr. S. Venugopala Chary:- Sir,

Mr. Dy. Speaker:- All of you sit down. Dr. Chari, you must resume your seat. You must sit down.

శ్రీ డి. శివరామరాజు:- మాకు మైక్ ఎందుకు ఇవ్వరు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, వాళ్లు ఛైర్‌ని ఛాలెంజ్ చేస్తున్నారు. ఛైర్‌ని ఛాలెంజ్ చేయడం సత్ సంప్రదాయం కాదు.

(అంతరాయం)

అధ్యక్షా, ఛైర్ నుంచి ఎప్పుడయితే కూర్చోమని ఆదేశాలు ఇస్తారో అప్పుడు ఖచ్చితంగా కూర్చోవాలి. They must abide the Rules. Sir, they are not paying any heed to the advice given by the Chair. They are totally violating the Rules of the House. I would earnestly appeal to the other Opposition Leaders to intervene.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అధ్యక్షా,

(Interruptions)

Mr. Dy. Speaker:- You see, Mr. P. Nageswara Rao, is this the way to behave?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్ష, 5 నిముషాలు అడ్జర్న్ చేయండి హౌసును.

(Interruptions)

Mr. Deputy Speaker:- You cannot cow-down the Chair. You cannot threaten the House. You cannot threaten the Chair and the House cannot be run acording to your whims and fancies. It will run only according to the Rules but not according to your whims and fancies.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్ష, హౌసును ఆర్డర్‌లోకి తీసుకురావలసిన అవసరం ఉంది. అప్రాప్రియేషన్ బిల్ పాస్ చేయాలి. దయచేసి ఉభయ పక్షాల వారు కనుక ప్రశాంత వాతావరణంలో ఉండి తోడ్పడాలి. అటు కానీ ఇటు కానీ అంతోషన చేయవద్దు. నేను కోరేదేమంటే ఒకవేళ ఎవరయినా సరే అటుకానీ, ఇటుకానీ మాట్లాడదలచుకుంటే మైక్ ఇచ్చే దానికి అడిగి రిక్వెస్టుచేసి - మీనిష్టరుగారు కూడా - మేముకూడా అడుగుతాము. You can also look in, to this side. ఎవరికయినా ఒకళ్లకు అపర్చ్యునిటీ ఇచ్చి- దీనికి అవకాశం లేకుండా - పది మంది లేవడం మేము కూడా బలపరచడం అన్న సమస్య లేదు. అవతల వాళ్లు కూడా ఒకళ్లు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. I am not against it.

శ్రీ ఏ. వీరప్ప:- అధ్యక్ష, అధ్యక్ష,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వీరప్పగారూ ప్లేస్ విషయం కాంప్లికేట్ చేయవద్దు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ హౌసును పీస్‌ఫుల్‌గా కండక్ట్ చేయడం కోసం, అప్రా ప్రియేషన్ బిల్ పాస్ చేయడం కోసం మేము సహకరిస్తాము. ఒకవేళ ఎవరయినా క్లారిఫి కేషన్ ఇంటరెస్టో, లేకపోతే ఆవేశంలో మాట్లాడడానికి వస్తే ఒకళ్లకు ఎవరికయినా అవకాశం కావాలంటే మీరు దయచేసి ఇవ్వండి. ప్రశాంతమయిన వాతావరణంలో హౌసు కండక్ట్ చేసి బిజినెస్ పూర్తి చేయాలి. ఇంకో 10, 15 నిముషాలలో బిల్ పాస్ కావాలి. బిజినెస్ పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని నా కోరిక.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్ష, అధ్యక్ష.....

శ్రీ పి. నాగేశ్వరరావు:- రోశయ్యగారు If they are very much particular అయితే వారు అడిగితే ఎవరయినా సరే నిస్సంకోచంగా సర్వ్ చేయడానికి మాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య:- నో, నో. నాగేశ్వరరావుగారూ నాకు 2 నిముషాలు స్థానం ఇచ్చి.....

శ్రీ పి.నాగేశ్వరరావు:- హౌసు కమిటీ వేయడానికి మీకు ఇష్టం లేకపోతే if you are particular, we demand it. మీరయ్యి మీరు ఒప్పుకొంటే మాకేమీ లేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను మనవి చేసేది ఒక్కటే. ఇక్కడ ఉన్నటువంటి మనమే కాకుండా బయట ఉన్న ప్రజలు, మమ్ములనూ, మీమ్ములనూ అందరినీ చూస్తుంటారు. అర్థం చేసుకుంటారూ అన్నది దయచేసి ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

నేను చెప్పేది ఒక్కటే. నిన్న చాలా దారుణమయిన ఎలిగేషన్ చేస్తే.....

(అంతరాయం)

నాగేశ్వరరావుగారూ ఇటీజ్ ఫర్ యు – గౌరవనీయులూ, పెద్దలూ నాగేశ్వరరావుగారు సలహా చెబితే ఆ సలహాతో తల వాల్చి నేను మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నాను. స్నేహితులు అడిగితే – నేను మాట్లాడిన తరువాత మీకేదయినా ఉంటే, మీరు చెప్పవలసి ఉంటే – దయచేసి సిరాక్నేపణీయంగా చెప్పవచ్చు. మేమెవరమూ అడ్డగించేదానికి తయారుగా లేము.

(అంతరాయం)

కానీ ఒక పద్ధతిలో నడుముకొందామూ అంటే నాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

ఇంకను మేము మాట్లాడవలసినది ఏమీ లేదు. నేను తమరిని కోరేది ఈ సప్లిమెంటరీ డిమాండ్సు ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

నాగేశ్వరరావుగారూ ఇప్పుడు మీరు రెండుసార్లు చెప్పారు. నేను లేచి మాట్లాడడానికి ప్రయత్నించాను. ప్రతి మాటకూ రన్నింగ్ కామెంటరీ చేయడం, అడ్డగించడం – ఇదే సభా సాంప్రదాయం అయితే, ఇదే గౌరవ ప్రదమయితే ఇది మీరు అందరూ కూడా తలదాల్చి నడుముకొందామంటే నేనేమీ చెప్పలేను.

(అంతరాయం)

Mr. Dy. Speaker:- The Question is:

That the Andhra Pradesh Appropriation Bill, 1990 be taken into consideration.

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Mr. Dy. Speaker:- Now I shall put the Clauses to vote.

The Question is:

"That Clauses 2, 3, Schedule, Clause I, Enacting formula and Long Title, do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2, 3, Schedule, Clause I, Enacting formula and Long Title were added to the Bill.

Now the Hon'ble Minister for Finance and Power will move the bill for passing.

Sri K. Rosaiah:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 1990 be passed."

Mr. Dy. Speaker:- Motion moved.

The Question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 1990 be passed."

(Pause)

Motion was adopted and the Bill was passed.

1990-91 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టికల బడ్జెటు (డిమాండ్లు)

అభ్యర్థన నెం. XXIV - సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం. XXV - గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం. XXVI - గిరిజన ఉప ప్రణాళిక

Minister for Social Welfare (Dr. Mrs. J. Geetha Reddy):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 372,79,52,000 under Demand No. XXIV - Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 96,47,52,000 under Demand No. XXV - Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 26,89,41,000 under Demand No. XXVI - Tribal Sub-Plan."

Sir, the copies of the Statement of accounts and other particulars are mentioned in the last para of the Performance Budget for 1990-91.

Mr. Dy. Speaker:- Yes, the Demands moved. All the Cut Motions are moved.

అభ్యర్థన నెం. XVII - మహిళ, శిశు సంక్షేమం

Minister for Women & Child Welfare (Smt. P. Samanthakamani):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 40,13,44,000 under Demand No. XXVII - Women and Child Welfare".

Mr. Deputy Speaker:- Demand moved. All the Cut Motions are moved.

DEMAND NO. XXIV - SOCIAL WELFARE RS. 372,79,52,000/-

Sri. P. Nageswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లస్థలాలకి కావలసిన మొత్తాన్ని కేటాయించక రూ.11 కోట్లు మాత్రమే కేటాయించినందుకు

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

+

1990-91కి బలహీనంవర్గాల ఇండ్ల నిర్మాణ కాలనీలకు కావలసిన మొత్తంని సరిఅయిన అవగాహనతో కావలసినంత మొత్తాన్ని కేటాయించనందుకు నిరసనగా.

Sri B. Venkateswar Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లాలోనూ, ఇతర జిల్లాల్లోనూ, హరిజన మరియు బలహీనవర్గాలవారు ఇండ్లస్థలాలకొరకు పెట్టుకున్న దరఖాస్తుల పరిశీలన జరిగి అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేయబడి, సంవత్సరాల తరబడి అన్ని భూములు స్వాధీనం చేసుకుని, హరిజనులకు బలహీన వర్గాలకు పట్టాలు ఇవ్వనందుకు నిరసనగా

Sri Ch. Vidhyasagar Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

To discuss the Policy of the Government to provide funds to complete incomplete Dhobi ghats and take up new ventures.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 1.00.

Non-payment of salaries to Vijaya Kumari for over two years in Dirusimarri S.C. Girls Hostel, West Godavari and attempt to kill her by the Deputy director, Social Welfare.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

To discuss the Policy of the Government in curbing large scale Corruption in Social Welfare Department, who through an agent in Guntur got World Atlas Printed for Rs. 8/- and priced at Rs. 18/- and deducted Rs. 18/- from the Scholarship amounts of all S.C. Students.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

To discuss about the Policy of the Government to run buses to all villages, whether roads exist or not and providing a bulb in each hut and supply a buffalow to each poor family.

Dr. R. Ravindranath Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 1.00.

To discuss about electrification of Harijanawada, Yakinpur gram Panchayat, Korutla Mandalam, Kareemnagar District.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 1.00.

To discuss about taking up Welfare Schemes for the benefit of Yerukalas in Metpally Assembly Constituency.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 1.00.

To discuss about issue of Patta Certificates to Vadderas in survey Nos. 2928291 in Godur Village, Ibrahimpatnam Mandalam, Kareemnagar District.

Sri C. Vittal Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

రాష్ట్రములో అత్యధిక సాంఘిక సంక్షేమశాఖ, అధ్వర్యానవున్న హాస్టల్ భవనముల నిర్మాణమునకు సరిపడు నిధులు కేటాయింపుటములో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

మెదక్‌జిల్లా పొలుకూరు రెసిడెన్షియల్స్‌ను, స్కూల్స్‌ను, జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయటానికి నిర్ణయము తీసుకొనుటకు నిరసనగా.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

మెదక్‌జిల్లా కొడిపల్లి, పెల్మకన్న, నుమ్మడదలా మొదలగు హాస్టల్‌లో నివసించే విద్యార్థులకు త్రాగేనీరు సౌకర్యము కలిగించనందుకు నిరసనగా

Sri D. Raja Gopal:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 10/-.

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు సి.ఆర్.రెడ్డి "లా" కళాశాలలో 3 సంవత్సరముల లా కోర్సులో జాయిన్ అయిన జె.వి.ఎల్. నర్సింహారావు డిగ్రీలో వచ్చిన 65.7 శాతం మార్కులతో ఎకానమీ పూర్ పీపుల్ స్కాలర్‌షిప్ కొరకు అప్లికేషన్ పెట్టినాడు ఇతని కంటే డిగ్రీలో తక్కువ మార్కులు వచ్చినవంటి వారికి ఎకానమికల్ పూర్ పీపుల్ స్కాలర్‌షిప్ మంజూరు చేసియున్నారు. ఇతనికి మంజూరు చేయలేదు. ఈ నెలలోపు ఈ సం.నకు ఇతనికి స్కాలర్‌షిప్‌రాకపోతే మిగిలిన రెండు సంవతసరములు కూడా మంజూరు కాబడదు.

ఎకానమికల్ పూర్ పేషుల్ షాలర్‌షిప్ డిగ్రీ చార్జులు మెరిట్‌మీదనే యివ్వాలని సిబందన ఉన్నది· ఈయనకు మెరిట్‌మీద షాలర్‌షిప్ ఇవ్వలేదని ప్రభుత్వదృష్టికి తెచ్చినను మంజూరు చేయనందుకు నిరసనగా

Sri D. China Mallaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

1· బస్కాపురం, 2· అక్కన్నపేట, 3· రామవరంలలో యస్·బి· హాస్టల్స్·
2· ఇందుర్తిలో బి·సి· హాస్టల్ లేదా యస్·సి· హాస్టల్·
3· కోదాడలో బి·సి· హాస్టల్, మరియు యస్·సి· హాస్టల్ మంజూరు యివ్వ నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 51/-.

బొమ్మనపల్లిలో ఎస్·సి· హాస్టల్ కంప్లీటు చేయనందుకు అదే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ పని ఆపినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

తెనుగు, యాదవ వొడ్డెర కార్మికుల పిల్లలకు శ్రమ పాఠశాల (రెసిడెన్షియల్ స్కూల్) లో వసతి కల్పించుటకు ముందుకు వచ్చినా బొమ్మనపల్లి చీరురు మామిడి మండలాలలో ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

హరిజనులకు భూమిలేని వారికి భూమికొని యిచ్చే పద్ధతి వ్యవసాయాభివృద్ధిచేయు పద్ధతిని నిలిపివేసినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

1· ముల్కనూరు, 2· చీరురు మామిడి, 3· సీతారాంపురం, 4· పీచుపల్లి, 5· గోవర్ధనగిరి, 6· పెడ, 7· శ్రీరాములపల్లి, 8· పరివెద, 9· బసాయిపురం, 10· గునుకుల కొండాపురం గ్రామాలలో హరిజనులకు వెనుకబడినకులాల వారికి ఇండ స్థలాలు ఇవ్వనందుకు నిరసనగా·

Sri P. Ramaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

కృష్ణాజిల్లా నిడుమోలు గ్రామంలో బలహీన వర్గాలకు యిళ్ల స్థలాలకొరకు దేవాలయభూమిని సేకరించేందుకు జిల్లా అధికారులు ప్రతిపాదనలు పంపినప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

అర్హులైన వృద్ధులందరికీ వృద్ధాప్య పెన్షన్లు యివ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

కృష్ణా జిల్లా నిడుమోలు హరిజనవాడలో కమ్యూనిటీహాలు నిర్మానం పూర్తి చేయనందుకు నిరసనగా·

Sri D. Raja Gopal:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

ప·గో·జిల్లా పోడూరు మండలం కెర్రూరు గ్రామంలో 3 సం·ల క్రితం బాలికల హాస్టల్ నిర్మాణం చేపట్టి కొంతవరకు చేపట్టి ఇంకను పూర్తిచేయక గ్రాంట్లు లేవని నిర్మాణం ఆపివేసినారు· అనేక పర్యాయములు హాస్టల్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి అభ్యర్థించినను హాస్టలు నిర్మాణం పూర్తి చేయనందుకు నిరసనగా·

Sri Kunja Bojji:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-.

ఖమ్మంజిల్లా పాలవంచలో జి·సి·సి·లో మేనేజర్‌గా పనిచేస్తూ (పాలవంచలో) చని పోయిన టి· కృష్ణారుజునరావు పించన్ జి·పి·యఫ్· మరియు మేనల్లుడు అయిన భద్రాచలం జి· హరినాధ్‌బాబు వారి కుటుంబ ఉపాధిగూర్చి సేల్స్‌మన్ ఉద్యోగం గూర్చి కోరగా (ప్లెగా హేండీ కేప్‌డ్ పెర్సన్) ఇంతవరకు ఉద్యోగము రానందున నిరసనగా·

DEMAND NO. XXIV - TRIBAL WELFARE RS. 96,47,52,000/-

Sri P. Nageswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 96,47,52,000/- for Tribal Welfare by Rs. 100/-.

గిరిజనుల సంక్షేమానికై తగిననిధులను కేటాయించనందుకు నిరసనగా·

Sri P. Ramaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 96,47,52,000/- for Tribal Welfare by Rs. 100/-.

ఏజన్సీ ప్రాంతాల్లో గిరిజనులు సేకరించు చింతపండు, చీపుర్లు, విష్ణుపువ్వు, జిగురు మొదలగు అటవీ ఉత్పత్తులకు గిరిజన సహకార సంస్థ అతితక్కువ ధరలను చెల్లిస్తున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 96,47,52,000/- for Tribal Welfare by Rs. 100/-.

కృష్ణాజిల్లా తెలుగురావుపాలెం గిరిజన కాలనీలో కమ్యూనిటీహాలు మంజూరు చేయనందుకు నిరసనగా·

Sri D. China Mallaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 96,47,52,000/- for Tribal Welfare by Rs. 100/-.

హుస్నాబాద్, కోహెడమండలాలలో లంబాడీలు నివసించుచున్నారు· వారికి రోడ్ల సౌకర్యము పక్కా ఇండ్ల సౌకర్యము వెటర్నరీ హాస్పటల్ సౌకర్యములు మరియు రవాణా సౌకర్యములు హాస్పల్ వసతులు కల్గించుటలో వైఫల్యము చెందుతున్నందుకు నిరసనగా·

Mr. Deputy Speaker:- Cut motions are moved.

The House is adjourned to meet at 8-30 a.m., on Monday the 2nd April, 1990.

(The House then adjourned to meet again at 8-30 a.m., on Monday the 2nd April, 1990.)

(2) ఆయకట్టు అభివృద్ధి శాఖలో వ్యవసాయ ఇండనీర్లు, పట్టభద్రులను విలీనము చేసుకొనుటను గూర్చి .. 346

6. అనధికార తీర్మానము:

"మిగులు భూమిని భూమిలేని పేదలకు అవసరమైన వారికి పంపిణీ చేయుటకు, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూసంస్కరణల చట్టాన్ని సవరించవలసినదిగా సభ సిఫారసు— .. 350

7. ప్రభుత్వ బిల్లు:

1990 ఆంధ్రప్రదేశ్ ధన వినియోగ బిల్లు .. 351

8. ముఖ్యమంత్రి ప్రకటన:
తాడిపత్రిలో జరిగిన తగాదా గురించి .. 374

9. 1990 ఆంధ్రప్రదేశ్ ధన వినియోగ బిల్లు .. 376

10. 1990–91 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టికల బడ్జెటు (డిమాండ్లు): .. 427

1. అభ్యర్థన నెం. XXIV సాంఘిక సంక్షేమము.

2. అభ్యర్థన నెం. XXV గిరిజన సంక్షేమము.

3. అభ్యర్థన నెం. XXVI గిరిజన ఉప ప్రణాళిక.

4. అభ్యర్థన నెం. XXVII మహిళా, శిశు సంక్షేమము.

— (ప్రతిపాదించబడినవి)